సమావేశము – VIII
ఐదవ విడత సమాగమం
వాల్యూం – 1
నెం. 3

వెల : రూ. 155.00
5 ఆగష్టు, 2023
శనివారము.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి. నెం.
1.	ప్రశ్నోత్తరాలు ...	01
2.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు ...	26
3.	వాయిదా ప్రతిపాదనలు ...	26
4.	లఘు చర్చ ...	40
5.	ప్రభుత్వ బిల్లులు ...	109

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె. వినోద్ కుమార్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశపు ఐదవ విడత సమాగమం: మూడవ రోజు)

శనివారం, ఆగష్టు 05, 2023

(సభ ఉ.గం.10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

ప్రశ్నోత్తరాలు

MR.SPEAKER: Please resume your seats. Now, we will take up Question Hour. నిన్న కూడా సభ్యులందరినీ రిక్వెస్ట్ చేశాను, 10 ప్రశ్నలు ఉంటే గంటన్నర తరువాత అందులో 5 ప్రశ్నలు పూర్తయ్యాయి. ఈ రోజు కూడా దయచేసి ప్రశ్నలకు ఉత్తరాలు, ఉత్తరాలకు ప్రశ్నలు లిమిటెడ్ ఉండేలా చూసుకోండి. I will close by 11.30 AM. ఎన్ని ప్రశ్నలైనా ఉ.11.30 వరకు ముగించేస్తాను. 10 ప్రశ్నలు అవడానికి ప్రయత్నం చేస్తాను, దానికి మీ అందరి సహకారం కావాలని గౌరవ మంత్రి వర్గాన్ని, గౌరవ సభ్యుల సహకారం కావాలని విజ్ఞప్తి.

హరిత వనాల పెంపు

ప్రశ్న నెం.1257(11) – సర్వశ్రీ గువ్వల బాలరాజు, కోరుకంటి చందర్, సైదిరెడ్డి శానంపూడి.. ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గత 8 సంవత్సరాలలో రాష్ట్రంలో పెరిగిన పచ్చదనం శాతం ఎంత;

ఆ) రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏంటి;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

అటవీ శాఖ మంత్రి (శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి):- (అ) అవునండి. ద్వైవార్షికంగా ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా చేసిన మదింపు ప్రకారం 2015 ఐఎస్ఎఆర్‌కు పచ్చదనం (అటవీ+చెట్ల వర్తింపు)లో సంచిత పెరుగుదల 1721 కి.మీ.లు 2(4,25,259 ఎకరాలు).

ఇది 2015లోని పచ్చదనం కంటే 7.7 శాతం అధికంగా వుంది.

ఆ & ఇ) ప్రభుత్వం ఈ క్రింది చర్యలను తీసుకుంది.

1. 2015 నుండి, 3.08.2023 నాటికి 284 కోట్ల మొక్కలను నాటడం లేదా పునరుజ్జీవింప చేయడం జరిగింది.

- 13.44 లక్షల ఎకరాల అంతరించిపోయిన అడవులను పునర్జీవింపచేయడమయింది.

- 109 పట్టణ పార్కులను అభివృద్ధి పరచడమైంది. వీటిలో 73 పార్కులను పూర్తి చేసి ప్రజల కోసం తెరవడమయింది.రాష్ట్రంలో 14,864 నర్సరీలను ఏర్పాటు చేయడమయింది.

• 19,472 పల్లె ప్రకృతి వనాలను అభివృద్ధి పరచడమయింది.

• 2011 బృహత్ పల్లె ప్రకృతి వనాలను అభివృద్ధి పరచడమయింది.

2. సమర్థవంతమైన రక్షణ చర్యలు (జంగిల్ బచావో) ద్వారా అడవులను నరికివేయడాన్ని తగ్గించడం, ప్రస్తుతమున్న పచ్చదనం క్షీణించకుండా కాపాడడం.

3. తెలంగాణకు హరితహారమనే ప్రతిష్ఠాత్మక కార్యక్రమం క్రింద క్షీణించిన అటవీ లాండ్ స్కేప్‌లను పునరుజ్జీవింప చేయడం, పునరుద్ధరించడం (జంగిల్ బచావో) అటవీ ప్రాంతాల ఆవల పెద్ద ఎత్తున మొక్కలను పెంచడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడం. 2015 నుండి 2023 వరకు రాష్ట్రంలో 284 కోట్ల మొక్కలను నాటి, పెంచడమయింది.

4. సంస్థాగతంగా పటిష్టపరచడం, విధానాలలో అవసరమైన సంస్కరణలను తీసుకురావడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడానికి పరిపాలనను మెరుగుపరచడం–2018 కొత్త పంచాయతీ రాజ్ చట్టం క్రింద 85 శాతం మనుగడకు పంచాయతీలను బాధ్యులను చేయడమయింది.

5. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించడానికి "హరిత నిధి" అనే ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడమయింది.

శ్రీ గువ్వల బాలరాజు:– ధన్యవాదాలు అధ్యక్షా, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రిగారు తీసుకున్న చొరవతో తెలంగాణలో హరితహారం అద్భుతంగా నడుస్తోంది. మంత్రిగారు చెప్పిన సమాధానంతో నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఒక చిన్న విషయాన్ని మీ దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. తమిళనాడు ప్రభుత్వం అటవీ ప్రాంతంలో ఉండే వాచర్స్‌ను రెగ్యులరైజ్ చేసి అక్కడ ఉన్న అడవులను కాపాడడంతోపాటు జంతువులను కాపాడేటటువంటి ప్రయత్నంలో కొంత విజయం సాధించింది. ప్రత్యేకంగా నా అచ్చంపేట ప్రాంతం చెంచు, బంజారా వంటి పేద కులాలకు సంబంధించిన వాళ్లు జీవిస్తుంటారు. వారు దీర్ఘకాలంగా వాచర్స్‌గా పని చేస్తున్నారు. ఒక పక్క ప్రభుత్వం రిహాబిలిటేషన్ స్కీమును అమలులోకి తీసుకొని వచ్చి అడవిని కాపాడడంతోపాటు, జంతువులను కాపాడాలనే ఒక అద్భుతమైన ప్రయత్నం చేస్తున్నారు. ఈ అడవులు పెరగాలి, రక్షించబడాలంటే నాకున్న అవగాహన మేరకు అనునిత్యం ప్రజల్లో ఉంటున్నాము... ఈ రోజు వాచర్లుగా పని చేస్తున్న వాళ్లను తమిళనాడు తరహాలో రెగ్యులరైజ్ చేసినట్లైతే అడవి రక్షించబడుతుంది, ముఖ్యమంత్రి గారి ఆశయం నెరవేరడానికి అవకాశం ఉంటుంది. ఇది ఎప్పుడో కాదు గతంలో వాచర్స్‌ను సెమీ గవర్నమెంట్ పోస్టుల కింద భావించారు, ఈ మధ్య కాలంలో మన రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ జరుగుతున్నాయి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత ప్రభుత్వం అద్భుతంగా ఉద్యోగాలు ఇస్తోంది. బీట్ ఆఫీసర్లుగా నియమించబడ్డ హైలీ క్వాలిఫైడ్ యూత్ అంతా అది టెంపరరీ ప్లాట్‌ఫాం కింద భావిస్తూ ఉద్యోగాలలో చేరుతూ ఇతర నోటిఫికేషన్స్ ద్వారా వారు వేరే ఉద్యోగాలకు వెళ్లిపోతున్నారు. దాని వల్ల అడవిని రక్షించడం జంతువులను కాపాడడం సాధ్యమయ్యే పని కాదు. ఇది కేవలం అడవితో బంధం ముడిపడి ఉన్నటువంటి ఆదివాసీ, బంజారాలకు, ఆ అడవులలో జీవించే ఇతర కులాలకు మాత్రమే సాధ్యమవుతుంది కాబట్టి వాళ్ల ఎలిజిబిలిటీ క్రైటీరియాను తీసుకొని రెగ్యులరైజ్ చేసినట్లైతే తప్పకుండా అడవి రక్షించబడుతుంది, ముఖ్యమంత్రిగారి ఆశయం నెరవేరడానికి అవకాశం ఉంటుంది. తమిళనాడు ప్రభుత్వం 2012లో దీనికి సంబంధించిన జి.ఓ.ను తీసుకువచ్చి వాళ్లను మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకురాదల్చుకున్నాను, దయచేసి మంత్రిగారు దీనిపైన దృష్టిసారించినట్లైతే అడవి రక్షించబడుతుందని ఈ సందర్భంగా కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు గువ్వల బాలరాజు గారు ఈ హరితహారం గురించి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం అయ్యాయని తెలిపారు. మన గౌరవ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుగారి

నాయకత్వంలో వారి దూరదృష్టితో తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోవాలి, గ్రామాలు, పట్టణాలు రోడ్లకు ఇరువైపు... ఎన్నో రకాలుగా ప్రణాళికలు రూపొందించుకుంటూ హరితహారంతో బ్రహ్మాండంగా ముందుకు పోతున్నాము. నేను కొన్ని విషయాలు సభ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకురావడానికి ఐదు నిమిషాల సమయం ఇస్తే పూర్తి చేస్తాను.

మిస్టర్ స్పీకర్:- మీ ప్రశ్నకు సమాధానం ఎ, బి, సిలో చెప్పారు, సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం అవునా, కాదా అది చెప్పండి.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- చెంచులు టెంపరరీ వాచర్స్‌గా అక్కడ పని చేస్తున్నారు. తమిళనాడులో చేసినట్లుగా వారిని పర్మినెంట్ చేసుకుంటే ఇంకాబాగా పని చేస్తారు. అడవులను రక్షించగలుగుతారు, అదే విధంగా అడవి జంతువులను రక్షించగలుగుతారు కాబట్టి ఆ విధానాన్ని అమలు చేయాలని కోరారు. తప్పకుండా ప్రయత్నం చేస్తాము. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారం 24 శాతం ఉన్న అడవులను, 33 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నాము. అదేవిధంగా 230 కోట్ల మొక్కలను నాటాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నాము. అటవీ ప్రాంతంలో 130 కోట్ల మొక్కలు, అడువుల లోపల 100 కోట్ల మొక్కలు, ఇప్పటివరకు 284 కోట్ల మొక్కలను తెలంగాణ రాష్ట్రంలో నాటడం జరిగింది.

10.10 ఉ. 2023 సీజన్‌లో నాటాల్సిన మొక్కలు 19.29 కోట్లు, క్షీణించిన అడవుల పునరుద్ధరణకు 13 లక్షల 44 ఎకరాలలో మరలా మొక్కలు నాటడం జరుగుతుంది. ఈ అటవీ భూముల చుట్టూ తవ్విన కందకాలు 10,900 కిలోమీటర్లు. ఎందుకంటే పశువులు ఇతరత్రా వాటి వలన అడవి నష్టం కాకుండా తీసుకోవడం జరిగింది. రాష్ట్రంలో 109 అర్బన్ పార్కులను ఏర్పాటు చేయడం జరిగింది. వీటికి క్యాంపా నిధులను వెచ్చించి అర్బన్ పార్కుల ద్వారా 73 పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి హైదరాబాదుతోబాటు అనేక నియోజకవర్గాలలో వాకింగ్ ట్రాక్ గాని పిల్లలు ఆడుకోవడానికి గాని సదుపాయం కల్పించడం జరిగింది. ఇది గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు, ట్యాంకర్లు ఇవ్వడం వలన నాటిన చెట్లన్నీ బ్రహ్మాండంగా రక్షింపబడుతున్నాయి.

భారత దేశంలోని తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 14వేలా 866 నర్సరీలు అటు గ్రామీణ ప్రాంతంలో, ఇటు హెచ్ఎండిఏ పరిధిలో, జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఫారెస్టు డిపార్టుమెంటు ఆధ్వర్యంలో ఈ నర్సరీలలో బ్రహ్మాండంగా మొక్కలు పెంచడం జరుగుతున్నది. 2024 సంవత్సరంలో 20 కోట్ల మొక్కలను పెంచాలనే లక్ష్యంతో ఉన్నాము. ఈ హరితహారాన్ని భారతదేశంలో ఉన్న ఫారెస్టు అధికారులు, వేరే ప్రజలు, ఎన్జీఓ ఆర్గనైజేషన్‌లు మన రాష్ట్రానికి వచ్చి చూసి తెలంగాణ రాష్ట్రం మాదిరిగా మొక్కలను పెంచితే బాగుంటుందని అంటున్నారు. మనకు Tree City of the World అనే అవార్డు 2020-21లో హైదరాబాదుకు గుర్తింపు వచ్చింది. ఐక్యరాజ్య సమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ ఆర్బోర్ డే ఫౌండేషన్ ద్వారా అవార్డు వచ్చింది. నీతి ఆయోగ్ సమీకృత అభివృద్ధి లక్ష్యాల సూచీలో 2020-21లో అటవీ పర్యావరణ విభాగంలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హార్టికల్చర్ ప్రొడ్యూసర్స్, సౌత్ కొరియా ద్వారా వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు 2022లో హైదరాబాదుకు దక్కింది. అదేవిధంగా వరల్డ్‌మైడ్ ఫర్ నేచర్ దేశవ్యాప్తంగా ఉన్న నగరాలలో నిర్వహించిన సిటీ నేచర్ ఛాలెంజ్‌లో 2023లో మొదటి స్థానంలో నిలిచింది. హైదరాబాదు నగరం అత్యధిక జీవ, వైవిధ్య నగరంగా గుర్తింపు పొందింది. పచ్చదనం పెంపులో దేశంలో అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉన్నది. అన్ని రాష్ట్రాలు తెలంగాణ మాదిరిగా మన భారతదేశంలోని రాష్ట్రాలు ఉన్నట్లయితే మన భారతదేశ వాతావరణం సమతుల్యంగా ఉంటుందని మన ముఖ్యమంత్రి గారు గ్రీన్ రెవల్యూషన్ కోసం దోహదపడుతున్నారు. అదే విధంగా అడవులను అభివృద్ధి చేయడానికి అందరి సహకారంతో పాఠశాల విద్యార్థులతోబాటు అన్ని ఎన్జీఓ ఆర్గనైజేషన్‌లు అన్ని రకాల శాఖలలోని సిబ్బంది కృషిచేయడం వల్ల మనం ఇంకా బ్రహ్మాండంగా డెవలప్ చేసుకోవాలని గౌరవ సభ్యులు అడిగిన దానికి తగిన సమాధానం కూడా ఇవ్వడం జరిగిందని మీద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Thank you. Now, Question No. 1258 Minister for Agriculture.

రాష్ట్రంలో పామ్ ఆయిల్ తోటల పెంపకము

ప్రశ్న నెం .1258(12) – సర్వశ్రీ సండ్ర వెంకట వీరయ్య, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, నతీష్ కుమార్ ఒడితెల.. ఎమ్మెల్యేలు:– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును రాష్ట్రంలో పెద్దుత్తున ప్రోత్సహిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, రాష్ట్రంలో ఇప్పటి వరకు వర్తింపచేసిన ప్రాంతాలేమిటి;

ఇ) ఈ విషయంలో రైతులకు ఇచ్చిన మద్ధతు వివరాలేమిటి;

ఈ) ఆయిల్‌పామ్ కంపెనీలు ప్రాసెసింగ్ మిల్లులను ఏర్పాటు చేయడానికి ఏమైనా చర్యలు తీసుకున్నాయా;

ఉ)అయితే, ఆ వివరాలేమిటి?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి):– (అ) అవునండీ.

ఆ) 1992 – 93 నుండి రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు క్రిందకు 1.54 లక్షల ఎకరాల ప్రాంతాన్ని తీసుకురావడమయింది. దీనిలో 1.18 లక్షల ఎకరాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వర్తింపు అయింది.

ఇ) ప్లాంట్ మెటీరియల్, పరికరాలు, అంతర్ పంటల సహాయం, తుంపర సేద్యంపై రైతులకు ఆయిల్‌పామ్ ప్రాంత విస్తరణ కార్యక్రమం క్రింద సహాయాన్ని అందించడం జరుగుతున్నది. ఆయిల్ పామ్ ప్రాంత విస్తరణ కార్యక్రమ సహాయ నివేదికను 1వ అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ) అవునండీ

ఉ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలంలోని అశ్వారావుపేట, అప్పారావుపేటల వద్ద గంటకు 90 టన్నుల మొత్తం సామర్థ్యంతో మెస్సర్స్ టిఎస్ ఆయిల్‌ఫెడ్ రెండు ప్రాసెసింగు మిల్లులను నిర్వహిస్తున్నది.

ఇతర కంపెనీల ద్వారా ప్రాసెసింగు మిల్లుల ఏర్పాటు పురోగతిలో ఉంది. ప్రాసెసింగు మిల్లుల ఏర్పాటు నిమిత్తం భూసేకరణకు ప్రభుత్వ మద్ధతును ఇస్తున్నది.

అనుబంధం–1

ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమానికి అందించిన సహాయం వివరాలను క్రింద పట్టికలో చూపడమయింది.

ని పాయింట్ కోసం "రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు" కి సంబంధించి ప్రశ్న నెం.1258

పథకం మార్గదర్శకాల ప్రకారం రైతు మొత్తం భూ కమతానికి మొదటి సంవత్సరంలో ప్లాంటింగ్ మెటీరియల్, ఇన్‌పుట్స్ & ఇంటర్‌క్రాప్‌ను 4 సంవత్సరాలకు కల్పించడమయింది.

వరుస సంఖ్య	అంశం / వివరణ	గరిష్ట సహాయం ఎకరానికి (రూ.లలో)
1.	మొదటి సంవత్సరం	
ఎ.	ఆయిల్ పామ్ – ప్లాంట్ మెటీరియల్	11600
బి.	మొదటి సంవత్సరానికి ఇన్‌పుట్స్ & ఇంటర్‌క్రాప్	4200
సి.	బిందు సేద్యం	22518
	మొదటి సంవత్సరం మొత్తం	**38318**
2.	రెండవ సంవత్సరానికి ఇన్‌పుట్స్ & ఇంటర్‌క్రాప్	4200
3.	మూడవ సంవత్సరానికి ఇన్‌పుట్స్ & ఇంటర్‌క్రాప్	4200
4.	నాల్గవ సంవత్సరానికి ఇన్‌పుట్స్ & ఇంటర్‌క్రాప్	4200
	వెరశి మొత్తం	**50918**

➢ పిడిఎంసి–టిఎస్ఎంఐపి మార్గదర్శకాల ప్రకారం రైతు కేటగిరి ప్రాతిపదికన 80 శాతం–100 శాతం చొప్పున బిందు సేద్యం సహాయాన్ని కల్పించి, 12.5 ఎకరాలకు పరిమితం చేయడమయింది.

శ్రీ నండ్ర వెంకట వీరయ్య:- అధ్యక్షా, ఇది కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీ. ఈ ఆయిల్ రికవరీ మీద 13వేల346 రూపాయలు ఉండాలనే నిబంధన పెట్టడం జరిగింది. ఇది యావత్ భారతదేశంలో ఆయిల్‌పామ్ సాగు చేసుకుంటున్న రైతులకు ఇబ్బందికరంగా ఉన్నది. దానిని మనం ఏ రకంగా వ్యతిరేకిస్తున్నాము. ఈరోజు కేంద్ర ప్రభుత్వం నియమించిన శ్రద్ధా కమిటీ ఈ ఆయిల్ పామ్ రైతులకు నికరంగా 15వేల రూపాయలు ఒక టన్నుకు ఉండాలని 8 సంవత్సరాల క్రితమే కేంద్ర ప్రభుత్వానికి ఒక నివేదిక ఇచ్చింది. కానీ 8సంవత్సరాల తరువాత పెట్టుబడులు అనేకంగా పెరిగాయి. ఈరోజు 12వేల రూపాయలు ఉండటం వలన కొన్ని రాష్ట్రాలు ఆల్‌రెడీ ఆ ప్రభుత్వం విధించిన పాలసీలో ఉన్నారు. మరి తెలంగాణ అందులోకి పోకుండా ఈరోజు ఉండటం వల్ల 16వేల రూపాయలు ఈరోజు మనం రికవరీ శాతం మీద 17వేలా 500 రూపాయలు చెల్లిస్తున్నాము. మన తెలంగాణ రాష్ట్రం తీసుకున్న గొప్ప నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రైవేటు గాని ప్రభుత్వ రంగంలో ఉన్న ఫ్యాక్టరీలు కూడా మన తెలంగాణ యొక్క రేటును ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ యొక్క పాలసీని ఏ రకంగా వ్యతిరేకిస్తామనేది తెలియజేయాలి. ఈ ఆయిల్ రికవరీ శాతం వల్ల ప్రకటించిన దానిని రైతాంగానికి నష్టం ఉంది కాబట్టి దానిమీద తక్షణ చర్యలు తీసుకోవాలి. ఈరోజు ఇతర దేశాల నుంచి ఈ ముడి సరుకును దిగుమతి చేసుకోవడం వల్ల సుంకం పూర్తిగా ఎత్తివేయడం వల్ల ఇవ్వాళ కారు చౌకగా ఎక్కడ పడితే అక్కడ రిఫైనరీలు మన దేశంలో దిగుమతి అవుతున్నాయి. దాని వలన ఈ పామాయిల్ రైతు ప్రోత్సాహం కూడా తగ్గిపోయి ఒకసారి 20వేల రూపాయలకు వెళ్లి 12వేల రూపాయలకు కూడా రావడం వల్ల కొంత నిరుత్సాహపడుతున్నారు. దీనిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి మనం ఏ రకంగా తీసుకెళతాము, ఈ రకంగా దిగుమతి సుంకాన్ని ఏ రకంగా ఎత్తివేశారో దాని గురించి మన నిరసనను మన రైతాంగం యొక్క ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఏ రకంగా చర్యలు తీసుకుంటున్నారనేది చెప్పాలని కోరుతున్నాను. కొత్తగా వచ్చిన ప్రైవేటు ఫ్యాక్టరీలు ఇప్పటివరకు MOU చేసుకున్నవి ఎప్పటిలోగా ప్రారంభిస్తారో చెప్పాలి.

అదే విధంగా నా సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరుగూడెంలో ఇప్పటికే మన తెలంగాణ ప్రభుత్వం ఆయిల్‌ఫెడ్స్‌కు సంబంధించి భూమిని కూడా ఇవ్వడం జరిగింది. మన గౌరవ మంత్రిగారు కూడా ఆ ప్రదేశానికొచ్చి చూడటం జరిగింది. అందుకనే ఈరోజు కేంద్ర ప్రభుత్వం మినిమం 17వేల రూపాయలు ఉండే విధంగా పామాయిల్ టన్నుకు నిర్ణయించడం కోసం ఏ రకమైన చర్యలు తీసుకుంటాం? అదే విధంగా కొత్తగా ఏ ఫ్యాక్టరీలైతే రావాలని కోరుకున్నామో ఎప్పటిలోగా వాటిని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటాం, మన ప్రభుత్వ రంగంలోనే ఇప్పటికే ఖమ్మం జిల్లాలో రెండు ఉన్నాయి, మూడవది మా కల్లూరుగూడెం వేంసూర్ మండలంలో ఒక ఫ్యాక్టరీ కావాలని ఆల్‌రెడీ మేం స్థల సేకరణను కూడా పూర్తిచేసి ఆ సంస్థకు అప్పజెప్పడం జరిగింది. దానిని ఎప్పటిలోగా ప్రారంభిస్తారనేది చెప్పాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి:- అధ్యక్షా, ఆయిల్ పామ్స్‌కు సంబంధించిన విషయంలో ప్రభుత్వం చేపడుతున్న సబ్సిడీ విధానాలు గాని అదే విధంగా గతంలో సబ్సిడీ 12 ఎకరాల వరకే పరిమితమై ఉన్నది. ఇప్పుడు చాలా మంది రైతులు 25, 30 ఎకరాల వరకు కూడా పామాయిల్ సాగు చేస్తున్నారు. అలాంటి వారికి సబ్సిడీ వర్తిస్తుందా అని అడుగుతున్నాను. అదే విధంగా 3లక్షలా 68వేల ఎకరాలలో పామాయిల్ సాగు చేయాలనే ఒక ప్రతిపాదన పెట్టుకున్న మన ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్దఎత్తున ఈ కార్యక్రమం చేయాలనే ఆలోచనతో గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారు కూడా చాలా ఇంట్రస్టుతో చేస్తున్నారు. మీరు గతంలో వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ గాని హార్టీకల్చర్‌కు సంబంధించిన సబ్సిడీ గాని ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కొంతవరకు ఈ హార్టికల్చర్ వంటి వాటికి సబ్సిడీ ఇవ్వలేని పరిస్థితి వచ్చినందున వాటికి కూడా ఏమైనా ఇవ్వడం జరుగుతుందా? అదే విధంగా ఆయిల్‌పామ్‌ను పటిష్టం చేయడం కోసం ఎక్కడెక్కడ వస్తున్నాయనేది ఒకసారి చెప్పాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

పదకొండు ఫ్యాక్టరీలు వస్తున్నాయి అని చెప్పారు అవి ఎక్కడెక్కడ వస్తున్నాయనేది చెప్పాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

10.20 ఉ. **శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి:**- అధ్యక్షా, భారత దేశంలో వంట నూనెల సంగతి తమరికి తెలిసిందే, గతంలో కూడా ఈ సభలో పలుమార్లు ప్రస్తావించడం జరిగింది. ఇంకొకసారి గౌరవ సభ్యుల సమాచార నిమిత్తం, రాష్ట్ర ప్రజల అవగాహన నిమిత్తం తమరి అనుమతితో కొన్ని విషయాలు తెలియజేస్తాను.

మన దేశంలో తలసరి వంటనూనెల వినియోగం ఒక మనిషికి సంవత్సరానికి 19 కిలోలు. ఆ లెక్కన తీసుకున్నప్పుడు మనకు ఈ దేశంలో సంవత్సరానికి 250 లక్షల మెట్రిక్ టన్నుల వంట నూనె అవసరం పడుతుంది. ఇవాళ్ల అందులో 132 లక్షల మెట్రిక్ టన్నుల వంటనూనెలు ఉత్పత్తి అవుతున్నాయి, మిగతావన్నీ కూడా మనం విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నాం. ఈ దిగుమతి చేసుకునే వంట నూనెల్లో కూడా అత్యధికంగా 65/70శాతం ఆయిల్‌పామ్ నూనెను ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్ ఇతరత్రా దేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నాం.

అయితే, వంట నూనెల్లో స్వయం సమృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో భారతదేశంలో 1992 నుండి ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించినప్పటికీ అది చాలా మందకొడిగా నడుస్తోంది. ఇవాళ్ల మనం గానీ, కేంద్రం గానీ ఈ ఆయిల్‌పామ్‌నే ఎందుకు ప్రోత్సహిస్తున్నామంటే, కారణం. మిగతా నూనెగింజల కంటే ఆయిల్‌పామ్ గింజల్లో నూనె ఉత్పత్తి ఎక్కువ శాతం వస్తుంది. ఒక ఎకరంలో ఇతర నూనె పంటల్లో ఎంత నూనె వస్తుందో, అంతకు రెట్టింపుగా మూడు, నాలుగు వంతులు ఆయిల్‌పామ్ లో వస్తుంది. అందుకని, మన వంట నూనెల అవసరాన్ని ఎక్కువగా ఆయిల్‌పామ్ తీర్చగలదనే ఉద్దేశ్యంతో 1992 నాటికే ఒక అవగాహనకు రావడం జరిగింది. అప్పుడే ఆనాటి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసి దీనిని క్రమంగా విస్తరించాలని అనుకున్నది. కానీ, రైతులకు దానికి సరిపోయినటువంటి ప్రోత్సాహకాలు ఇవ్వక, రైతంగాన్ని సరిగ్గా అవగాహన పరచక విదేశాల నుండి వచ్చేటువంటి దిగుమతుల మీదనే ఎక్కువ ఆధారపడుతూ వచ్చారు తప్ప, ఇక్కడ పెంచే ప్రయత్నం చేయలేదు.

దాని ఫలితంగా 1992 నుండి ఇప్పటివరకు మొత్తం భారతదేశంలో ఉండేటువంటి ఆయిల్‌పామ్ విస్తరణ అంతా కూడా కేవలం పది లక్షల ఎకరాలే. వాస్తవంగా భారతదేశం స్వయం పోషకంగా కావాలంటే మనకు ఆయిల్‌పామ్ 70లక్షల ఎకరాల్లో సాగు అవసరం. దీనిని దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాష్ట్రంలో సాగును బలోపేతం చేస్తూ, సాగుకు అవసరమైన సకల సౌకర్యాలు సమకూర్చారు. కాబట్టి, ఇక్కడ 20 లక్షల ఎకరాల్లో దశల వారీగా ఆయిల్‌పామ్ సాగును విస్తరిస్తే తెలంగాణ పంటల వార్పిడిలో ముందుటుంది, ఆయిల్‌పామ్‌లో ముందుంటుంది, భారతదేశానికి మనం ఇతోధికంగా వంట నూనెల విషయంలో తోడ్పడిన రాష్ట్రంగా ఉంటామన్న దూరదృష్టితో మనం ప్రారంభించాం.

నేను ఇంతకుముందు చెప్పినట్లు నలభై ఏళ్ల కాలంలో మనకు ఉండేటువంటి మొత్తం విస్తీర్ణం 42,000 ఎకరాలు మాత్రమే అయితే, ఒక్క ఏడాది కాలంలో మనం ఇవాళ్ల 1,18,000 ఎకరాల్లో ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ చేశాం. ఈ సంవత్సరం 2,30,000 ఎకరాల సాగు కోసం టార్గెట్ పెట్టుకొని ముందుకు పోతున్నాం. ఈ సంవత్సరం నిన్నటివరకు 20,570 ఎకరాల్లో వంట ప్లాంటేషన్ జరిగింది.

ఇంతకు ముందు గౌరవ సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య మరియు శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ రైతులకు ప్రభుత్వ వరంగా మనం ఇస్తున్న సబ్సిడీ ఏమని అడిగారు. ఒకటే వాఖ్యంలో నేను తెలియజేస్తాను. ప్లాంట్ మెటీరియల్ అంటే, మనం ఇచ్చేటువంటి మొక్కలు. మొక్కలు పెట్టినప్పుడు వేసేటువంటి ఎరువులు, ఫర్టిలైజర్స్ అన్నీ కలిపి రూ.11,600/- సబ్సిడీ ఇస్తాం, అది మేజర్ పోర్షన్ అవుతుంది. అదేవిధంగా మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం అంతర్ పంట వేసుకోవడం కోసం, ప్రధాన పంట అయిన ఆయిల్‌పామ్ పంట

వచ్చేంతవరకు పాలంలో వరి తప్ప, ఏదైనా అంతర్‌పంట వేసుకోవచ్చు. అందుకు ఎకరానికి రూ.4,200/- ఇస్తున్నాం. ఇదీ గాకా one time drip installation, ఎప్పుడైనా సరే ఒక్కటేసారి డ్రిప్ ఇన్‌స్టాలేషన్ అవుతుంది. one time drip installation కొరకు రూ.22,518/- సబ్సిడీ ఇస్తున్నాం. వెరసీ ఒక రైతు తన పాలంలో ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ గనుక మొదలుపెడితే మొదటి సంవత్సరం ఆయనకు చేరేటువంటి మొత్తం కలిపి రూ.50,918/-. అంటే ఎక్కువ సబ్సిడీ ఇచ్చి రైతును ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశ్యంతో చేశాం. అదేవిధంగా ప్రస్తుతమున్నటువంటి గరిష్ట పరిమితి 12.5ఎకరాలకు మాత్రమే ఉంది. ఒక రైతు తాను 12.5ఎకరాలకు మాత్రమే సబ్సిడీ పొందేటువంటి విధానం అమలులో ఉంది.

ఎవరైనా ఆసక్తి ఉన్నటువంటి రైతు 25, 30 ఎకరాలు పెట్టుకోదలిస్తే వారికి గరిష్ట పరిమితి అడ్డు వస్తున్నది, గరిష్ట పరిమితిని మివహాయిస్తే ఎట్లుంటుంది అని అడిగారు. అయితే ఇది కేంద్ర ప్రభుత్వం విధించినటువంటి ఆంక్ష. కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారితో సందర్భానుసారంగా చర్చించడం జరుగుతుంది. ఒకవేళ కేంద్రం 12.5 ఎకరాలకే ఇచ్చినప్పుడు మన రాష్ట్రంలో ఎక్కువకు ఇవ్వవచ్చునా? ఇస్తే ప్రయోజనమా? ఏ ప్రయోజనం నెరవేరుతుందనేది గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలో పెట్టాలి. ఒకవేళ ఇవ్వదలచుకుంటే మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున విడిగా ఇవ్వవలసి వస్తుంది. దాని ఇంపాక్ట్ ఏముంటుందనేది ఒకసారి అసెస్ చేసుకొని దానిమీద ఒక నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవనీయులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారి సత్తుపల్లి నియోజకవర్గంలోని ఖల్లూరు గూడెంకు ఇటీవల నేను అక్కడికి వెళ్లి Oil palm factory and Crusher and Refinery కోసం శంఖుస్థాపన చేసుకొని ఇప్పటికే పని ప్రారంభించడం జరిగింది. వీలైనంత తొందరగా దానిని వినియోగంలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాం.

అదేవిధంగా ఇప్పటికే మనం ఇచ్చినటువంటి కంపెనీలు. రాష్ట్రంలోని ఒక మూడు జిల్లాలు మినహాయిస్తే, మిగతా 30 జిల్లాల్లో చట్టబద్ధంగా నోటిఫికేషన్ విడుదల చేసి Oil palm Zonesగా ఆయా జిల్లాలకు కేటాయించడం జరిగింది. ఆ నోటిఫికేషన్ ప్రకారంగా దరఖాస్తు చేసుకున్నటువంటి వాళ్ల financial statusను అంచనా వేసుకొని కంపెనీలకు అనుమతులిచ్చాం. దాని పర్యవసానమే ఇదివరకే ఒక 11 కంపెనీల వాళ్లు, వారి వారి నర్సరీస్‌ని రెయిజ్ చేసినారు. ఇవాళ్ల మొత్తం 38 ఆయిల్‌పామ్ నర్సరీలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్నాయి. ప్లాంట్ మెటీరియల్‌కి కొదవలేదు. ఈ సంవత్సరం పెట్టుకున్న టార్గెట్‌కి అదనంగా కూడా మనకు మిగిలి ఉంది. మా దగ్గర నర్సరీ తక్కువగా ఉంది, అవకాశం ఉంటే మీరివ్వండని మన ఆయిల్‌ఫెడ్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి రెక్వెస్ట్ వచ్చింది. మన దగ్గర ఎక్సెస్ ఉంటే ఇవ్వండని మన ఆయిల్‌ఫెడ్‌కు అనుమతివ్వడం జరిగింది. ఆరకంగా నర్సరీస్ మనదగ్గర విరివిగా అందుబాటులో ఉన్నాయి. అలాట్‌మెంట్ అయినటువంటి ఫ్యాక్టరీస్ ముందుగా వారు చేయాల్సినటువంటి పని రైతులను రిజిస్ట్రేషన్ కొరకు మొబిలైజ్ చేసుకొని డిపార్ట్‌కు మొత్తం సేకరణ చేసి ఇస్తే, డిపార్ట్‌మెంట్ వాళ్లు వారికి ఇచ్చేటువంటి సబ్సిడీకి సంబంధించిన వరికరాలు గానీ, డ్రిప్ గానీ ఇతరత్రా సప్లై చేస్తారు. రైతు పాలంలో అది installation అయిపోతుంది. వీరు నర్సరీస్ అంతకన్నా ముందే ఏర్పాటు చేసుకొని ఉంటారు. 14 నుండి 16 మాసాలు మొక్కను పెంచిన తరువాత రైతులకు ఆ మొక్క పెట్టడానికి ఇస్తారు. అదేవిధంగా మూడు సంవత్సరాలు దాటి, నాలుగవ సంవత్సరం ఈ మొక్క వచ్చేసరికి పంట వస్తుంది. కాబట్టి, ఈలోపల వారు ఫ్యాక్టరీ నిర్మాణం చేసుకోవాలని మనం నిబంధన పెట్టినాము.

ఇదివరకే ఒక మూడు కంపెనీల వాళ్లు తమకు భూమి కేటాయింపు జరిగి, తాము ఫ్యాక్టరీలు ఎస్టాబ్లిష్ చేస్తామంటే వనపర్తి, మంచిర్యాల మరియు నిర్మల్ జిల్లాల్లో క్యాబినెట్ నిర్ణయం ఆదేశానుసారం గౌరవ ముఖ్యమంత్రి గారు ఆయా

జిల్లాల్లో 40/45 ఎకరాలు ఒక్కో ఫ్యాక్టరీకి కేటాయించడం జరిగింది. ఈరోజు ఉదయమే రంగారెడ్డి జిల్లానుండి ఒక విజ్ఞప్తి వచ్చింది. ఎవరు ముందుకు వచ్చి ఫ్యాక్టరీ పెట్టడం కోసం ఏర్పాట్లు చేసుకుంటామంటే, వారికి తక్షణం రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చి, మార్కెట్ ధరకు వారికి భూమిని ఇచ్చి ఫ్యాక్టరీ ఏర్పాటు జరగడం కొరకు ప్రభుత్వం సహకరిస్తుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఒకటే దురదృష్టకరమైన అంశం ఏమిటంటే, ఈ దేశంలో ఉన్నంత వరకు ఆయిల్‌పామ్ రైతంగానికి సరైన ధర రావాలంటే కేంద్ర ప్రభుత్వం దిగుమతుల్లో ఈ రైతులకు దెబ్బ తగలకుండా, ఈ ఉత్పత్తికి దెబ్బతగలకుండా వాళ్ల ఉత్పత్తులను అదేవిధంగా అక్కడి దిగుమతులను manage చేయాలి. అట్ల కాకుండా దిగుమతి సుంకాన్ని రద్దు చేయడం మూలంగా ఆయిల్ కంపెనీలు పెద్దఎత్తున దిగుమతి చేసుకొని ఈ రైతుల యొక్క ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారు.

అందుకోసమే, మనం ఏమి చేశామంటే. కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి మనం పోకుండా మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యేటువంటి మన ఆయిల్‌ఫెడ్ నూనె గానీ, గోద్రెజ్ నూనె గానీ రైతులకు ధర ఇచ్చేటప్పుడు ఖచ్చితంగా Oil Extraction Rate(OER)ను మనం ప్రామాణికంగా తీసుకుంటున్నాం. ఒక టన్నులో ఎంతశాతం నూనె వస్తుందో దానిని లెక్కవేసి రైతులకు ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం టన్నుకు రూ.13,500/- మాత్రమే అని చెప్పినా మనం ఇచ్చేటువంటి రేటు ఈరోజు దాదాపు రూ.17,000/- నుండి 17,600/- వరకు వస్తుందంటే కారణం Oil Extraction Rate(OER)ను మనం ప్రామాణికంగా తీసుకోవడం. కాబట్టి, భవిష్యత్తులో కూడా ఎటువంటి ఢోకా లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్‌పామ్‌ను విస్తారంగా ముందుకు తీసుకుపోవడానికి చర్యలు తీసుకుంటున్నాం. రైతాంగం కూడా దీనిని స్వాగతించాలని మీద్వారా మనవిచేస్తున్నాను.

రాష్ట్రంలో వైద్య కళాశాలల ఏర్పాటు

ప్రశ్న నెం.1259(13) - సర్వశ్రీ గాదరి కిషోర్ కుమార్, డా. ఎం. సంజయ్, డా. ఆనంద్ మెతుకు, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు.:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో గత 8 సంవత్సరాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య కళాశాలల సంఖ్య ఎంత;

ఆ) ప్రస్తుతం రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఎంబిబిఎస్, పిజి సీట్ల సంఖ్య ఎంత ;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

ఆర్థిక, ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ టి.హరీష్‌రావు):- (అ) గత 8 సంవత్సరాలలో ప్రభుత్వం రాష్ట్రంలో 29 ప్రభుత్వ వైద్య కళాశాలలను మంజూరు చేసింది, వాటిలో 21 కళాశాలలు నిర్వహణలో ఉన్నాయి. మిగిలిన 8 కళాశాలల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతున్నది.

ఆ) ఎంబిబిఎస్ - 8,515 (ప్రభుత్వ, ప్రైవేట్)

పి.జి. - 2,890 (ప్రభుత్వ, ప్రైవేట్)

ఇ) 8,515 ఎంబిబిఎస్ సీట్ల సామర్థ్యంతో, 2,890 పిజి సీట్ల సామర్థ్యంతో రాష్ట్రంలో 56 వైద్య కళాశాలలు ఉన్నాయి. ఈ 56 వైద్య కళాశాలల్లో (26) రాష్ట్రప్రభుత్వ వైద్య కళాశాలలు, (1) ఇఎస్ఐ వైద్య కళాశాల, (1) ఎయిమ్స్ (ఎఐఐఎంఎస్) మరియు (28) ప్రైవేట్ వైద్య కళాశాలలు ఉన్నాయి.

10.30 ఉ. **శ్రీ గాదరి కిషోర్ కుమార్:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో జిల్లాకొక వైద్య కళాశాల ఏర్పాటు చేసి ముందుకు సాగుతున్న ఈ సందర్భంలో మంత్రిగారిని మీ ద్వారా కోరేది., ఈ

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఒక్కొక్క విద్యార్థి సీటుపై రాష్ట్ర ప్రభుత్వం చేసే ఖర్చు ఎంత? అలాగే ఒక మెడికల్ కళాశాలని ఏర్పాటు చేసినపుడు దానికి అవుతున్న ఖర్చు ఎంత అనేది తెలియజేయాలని మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి సంబంధించి ఎక్కడైనా అద్దె భవనాలను తీసుకుని ఉంటే ఆ భవనాల ఓనర్లను ఇబ్బంది పెట్టకుండా సకాలంగా వాటన్నిటికీ కూడా డబ్బులు చెల్లించి ముందుకు తీసుకువెళ్తే ఇంకా అందరికీ లాభం జరిగే అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఈ మధ్య కాలంలో సర్వే చేయడం ద్వారా గుర్తించ బడుతున్న నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్, ఆ డిసీజెస్‌కి అనుగుణంగా పిజి సీట్ల సామర్థ్యం ఉన్నదా? లేదా దయచేసి తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. స్పోర్ట్స్ కోటాకు సంబంధించి– మెడికల్ కాలేజీల సీట్ల కౌన్సిలింగ్స్‌లో స్పోర్ట్స్ కోటాని పరిగణనలోనికి తీసుకుంటున్నావా? లేదా అనే విషయాన్ని కూడా తెలియజేయాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ ఎం. సంజయ్:– ధన్యవాదాలు అధ్యక్షా. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే గౌరవ ముఖ్యమంత్రిగారి నిర్ణయంలో భాగంగా మా జగిత్యాలకు కూడా ఒక మెడికల్ కాలేజీ ఇచ్చినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జగిత్యాలలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు అవుతుంది. ఆ కాలేజీకి చాలా మంది సిబ్బందిని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో నియమించారు. అయితే అందులో కొంతమంది సిబ్బంది ఇంకా జాయిన్ అవ్వలేదు. దానికి రీప్లేస్‌మెంట్‌గా సిబ్బందిని ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

డాక్టర్ మెతుకు ఆనంద్:– ధన్యవాదాలు అధ్యక్షా. లక్ష జనాభాకు ఎంతమంది డాక్టర్లు ఉండాలనేటువంటి ఆలోచన ఒక ఆరోగ్యకరమైన పరిస్థితులను కల్పిస్తుంది. అయితే 2014వ సంవత్సరం కంటే ముందు ఇక్కడ లక్ష జనాభాకు ఎంతమంది డాక్టర్లు ఉన్నారు? ఇప్పుడు ఈ నూతన మెడికల్ కాలేజీలు రావడంతో ఎంతమంది డాక్టర్లు అవుతారు? అలాగే ఈ డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే రాష్ట్రాలలో, బిజెపి, కాంగ్రెస్ పాలిత ప్రాంతాలలో లక్షమంది జనాభాకు ఎంతమంది డాక్టర్లు ఉన్నారని అడుగుతున్నాను.

మెడికల్ కాలేజీలు పెడుతున్నారు కానీ సిబ్బంది ఎక్కడా కూడా టీచింగ్ కానీ, నాన్ టీచింగ్ కానీ నియమించడం లేదని ప్రతిపక్షం వాళ్ళు ఒక దుష్ప్రచారం చేస్తున్నారు, ఇప్పటివరకు టీచింగ్–నాన్ టీచింగ్ సిబ్బంది ఎంతమందిని మీరు నియమించారు? లేదా నియమించబోతున్నారు అనేది రెండవది అధ్యక్షా. అయితే కొత్తగా రాబోతున్న ఈ కాలేజీలలో తెలంగాణాకు సంబంధించిన విద్యార్థులకు నూతన నిబంధన ఏదైనా తీసుకువచ్చి వారికి ప్రత్యేకంగా లాభం చేకూరేట్లు ఏదైనా చేస్తున్నారా? చివరిగా మా వికారాబాద్‌కు కూడ మెడికల్ కాలేజీ మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అక్కడ చాలారోజుల నుంచి వివిధ హోదాల్లో టి.బి శానిటోరియంలో పనిచేస్తున్న 170 మంది సిబ్బంది ఉన్నారు. వారు తరతరాలుగా పనిచేసుకుంటూ వస్తున్నారు. వాళ్లంతా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ క్రిందకు వస్తారు కాబట్టి, వారిని వేరే ప్రాంతాలకు పంపకుండా డి.ఎం.ఇ క్రిందకు వారిని అబ్జార్బ్ చేసుకుని వారిని అక్కడే ఏదో రకంగా అడ్జస్టు చేసినట్లయితే ఉపయోగకరంగా అవుతుందని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, through you I would like to ask the Finance Minister as to what is the financial allocation made for setting up or starting these 21 new medical colleges, also what is the expenditure incurred for starting these 21 medical colleges and also Sir, the third question I would like to ask is what would be the additional financial burden on the Department of Health and Medical Education because of these new 21 medical colleges. Sir, I would also like to know from the Hon'ble Finance Minister, yesterday also I had asked the same question, what is the estimated amount for starting a new medical college and a hospital? What would be the total expenditure for salaries of teaching and non-teaching staff in these 21 medical colleges? Lastly, I would also like to know what would be

the total amount that would be incurred towards paying stipend to the undergraduates and post-graduates and also what would be the total amount incurred for the SRs and lastly what I would like to know from Hon'ble Finance Minister is, please let this House know as to what is the amount that the Government spends on making one doctor, what is the amount that the Government spends in making one post-graduate and what is the amount that the Government spends in making one super-specialist and also I would like to bring to your kind notice that right from the year 2020-21, 2021-22 and 2022-23, the scholarship has not been paid to the medical colleges. When would this be paid? The post-graduate students took admission in 2020 and they completed post graduate studies and still their fees is due to the colleges. Yesterday Hon'ble Minister Saheb was saying that we are paying the salaries. But here from last three years, it has not been paid. I can give an example of my own medical college, six crore rupees are due to Deccan College of Medical Sciences for the year 2020-21, 2021-22 and 2022-23 and also for the post-graduate. I hope that the Hon'ble Minister would give me specific reply for the questions raised.

جناب ٹی۔ ہریش راؤ(JANAB T.HARISH RAO): اکبر بھائی نے اتنے زیادہ سوالات پوچھے ہیں۔ اگر اس کو Short Discussion میں convert کر دیا جائے تو میں آدھا گھنٹہ تیاری کر کے جواب دے سکتا ہوں۔

You know Sir this is a Question Hour, but still I will try my best to answer all his questions.

అధ్యక్షా, గౌరవనీయులు గాదరి కిషోర్ గారు, డా. సంజయ్ గారు, డా. ఆనంద్ గారు, అక్బరుద్దీన్ ఒవైసీగారు షార్ట్ క్వశ్చన్స్ వేయడం జరిగింది. నిజంగా చెప్పాలంటే తెలంగాణ రాష్ట్రం వైద్య రంగంలో కూడా ఒక విప్లవాన్ని సృష్టించిందని చెప్పొచ్చు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసీఆర్ గారి నాయకత్వంలో వైట్ రివల్యూషన్, పింక్ రివల్యూషన్, గ్రీన్ రివల్యూషన్ మనం ఎలాగైతే సాధించామో ఈరోజు జిల్లాకొక ప్రభుత్వ మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసి వైట్ కోట్ రివల్యూషన్ని కూడా సృష్టించింది మన తెలంగాణ ప్రభుత్వం. ధాన్యం ఉత్పత్తిలో నెం.1 గా నిలిచాం, డాక్టర్ల ఉత్పత్తిలో కూడా తెలంగాణ నెం.1 స్థానంలో నిలవబోతోందని మేమెంతో సంతోషంగా ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను. ఒకప్పుడు మన పిల్లలు డాక్టరు చదవాలంటే ఒక కలలాగా ఉండేది. కానీ ఆ కలను నిజం చేశారు మన ముఖ్యమంత్రి కెసీఆర్ గారు. కొంతమంది పిల్లలు సీట్లు రాక ఎంతో వ్యయ ప్రయాసాలకు లోనై ప్రక్క రాష్ట్రాలకు, వివిధ దేశాలకు వెళ్ళి చదువుకునే పరిస్థితి ఉండేది. ఉక్రెయిన్, చైనా, రష్యాలకు వెళ్ళి చదవాలంటే అక్కడ భాషనేర్చుకుని ఆ భాషలో చదువుకుని ఎంత ఇబ్బందులు మన పిల్లలు పడ్డారో తెలియంది కాదు. కానీ ఈరోజు ముఖ్యమంత్రిగారు మన రాష్ట్ర అవసరాలకు తగినట్టు, కరోనా లాంటి వైరస్‌లు వచ్చినపుడు తట్టుకుని నిలబడే విధంగా ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ పెట్టారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నపుడు కనీసం ఒక జిల్లాకు ఒక డిగ్రీ కాలేజీ కూడా గత ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేకపోయాయి. రంగారెడ్డి జిల్లాలో ఒక్కప్రభుత్వ డిగ్రీ కాలేజీ లేకుండేది. ఇదే సభలో ఆరోజు మేము మాట్లాడినాము. గత ప్రభుత్వాలు 10 జిల్లాలు ఉన్న తెలంగాణలో ఒక జిల్లాకు ఒక డిగ్రీ కాలేజీ పెట్టలేకపోతే ఈరోజు 33 జిల్లాలుగా మార్చి ప్రతి జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ పెట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు చరిత్ర సృష్టించిన విషయాన్ని మీద్వారా గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను. రాష్ట్రం ఏర్పడ్డప్పుడు ఎం.బి.బి.ఎస్ సీట్లు 2850 ఉంటే ఈరోజు వాటిని 8515 సీట్లకు పెంచుకోవడం జరిగింది. పి.జి సీట్లు 1183 నుంచి 2890కు పెంచుకోవడం జరిగింది. ప్రభుత్వ రంగంలో ఈ విద్యా సంవత్సరంలో దేశం మొత్తంలో 2200 ఎం.బి.బి.ఎస్ సీట్లు ఏర్పడితే అందులో 900 ఎం.బి.బి.ఎస్ సీట్లు ఒక్క తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డాయి.

10.40 ఉ. అంటే దేశంలో వచ్చిన ఎంబిబిఎస్ సీట్లలో 43 శాతం ఒక్క తెలంగాణ రాష్ట్రంలో వస్తే, మిగతా 57 శాతంలో 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు అన్నీ కలిపి వాళ్లు 1300, ఒక్క తెలంగాణాలోనే 900 ఎంబిబిఎస్ సీట్లు మనం సాధించుకోవడం జరిగింది.

రాష్ట్రం ఏర్పడిన తరువాత మెడికల్ కాలేజీల సంఖ్య మూడు రెట్లు పెరిగింది. ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య మూడు రెట్లు పెరిగింది. అంటే అరవై ఏళ్లలో 2850 సీట్లుంటే, కేవలం ఈ తొమ్మిది సంవత్సరాలలో ఆ సంఖ్యను 8515 కి పెంచుకున్నాము. పీ.జి. సీట్లు రెండున్నర రెట్లు పెరిగాయి. సూపర్ స్పెషాలిటీ సీట్లు రెండున్నర రెట్లు పెరిగాయి. ప్రతి లక్ష జనాభాకు ఇరవై రెండు ఎంబిబిఎస్ సీట్లతో దేశంలో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉంది. అదే విధంగా పి.జి. సీట్లలో కూడా ప్రతి లక్ష జనాభాకు 8 పి.జి. సీట్లతో మన రాష్ట్రం దేశంలో రెండవ స్థానంలో ఉన్నటువంటి విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

గౌరవ సభ్యులు శ్రీ గాదరి కిషోర్‌గారు, అక్బరుద్దీన్ ఓవైసీగారు అడిగిన కొన్ని కామన్ క్వశ్చన్స్ కూడా ఉన్నాయి అధ్యక్షా. ఒక మెడికల్ కాలేజీ పెట్టడానికి ఎంత ఖర్చవుతుంది అన్నారు. వంద సీట్ల మెడికల్ కాలేజీ పెట్టాలంటే మూడు వందల కోట్ల రూపాయలు అవుతుంది అధ్యక్షా. 150 సీట్ల మెడికల్ కాలేజీ పెట్టాలంటే ఐదువందల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది, కాలేజీ ప్లస్ హాస్పిటల్ కలిపి. వంద సీట్ల మెడికల్ కాలేజీ ఉన్నచోట 430 పడకల ఆసుపత్రి ఉండాల్సిన అవసరముంటుంది. 150 సీట్ల మెడికల్ కాలేజీ అయినట్లయితే 650 పడకల ఆసుపత్రి అక్కడ ఉండవలసిన అవసరముంటుంది. అదే విధంగా ఒక డాక్టరుని చదివించడానికి ఎంత ఖర్చవుతుంది, మరి ఆ పిల్లలు ఎంత ఫీజు కడుతున్నారని కూడా గౌరవ సభ్యులు అడిగారు.

దేశంలోనే అతి తక్కువ ఎంబిబిఎస్ ఫీజున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ రాష్ట్రం ఒకటి అధ్యక్షా. కేవలం పిల్లలు పదివేల రూపాయల ఫీజు మాత్రమే కడతారు. పదివేల రూపాయల ఫీజుతో ఇవ్వాళ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పిల్లలు అడ్మిషన్ పొందడం జరుగుతున్నది. కాని ఒక ఎంబిబిఎస్ డాక్టరుని మనం తయారుచేయాలంటే, రాష్ట్రప్రభుత్వం ఒక విద్యార్థి మీద ముప్పై లక్షల రూపాయలు దాదాపుగా ఖర్చుపెడుతున్నది. అదే పి.జి. డాక్టరును తయారుచేయాలంటే 45 లక్షల రూపాయలను ఖర్చు పెడుతున్నది. సూపర్ స్పెషాలిటీ డాక్టరును తయారుచేయాలంటే దాదాపు 75 లక్షల రూపాయలను ప్రభుత్వం వారి మీద ఖర్చుపెట్టడం జరుగుతుంది.

అలాగే మా గౌరవ సభ్యులు గాదరి కిషోర్‌గారు ఇంకా స్పెసిఫిక్‌గా ఒకటి,రెండు విషయాలు చెప్పారు. వాటిని కూడా మేము దృష్టిలో పెట్టుకుంటాం. పి.జి. సీట్ల సంఖ్యను కూడా పెంచాలన్నారు. నేను ఇందాకే చెప్పాను పి.జి. సీట్లు కూడా రెండున్నర రెట్లు పెంచాం. అంతేకాకుండా రాబోయే రోజుల్లో పి.జి. సీట్లు పెంచడంలో ఏ డిపార్టుమెంట్లలో అయితే డిమాండ్ ఉందో ఆ డిపార్టుమెంట్లలోనే పి.జి. సీట్లు పెంచే దిశగా, అంటే భవిష్యత్తులో డిమాండ్ ఉన్న కోర్సులను మన ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుంది.

అలాగే సభ్యులు డా. సంజయ్‌గారు మా దగ్గర ఇంకొంచెం స్టాఫ్ అవసరముంది అన్నారు. దాదాపు 150 మంది ఈరోజు జగిత్యాల మెడికల్ కాలేజీలో పనిచేస్తున్నారు. ఇంకేదన్నా ఒకటి, రెండు డిపార్టుమెంట్లలో కొరతగా ఉంటే తప్పకుండా వాటిని నియమించడానికి ప్రయత్నం చేస్తాము. అలాగే సభ్యులు డా.ఆనంద్‌గారు మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థులకు సీట్లు వచ్చే విధంగా నిబంధనలను సవరిస్తారా అని అడిగారు. ఈ ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఉండే బి.కేటగిరి సీట్లను కచ్చితంగా తెలంగాణ పిల్లలకే ఇవ్వాలనే విధంగా నిబంధనలను సవరించడం ద్వారా మన పిల్లలకు ఎక్కువ సీట్లు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అదే విధంగా తెలంగాణ, ఆంధ్ర విభజన సందర్భంగా పది సంవత్సరాల పాటు 15 శాతం సీట్లు రెండు రాష్ట్రాల పిల్లలు పోటీపడే విధంగా అప్పుడు నిబంధన పెట్టారు. అయితే మేము ఏం ఆలోచించాం అంటే అధ్యక్షా 2014లో మన రాష్ట్రం ఏర్పడేనాటికి తెలంగాణలో 5 మెడికల్ కాలేజీలు ఉన్నాయి, ఆ ఐదు మెడికల్ కాలేజీల్లో మాత్రం ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు వచ్చి, పాల్గొనొచ్చు, రాష్ట్రం ఏర్పడిన తరువాత పెట్టుకున్న కాలేజీలు ఏవైతే ఉన్నాయో ఇక్కడ మాత్రం అచ్చంగా వంద శాతం తెలంగాణ పిల్లలకు అక్కరకు

వచ్చే విధంగా నిబంధనలను సవరించాం. తద్వారా కూడా మన పిల్లలకు సీట్లు ఎక్కువ రావడానికి ఉపయోగపడిందని మనవి చేస్తున్నాను.

తెలంగాణ టి.బి. శానిటోరియంకి సంబంధించి అది డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో ఉంటుంది. అక్కడ పనిచేసే సిబ్బంది సేవలను వాడుకోవాలి కాబట్టి, అక్కడ శానిటోరియం వాడనప్పుడు వారి సేవలు వృథాగా ఉండకుండా, వీలైనంత మేరకు వారి సేవలను ఉపయోగించుకుంటాం. వీలైనంత వరకు దగ్గర ఉండే విధంగా పరిసర ప్రాంతాల్లో వారిని సర్దుబాటు చేయడానికి మేము ప్రయత్నం చేస్తాము. అలాగే గౌరవనీయులు అక్బరుద్దీన్‌గారు చెప్పినదానికి కొన్ని వివరాలు నేను చెప్పగలిగాను. అదే విధంగా WHO నిబంధనల ప్రకారంగా ఒకలక్ష జనాభాకు ఎంతమంది డాక్టర్లుండాలని వారు అడిగారు. ప్రతి వెయ్యి మందికి ఒక డాక్టరుండాలని WHO నిబంధనలు చెబుతున్నాయి. తెలంగాణలో దాదాపు 40 వేల మంది డాక్టర్లు ఇప్పటికే రిజిస్టరయి ఉన్నారు. అంటే ఆల్‌మోస్ట్ WHO normsకు దగ్గరగానే మన తెలంగాణ రాష్ట్రం ఉంది, డాక్టర్ల సంఖ్య అందుబాటులో ఉందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా గౌరవనీయులు అక్బరుద్దీన్‌గారు financial allocationsగాని, additional financial burdenగాని, ఇంకా కొన్ని వివరాలు అడిగారు. తప్పకుండా వాటన్నిటిని తెప్పించి, వారికి రాతపూర్వకంగా నేను పంపిస్తానని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, through you I would like to once again bring to the notice of the Hon'ble Minister that out of the several questions which I have asked, only one question has been answered. The rest of the questions have not been answered. We are starting a new Medical College. So we need to have the financial allocation for the colleges. Anyway Hon'ble Minister saheb has said that he would send me the reply. I thank him for that. But at the same time, yesterday also I have raised a very important issue which is pertaining to A category of non minority colleges. Minority colleges have A category of 50% and non minority colleges have 60%.

Now the question is that

آپ non-minorities میں یہ 50% کے بجائے اور minorities میں 60% کے بجائے اس کی بات کرے---

The meritorious students are losing the opportunity. This has to be corrected by the State Government. Why minority colleges have been given 60% and non minority colleges have been given 50%? Sir, I am standing here and I am not saying that the 60% of minorities should be reduced. No, that is not what I am asking for. Minority students are getting benefitted. The fees for students belonging to A category is Rs.60,000/-. I mentioned about the same issue yesterday also. If we correct this, more than 300 meritorious students will get benefitted. Why are we not correcting this? Whether it is minority or non minority, private colleges are private colleges. Category distribution and percentage distribution should be equal. Why is it not equal? If this is corrected, many meritorious Hindu, Muslim, SC, ST, BC and tribal students will be benefitted. So we should correct this.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:– అధ్యక్షా నిన్న కూడా నేను గౌరవ మంత్రిగారిని చర్చ సందర్భంగా ఈ అంశం గురించి అడిగాను. ప్రభుత్వపరంగా పెట్టే మెడికల్ కాలేజీల్లో పిల్లలకు సీట్లు ఇస్తున్నారు. చాలా సంతోషం. పేద విద్యార్థులందరికీ సంపూర్ణంగా సీట్లు వచ్చే ఏర్పాటుచేయడం చాలా సంతోషకరం. అలాగే ప్రైవేటు కాలేజీల్లో కూడా, యూనివర్సిటీల్లో పెట్టే మెడికల్ కాలేజీల్లో ఆ సంఖ్యను 25 శాతానికి బదులు ఒక 50 శాతానికి పెంచండి. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ స్టూడెంట్స్‌కి కూడా పెంచండి. ఎందుకంటే ఈ రాష్ట్రం ప్రత్యేకంగా దళితులు, మైనారిటీలు, గిరిజనులు ఎక్కువగా ఉన్నటువంటి రాష్ట్రం. వాళ్లకి అవకాశాలు వచ్చేటట్లుగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ కంపల్సరీగా పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే స్టూడెంట్స్‌కి స్టైఫండ్ ఇచ్చే కార్యక్రమంలో భాగంగా అలోపతి,

పి.జి. మరియు హౌస్ సర్జన్స్‌గా చేసేవారికి ఏ రకంగానైతే స్టైపండ్ ఇస్తాఉన్నారో, హోమియోపతి, యునాని, ఆయుష్‌లో చదువుకునే విద్యార్థులకి కూడా, on par with Allopathi students, స్టైపెండ్ ఇచ్చేటట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో ఈ విధానం ఉన్నది. 2016 నుండి దీనిని కంటిన్యూ చేయడం లేదు. దయచేసి దీనిని పరిశీలించి, చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, గౌరవనీయులు అక్బర్‌గారు చెప్పినటువంటి మైనారిటీ మెడికల్ కాలేజీల విషయంలో ఇది మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాదు. ఇది గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నదే తప్ప, కొత్త నిర్ణయం కాదు. కాని, అక్బరుద్దీన్‌గారు నిన్న కూడా చెప్పారు. దీని మీద త్వరలోనే ఒక మీటింగ్ ఏర్పాటుచేసి, వీలైనంత త్వరగా దానిని పరిష్కరించే ప్రయత్నం చేస్తాము.

ఇకపోతే గౌరవనీయులు శ్రీ భట్టి విక్రమార్కగారు డీమ్డ్ యూనివర్శిటీల గురించి చెప్పారు. మన రాష్ట్రంలో మొత్తం 56 మెడికల్ కాలేజీలు ఉంటే, అందులో 28 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 27 ప్రైవేటు మెడికల్ కాలేజీలు, ఒకటి మాత్రం డీమ్డ్ యూనివర్శిటీ మెడికల్ కాలేజీ ఉంది.

10.50 ఉ. ఈ డీమ్డ్ యూనివర్సిటీలకు NMC (National Medical Commission) అనుమతి ఇవ్వడం జరుగుతుంది. దేశ వ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో ఏ పద్ధతైతే ఉన్నదో మన రాష్ట్రంలో కూడా అదే పద్ధతి NMC నిబంధనలకు అనుగుణంగా జరుగుతుంది. మన దగ్గర గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గీతం యూనివర్సిటీ అనే డీమ్డ్ యూనివర్సిటీకి అనుమతి ఇచ్చారు. గీతం యూనివర్సిటీకి ఏ విధివిధానాలు నిబంధనలు ఉన్నాయో మన రాష్ట్రంలో కొత్తగా వచ్చిన డీమ్డ్ మెడికల్ యూనివర్సిటీకి కూడా అదే విధివిధానాలు ఉంటాయనే విషయాన్ని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, through you I would like to request one thing. The seat allocation and counseling process is going on. Sir, when I say that minority colleges have 60% students belonging to A category for which the fees is Rs.60,000/- and non-minority colleges have students belonging to A category of only 50%. Because of this, more than 350 students will be losing an opportunity. The meritorious Hindu, Muslim, SC, ST and BC students will be losing an opportunity. The counseling process is going on. I am not standing here and requesting to reduce the 60% of minority colleges. No, let it be the same. But here I am saying that non-minority colleges are having only 50%. Because of that 300 meritorious students will have to forfeit their seat or will end up paying Rs.13.00 lakhs or Rs.14.00 lakhs per annum. This needs to be corrected. Today the counseling process is going on. Why is there a differentiation between minority and non minority students? Why should meritorious students end up paying lakhs of rupees? Let them have their seat in thousands of rupees.

صاحب! حکومت نے نئے میڈیکل کالجس قائم کررہی ہے۔ ایک کالج میں 150 سیٹس ہوتے ہیں۔ یہ دو نئے میڈیکل کالجس لانے کی طرح ہے۔ 150 کے دو نئے میڈیکل کالجس۔ آپ برائے مہربانی میری بات کو سمجھئے۔ آپ اس کو صحیح سمجھئے یا پھر counselling کو روک دیجئے۔

Correct this mistake or stop the counseling process and then let the students go on the web counseling. You should immediately stop the counseling.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, అక్బరుద్దీన్‌గారు చెప్పినట్లుగా మైనారిటీ కాలేజీలకు నాన్ మైనారిటీ కాలేజీలకు సంబంధించి గత కాంగ్రెస్ హయాంలోనే అది ఉన్నది కాబట్టి మేము మార్చలేమని మంత్రిగారు చెబుతున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు అప్పుడున్న వాటిలో చాలా వాటిని మనం కరెక్ట్ చేసుకుంటున్నాము. 50శాతం నుంచి నాన్‌మైనారిటీ కాలేజీలల్లో 60శాతం A -కేటగిరిలో పెడితే అది మెరిటోరియల్‌స్టూడెంట్స్ అయిన మన తెలంగాణ బిడ్డలకే ఉపయోగం. అందులో ఎస్సీ, ఎస్టీ, బిసీల మెరిటోరియస్ స్టూడెంట్స్ కూడా ఉంటారు. అందరికి ఉపయోగకరంగా

ఉంటుంది కాబట్టి కరెక్ట్ చేయండని చెబుతున్నాను. గీతం కాలేజీలో కూడా గత కాంగ్రెస్ హయాంలో పెట్టిన నిబంధనలే ఉన్నాయన్నారు. అవి మార్చండి, మనం ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నది ఎందుకు ఎక్కువ బెనిఫిట్స్ తెచ్చుకోవడానికే కదా. పాత దానిని ఫాలో కావాల్సిన అవసరం లేదు. దయచేసి మార్చవలసిందిగా నేను కోరుతున్నాను.

SRI T. HARISH RAO:- The issue was brought to our notice yesterday night itself. Before that we did not know. It was there since a long time. Yesterday night in the discussion Hon'ble Member has told me. We were in the House till 10.45 P.M. and we are here again by 10 A.M. How can I address the issue in such a short time? I promise him that today itself I will conduct a meeting and will talk to the Department. I will also take opinion of Legal Department. We will try to find a solution to the issue as early as possible.

MR.SPEAKER:- Question No. 1252, Minister for Energy.

సింగరేణి బొగ్గు గనుల వేలం

ప్రశ్న నెం.1252 (14) - సర్వశ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో సింగరేణి బొగ్గు గనులను వేలం వేస్తున్నారన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు కారణంగా బొగ్గు గనులలోని లక్షలాది మంది కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోతున్నారన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

ఇంధన శాఖా మంత్రి (శ్రీ జి.జగదీష్‌రెడ్డి):- (అ) లేదండీ. అయితే, తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి ప్రాంతంలో ఉన్న నాలుగు బొగ్గు బ్లాకులను కేంద్ర ప్రభుత్వం వేలం ద్వారా కేటాయింపులకు అవకాశం ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం మరియు సింగరేణి సంస్థ, 1957, ఎంఎండిఆర్ చట్టంలోని 17ఎ / 11ఎ విభాగం క్రింద తెలంగాణ రాష్ట్రంలో (గోదావరి వ్యాలీ బొగ్గు క్షేత్రాలు) ఉన్న బొగ్గు గనుల ప్రాంతాల రిజర్వేషను / కేటాయింపు కోసం కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల మంత్రిత్వశాఖను అభ్యర్థించారు. అయితే, కేంద్రప్రభుత్వం బొగ్గు గనుల మంత్రిత్వశాఖ కేటాయింపుకు ఒప్పుకోలేదు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పిన సమాధానం ప్రకారం 2015వ సంవత్సరంలో కేంద్రప్రభుత్వం MMDR చట్టాన్ని తీసుకొచ్చినప్పుడు, కోల్‌మైన్ ప్రైవేటీకరణకు సంబంధించిన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకు వచ్చినప్పుడు బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన 13మంది పార్లమెంట్ సభ్యులు దానిని సపోర్ట్ చేయడం, అందుకు సంబంధించిన అంశం విషయంలో దాని తదుపరి నాలుగు సింగరేణికి సంబంధించిన మైన్స్‌ను ఆక్షన్ చేయడానికి ముందుకు వచ్చారు. అది ఒక ప్రధానమైన అంశం. ఇప్పుడు ప్రభుత్వం ఏమి చేయబోతున్నది. దానిని ఆపివేయడానికి అంటే ప్రస్తుతానికి ఇప్పుడున్న పరిస్థితుల ప్రకారం ఆపేసి ఉంటారు. దాన్ని ముందురోజుల్లో ఏవిధంగా ఆపివేయడానికి ప్రయత్నం చేస్తారు.

రెండవది, సింగరేణి కాలరీలకు సంబంధించి మైనింగ్ డెవలపింగ్ ఆపరేటర్ క్రింద అనేక సింగరేణి గనులను ప్రైవేటు వ్యక్తులకు అందజేస్తున్నారు. జెన్‌కోకు ఇచ్చిన తాడిచర్ల బొగ్గు మైన్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పారు. ఇందారం ఓసి మైన్ ప్రైవేటు ఆపరేటర్ నడిపిస్తున్నారు. గోదావరిఖని 5 ఓసి మైన్ ప్రైవేటు ఆపరేటర్‌కు అప్పజెప్పారు. అదేవిధంగా సత్తుపల్లి సిహెచ్‌పి ..... దానికి తోడు నేడు శ్రావన్‌పల్లి, మందమర్రి, కోయగూడెం, సత్తుపల్లికి సంబంధించిన మూడవ మైన్ ఇవన్నీ కూడా ప్రైవేటు ఆపరేటర్లకు అప్పజెప్పే భాగంలో మొత్తం సింగరేణి అధికారికంగా ప్రైవేటీకరణ చేసినట్లు కనపడడం లేదు కానీ అనధికారికంగా మైన్ డెవలపింగ్ ఆపరేటర్లకు ఇచ్చి పూర్తి స్థాయిలో ప్రైవేటీకరణ కాబడుతున్నది. ఎందుకంటే సింగరేణి

కాలరీలు తెలంగాణకు సంబంధించిన ఒక ప్రధానమైన కోల్‌మైన్, నేడు ఉద్యోగాలు కరువైపోతున్నాయి. ప్రైవేటీకరణ చేసే MDO (Mine Developer and Operator) గా పని చేసే అనేక మంది ఉద్యోగుల విషయంలో వారిని సింగరేణి కాలరీస్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించడం జరుగుతుందా? MDO (Mine Developer and Operator) పని చేసే కార్మికసోదరున్ని సింగరేణి ఉద్యోగిగా గుర్తిస్తారా? వివిధ సింగరేణి మైన్స్‌లో పని చేస్తున్న అనేకమంది సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగులు చాలా రోజుల నుంచి పని చేస్తున్నారు. వారందరిని రెగ్యులరైజ్ చేయాలనే ఒక ఆలోచన రాష్ట్ర ప్రభుత్వ మదిలో ఉన్నదని అనేక సందర్భాలలో ప్రభుత్వ పరంగా వచ్చిన మాటలను గుర్తు చేస్తూ, ఎంతమందిని రెగ్యులరైజ్ చేస్తారు. 40వేల మంది ఉద్యోగులను ఏ సమయంలో రెగ్యులరైజ్ చేస్తారు. With your consent నేను ఎందుకు చెబుతున్నానంటే, చాలా సందర్భాలలో గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాను. మా ప్రాంతాలకు సంబంధించి అనేక గ్రామాలు .. సింగరెడ్డిపల్లెకి సంబంధించిన మిస్సింగ్ ఆర్ అండ్ ఆర్‌లు ఉన్నాయి. దాదాపు వంద కుటుంబాలకు ఇప్పటి వరకు ఆర్ అండ్ ఆర్ ఇవ్వలేదు. అడ్రియాల, రచ్చపల్లికి ఆర్ అండ్ ఆర్ ఇచ్చారు కానీ ప్లాట్లు ఇవ్వలేదు. ఎక్స్‌గ్రేషియా పరంగా ముందుకు తీసుకెళ్తున్నారు. సింగరెడ్డిపల్లె, మంగళంపల్లి, పెద్దంపేట, జల్లారం, చందనాపూర్ ఎస్సీ కాలనీలల్లో ఆర్‌అండ్ ఆర్ ఇవ్వలేదు. మీ దృష్టికి తీసుకొచ్చాము. గౌరవ మంత్రి హరీష్‌రావుగారు, గౌరవ మంత్రి ఈశ్వర్‌గారు వచ్చినప్పుడు లద్నాపూర్‌కు సంబంధించిన 283మంది displaced అంటే భూమిలిచ్చిన వారి గురించి వారి ముందు ప్రస్తావన తీసుకొనిరావడం జరిగింది. ఆర్ అండ్ ఆర్ గురించి కూడా స్పష్టత లేదు.

11.00 ఉ. చందనాపూర్‌లోని ఎస్సీ కాలనీలో మొన్న వర్షాలు వచ్చినప్పుడు కరెంటు తీయడం జరిగింది. మానవతా దృక్పథంతో కరెంటు ఇవ్వమంటే కూడా ఇవ్వలేని పరిస్థితిలో సింగరేణిలో ఉన్న అధికారులు ఆ విధమైన ప్రస్తావన తీసుకొస్తున్నప్పుడు R & R (Rehabilitation and Resettlement)ను ఎప్పటి వరకు అన్ని గ్రామాల్లో క్లియర్ చేయడం జరుగుతుంది? అదేవిధంగా సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ ఎప్పుడు చేస్తారు? Mine Developer and Operator (MDOs) గా పని చేసే అనేక మంది ఉదోగస్తులను రెగ్యులరైజ్ చేసి, సింగరేణి ఉద్యోగులుగా పరిగణిస్తారా, లేదా అని మీద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికి తలమానికం లాంటిది.

మిస్టర్ స్పీకర్:- అయ్యా భట్టిగారు, మీరు ప్రశ్నలు అడగండి, సమయం లేదు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, నేను మొదలుపెట్టకముందే ప్రశ్నలు అడగమంటున్నారు.

MR. SPEAKER : It is my suggestion.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అది కరెక్టు కాదు సార్, నేను మొదలు పెట్టకముందే మీరు అడగండి, అడగండని అంటే...

మిస్టర్ స్పీకర్:- నేను అందరికీ చెబుతున్నాను, మీ ఒక్కరికే కాదు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- నాకు తప్ప అందరికీ మాట్లాడే అవకాశమిస్తున్నారు. మీరు నన్నే restrict చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- సండ్రా వెంకటవీరయ్య గారికి చెప్పాను, అందరికీ చెప్పాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ఈ రాష్ట్రానికి ఉద్యోగాల గని లాంటిది. సింగరేణి గోదావరి వ్యాలిలో ఉన్న కోల్ మైన్స్‌కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు పరంగా టెండర్లు పిలుస్తోందని దానివలన సింగరేణికి నష్టం జరుగుతుందని మంత్రిగారు చెప్పారు. అందుకు మేము సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాం.

ఎందుకంటే, సింగరేణిని కాపాడుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉన్నది. పెద్ద ఎత్తున ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న స్థానికులకు ఉద్యోగాలు వస్తాయని ఆశతో ప్రభుత్వ రంగ సంస్థలు ఎదురు చూస్తున్నాయి. ప్రైవేటు పరంగా కావడం వల్ల ఈ సంస్థ బలహీనపడితే, రేపు పొద్దున స్థానికులకు ఉద్యోగాలు రావనే ఆందోళనతో పెద్ద ఎత్తున ఆ ప్రాంతంలో ఉన్న సింగరేణి కార్మికులు గాని, అక్కడ ఉన్న కుటుంబాలు గాని, యువకులు గాని ఆందోళన చెందుతున్నారు. దాంట్లో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఖమ్మం జిల్లా సత్తుపల్లికి సంబంధించిన బ్లాక్-3 బొగ్గు గనుల కోసం నిర్వహించిన వేలం పాట గాని, లేకపోతే ఇప్పటికే భద్రాద్రి జిల్లా కోయగూడెం గ్రామంలో ఉన్న గనిని 6వ సంస్థ దక్కించుకుందని చెబుతున్నారు. అలాగే సత్తుపల్లికి సంబంధించిన మూడూ కూడా చేయిదాటి పోతే సింగరేణికి మరింత నష్టం జరిగే అవకాశాలున్నాయి. రాష్ట్రం తరఫున, రాష్ట్రప్రభుత్వం తరఫున దీనికోసం పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలి, పోకుండా కాపాడుకోవలసిన అవసరం కూడా మనకు ఉంది.

అట్లాగే సింగరేణి కాలరీస్ బొగ్గు బావులకు సంబంధించి గతంలో ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాల్లో చెప్పారు. Opencast mines ఉండవు, సాధ్యమైనంత వరకు underground mines ఉంటాయని చెప్పారు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున opencast minesలో పోతున్న సందర్భంలో ఆయా పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామాలలోని ప్రజలకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పాం, అలా ఉద్యోగాలు కల్పించకుండా ఉండటం వల్ల చాలా గ్రామాలలోని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందుకు మీరు తగు చర్యలు తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను. ఉదాహరణకు మంచిర్యాల జిల్లాలోని సింగాపూర్, తాళ్లపల్లి, గుత్తరాంపల్లికి చెందిన opencast mines కి సంబంధించి అక్కడ ఉన్న ఇళ్లు, ఊరు అన్నీ కోల్పోయారు కాబట్టి వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వవలసిందిగా మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లగే మూడవ ముఖ్యమైన అంశం ఏమిటంటే, గతంలో సింగరేణి గనులకు సంబంధించి ఓవర్ బర్డెన్ వరకే ప్రైవేటు వారికి ఇచ్చేవారు. ఇప్పుడు శాంతిగని లాంటి దగ్గర కూడా బొగ్గు తీయడానికి ప్రైవేటు వారికి ఇస్తుంటే, పోను పోను ఏమవుతుంటే, ఈ ప్రభుత్వం రంగ సంస్థలు లేకపోతే ప్రభుత్వ ఉద్యోగాలలో రిక్రూట్‌మెంట్ ఉండదు. అందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ కుడా పోతుంది. ఈ ప్రైవేటు వాళ్లకు ఇవ్వడం వల్ల ఏమవుతుందంటే, వాళ్లు అతి తక్కువ ధరకు బయటి నుంచి లేబర్స్‌ను తీసుకువచ్చి..... సార్, నేను ఇన్నారం మైన్ దగ్గరకి పోయి అడిగాను, సింగరేణి ఉద్యోగికి రూ.45,000/-లు వస్తోంది, అదే ఉద్యోగానికి ప్రైవేటు వ్యక్తిని తీసుకొని రూ.12,500/-లు ఇస్తున్నాడట. అంటే శ్రమ దోపిడి జరుగుతుంది అధ్యక్షా, మన తెలంగాణ బిడ్డలదే. అదే సంస్థ మన దగ్గరే ఉంటే, మన బిడ్డలకు మన ఆస్తుల ద్వారా వాళ్లకి వచ్చే జీతాలు సంపూర్ణంగా ఉంటాయి కాబట్టి సింగరేణి కోల్ మైన్స్‌కి సంబంధించి బొగ్గు బావుల్లో బొగ్గును తీయడానికి ప్రైవేటు వాళ్లకి ఇవ్వకండి. సింగరేణి సంస్థ అనేది అత్యంత technical expertise ఉన్న సంస్థ. ఇది ఇప్పుడిది కాదు. బహుశ దేశంలోనే అతిపెద్ద technical expertise ఉన్న సంస్థ కాబట్టి దీన్ని కాపాడుకుందాం. మీరు OB గాని, బొగ్గు తీసే కార్యక్రమంలో గాని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వకుండా సింగరేణికే ఉంచే విధంగా చర్య తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను థాంక్యూ.

మిస్టర్ స్పీకర్:- కోరుకంటి చందర్‌గారు, ప్రశ్న అడగండి.

శ్రీ కోరుకుంటి చందర్:- ధన్యవాదాలు అధ్యక్షా. ఇంతకుముందు సింగరేణి సంస్థలో సర్వేలు చేసి, prospecting చేసి సింగరేణి మైన్స్ అన్నీ కూడా సింగరేణి మాత్రమే తీసుకునే పరిస్థితి ఉండేది. ఈ మధ్యకాలంలో 2015 సంవత్సరంలో MMDR (Mines and Minerals Development and Regulation)) Act రావడంతో బొగ్గు బావులను వేలం వేసే విధంగా కుట్ర జరుగుతోంది. దాని విషయంలో మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కేంద్ర

ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇలా జరగడానికి కారణం గతంలో కాంగ్రెస్ పాలనలో జరిగిన అవినీతి మూలంగానే ఈ యొక్క MMDR Act తీస్తున్నామని బిజెపి ప్రభుత్వం చెప్పడం జరిగింది. దీని మూలంగానే ఇవ్వాళ ప్రైవేటు పరం చేసే కుట్ర జరుగుతోంది. దానిమీదనే మేమందరం కూడా ఉద్యమాలు చేశాం. ప్రభుత్వం నుంచి లేఖ రాశాం. అలాగే సింగరేణి యాజమాన్యం కూడా ఈ యొక్క మైన్స్‌ని మేమే తీస్తామని చెప్పారు. మేము కూడా చెప్పేదేమిటంటే, ఈ మైన్స్‌ను తప్పకుండా సింగరేణి యాజమాన్యం లేదా ప్రభుత్వం ..... బిజెపి ప్రభుత్వం lignite mines ను ఎట్లాగైతే గుజరాత్ ప్రభుత్వానికి ఇచ్చిందో అలాగే మా సింగరేణి సంస్థకు గాని లేదా ప్రభుత్వానికి గాని ఇవ్వాలని ఈ సందర్భంగా మా సంస్థ ద్వారా, ప్రభుత్వం ద్వారా కోరుతున్నాను.

శ్రీ బాల్క సుమన్:- ధన్యవాదాలు అధ్యక్షా. 42 మైన్స్‌తో, 43 వేల మంది వర్కర్లతో, 33 వేల కోట్ల టర్నోవర్‌తో, రూ.2,200 కోట్ల లాభాలతో ఉన్న సంస్థ సింగరేణి సంస్థ. ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీ వాళ్లు మొసలి కన్నీరు కారుస్తున్నారు. సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసిందే వీళ్లు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలను పోగొట్టింది మీరు. కేసీఆర్ గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత మా ముఖ్యమంత్రి గారు వారసత్వ ఉద్యోగాలను తిరిగి పునరుద్ధరిస్తే 16 వేల మంది బిడ్డలకి ఉద్యోగాలొచ్చినాయి. మీరు అది మరచిపోకండి. మీరు మొసలి కన్నీరు కారిస్తే ఎవరూ నమ్మరు. సార్, సింగరేణి మీద కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే హక్కు లేదు. ఇప్పుడు మా చందర్ గారు చెప్పారు. ఆనాడు నేను పార్లమెంటు సభ్యుడిని. MMDR Act పార్లమెంటులో తెచ్చేటప్పుడు ఆనాటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. గతంలో ఉన్న కాంగ్రెస్ యుపిఏ ప్రభుత్వం బొగ్గు స్కామ్ చేసింది, ఇటువంటి స్కాములు జరగొద్దని యాక్టును తెస్తున్నామని ఆనాడు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పుడు నేను పార్లమెంటులో సభ్యుడిగా ఉన్నాను. మీ పాపాల వల్ల వచ్చిన కొత్త చట్టాలు. తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను. MMDR Actలో 3 క్లాజులున్నాయి. 1. ఏరియాస్ రిజర్వ్ చేయవచ్చు, 2. బ్లాక్స్ అలకేట్ చేయవచ్చు, 3. ఆ యాక్షన్ చేయవచ్చు. మా ముఖ్యమంత్రి గారు సింగరేణి ప్రాంతంలో నాలుగు బొగ్గు బ్లాకులను వేలానికి వేయకండి, ఎట్లాగైతే Gujarat Mineral Development Corporation కు lignite mines ని ఇచ్చారో, అలాగే మాకు కూడా MMDR Act ప్రకారం దాంట్లో ఉన్న ఏరియా రిజర్వ్స్ గాని, కోల్ బ్లాక్స్ అలకేషన్ గాని అనుసరించైనా మా సింగరేణి సంస్థకు బొగ్గు బ్లాకులు ఇవ్వాలని వారు లేఖ రాశారు. అయినప్పటికీ ఇవ్వలేదు. తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నదేమిటంటే, ఇప్పుడు లాభాల్లో 30 శాతం వాటా ఇచ్చుకున్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి. ఈ సింగరేణిలో బొగ్గు బ్లాకులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు వారికి అప్పచెబితే రేపటి రోజున సంస్థ టర్నోవర్ తగ్గుతుంది, సంస్థలో ఉద్యోగాలు పోతాయి, సంస్థకు ప్రాఫిట్‌లు తగ్గుతాయి కాబట్టి మా ప్రాంతానికి, మా ప్రాంత ప్రజానీకానికి బాగా నష్టం జరుగుతుంది. సింగరేణిలో 49 శాతం కేంద్ర ప్రభుత్వం వాటా ఉంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగు బొగ్గు బ్లాకుల వేలాన్ని ఆపడానికి, సింగరేణి సంస్థను బ్రతికించుకోవడానికి మా ప్రాంతంలోని బిడ్డలకు ఉద్యోగాలు వచ్చి, భవిష్యత్తులో సింగరేణి మరింతగా వెలగడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేందో తమరి ద్వారా మా సింగరేణి ప్రాంత కార్మికులకు ఈ సభ వేదిక ద్వారా ప్రభుత్వం, మంత్రిగారు సవివరంగా వివరిస్తే బాగుంటుందని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఇంకొక విషయం అధ్యక్షా. ఇందాక వారు ఇన్నారం, తాళ్లపల్లి గ్రామాలకు సంబంధించి మాట్లాడారు. గతంలో opencast ల సంస్కృతిని సింగరేణిలో తెచ్చిందే వీళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. సింగరేణిలో ప్రైవేటీకరణ ప్రక్రియను ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షా. సింగరేణిని నిర్వీర్యం చేసే ప్రయత్నం వీళ్లు చేస్తే, సింగరేణిలో కార్మికులను కాపాడుతున్న ప్రభుత్వం మాది. మీరు మొసలి కన్నీరు కారిస్తే కార్మికులెవరూ నమ్మరని తెలియజేస్తున్నాను.

11.10 ఉ. **శ్రీ నండ్ర వెంకటవీరయ్య:**- అధ్యక్షా, సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి సత్తుపల్లి ఓపెన్ వేలంలో కోట్ల రూపాయలు విలువ కలిగిన భూమిని రైతులు త్యాగం చేస్తున్నారు. అనేక రకాలుగా ఇన్వెస్టిగేషన్ చేసి బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని గుర్తించి, సింగరేణి సంస్థ పెద్దఎత్తున డబ్బులు వెచ్చించి బొగ్గు నిక్షేపాలు కనుగొన్న తర్వాత అత్యంత దుర్మార్గంగా కేంద్రప్రభుత్వం నాలుగు బ్లాకులను వేలం వేయడం అందులో మా సత్తుపల్లి కూడా ఉన్నది. మేము గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, ఇప్పటికే పెద్దఎత్తున మనం ఆందోళనను తెలియజేశాము. కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొనిరావడానికి సింగరేణి సంస్థను బ్రతికించడానికి సత్తుపల్లిలో మరియు ఇతర ప్రాంతాలలో వేలం వేయడాన్ని ఆపివేయడానికి తీసుకుంటున్న చర్యలను వివరించాలని తమరి ద్వారా గౌరవమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి:- అధ్యక్షా, నా నియోజకవర్గం భూపాలపల్లిలో సింగరేణి విస్తరించి ఉన్నది. ఓపెన్‌కాస్ట్ మైనింగ్, అండర్‌గ్రౌండ్ మైనింగ్స్ ఉన్నాయి. సింగరేణి బ్రతకాలంటే సింగరేణికి బొగ్గు బ్లాకులను కేటాయించాలి. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం వల్ల సింగరేణి భవిష్యత్తు దెబ్బతినే అవకాశం ఉన్నందున ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం తరపున శాసనసభ్యులుగా మేము అనేక ఉద్యమాలు, ధర్నాలు చేశాము. అయినప్పటికీ కేంద్రప్రభుత్వానికి ఎలాంటి చలనము లేదు. ఇప్పటికైనా రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా మరొక్కసారి రెజల్యూషన్ చేసి కేంద్రప్రభుత్వానికి సింగరేణికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు బ్లాకులన్నింటిని ఏకగ్రీవంగా సింగరేణికే కేటాయించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.దివాకర్‌రావు:- అధ్యక్షా, సింగరేణి కాలరీస్ ప్రైవేటీకరణ విషయంలో ఇందాక సభ్యులు మాట్లాడినట్లుగా ఈ ప్రభుత్వం కాదు, 2004వ సంవత్సరంలో తాళ్లేపల్లి, సింగాపూర్‌లో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రైవేటీకరణ చేయడం జరిగింది. కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో సింగరేణి కాలరీల కోసం పెద్దఎత్తున ఖర్చు పెట్టి బ్లాక్స్ మాకే ఇవ్వాలని సింగరేణి సంస్థ కోరింది కానీ బీజేపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే దిశగా ప్రయత్నం చేస్తున్నది. ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో మేమంతా ఎట్టిపరిస్థితులల్లో ప్రైవేటీకరణ చేయడానికి వీల్లేదు సింగరేణి సంస్థకే ఇవ్వాలి, సింగరేణి సంస్థ బాగా నడుస్తున్నదని శాసనసభ్యులమంతా చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా సింగరేణి సంస్థకే బ్లాక్స్ ఇవ్వాలని కేంద్రప్రభుత్వానికి రాయడం జరిగింది. ఈ సందర్భంలో మేము కూడా పోరాడుతున్నాము. సింగరేణి సంస్థ బాగుపడాలంటే, ఆ బ్లాకులను సింగరేణి సంస్థకే ఇవ్వాలి తప్ప ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వకూడదని నేను కోరుతున్నాను.

శ్రీ జి.జగదీష్‌రెడ్డి:- అధ్యక్షా, సింగరేణి కావచ్చు, ఆర్‌టిసి కావచ్చు, మరొకటి ఏదైనా రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ప్రభుత్వ రంగ సంస్థలను బ్రతికించుకోవాలని కోరుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి ఈ దేశంలో ఒక్క కేసీఆర్‌గారు మాత్రమే. ముఖ్యమంత్రిగారు ఆర్‌టిసి విషయంలో తీసుకున్న చర్యలకు సంబంధించి ఈ రోజు చూశాము. అలాగే విద్యుత్తు విషయానికి సంబంధించి..... విద్యుత్తు సంస్థలను ప్రైవేటీకరించడానికి కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాన్ని గట్టిగా వ్యతికించిన ముఖ్యమంత్రి కూడా కేసీఆర్‌గారే. సభ్యులందరూ ఏ విధంగా అయితే ఆందోళన చెందుతున్నారో.. పెద్దలు భట్టిగారు, శ్రీధర్‌గారు కూడా అడిగిన విషయాలకు సంబంధించి ఎమ్ఎమ్‌డిఆర్ కావచ్చు, ఓపెన్‌కాస్ట్‌కు సంబంధించి కావచ్చు, 2005వ సంవత్సరంలో ఈ ప్రక్రియ ప్రారంభమైనది. అంటే అప్పుడు రాష్ట్రంలో, కేంద్రంలో రెండు చోట్ల ఏ ప్రభుత్వాలు ఉన్నాయో అందరికి తెలుసు. కోల్‌ఇండియాకు సంబంధించిన నిబంధనలన్నీ తయారు చేసింది ఆ రోజే. నేడు రాష్ట్రాలల్లో ఎక్కడ ఏమీ చేయాలన్నా రాష్ట్ర ప్రభుత్వంగా మనకున్న అధికారాలు పరిధిలోకి సంబంధించి చివరి క్షణం వరకు కూడా ముఖ్యమంత్రిగారు వీటిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఒక్కసారి కేంద్రప్రభుత్వ జోక్యం వచ్చిన తర్వాత

కేంద్రప్రభుత్వ చట్టాలే ప్రివేల్ అవుతాయన్న సంగతి అందరికి తెలుసు, వాళ్లకు కూడా తెలుసు. విద్యుత్తు చట్టాలనైతేనేమి, కోల్ ఇండియా మినరల్స్‌కి సంబంధించినైతేనేమి కేంద్ర చట్టాలే ప్రివేల్ అవుతాయి. ఓపెన్ కాస్ట్‌లకు సంబంధించి 2005వ సంతస్సరంలో ప్రారంభమైనదే తప్ప కొత్తగా దానికి చట్టంలో మార్పు రాలేదు. కేంద్రం మళ్లీ దానికి అనుకూలంగా వాటిని ఆపడానికి ప్రయత్నం చేయలేదు. పైగా ఇంకా దానికి మించి ఓపెన్ ఆక్షన్ చేయాలని 2015వ సంవత్సరంలో చట్టంలో మార్పు తీసుకొచ్చారు. దాని ప్రకారం తప్పకుండా ఆక్షనే చేయాలనే నిబంధన లేదు. అందులో కూడా 2015వ సంవత్సరంలో తీసుకొచ్చిన ఎన్ఎమ్‌డిఅండ్‌ఆర్ చట్టం ప్రకారం గతంలో 1957వసంవత్సరం చట్టంలో ఉన్న దాని ప్రకారం ఉన్న ప్రాంతాలల్లో సెక్షన్ 17A2లో ఇవ్వబడిన రిజర్వేషన్ ప్రకారం అక్కడ ఉన్న వాళ్లకే ఇవ్వవచ్చు ప్రభుత్వ సంస్థలే కావచ్చు, అదేవిధంగా సెక్షన్ 11Aప్రకారం అలకేషన్ కూడా ఇవ్వవచ్చు. మూడవది వాళ్లు ఆరోజు తీసుకొచ్చిన మార్పు వేలం పాట ద్వారా కూడా చేయవచ్చు. వాస్తవానికి గతంలో ఉన్న చట్టం ప్రకారం 74లో జరిగిన త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం SCCLకి రాష్ట్రప్రభుత్వానికి కేంద్రప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం తప్పకుండా సింగరేణి ప్రాంతంలో ఉన్న గనులు ఏవీ కూడా సింగరేణికే ఇవ్వాలి, దానికి సంబంధించిన అన్నీ బొగ్గును కనుక్కోవడానికి కావాల్సిన పరిశోధనలకు సంబంధించిన అంశాలు, ఇతర అన్ని అంశాలకు సంబంధించి పూర్తిగా సింగరేణికే ఇవ్వాలని ఉన్నది. దాని ప్రకారం మనకు రక్షణ ఉంటుందని మనం భావించాము. కానీ దురదృష్టవశాత్తు ఆ పై రెండు నిబంధనలు పట్టించుకోకుండా మూడవ నిబంధనను వాడుకొని కేంద్రప్రభుత్వం ఆ ప్రాంతంలో ఉన్న బొగ్గు నిక్షేపాలను ఓపెన్ ఆక్షన్ ద్వారా ఎవరికైనా ఇవ్వవచ్చు, బిడ్‌లో ఎవరు పాల్గొంటే వాళ్లకు ఇవ్వవచ్చు అని పిలిచారు. అందులో మన ముఖ్యమంత్రిగారు డిసెంబర్ 07, 2001లో స్వయంగా ప్రధానమంత్రిగారి జోక్యాన్ని కోరుతూ ప్రధానమంత్రిగారికి ఉత్తరం రాశారు. ఇది రాష్ట్రప్రభుత్వంగా గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యకు సంబంధించి వారికి తెలియజేస్తున్నాను. త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం సింగరేణికి హక్కు ఉన్నదని స్పష్టంగా చెప్పారు. పైగా ఇందులో కేంద్రప్రభుత్వ వాటా కూడా ఉన్నది. సింగరేణి చాలా గొప్పగా భారతదేశంలోనే అన్ని సంస్థలకు ఆదర్శంగా ఉండే పద్ధతుల్లో పని చేస్తున్నది. కార్మికులకు సంబంధించి దేశంలో ఎక్కడ ఇవ్వని విధంగా అన్ని రకాల రక్షణలు చేస్తూ బోనస్‌లు ఇస్తూ లాభాల్లో వాటాలు పంచుతూ ఒక అద్భుతమైన పనితీరు ఇస్తున్న సంస్థ కాబట్టి దీనిని బ్రతికించుకోవడానికి మీరు కూడా జోక్యం చేసుకోవాలని స్వయంగా గౌరవముఖ్యమంత్రిగారే ప్రధానమంత్రిగారికి ఉత్తరం రాస్తే దానికి తిరుగుగా మోడీగారు వారు ఆ కేంద్రమంత్రిగారికి పంపిస్తే ఆ కేంద్రమంత్రిగారు తిరిగ్గా మీరు ఆక్షన్‌లో పాల్గొంటే మీకే ఉపయోగపడుతాయి మీరు పాల్గొనండి అని 2023,జనవరిలో మళ్లీ ఉత్తరం రాశారు. స్పష్టంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఎట్టిపరిస్థితులల్లో కూడా ఆక్షన్‌లో పాల్గొనము. మాకు ఇవ్వాల్సిందే మా ఒప్పందం ప్రకారం అని చెప్పి మనం అదే స్టాండ్ మీద ఉన్నాము. దానిలో గౌరవ సభ్యులకు తెలియజేసేదేమంటే ప్రశ్నలోనే చిన్న కన్ఫ్యూజన్ ఉన్నది. సింగరేణికి సంబంధించిన ఏ గని కూడా వేలంలో ఇవ్వడానికి ఎవ్వరికి అధికారం లేదు కానీ ఆ ప్రాంతంలో ఉన్న ఇతర నిక్షేపాలను ఇచ్చేదానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. తప్పకుండా దాన్ని రాష్ట్రప్రభుత్వంగా అడ్డుకొని తీరుతాము. అందులో సందేహమేమి లేదు. మన కార్మికులు, ఆప్రాంత ప్రజలు ఎవ్వరూ ఎటువంటి ఆందోళన చెందేపని లేదు. ఎందుకంటే మరో 20ఏండ్లు అయినా మేమే అధికారంలో ఉంటాము కాబట్టి ఎవ్వరు బాధ పడే పనిలేదు. వాళ్లు పొరపాటున కల కంటున్నట్లు ఉన్నారు. వాళ్లు అధికారంలోకి వస్తే మాత్రం మళ్లీ అన్నీ పోతాయి. అది వాస్తవమే కానీ మనమే ఉంటాము. మనమే కాపాడుతాము. అందులో ఎటువంటి సందేహం లేదు.

11.20 ఉ. శ్రీధర్ బాబుగారు ఉద్యోగాలకు సంబంధించి కూడా అడిగారు, మీకు కూడా తెలుసు, వారి కాలంలోనే జరిగింది. ప్రైవేటు కంపెనీలలో పని చేసే వర్కర్లను ప్రభుత్వం పర్మినెంట్ చేయడం సాధ్యం కాని విషయం, అది ప్రపంచంలో ఎక్కడా కూడా జరగదు. వారికి ఏదైనా సొంతంగా కంపెనీ ఉంటే వారి కంపెనీలోని వర్కర్లను ప్రభుత్వం ఎలా పర్మినెంట్ చేస్తుంది, అది సాధ్యం కాని విషయం. ఓపెన్‌కాస్ట్ కొరకు భూములు కోల్పోయిన కుటుంబాలు ఏవైతే ఉన్నాయో ఆ కుటుంబాలకు పూర్తి రక్షణ కల్పిస్తున్నాము, తప్పకుండా ఆ కుటుంబాలలో ఉన్న వారి అర్హతలను బట్టి ఉద్యోగాలు ఇస్తున్నాము, ఎక్కడ కూడా చిన్న ఇబ్బంది లేకుండా అంతటా ఇచ్చాము. R&R కు సంబంధించిన విషయంలో కూడా ఇప్పటికే సంబంధిత కలెక్టర్ల దగ్గర డబ్బులు డిపాజిట్ చేశాము, అవి కూడా తొందరలోనే వారికి అందజేయబడతాయి. అక్కడ చిన్న చిన్న లీగల్ ప్రాబ్లమ్స్ ఉండడం వల్ల ఆలస్యం జరిగినట్లు ఉంది, మేము సింగరేణి డబ్బులను ఇప్పటికే కలెక్టర్లకు అందరికీ పంపించడం జరిగింది. అక్కడ ఏదైనా చిన్న చిన్న సాంకేతిక సమస్యలుంటే సభ్యులు కూడా ఫాలోఅప్ చేయండి తప్పకుండా వాళ్లకు న్యాయం చేద్దాం అందులో సందేహమేమీ లేదు. గౌరవ సభ్యులు కానీ, సభ ద్వారా సింగరేణి ప్రాంత ప్రజలకు కూడా మేము విజ్ఞప్తి చేస్తున్నాము. కొఆర్డినేటర్‌గారు ఉన్నంత వరకు ఇక్కడ ఎట్టి పరిస్థితులలో వేలంలో బయటి వాళ్లు తీసుకుండా ప్రయత్నం చేస్తున్నాము, ఇప్పటివరకు నాలుగు సార్లు వేలానికి పిలిచినా ఎవరూ రాలేదు. ఒక్క గనికి ఎవరో టెండర్ వేశారు కానీ, వాళ్లు మెక్కి వెళ్లారు. ఎవ్వరికీ ఇవ్వలేదు. అవి చేయడానికి మనకు మాత్రమే వైబుల్ అవుతాయి తప్ప ఇతరులు చేయడానికి సాధ్యం కూడా కాదు. ముఖ్యమంత్రిగారు ఎంత ఫర్మ్‌గా ఉన్నారో అక్కడి వాళ్లకు, ప్రైవేట్ ఓనర్లకు కూడా తెలుసు కాబట్టి ఎవరూ ఆ సాహసం చేయరు, బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంతకాలం సింగరేణి కాలరీస్ బతికే ఉంటాయి, బ్రహ్మాండంగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉంటాయి ఇందులో ఎవరికీ ఎటువంటి సందేహం కూడా అవసరంలేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

తలసరి ఆదాయం పెరుగుదల

ప్రశ్న నెం. 1266(15) – సర్వ శ్రీ బాల్క సుమన్, ఆరూరి రమేష్, మర్రి జనార్ధన్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు:– గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాధానం తెలియజేస్తారా;

అ) తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ అగ్ర స్థానానికి చేరుకున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు):– (అ) లేదండి.

ఆ) ప్రస్తుత ధరలలో రూ.3,12,398/–లతో 2023, ఆగష్టు 1వ తేదీ నాటికి MOSPI విడుదల చేసినట్లు 2022–23 తాత్కాలిక అంచనాల సమాచారం ప్రకారం తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలో ఉంది.

ఇ) **గ్రామీణ ఆర్థిక వ్యవస్థ**:

సాగునీటి సదుపాయాల అందుబాటు మెరుగుదలపై సారించిన సమగ్రదృష్టి జలమనరుల పునరుద్ధరణ కోసం చేపట్టిన లక్షిత ప్రాజెక్టులు, వ్యవసాయ వినియోగదారులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాను కల్పించడం, వ్యవసాయ క్షేత్ర కార్యకలాపాల యాంత్రీకరణ వంటి ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల ఆర్థిక వ్యవస్థ అనేక రంగాలలో కనబరచిన ఉత్తమ పనితీరు కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల పనులకు వీలుకల్పించే ప్రాథమిక రంగంలో గణనీయమైన అభివృద్ధికి తోడ్పడింది.

పట్టణ ఆర్థిక వ్యవస్థ:

TS-iPASS వంటి వ్యాపార సంస్కరణలు, ఔత్సాహిక పారిశ్రామిక వేతల కోసం టి–ఐడియా, టి–ప్రైడ్ వంటి పథకాలు, పారిశ్రామిక ఆరోగ్య కేంద్రాలు, టిఎస్–గ్లోబల్

లింకర్‌లతో పాటు MSME రంగానికి బహుళ చర్యలు, ప్రభుత్వం చేపట్టిన సాప్, సాపీయో అనలటిక్స్ వంటి ప్రైవేటు కంపెనీలతో గల భాగస్వామ్యం పారిశ్రామిక రంగాన్ని పటిష్ట పరచిన పర్యవసానంగా వృద్ధికి దోహదపడింది.

IT/ITeS రంగాలను మరియు విజ్ఞానంలో విజయవంత పెట్టుబడులను ప్రోత్సహించడానికి "తెలంగాణ ఐటి పెట్టుబడి విభాగ" స్థాపనతో సమాచార సేవారంగంలో వృద్ధిని పునరుద్ధరించే లక్ష్యంతో ఉన్న ప్రభుత్వ ప్రత్యక్ష విధానాల పర్యవసానంగా తెలంగాణలో ఉత్పత్తి చేయబడిన సేవల డిమాండ్‌లో బలమైన పునరుజ్జీవనం, మౌలిక సదుపాయాల డేటా మరియు టెక్నాలజీ సంబంధిత విధానాలు సేవా రంగంలో అద్భుతమైన వృద్ధిని సాధించాయి.

శ్రీ బాల్క సుమన్:- అధ్యక్షా, భారతదేశంలో నూతన రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ అతి తక్కువ సమయంలో తలసరి ఆదాయంలో అగ్రభాగానికి చేరుకోవడం ఏ రకంగా సాధ్యమైంది. 2013 నాడు మన తలసరి ఆదాయం ఎంత? ఈ రోజు మన తలసరి ఆదాయం ఇంత పెద్ద ఎత్తున పెరగడానికి కారణాలేంటో తమరి ద్వారా మంత్రిగారి నుండి సమాధానాన్ని ఆశిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏ ఏ రంగాల మీద శ్రద్ధ పెట్టింది? మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన తలసరి ఆదాయం ఎంత? రాష్ట్రం యొక్క GSDP వృద్ధి రేటు ఎంత? At the same time 2014లో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ తొమ్మదిన్నర సంవత్సరాల కాలంలో మన తలసరి ఆదాయం మన GSDP వృద్ధి రేటు ఎంత? ఈ తొమ్మదిన్నర సంవత్సరాల కాలంలో భారతదేశం తలసరి ఆదాయం GDP గానీ, GDP వృద్ధి రేటు, కేంద్ర ప్రభుత్వ పనితీరు, మన పనితీరు రెండూ కూడా కంపేర్ చేసి చెబితే ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుంది కాబట్టి మీ నుండి గౌరవ మంత్రిగారి సమాధానాన్ని ఆశిస్తున్నాను.

శ్రీ ఆరూరి రమేష్:- అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారిని మూడు ప్రశ్నలు అడుతున్నాను. రాష్ట్రాల తలసరి ఆదాయం ఈ రాష్ట్రప్రభుత్వం, ఈ రాష్ట్రఅధికారులు అంచనా వేస్తారా లేదా కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ అధికారులు అంచనా వేస్తారా అదే విధంగా తలసరి ఆదాయం వృద్ధి రేటులో జాతీయ సగటు కంటే మన రాష్ట్రం వృద్ధి రేటు ఎక్కువ ఉందా, తక్కువ ఉందా? గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. 2014 ముందుతో పోలిస్తే 150 శాతం మన రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరిగిందని చెబుతున్నారు, అది వాస్తవమేనా? పెరగడానికి ఈ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఏమిటి? తలసరి ఆదాయం ఈ రాష్ట్రంలో అద్భుతంగా పెరుగుతుంటే ప్రతిపక్షాలు రాష్ట్రం అప్పులపాలవుతుందని మాట్లాడుతున్నారు. రాష్ట్ర అప్పులపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. మోడీ కేంద్ర ప్రభుత్వం, సెస్సులు, సర్‌ఛార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే ప్రయత్నం చేస్తుంది. GST పరిహారం కూడా కేంద్రం మన రాష్ట్రానికి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుంది వాస్తవమేనా? ఇప్పటివరకు ఎంత GST పరిహారం మన రాష్ట్రానికి కేంద్రం బాకీ ఉన్నదో గౌరవ మంత్రిగారు తెలియజేయాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, తలసరి ఆదాయం మీద ప్రతిపక్షాలు చాలా అపోహలు సృష్టిస్తున్నాయి. మీ ద్వారా మంత్రిగారిని నేను అడగదల్చుకున్నది ఒకటే.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మన రాష్ట్రం ఏ స్థానంలో ఉంది, ఇప్పుడు ఏ స్థానంలో ఉందో చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ తలసరి ఆదాయం వృద్ధి రేటు కొనసాగించడానికి గతంలో తెలంగాణ రాష్ట్రం భారతదేశంతో పోలిస్తే మన రాష్ట్ర వృద్ధి రేటు ఎంత, మిగతా రాష్ట్రాల వృద్ధి రేటు ఎంతనో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయంలో దేశంలోనే అగ్రస్థానంలోకి చేరుకున్న విషయం వాస్తవమేనా? ఆ వృద్ధి రేటు సాధించడానికి ఆయా రంగాలలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏ ఏ రంగాల మీద శ్రద్ధ చూపించడం వలన ఈ రాష్ట్ర ఆదాయం పెరిగిందో తెలపాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్ రావు:– గౌరవ సభ్యులు సుమన్‌గారు, ఆరూరి రమేష్ గారు, మర్రి జనార్ధన్ రెడ్డి గారు దాదాపుగా ఒకే రకమైన ప్రశ్నలు వేయడం జరిగింది. కానీ ఈ రోజు మనం ఒక విషయాన్ని చాలా గొప్పగా చొప్పుకోవాల్సి ఉంది, అదేమిటంటే దేశంలో అతి తక్కువ వయస్సున్న కొత్త రాష్ట్రమైనప్పటికీ ఇవాళ దేశంలోని మిగతా రాష్ట్రాలకంటే అద్భుతమైన పనితీరుతో, పర్‌క్యాపిటా ఇన్‌కమ్‌లో దేశంలో అగ్రభాగాన నిలిపిన ఘనత మన ముఖ్యమంత్రి కెసిఆర్‌గారిదని చెప్పుకోక తప్పదు. ఎందుకంటున్నానంటే ఈ రోజు పర్‌క్యాపిటా ఇన్‌కమ్ అనేటటువంటిది.... సభ్యులు రమేష్‌గారు కూడా అడిగారు ఇది ఎవరు నిర్ణయిస్తారని? పర్‌క్యాపిటా ఇన్‌కమ్‌ను మనం నిర్ణయించం. ఇది కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు అందరూ కలిసి దేశం మొత్తానికి, ఆయా రాష్ట్రాలకు సంబంధించి వారు నిర్ణయించడం జరుగుతుంది. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన వివరాలలో చూసినప్పుడు చిన్న రాష్ట్రాలు సిక్కిం, గోవా రాష్ట్రాలను పదిలిపెడితే ఇవాళ దేశంలో ప్రథమ స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలపడ్డదని చెప్పుకోకతప్పదు. మన రాష్ట్రం ఏర్పడ్డనాడు ఈ తెలంగాణ పదవ స్థానంలో ఉంటే ఈ రోజు మూడవ స్థానంలోకి వచ్చాము. మనపైన ఉన్నవి రెండు చిన్న రాష్ట్రాలు వాటి పనితీరుకు, అక్కడ ఉండే జనాభాకు మన రాష్ట్రానికి పొంతన ఉండదు. అయినప్పటికీ ఆనాడు పదవ స్థానంలో ఉంటే ఇవ్వాళ మూడవ స్థానంలోకి వచ్చాము. వరుసగా ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క రాష్ట్రాన్ని దాటవేస్తూ తెలంగాణ రాష్ట్రం పైకి వచ్చింది. గత తొమ్మిది సంవత్సరాలలో హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, ఉత్తరాఖండ్, హర్యాణా ఈ ఎనిమిది రాష్ట్రాలను దాటవేసి పై భాగంలోకి ఈరోజు మనం వచ్చామంటే ఇది గౌరవ ముఖ్యమంత్రి గారి కృషి, వారి పనితీరు అని చెప్పుకోక తప్పదు. ఇది ఒక ప్రణాళికాబద్ధమైన పని. మన పనితీరుకు ఇదొక గీటురాయి. పర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరగడమంటే ఇది ప్రభుత్వ పనితీరుకు ఒక గీటురాయిగా మనం చెప్పుకోవచ్చు. ఇది ముఖ్యంగా రాష్ట్రం యొక్క జిఎస్‌డిపి పెరుగుదల మీద ఆధారపడి ఉంటుంది. ఈ జిఎస్‌డిపి ఏ రంగాల మీద పెరుగుతుంది, ఎలా పెరుగుతుంది అన్నప్పుడు ప్రధానంగా నాలుగైదు రంగాలు ఉంటాయి. అందులో ఒకటి రూరల్ సెక్టార్. రూరల్ సెక్టార్‌లో అగ్రికల్చర్ గాని క్రాప్స్, లైవ్ స్టాక్, ఫారెస్టు, ఫిషింగు వంటి సెక్టార్లు ఉంటాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్దఎత్తున ప్రాజెక్టులను కట్టడం, రైతులకు ఉచిత కరెంటును ఇవ్వడం, రైతుబంధు లాంటి పథకాన్ని తీసుకురావడం, పండిన పంటనంతా కొనడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కారణమైంది. రైతుల ఆదాయం పెరగడానికి అది దోహదపడింది. తద్వారా మన రాష్ట్ర జిఎస్‌డిపి పెరిగింది. తద్వారా ఈరోజు మన పర్ క్యాపిటా ఇన్‌కమ్ కూడా పెరగడం జరిగిందని చెప్పుకోవచ్చు.

అదే విధంగా టిఎస్ఐపాస్ అనే ఒక అద్భుతమైన పాలసీని తీసుకొచ్చి ఇండస్ట్రీ ఫ్రెండ్లీగా ప్రభుత్వం పనిచేయడం ద్వారా మన దగ్గర అత్యంత వేగంగా అనుమతులు ఇవ్వడం మూలంగా పెద్దఎత్తున పెట్టుబడులను మనం ఆకర్షించడం ద్వారా ఇండస్ట్రీ కూడా బాగా పెరిగింది. మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ కూడా బాగా పెరిగింది. ఐ.టి రంగంలో దేశంలోనే అతి ఎక్కువ ఉత్పత్తులను సాధిస్తూ దేశంలోనే ప్రథమ స్థానంలో ఐ.టి రంగం నిలబడటం జరిగింది. సర్వీస్ సెక్టార్‌లో కూడా చాలా గణనీయమైన వృద్ధిని తెలంగాణ రాష్ట్రం సాధించింది. ఇటు సర్వీస్ సెక్టార్ గాని అటు మ్యాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్ గాని అదే విధంగా అర్బన్ ఎకానమీని బాగా ఇంప్రూవ్ చేయడం ద్వారా కూడా ఈరోజు మన పర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరగడానికి దోహదపడిందని చెప్పుకోవచ్చు. అంటే ఏ ఒక్క రంగంలోనో కాకుండా సమున్నతమైన అన్ని రంగాలలో ఒక వృద్ధిని గౌరవ ముఖ్యమంత్రిగారు సాధించడం వల్ల ఇవ్వాళ దేశంలో మనం ఎనిమిది రాష్ట్రాలను దాటవేసి పర్ క్యాపిటా ఇన్‌కమ్‌లో దేశంలో మూడవ స్థానంలో నిలిచిన ఘనత తెలంగాణ ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి దక్కింది. భారతదేశం యొక్క పర్ క్యాపిటా ఇన్‌కమ్ చూస్తే 1లక్ష 72 వేల 76 రూపాయలు

అయితే మన తెలంగాణ రాష్ట్రం పర్ క్యాపిటా ఇన్‌కమ్ 3లక్షల 12వేల 398 రూపాయలు. ఇది మన పనితీరుకు నిదర్శనం. ఇవ్వాళ కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం పనితీరుకు మన కేసీఆర్ గారి ప్రభుత్వ పనితీరుకు మచ్చుకు ఒక ఉదాహరణ ఏమిటంటే దాదాపు వాళ్లకంటే మనం 1 ½ టైమ్స్ ఈరోజు ఎక్కువగా ఉన్న పరిస్థితి.

అదే విధంగా క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను గమనిస్తే ముఖ్యంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు గాని మిషన్ భగీరథ లాంటి కార్యక్రమాలు గాని రూదారుల నిర్మాణం గాని, కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం గాని కలెక్టరేట్ భవనాలను ఏర్పాటు చేయడం గాని క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ నుంచి చాలా ఎక్కువగా ఖర్చు చేయడం జరిగింది. దేశం యొక్క యావరేజ్‌తో చూసినప్పుడు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ తెలంగాణ రాష్ట్రంది 20శాతం అదనంగా ఉందని మనం చెప్పుకోవచ్చు. డెట్ విషయంలో అప్పులు ఎక్కువ ఉన్నాయని అంటున్నారు కదా అని మన గౌరవ సభ్యులు అడిగారు. నిన్న గాక మొన్ననే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చెప్పిన సమాచారం ప్రకారం దేశంలో అతి తక్కువ అప్పులు తీసుకుంటున్న రాష్ట్రాలలో మన రాష్ట్రం కింది నుంచి అయిదవ స్థానంలో ఉన్నాము. ఇది మనం చెబుతున్న లెక్కలు కాదు, అప్పులను ఎలా చూస్తారంటే డెట్, జిఎస్‌టి రేషియోలో చూడాలి. స్థూల ఉత్పత్తికి అప్పులకు మధ్య తేడాను చూసినప్పుడు ఈ రాష్ట్రం ఎంత అప్పు తీసుకున్నది, కెపాసిటీకి మించి తీసుకున్నదా, తక్కువ తీసుకున్నదా అనేది నిర్ణయించడం జరుగుతుంది. మొన్ననే కేంద్రం చెప్పిన దాని ప్రకారం మన తెలంగాణ రాష్ట్రం అతి తక్కువ అప్పులు తీసుకున్న రాష్ట్రాలలో డెట్, జిఎస్‌టి రేషియోలో మనం కింది నుంచి అయిదవ స్థానంలో ఉన్నాము. ఇక జిఎస్‌టి నష్టపరిహారం, ఐజిఎస్‌టి, జిఎస్‌టి రెండూ కలిపి రమారమి రాష్ట్రానికి 800 కోట్ల రూపాయలు ఇంకా కేంద్రం నుంచి రావలసింది కూడా పెండింగులో ఉన్నదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

జిఎస్‌డిపి విషయంలో కూడా మన గ్రోత్ 12.7 శాతమైతే దేశం యొక్క జిడిపి గ్రోత్ రేటు 10.5 శాతంగా ఉన్నది. రాష్ట్రం ఏర్పాటైనప్పుడు మన జిఎస్‌డిపి 4లక్షలా 51వేలా 580 కోట్ల రూపాయలుగా ఉంటే ఈరోజు 13లక్షలా 13 వేల 391 కోట్ల రూపాయలకు మన రాష్ట్ర జిఎస్‌డిపి పెరిగింది. అదే విధంగా పర్ క్యాపిటా ఇన్‌కమ్ ఆనాడు 12వేల162 కోట్ల రూపాయలుగా ఉంటే ఈరోజు 3లక్షల12 వేల 398 రూపాయలకు మన పర్ క్యాపిటా ఇన్‌కమ్ కూడా పెరిగింది. అంటే ఇది ఈ ప్రభుత్వ పనితీరుకు ఈ రాష్ట్రం సాధిస్తున్న వృద్ధికి ఈ జిఎస్‌డిపి ఈ పర్ క్యాపిటా ఇన్‌కమ్ ఒక గీటురాయిగా మనం చూడొచ్చు. ఇవ్వాళ తెలంగాణ ప్రజలందరూ గర్వించదగిన విషయమేమిటంటే పర్ క్యాపిటా ఇన్‌కమ్‌లో దేశంలోనే అగ్ర భాగాన ఈ తెలంగాణను ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక క్రమ శిక్షణతో పని చేయడం వల్ల, ఆర్థిక క్రమ శిక్షణ పాటించడం వల్ల, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పెంచడం వల్ల, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం వల్ల, సర్వీస్ సెక్టారును బలోపేతం చేయడం వల్ల, పారిశ్రామిక ఐ.టి రంగాలను బలోపేతం చేయడం వల్ల ఈ గణనీయమైన వృద్ధిని తెలంగాణ ప్రభుత్వం సాధించిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now, it is already 11.30 The remaining questions are deemed to have been answered. ఈరోజు గౌరవ ఉప్పల్ శాసనసభ్యులు బేతి సుభాష్‌రెడ్డి గారి జన్మ దినం. వారికి నా తరపున, మనందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. All papers including the agenda are laid on the table of the House. Now, adjournment Motions.

LOANS FOR MISSION BHAGIRATHA SCHEME

LAQ No. 1287 (16) – Sri. Madhavaneni Raghunandan Rao, M.L.A:-.Will the Minister for Panchayat Raj and Rural Development be pleased to state:

a) The amount of loans have been taken for the Mission Bhagiratha Scheme;

b) The quantum of loans have been cleared till date?

c)The details thereof?

MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT - (SRI ERRABELLI DAYAKAR RAO):- a) The amount of loans taken under Mission Bhagiratha is Rs. 27838.45 Crs.

b) The quantum of loans cleared till date is of Rs.6939.46 Crs.

c) The details enclosed in Annexure. **[Printed at page No. 118]**

THANDAS AND GIRIJAN ADIVASI GUDEMS AS GRAM PANCHAYATS

LAQ No. 1272 (17) - Sri. Ramavath Ravindra Kumar, Sri Athram Sakku, Dr.Anand Methuku, M.L.As.:- Will the Minister for Panchayat Raj and Rural Development be pleased to state:

a) Whether it is a fact that the Government of Telangana has taken an historical decision to convert Thandas, Girijan Adhivasi Gudems to Gram Panchayats;

b) If so, the number of such Thandas, Girijan Adhivasi Gudems converted into Gram Panchayats;

c) The measures being taken by the Government for the development of above Grama Panchayats;

d) The details thereof?

MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT:- (SRI ERRABELLI DAYAKAR RAO) (a) Yes Sir

b) 1858

c) Government is releasing grants on par with 15th Finance Commission Grants. Further where Panchayats are not getting "5" Lakhs Annual Grant, Government is releasing balance grant to support their activities. Further infrastructure is also being developed by the Government in the Gram Panchayats.

d) The details are

- 12769 Gram Panchayats have procured Tractors, Trolley and Tankers in the State
- 12769 Nurseries were raised in all the Gram Panchayats.
- 12769 Dumping yards were completed.
- 12769 Vykunta Dhamams were completed
- In 19472 Gram Panchayats and its habitations, Palle Prakruthi Vanams have been established.
- Land identified by Mandals for Bruhat Palle Prakruthi Vanams in 2474 areas and 2018 BPPVs were completed.
- Haritha Haram Plantation programme has been taken up on massive scale.
- 11 lakh house hold level soak pits and 42000 Community soak pits were taken up.
- C.C. Roads are being laid.
- So far, an amount of Rs.11630.68 crores from September 2019 to June 2023, was released to Rural Local Bodies to all the Panchayat Raj Institutions.
- Accordingly, all above Thandas, Girijana Adivasi Gudems which were converted into Gram Panchayats are being developed in all aspects and provided all basic amenities and infrastructure to public in those Gram Panchayats.

ESTABLISHMENT OF NEW AGRICULTURAL COLLEGES

LAQ No. 1260 (18) - Sri. Alla Venkateshwar Reddy, Sri Chennamaneni Ramesh, Sri Hanmanth shinde, M.L.As.:- Will the Minister for Agriculture be pleased to state:

a) Whether it is a fact that the number of colleges have been increased, with respect to Agricultural Education in the State after formation of Telangana;

b) if so, the number of new colleges established and the number of seats have been increased, so far;

c) The details thereof?

MINISTER FOR AGRICULTURE AND CO-OPERATION - (SRI SINGIREDDY NIRANJAN REDDY):- (a) Yes Sir,

b)

>Four (4) New Agricultural Colleges at Palem, Warangal, Siricilla and Adilabad.

>One (1) New College of Food Science and Technology at Rudrur was started after the Formation of Telangana State.

>No. of seats increased by 764 (from 533 to 1297)

>Six (6) New Agricultural Polytechnics were established at Malthummeda, Jammikunta, Tornala, Sircilla, Rudrur and Narayanpet after formation of Telangana State.

> No. of seats increased to 140 (from 140 to 280).

c) Statement enclosed. [**Printed at Page No. 119**]

REPAIRS TO THE DAMAGED ROADS AND CULVERTS

LAQ No. 1273 (19) - Sri. Gandra Venkata Ramana Reddy, Sri Baji Reddy Goverdhan and Smt. Ajmera Rekha, M.L.As.:- Will the Minister for Panchayat Raj and Rural Development be pleased to state:

a) Whether it is a fact that many Roads and Culverts have been damaged due to recent heavy rains in the State;

b) if so, details thereof;

c) The measures being taken by the Government for repair and reconstruction of the said Roads?

MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT - (SRI ERRABELLI DAYAKAR RAO):- (a) Yes Sir

b) (a) **Surface Damages** :

Length Damaged	: 2373.30 km
Amount for temporary restoration	: Rs71.26 crores
Amount for permanent restoration	: Rs.837.56 crores
Total amount required	: Rs.908.82 crores

(b) **Damages to CD Works :**

Numbers Damaged	: 1277 Nos.
Amount for Temporary Restoration	: Rs. 32.59 crores
Amount for permanent Restoration	: Rs.566.16 crores
Total amount required	: Rs.598.75 crores

(c) **Breaches:**

Numbers breached	: 414 Nos.
Amount required	: Rs.81.28 crores
Number of roads damaged	: 1568 Nos.
Amount required for restoration	: Rs. 1588.85 crores
Amount for temporary restoration	: Rs.185.13 crores
Amount for permanent restoration	: Rs.1403.72 crores
No. of roads on which traffic disrupted	: 697
No. of roads on which traffic restored	: 430

(C) Temporary restoration of roads for which traffic disruptions occurred are being taken up.

RENOVATION OF ANANTHA PADMANABHA SWAMY TEMPLE

LAQ No. 1264 (20) - Dr. Anand Methuku, M.L.A.:- Will the Minister for Forests, Environment & Law and Endowments be pleased to state:

a) the number of temples developed after formation of Telangana State;

b) if so, the details thereof;

c) whether there is any proposal with the Government to develop Anantha Padmanabha SwamyTemple in Ananthagiri Hills of Vikarabad Constituency; and

d) if so, the time by which the funds will be allotted and the works will be commenced?

MINISTER FOR FOREST, ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY, LAW AND ENDOWMENTS (SRI ALLOLLA INDRAKARAN REDDY):- (a) 1072

b) 1072 Number of temples developed with an estimated cost of Rs. 725.67 crores under Common Good Funds Scheme, Temple Funds, Donar, Special Development Fund and funds from Municipal Administration and Urban Development.

(c) Yes, with an estimated cost of Rs.75.00 Lakhs

(d) Funds will be allotted and works will be commenced at the earliest after finalization of tenders.

MR.SPEAKER:- All the papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE.

1. A copy of the Annual Report of the Telangana State Food Commission, for the year, 2021-2022, as required under Section 16(6) (f) of the National Food Security Act, 2013.

2. A copy of the Annual Report of the Telangana State Electricity Regulatory Commission, for the Year, 2021-22, as required under Section 104 & 105 (2) of the Electricity Act, 2003.

3. A copy of the 5th Annual Report of the Telangana State Seeds Development Corporation Limited, for the year, 2019-20, as required under Section 395 (1) (b) of the Companies Act, 2013.

వాయిదా ప్రతిపాదనలు

శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు మరియు ఇతరులు.. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిని ఇవ్వడం మరియు ఇతర నిరుద్యోగ సమస్యల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

శ్రీ ఎం. రఘునందన్‌రావు గారు.. రాష్ట్రంలో గిరిజన బంధు మరియు పోడు భూముల పట్టాల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

ఇప్పుడు జీరో అవర్ మొదలుపెట్టబోతున్నాము. నిన్న మాట్లాడిన సభ్యులు మళ్లీ, మళ్లీ ఈ జీరో అవర్‌లో మాట్లాడకండి. కేవలం నిన్న మాట్లాడని సభ్యుల పేర్లు మాత్రమే నాకు ఇవ్వండి. ఏదైనా ఒక పార్టీ నుంచి ఒకడే సభ్యుడు నిన్న మాట్లాడి మరలా ఇవ్వాళ మాట్లాడతానంటే I am helpless.

11.30 ఉ.

ZERO HOUR

SRI AKBARUDDIN OWAISI: The issue which I am raising right now is pertaining to Minorities Welfare Department Sir. The Minorities Welfare Department funds have not been getting released due to which the minorities are facing very hardship. Firstly, I request the Hon'ble Finance Minister saheb and the Minorities Welfare Department Minister saheb to please call for a meeting so that we could mention. Firstly, when I say about the Minorities Welfare Department, with regard to RTF, the budget allocation is Rs.336 crores, the BROs issued are Rs.118 crore, the actual budget requirement is Rs.431 crore and the additional budget which is required is Rs.195.49 Crores. Sir, when we talk about MTF, the budget allocation is Rs.70.880 Crores, the BROs issued are Rs.35.40 Crores, the actual budget requirement is Rs.88.06 crores and the additional budget required for clearing is Rs.17.26 crore. For the Overseas scholarship the budget allocation was Rs.118.00 Crores, the BROs issued were to the extent of Rs.59 Crores and the actual budget requirement is Rs.178.01 and the additional budget required is Rs. 60.01 crore. For Pre-matric scholarships, the budget allocation was Rs.1.73 crore but the actual releases were only Rs. 5.00 crores.

The Hon'ble Chief Minister has assured in this House that the minorities will be treated on par with SC and STs. The S.C.s and S.Ts are

being given the pre-matric scholarships, but the Muslim minorities are not being given. For Shadi Mubarak the budget allocation is Rs. 450 crore, the BROs issued are Rs.450 Crore but the actual budget requirement for clearance of Shadi Mubarak Scheme is Rs.750 crores. The additional budget required is Rs. 300 crores. For Bank Linked Schemes, the budget allocation is Rs.150 crores, the BROs issued are to the extent of Rs.75 Crores, but the actual budget requirement is Rs.500 Crores and additional budget required to clear the old pendency is Rs.150 Crores. For Wakf Board, the allocation is Rs.68 Crores, BROs issued for Rs.34 Crores, the actual requirement is Rs.200 Crores and additional budget required is Rs.132 Crores. Sir, Micro Credit Interest in TS Pride and Industries, the additional budget which is required is Rs.25 Crores.

اماموں اور موذنین کی تنخواہ مارچ کے مہینہ سے نہیں ملی۔ کیا آپ کل سے دے رہے ہیں؟ جولائی تک بھی نہیں ملی ہے۔ دس ہزار درخواستیں دی گئی ہیں جبکہ سات ہزار زیر التواء ہیں۔ ان کو بھی دیجئے۔ اوور سیز اسکالرشپ 2021ء سے نہیں ملی ہے۔ میں اس کے لئے بھی کہوں گا کہ آپ اس کو بھی جاری کیجئے۔

Hon'ble Speaker Sir, you will be surprised and shocked when I say that.

11.40 ఉ. **శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:**– అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది.

శ్రీ బేతి సుభాష్ రెడ్డి:– అధ్యక్షా, ఉప్పల్ నియోజకవర్గంలో భగాయత్ లాంటి భూములు చాలా ఉన్నాయి. అటువంటివి సేకరించి అందులో కొంత భూమిని రెండు పడక గదుల ఇళ్లకు కేటాయించాలని కోరుతున్నాను. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు నా నియోజకవర్గానికి ఒక డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వం దానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నాను. అదేవిధంగా నా నియోజకవర్గంలో ఒక మల్టీప్లెక్స్ నిర్మించడానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా ఉప్పల్ నియోజకవర్గం ఆరు లక్షలు జనాభా ఉన్నటువంటి పెద్ద నియోజకవర్గం కావున దయచేసి నా నియోజకవర్గానికి ఒక 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తూ దానికి కూడా రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే ఉప్పల్ నుండి వరంగల్‌కు వెళ్లే హైవేలో బిజెపి ప్రభుత్వం ఒక ఫ్లైఓవర్ కారిడార్‌ను చేపట్టి ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. ఇతరత్రా 35 కారిడార్లు హైదరాబాద్‌లో పూర్తి చేసుకున్నప్పటికీ, మా ఈ ఉప్పల్–వరంగల్ హైవే కారిడార్‌ను మాత్రం ఇంతవరకు పూర్తి చేయలేదు. అది హైవే కావడం వల్ల విపరీతమైన ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కాబట్టి, దయచేసి రాష్ట్రప్రభుత్వం అయినా చొరవ తీసుకొని ఆ రోడ్డు అయినా వేయించాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలు నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ హన్మంత్ షిండే:– అధ్యక్షా, మేనూరు నుండి డోంగ్లీ, కత్‌గాం, బిచ్‌కుందా మరియు మద్దెలచెరువు నుండి పిట్లం వరకు ఇసుక లారీలు నడవడం వల్ల రోడ్లు వీక్ అయి భారీ వర్షాలకు అక్కడక్కడ చెడిపోయాయి. అదేవిధంగా షెట్నూరు వద్ద ఒక బ్రిడ్జి కూడా అవసరం. కాబట్టి, రోడ్ల మరమ్మత్తులకు నిధులు కేటాయిస్తూ, సంబంధిత బ్రిడ్జీకి కూడా ప్రభుత్వం నిధులు మంజూరు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలు నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి:– అధ్యక్షా, మా జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. నా నియోజకవర్గంలో పైన ఒకటి రంగప్ప చెరువు అని ఉంటుంది. గతంలో అది ఎండిపోయి ఉండేది. గౌరవ ముఖ్యమంత్రి గారి పుణ్యమా అని అది ఇప్పుడు గోదావరి నీటితో నిండుకుండలా మారింది. కానీ, ఈమధ్య కురిసిన భారీ వర్షాల వల్ల ఆ చెరువులోని నీరు ఓవర్‌ఫ్లో అయి కలెక్టర్ కార్యాలయం వైపు, కలెక్టర్ బంగ్లా వైపు కూడా రావడం జరుగుతోంది. దానివల్ల పట్టణమంతా నీటితో నిండిపోతుంది. దాని

మరమ్మత్తుకు సంబంధించిన అంశాన్ని గౌరవ మంత్రివర్యులు కెటిఆర్ దృష్టికి తీసుకుపోగా రూ.10కోట్లు మంజూరు చేశారు. కానీ, ఆ నిధులు సరిపోవడం లేదు. కాబట్టి, దయచేసి ప్రభుత్వం వెంటనే అదనంగా మరో రూ.10కోట్లు మంజూరు చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మా ప్రాంతం జిల్లా అయిన తరువాత నగరం పెరిగి అక్కడ కొన్ని అక్రమ నిర్మాణాలు రావడం వల్ల కొంత ఇబ్బంది జరుగుతోంది. కాబట్టి, మా మున్సిపాలిటీలో change of land use జరగాలని కోరుతున్నాను. దానివల్ల పట్టణం క్రమబద్ధంగా అభివృద్ధి చెందుతుంది. తెలంగాణ వచ్చిన తరువాత అతి కొద్ది కాలంలోనే భారతదేశంలోనే ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీల్లో మా మున్సిపాలిటీ 3వ మున్సిపాలిటీగా పేరుగాంచింది. కాబట్టి, ప్రభుత్వం ఇంకాస్త ప్రోత్సహిస్తే మరింత ముందుకు పోతుందని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్:- అధ్యక్షా, ఇది గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించిన సమస్య. ఈ పారిశుద్ధ్య కార్మికులు దాదాపు 25 రోజుల నుండి సమ్మె చేస్తున్నారు. నిజంగా కూడా వారి సమ్మెలో కొంత న్యాయం ఉందని చెప్పి నేను అర్థం చేసుకున్నాను. నేను 1981లో సర్పంచ్‌గా పని చేసినప్పుడు వారి వేతనాలు రూ.50/-, రూ.100/- ఉంటుండేవి. తరువాత 2014 వరకు కేవలం రూ.3,000/- మాత్రమే ఉండేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు రెండుసార్లు వారి వేతనాలు పెంచడం జరిగింది. ప్రస్తుతం వారికి నెలకు రూ.9,800/- వస్తుంది. ఎప్పుడైతే గౌరవ ముఖ్యమంత్రి గారు పల్లె ప్రగతి కార్యక్రమాన్ని తీసుకున్నారో అప్పటి నుండి వారు పొడిచెత్త, తడిచెత్త అని వేరు చేసి, డంప్‌యార్డులు చేసి వారు చాలా కష్టపడుతున్నారు. వారు చాలా కష్టపడడం వల్ల నా నియోజకవర్గంలోని రెండు గ్రామ పంచాయతీలకు జాతీయ అవార్డులు వచ్చాయి. వేతనాలు పెంచాలని, పిఎఫ్ కావాలని, ఈఎస్ఐ ఆసుపత్రుల్లో సౌకర్యం కావాలని, బీమా కావాలని వారు కోరుకుంటున్నారు. కాబట్టి, ఆయా అంశాలపై గౌరవ మంత్రివర్యులు దయచేసి సానుకూలంగా స్పందించాలని నా మనవి.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి డి.అనసూయ:- అధ్యక్షా, ఐకెపి/విఓఏలు గత 18 సంవత్సరాలుగా ఉద్యోగాలు చేస్తున్నారు. కానీ, వారికి ఇస్తున్న కనీస వేతనం రూ.3,900/- మాత్రమే. కాబట్టి, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, జీవన ప్రమాణాలకు అనుగుణంగా వారి వేతనాలను మాసానికి రూ.26,000/- లుగా పెంచాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రతా కల్పించాలని కోరుతున్నాను. గ్రామాలలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ ఆర్థికంగా, సామాజికంగా మహిళలు ముందుకు రావడం కోసం విఓఏలు ఎంతో కృషి చేస్తున్నారు. కాబట్టి, వారికి ఉద్యోగ భద్రతా కల్పిస్తూ జీవిత బీమా, కనీస వేతనం పెంచాలని కోరుతున్నాను. గ్రామ పంచాయతీలకు అవార్డులు అనేకం వస్తున్నాయి. కాబట్టి, గ్రామ పంచాయతీ ఉద్యోగుల అవస్థలు మనం చూడాల్సిన అవసరం ఉంది. దాదాపుగా నెల రోజుల నుండి వారు ధర్నాలు, దీక్షలు చేస్తున్నారు. వారి సమస్యలపై చర్చించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ వై. అంజయ్య యాదవ్:- అధ్యక్షా, మొన్న కురిసిన భారీ వర్షాల వల్ల నా నియోజకవర్గంలోని అనేక రోడ్లు పాడైపోయి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా గత సంవత్సరం కురిసిన వర్షాల వల్ల నా నియోజకవర్గంలోని ఒక వాగు పొంగి ఒక మనిషి కూడా మరణించాడు. కావున వాగుపై బ్రిడ్జి నిర్మించాలి మరియు పాడైపోయిన రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని గౌరవ పంచాయతీరాజ్ మంత్రి వర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలకు సంబంధించి నివేదికలు ఇప్పటికే తీసుకోవడం జరిగింది. వాటిపై త్వరలో నిర్ణయం తీసుకోబడుతుంది.

శ్రీ జి. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, ఐకెపి ఉద్యోగులు మరియు విఓఎల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాను. అలాగే నిర్మల్ జిల్లాలోని ముథోల్ నియోజకవర్గంలో గతంలో అరవై, డెబ్భై సంవత్సరాల నుండి ఎప్పుడూ లేనంతగా మొన్న అతి భారీ వర్షాలు కురవడం జరిగింది. అతి భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలు, గడ్డిఅన్నారం ప్రాజెక్ట్, సుదాల ప్రాజెక్ట్, పెన్‌కూరు ప్రాజెక్ట్ ఇలా మొత్తంగా ఎనిమిది మండలాల్లో చెరువులు, కుంటలు తెగిపోయి పొలాల్లో ఇసుక మేటలు వేయడం వల్ల అతిగా పంట నష్టం జరిగింది. కాబట్టి, దయచేసి పంట నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాను. అలాగే, కొన్ని బ్రిడ్జీలు కూడా కూలిపోయాయి. వాటికి కూడా ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. తగిన నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

11.50 ఉ. **డాక్టర్ టి. రాజయ్య:**- అధ్యక్షా, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రాన్ని మునిసిపాలిటీగా చేయాలని గతంలో ప్రతిపాదనలు పంపించడం జరిగింది. దానికంటే చిన్న జనాభా ఉన్న గ్రామాలు కూడా గ్రామపంచాయితీలు, మునిసిపాలిటీలుగా అయ్యాయి. ఘన్‌పూర్, శివుడిపల్లి, చాగల్ మూడు గ్రామాలకు కలిపి దాదాపు 23,000 జనాభా ఉంది. కె.టి.ఆర్ గారు మా నియోజకవర్గానికి వచ్చినపుడు మునిసిపాలిటీగా చేస్తమని హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రాన్ని మునిసిపాలిటీగా చేయాలని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా గ్రామపంచాయితీ వర్కర్లు, వి.ఓ.ఏల విషయమై త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు: అధ్యక్షా, రాజయ్య గారు చెప్పిన మునిసిపాలిటీల ప్రతిపాదనలు వచ్చాయి. నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలనలో ఉన్నది.

శ్రీ చంటి క్రాంతి కిరణ్ : అధ్యక్షా, ఇటీవల కురిసిన వర్షాలకి మా దగ్గర రోడ్లు బాగా డ్యామేజీ అయ్యాయి. ఇంతకుముందు కొన్ని రోడ్లను మంజూరు చేసినందుకు పంచాయితీరాజ్ శాఖా మంత్రిగారికి, ఆర్ అండ్ బి శాఖా మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇప్పడు ఉన్న రోడ్ల పునరుద్ధరణకు టెండర్లు వేయకపోవడం వల్ల చాలా మంది కాంట్రాక్టర్లు వెనుకడుగు వేస్తున్నారు. ఎందుకంటే రోడ్ల పునరుద్ధరణకు అయ్యే ఖర్చుపై బడ్జెట్ ఎస్టిమేట్స్ తక్కువగా వేశారు. ఎస్టిమేట్స్ వేసిన తరువాత వర్షాలు పడ్డాయి. ఆ వర్షాల వల్ల రోడ్లన్నీ క్రింది నుంచి కొట్టుకుపోయాయి. కాబట్టి మళ్ళీ ఎస్టిమేట్స్‌ని మార్చి సబ్‌వేల నుంచే ఎస్టిమేట్స్ వేస్తే రోడ్లు వేయడానికి కాంట్రాక్టర్లు చాలా మంది సిద్ధంగా ఉన్నారు. అల్లాదుర్గ్ నుంచి మెటల్‌కుంట రోడ్డు, సిరూర్ దగ్గర బాగా డ్యామేజీ అయింది. సగ్గుపేట నుంచి ముద్దాయిపేట, రాయకోట్ నుంచి కంకోల్ వరకు రోడ్డు పూర్తిగా డ్యామేజీ అయింది. నేరేడు గుంట నుంచి సింగూర్ వెళ్ళే రోడ్డుతోపాటూ చౌటుప్పల్ నుంచి అత్తూరు వరకు పంచాయితీరాజ్ శాఖకు సంబంధించిన అనేక రోడ్లు డ్యామేజీ అయ్యాయి. ముఖ్యమంత్రిగారు మా నియోజకవర్గం మీద ఉన్న కన్‌సర్న్‌తో ఈ రోడ్లని మంజూరు చేశారు కానీ ఆ ఎస్టిమేషన్లు తప్పు ఉండటం వల్ల కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదు. దయచేసి ఎస్టిమేషన్లు మార్చి సబ్‌వేల నుంచి ఎంత ఎస్టిమేట్స్ ఉంటాయో లెక్కలు వేసి శాంక్షను ఇవ్వాల్సిందిగా మీ నుంచి మంత్రిగారిని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, దాదాపు అందరు ఎం.ఎల్.ఎలు కూడా రోడ్ల విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. మా దగ్గరకు అన్ని ప్రతిపాదనలు వచ్చాయి. వి.ఓ.ఏ అంశం కూడా పరిశీలనలో ఉన్నది. ముఖ్యమంత్రిగారి దగ్గర ఆ ప్రతిపాదనలు చర్చకు ఉన్నాయి. కార్మికుల విషయం కూడా ప్రస్తావన ఉన్నది. త్వరలో వాటిపై ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి:- అధ్యక్షా, నారాయణపేట కొత్త జిల్లాగా ఏర్పడి మంచిగా అభివృద్ధి చెందుతోంది. అయితే మాకు మూడు కొత్త మండలాలు కావాలని ప్రజలు డిమాండు చేస్తున్నారు. కోల్‌కొండ మండలంలో 44 గ్రామపంచాయితీలు ఉన్నాయి. గార్లపాడుని, దామరగిద్ద మండలంలో కానుకుర్తిని, అలాగే నారాయణ్ పేట్ మండలంలోని కోటకొండను కొత్త మండలాలుగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర రావు:- అధ్యక్షా నోటు చేసుకున్నాను.

శ్రీ సుంకె రవిశంకర్:- ధన్యవాదాలు అధ్యక్షా. పరిపాలనా సౌలభ్యం కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు జిల్లాలు, మండలాలు, పంచాయితీలు చేశారు. గౌరవ ముఖ్యమంత్రిగారు 2004వ సంవత్సరంలో కరీంనగర్ నుంచి ఎం.పి గా పోటీ చేసినపుడు ఘర్షకుర్తి, గోపాల్‌రావు పేట గ్రామాలని మండలాలుగా చేస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రజలు ఆ గ్రామాలని మండలాలుగా చేయాలని డిమాండు చేస్తున్నారు. ఆ గ్రామాలను మండలాలుగా ప్రకటించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా వరదల వల్ల కొడిదేల, గంగాధర, రామడుగు మండలాలకు తీవ్రమైన నష్టం జరిగింది. బ్రిడ్జిలు, రోడ్లు కొట్టుకుని పోయాయి. వాటిపైన కూడా తగు చర్యలు తీసుకోవాలని తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, అవన్నీ గతంలో వారు ఇచ్చారు. నోటు చేసుకున్నాను. పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ కె. మాణిక్ రావు:- ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత తండాలను పంచాయితీలుగా చేశారు. కొత్త మండలాలను, కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు. నా నియోజకవర్గంలో న్యాల్‌కల్ అని పెద్ద మండలం ఉంది. అక్కడ 38 గ్రామాలు, 4 తండాలు ఉన్నాయి, ప్రజల డిమాండు మేరకు అద్దులూరు గానీ లేదా గంగారు గ్రామాన్ని హెడ్‌క్వార్టరు చేసి ఇంకొక మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర రావు:- నోటు చేసుకున్నా సార్.

శ్రీ ఆళ్ళ వెంకటేశ్వర రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను. వి.ఓ.ఎలు, గ్రామ పంచాయితీ కార్మికులది న్యాయమైన కోరిక, న్యాయమైన డిమాండు. ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో ఏ వర్గానికి సంబంధించి, ఎవరు అడిగినా పెద్ద మనసుతో సహాయం చేస్తున్నారు కాబట్టి ఈ సమస్యపై కూడా చొరవ తీసుకుని న్యాయం చేయాలని కోరుకుంటున్నాను. వరదల్లో దెబ్బతిన్న ప్రాంతాలు చాలా ఉన్నాయి. పంచాయితీ రాజ్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ మంత్రులు రోడ్లకు, బ్రిడ్జిలకు ఎక్కువ నిధులు కేటాయించాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- ఇవన్నీ కూడా అన్నీ నియోజకవర్గాల నుంచి తెప్పించుకున్నాను. వారు చెప్పడం జరిగింది, నోటు చేసుకున్నాను అధ్యక్షా.

డా. మెతుకు ఆనంద్:- ధన్యవాదాలు అధ్యక్షా. మా వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి హిల్స్‌లో అనంతపద్మనాభస్వామి ఆలయం ఉన్నది. అది చాలా పురాతనమైనటువంటి ఆలయం. హైదరాబాదుకి 65,70 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడ భక్తుల సంఖ్య

విపరీతంగా పెరిగిపోతోంది. లక్షల్లో భక్తులు వస్తున్నారు. ముఖ్యంగా వారాంతాలలో భక్తులు ఎక్కువగా వస్తున్నారు. సంవత్సరంలో అక్కడ రెండు జాతరలు కూడా జరుగుతాయి. కాకపోతే అక్కడ భక్తులకు సదుపాయాలు అరకొరగా ఉన్నాయి. ముఖ్యంగా నీటి సమస్య, నివాస సత్రాలు, అన్నదాన సత్రాలు, కళ్యాణమండపం ఇలాంటివి సరిగా లేవు కాబట్టి వీటిని అభివృద్ధి చేయడంతోపాటూ వేదపాఠశాలలు, యజ్ఞశాలలు, పూజారులకు గృహాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు యాదాద్రి లాంటి దేవాలయాలను బాగా అభివృద్ధి చేస్తున్నారు. మా దగ్గర మార్కాండేయ మహర్షి తపస్సు చేసిన స్థలం కూడా ఉంది. ఇక్కడ బండబావి, హనుమాన్ దేవాలయాలు కూడా ఉన్నాయి. బుగ్గ రామేశ్వరం అంటే భూమిలోంచి నీరు ఉబ్బుకుని వస్తుంటాయి అధ్యక్షా. ఈ మూడింటిని కలిపి అభివృద్ధి చేయడానికి సెపరేట్ నిధులను ఇచ్చి, 50 నుంచి 60 ఎకరాల స్థలాన్ని కేటాయించి టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ క్రింద వీటిని అభివృద్ధి చేసినట్లయితే మా స్థానికులకు కూడా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి కాబట్టి తమద్వారా గౌరవ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గారిని అనంతపద్మనాభ స్వామి ఆలయం అభివృద్ధి గురించి హామీ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- గౌరవ సభ్యులు ఆనంద్‌గారు చెప్పిన విషయాన్ని నోటు చేసుకున్నాను. క్వశ్చన్ అవర్‌లో ఈ అంశం ఉండే కానీ అది చర్చకు రాలేదు. అందుకని వారు చెప్పిన విషయాలు అన్నీ నోటు చేసుకున్నాను.

శ్రీ బానోత్ శంకర్ నాయక్:- ధన్యవాదాలు అధ్యక్షా. అడిగిన వెంటనే మా ప్రియతమ నాయకులు గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు మానుకోట/ మహబూబాబాద్ జిల్లాకు అన్నీ ప్రసాదించినందుకు వారికి మానుకోట జిల్లా ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇటీవల హార్టీ కల్చర్ డిగ్రీ కాలేజీని మంజూరు చేయడం జరిగింది. ఈ సంవత్సరం నుంచే ఆ కాలేజీని ప్రారంభించడానికి కావలసిన నిధులను, సిబ్బందిని పూర్తి స్థాయిలో ఇవ్వాలని మనస్ఫూర్తిగా మీ ద్వారా ప్రభుత్వాని కోరుకుంటున్నాను. అలాగే కేసముద్రం మండలాన్ని మునిసిపాలిటీ చేయాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో ఆర్పన్‌పల్లి, దొరవారితిమ్మాపురం, గూడూరు మండలంలో చాలా రోడ్లు కొట్టుకునిపోయాయి. ఇవన్నీ పరిశీలించి వెంటనే వాటికి కావలసిన నిధులు ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించినటువంటి కళాశాల ఈ సంవత్సరం ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. వారు రోడ్లకు సంబంధించిన సమస్యని చెప్పారు. నోటు చేసుకోవడం జరిగింది.

12.00 మ. **శ్రీ ఎన్. భాస్కర్‌రావు:** మా నాగార్జున సాగర్‌లో మొదటి పంటకోసం శ్రీశైలం నుండి ఆలస్యం చేయకుండా నీరు విడుదల చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

దామరచర్ల నుండి పవర్ ప్రాజెక్టుకి వెళ్లే దారి మొత్తం పాడైపోయింది. వెయ్యి టన్నుల బరువున్న వాహనాలు వెళుతూ ఉండడం వలన మొత్తం రోడ్డు పాడైపోయి, ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. పవర్ ప్రాజెక్టు ద్వారా సిఎస్ఆర్ పథకం క్రింద పాడైపోయిన రోడ్లు వేయించాలని కోరుతున్నాను. నిజాం నవాబు కాలంలో మిర్యాలగూడ హెడ్‌క్వార్టర్‌గా ఉన్నది. అటువంటి ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా మార్చడం ఎంతో అవసరం. నాగార్జున సాగర్, మిర్యాలగూడ, హుజూరునగర్ ప్రాంతాలను కలిపి జిల్లా కేంద్రంగా చేయాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

అలాగే మాకు ఒక మెడికల్ కాలేజీ కూడా ఇవ్వాలని, మానవతా దృక్పథంతో హోం గార్డులను కానిస్టేబుల్‌గా వర్మనెంట్ చేయాలని, అలాగే ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ వర్కర్లను

కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- గౌరవ శాసన సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

శ్రీ నోముల భగత్:- అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన తిరుమలగిరి మండలం అభివృద్ధిలో చాలా వెనుకబడిన ప్రాంతం. అక్కడ డబుల్ రోడ్డు లేదు. అక్కడ ఎక్కువగా గిరిజనులు నివసిస్తున్నారు. త్వరలో డబుల్ రోడ్డు మంజూరు చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే మా దగ్గర మూడు సంవత్సరాల నుండి చెరువులు తెగిపోయినాయి. ఒకటి గుర్రంపోడు, హనుమంత చెరువు, చౌట చెరువు, అలాగే శశిలేటి వాగుమీద మరొక చెరువు ఉంటుంది. వీటి కొరకు కూడా త్వరగా నిధులు మంజూరు చేసి, చెరువులు మరమ్మతు చేసినట్లయితే, పొలాలకు నీళ్లు అందుతాయి కాబట్టి, నీటిపారుదల శాఖ మంత్రిగారిని నిధులు మంజూరు చేయవలసిందిగా తమరి ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశం నోట్ చేసుకున్నాను.

శ్రీ చిట్టెం రామ్మోహన్ రెడ్డి:- మా నియోజకవర్గంలో దత్తపీఠం అనే ఒక పెద్ద దేవాలయం ఉంది అధ్యక్షా. అది కృష్ణానది మధ్యలో ఉంటుంది. అక్కడికి వెళ్లి రావడానికి ఒక రోప్ వే ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ఎందుకంటే అక్కడికి పెద్దపెద్ద ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు వస్తుంటారు. అక్కడ ఒక హరిత హోటల్ కూడా కట్టించమని మా జిల్లా ఇన్‌చార్జి మంత్రిగారిని కూడా కోరుకోవడం జరిగింది. స్థలం కూడా ఇవ్వడానికి వాళ్లు సిద్ధంగా ఉన్నారు. కాబట్టి వెంటనే దానిని మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దేవాలయం దేశంలోనే ప్రసిద్ధిగాంచిన దేవాలయం. దత్తాత్రేయుడు అక్కడ కొంతకాలం పాటు నడయాడిన ప్రదేశం అని చరిత్ర కూడా చెబుతుంది. మొన్న వరదలు వచ్చినప్పుడు కూడా ఆ ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది. ప్రతిపాదనలు తయారుచేస్తున్నాము. రోప్ వే కావచ్చు, హరిత హోటల్ కావచ్చు, త్వరలోనే పనులు చేయిస్తాము.

శ్రీ జి. జైపాల్ యాదవ్:- అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అంశం. మా కల్వకుర్తి నియోజకవర్గంలో మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం. ప్యాకేజీ నెం. 29 పూర్తయింది. దానికి అనుబంధంగా డిస్ట్రిబ్యూషన్ 82 కాలువల నిర్మాణం కూడా 90 శాతం పూర్తయింది. దాని వలన 40 వేల ఎకరాలకు అదనంగా నీరు వస్తుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు అందుకొరకు రూ.182 కోట్లు మంజూరు చేయడం కూడా జరిగింది. చాలావరకు పేమెంట్ కూడా జరిగింది. రైతులకు ఇచ్చే భూసేకరణ పరిహారం విషయమై రైతులతో కొంత ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి రూ.16 కోట్ల నుండి రూ.20 కోట్ల వరకు విడుదల చేస్తే అటు కాలువ పనులు పూర్తవడంతోపాటు, అదనంగా 40 వేల ఎకరాలకు నీరు అందుతుంది. అది మాడుగుల, ఆమన్‌గల్, వెల్దండ .. ఈ మూడు మండలాలకు ఉపయోగపడుతుంది. కాబట్టి దయచేసి వెంటనే నిధులు విడుదల చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎమ్. భూపాల్ రెడ్డి:- అధ్యక్షా, అధికార వికేంద్రీకరణలో భాగంగా మా నారాయణ్‌ఖేడ్‌కు రెవెన్యూ డివిజన్ గాని, మూడు మండలాలుగాని ఇవ్వడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అదే మాదిరిగా మా కంటి మండలంలో తడికల్‌కి మరొక కొత్త మండలం కావాలని ప్రజలు కోరుతున్నారు. దాని గురించి సర్వే చేసి, ఫైల్ కూడా పంపించడం జరిగింది. కాబట్టి కొత్తగా తడికల్ మండలం మంజూరు చేయాలని ముఖ్యమంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. అదే విధంగా శంకరంపేట-ఏ మండలం మెదక్

జిల్లాలో ఉంది. దానిని సంగారెడ్డిలో కలపాలని ఆ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆ ఫైల్‌ను కూడా ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈ రెండు కోరికలను తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎం. రఘునందన్ రావు:- అధ్యక్షా, మిషన్ భగీరథలో పనిచేస్తున్నటువంటి 662 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లని, 42 మంది జూనియర్ అసిస్టెంట్లని ఈ మధ్యన తొలగించడం జరిగింది. ఈ మిషన్ భగీరథ అనేది రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఎంతో ప్రతిష్టాత్మకమైన పథకం. ప్రతి ఇంటికి మంచినీళ్లు సకాలంలో, శుద్ధిగా అందాలంటే వీళ్లందరిని కూడా ఉద్యోగాలలో కొనసాగించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే సిపిడబ్ల్యు క్రింద 2018వ సంవత్సరంలో మిషన్ భగీరథ కొరకు తీసుకున్న ఉద్యోగస్తులలో అందరికీ కూడా, మనం ఏ రకంగా నైతే హైదరాబాద్‌లో వాటర్ వర్క్స్ ఉద్యోగస్తుల కొరకు ఇచ్చిన జీ.ఓ. నెం.60ని అమలుచేస్తున్నారో అదే రకంగా ఈ సిపిడబ్ల్యు వర్కర్స్‌ని కూడా పరిగణించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- అధ్యక్షా, మా డోర్నకల్ నియోజకవర్గంలో నర్సింహులపేట అనేది మండల కేంద్రం చాలా పాతది. మండలాలు ఏర్పడినప్పుడే అది కూడా ఏర్పడింది. గత ఐదు సంవత్సరాల క్రితం ఈ నర్సింహుల పేట మండలం నుండి దంతాలపల్లి మండలం వేరు కావడం వలన గతంలో ఉన్న పిహెచ్‌సి ఆ మండలంలోకి వెళ్లిపోయింది. అందువలన నర్సింహులపేట మండలంలో పిహెచ్‌సి లేదు. నేను తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నా. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సింహులపేటకు మంజూరు చేయాలని కోరుతున్నాను.

అలాగే గ్రామ పంచాయతీ వర్కర్లు నెల రోజుల నుండి ధర్నాలు చేస్తున్నారు. రాస్తా రోకోలు చేస్తున్నారు. వారి కోరికను మన్నించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా వివోఏలు కూడా చాలా కాలం నుండి అడుగుతున్నారు. అది కూడా కన్సిడర్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ బాపూరావు రాథోడ్:- అధ్యక్షా, మా ఆదిలాబాద్ జిల్లాలో బోథ్ నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. మారుమూల ప్రాంతం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే అభివృద్ధి జరుగుతున్నది. బోథ్ నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల కొరకు గతంలో దరఖాస్తు చేసి ఉన్నాము. దానితో పాటు రెవెన్యూ డివిజన్ కొరకు కూడా దరఖాస్తు చేసి ఉన్నాము. అలాగే కుత్పి ప్రాజెక్టు కూడా మన ముఖ్యమంత్రిగారి దృష్టిలో ఉంది. కాబట్టి తమరి ద్వారా వారికి గుర్తు చేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలు నోట్ చేసుకున్నాను.

శ్రీ దాసరి మనోహర్ రెడ్డి:- అధ్యక్షా, మా పెద్దపల్లి నియోజకవర్గం జూలపల్లి నుండి పెద్దపల్లి కేంద్రానికి వచ్చే ఆర్ అండ్ బి రోడ్డు చెడిపోయి, రాకపోకలకి ఇబ్బందిగా మారింది. గతంలో సంబంధిత మంత్రిగారికి కూడా విన్నవించడం జరిగింది. సత్వరమే ఆ పనులు చేపట్టాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే ఈ మధ్యన కురిసిన వర్షాలకు రోడ్లన్నీ పూర్తిగా శిథిలమైపోయాయి. గుంతలు పడి, చాలా ఇబ్బందిగా ఉంది. దాని విషయమై సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలిచ్చి, వాటిని పూడ్చాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

12.10 మ. **శ్రీమతి అజ్మీరా రేఖ:**- తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యతోపాటు, ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. నా నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఖానాపూర్, కడెం, జన్నారం అలాగే పెంబి, దసరాబాద్‌లలో డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల చాలా ఇబ్బందవుతున్నది. మనసున్న మహారాజు మన ముఖ్యమంత్రి కాబట్టి దయచేసి మా నియోజకవర్గానికి ఒక డిగ్రీ కాలేజీని మంజూరు చేస్తే బాగుంటుంది. గత సంవత్సరం కురిసిన వర్షాలకు, ఇటీవల కురిసిన వర్షాలకు వస్పుల బ్రిడ్జీ, గంగాపూర్ బ్రిడ్జీ తెగిపోయింది. రోడ్లు డ్యామేజ్ కావడం వల్ల చాలా ఇబ్బందవుతున్నది. దయచేసి పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగారు వస్పుల బ్రిడ్జీ, గంగాపూర్ బ్రిడ్జీల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాము. సంబంధించిన శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్తాము.

శ్రీ జూజల సురేందర్:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఇటీవల పోడు పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. నా నియోజకవర్గంలో ప్రత్యేక సమస్య ఏదైతే ఉన్నదో ఆ సమస్య మీ నియోజకవర్గంలో కూడా ఉన్నది. గిరిజనులకు ఆరు శాతం ఉన్న రిజర్వేషన్‌ను పది శాతం చేశారు. అందులో లాబన్ అంటే ఖయితీ లంబాడీ వాళ్లను కూడా అందులో చేర్చడం జరిగింది. వాళ్లను గిరిజనులుగా గుర్తించి పోడు పట్టాలను ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య:- అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా గత 33 సంవత్సరాలుగా అంగన్‌వాడీ సెంటర్లలో పని చేస్తున్న టీచర్లు, ఇతర సిబ్బందిని ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని, ICDSలో నూతన జాతీయ విద్యావిధానం-2020ని రద్దు చేయాలని, మినీ అంగన్‌వాడీ టీచర్లను టీచర్లుగా గుర్తించాలని, అంగన్‌వాడీ వర్కర్స్, ఉద్యోగులకు హెల్త్ కార్డు ఇవ్వాలని వాళ్లు ఒక విజ్ఞాపనను అందజేయడం జరిగింది. ప్రభుత్వం పరిశీలించాల్సిందిగా కోరుతున్నాను. విఓఏలు, గ్రామపంచాయతీ సిబ్బంది అనేక రోజులుగా పని చేస్తున్నారు. వాళ్ల సమస్య మీద తమరు మంత్రిగారికి తగు సూచనలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గోపాల మిత్ర ఇతరత్రా ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటన్నింటి గురించి ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు ఇటీవల ఆర్‌టిసి కార్మికులను విఆర్ఏలను రెగ్యులర్ చేసిన శుభ సందర్భంలో అంగన్‌వాడీ టీచర్లు, ఐకెపి ఉద్యోగులు, విఏఓలు, గ్రామ దీపికలు.. వీళ్లందరు కూడా ఎదురు చూస్తున్న సందర్భంలో ప్రభుత్వం ఈ సమస్యల మీద దృష్టి పెట్టాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకట వీరయ్యగారు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాను. తగు చర్య నిమిత్తం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్తాము.

శ్రీ ఆరూరి రమేష్:- అధ్యక్షా, ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వర్ధన్నపేట నియోజకవర్గం అర్బన్, రూరల్‌లో రోడ్లు చాలా డ్యామేజ్‌లు జరిగాయి. దానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించడం జరిగింది. వెంటనే టెంపరరీ రిపేర్స్ చేయాలని కోరుతున్నారు. నా నియోజకవర్గంలో సాదా బైనామా సమస్య ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారు రైతు బాంధవుడు కాబట్టి రైతులకు సాదా బైనామా అవకాశం కల్పించాలి. అదే విధంగా ఇందాక శాసనసభ్యులు చెప్పినట్లు పంచాయతీ సిబ్బంది విఓఏలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ ఉద్యోగులందరిని ప్రభుత్వం పెద్దమనస్సుతో చూడాలని మీ ద్వారా గౌరవ మంత్రి వర్యులకు ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలను నోట్ చేసుకున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్తాము.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి :- అధ్యక్షా, తెలంగాణ మలి దశ ఉద్యమంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి నాయకత్వంలో ఆనాడు పని చేసిన ఉద్యమకారులు చాలా మంది వివిధ రకాల బలిదానాలు చేసిన విషయం తమరికి తెలుసు. ముఖ్యంగా అమరులైన కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వడం, ఆర్థిక భరోసాలాంటివి కల్పించడం జరిగింది. ఉద్యమాలలో పాల్గొని అనేక కేసుల పాలై, గాయాలపాలై ఉద్యోగాలు రాకుండా ఉన్నవాళ్లు ఇంకా చాలా మంది ఉన్నారు. వారికి సంబంధించి ప్రభుత్వం బ్రహ్మాండమైన పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. అది బి.సి.రుణాలు, దళితబంధు వంటి ప్రత్యేకమైన కార్యక్రమాలు చాలా ఉన్నాయి. అనేక ఎకనామికల్ సపోర్ట్ స్కీమ్స్‌లో కూడా వారికి ప్రాధాన్యం ఇవ్వడం, డబుల్ బెడ్‌రూమ్ పథకంలో కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ రకమైన సంక్షేమ పథకాలను ముఖ్యంగా ఆరోగ్య విషయంలో, విద్య విషయంలో వారి పిల్లలకు సంబంధించి ప్రత్యేక అవకాశాలు కల్పించి అడ్మిషన్లు ఇచ్చే విషయంలో ఆ సమస్యలన్నీ మానిటరింగ్ చేయడానికి ఒక సంక్షేమ బోర్డు కానీ లేక ప్రత్యేక కార్పొరేషన్‌ను కానీ ఏర్పాటు చేయాలని అనేకమంది ఉద్యమకారులు రెప్రజెంటేషన్లు ఇస్తున్నారు. ఈ విషయంలో తమరు మనసు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రిగారి దృష్టికి, కేబినెట్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లాలి. ఎందుకంటే ఇది మానవతా దృక్పథంతో పరిష్కరించాల్సిన సమస్య. వాళ్లు ఒకటిగా చాలా స్పిరిట్‌తో ఉంటారు కాబట్టి వాళ్ల సమస్యను తప్పకుండా అటెండ్ చేయాలని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా పూర్వపు వరంగల్ జిల్లాలో ఈ సమస్యను తప్పకుండా అటెండ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్‌గౌడ్ :- అధ్యక్షా, అమరుల కుటుంబాలకు, కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. అన్ని అంశాలు ముఖ్యమంత్రిగారి దృష్టిలో ఉన్నాయి. అంచెలంచెలుగా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది. సభ్యులు అడిగిన విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్తాము.

శ్రీ దుర్గం చిన్నయ్య:- అధ్యక్షా, రాష్ట్రంలో రైతులందరికి 24గంటల ఉచిత కరెంటును ప్రభుత్వం ఇస్తున్న సందర్భంలో వ్యవసాయంలో ఫిష్ కానీ డెయిరీ కానీ ఒక భాగమని చెప్పవచ్చు. చేపలను ఉచితంగా ప్రభుత్వం ఇస్తున్న సందర్భంలో మత్స్యకారులంతా సంతోషంగా ఉన్నారు. మన రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే ఫిష్ పాండ్స్ పెట్టుకుంటున్నారు. దానికి కరెంట్ ఉచితంగా ఇవ్వడం లేదు. దానికి డొమెస్టిక్ టారిఫ్‌ను వసూలు చేస్తున్నారు కాబట్టి వాళ్లను కూడా రైతులుగా పరిగణించి ఉచితంగా కరెంటు ఇవ్వాలని తమరి ద్వారా వ్యవసాయశాఖమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి:- అధ్యక్షా, నా నియోజకవర్గం భూపాలపల్లిలో గౌరవ ముఖ్యమంత్రిగారు మెడికల్ కాలేజీని మంజూరు చేశారు. భూపాలపల్లిలో అండర్ గ్రౌండ్ మైనింగ్ యాక్టివిటీ ఉన్నది కాబట్టి అక్కడ ఒక మైనింగ్ ఇంజనీరింగ్ కాలేజీ ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. భూపాలపల్లి జిల్లా పర్యాటక కేంద్రంగా బాగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది. కాకతీయులు పాలించిన ప్రాంతం అదే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు కూడా ఉన్నందున భూపాలపల్లిలో పర్యాటక అభివృద్ధి కొరకు ఒక హరిత హోటల్‌ను ఇవ్వాల్సిందిగా మీ ద్వారా పర్యాటక శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్‌గౌడ్:- అధ్యక్షా,గౌరవ సభ్యులు అడిగిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. అది పరిశీలనలో ఉన్నది.

శ్రీమతి బానోత్ హరిప్రియ:- ఇల్లెందు నియోజకవర్గం పూర్తిగా బోర్లు, బావుల మీద ఆధారపడిన ప్రాంతం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలని, రెండవ ఫేజులో దాదాపు ఇల్లెందు నియోజకవర్గంతోపాటు పది మండలాలకు కలిపి లక్షా పదహారువేల ఎకరాలకు

డిపిఆర్‌ను ఆమోదించడం జరిగింది. ఆ తర్వాత అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఎప్పటివరకు వస్తుందని అడుగుతున్నాను. కామేపల్లి, గార్ల మండలంలో స్థానికంగా ఉండేవాళ్లకు ఉపయోగపడదు, ఆ కెనాల్ పాలేరు చెరువుకు వెళుతున్నది. ఆ రైతుల దగ్గర నుంచి భూసేకరణ చేసుకుంటున్నారు. పూర్తి పేమెంట్ కాలేదని రైతులు అడుగుతున్నారు. ఆ పేమెంట్స్ కూడా త్వరలో పూర్తి చేయాలని కోరుతున్నాను. వాళ్లకు సంబంధించిన పది గుంటల భూమి పోతే ఆ రైతుపేరు మీద ఉన్న సర్వే నెంబరు మొత్తం పూర్తిగా బ్లాక్ చేయడంతో రైతుబంధు మిగిలిన భూమికి పూర్తిస్థాయిలో కట్ అయిపోయింది. భూసేకరణ కోసం ఏదైతే భూమిని తీసుకున్నారో అది మినహాయించి మిగిలిన భూమికి రైతుబంధు అందించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ డి.శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, ఇది రాష్ట్రంలో గ్రూప్-II పరీక్షను రాస్తున్న ఆరున్నర లక్షల మంది విద్యార్థి, విద్యార్థినులు, నిరుద్యోగ యువకులకు సంబంధించిన అంశం. గ్రూప్-II పరీక్ష తేదీలను మార్చాలని, వరుసగా పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఓవర్‌లాపింగ్ అవుతున్నందున గ్రూప్-II పరీక్షలను మానవతా దృక్పథంతో ఆలోచన చేసి రీషెడ్యూల్ చేయాలని కోరుతున్నాను. గ్రామపంచాయతీ సిబ్బందికి సంబంధించి పర్మినెంట్ పంచాయతీ కార్మికులందరికి జి.ఓ.ఎమ్.ఎస్.60 ప్రకారం వేతనాల పెంపు, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు, కారోబార్, బిల్ కలెక్టర్, స్పెషల్ స్టేటస్ పెండింగు వేతనాల చెల్లింపు పెండింగ్‌లో ఉన్నది. ఈ విషయాలను వెంటనే పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలను నోట్ చేసుకున్నాను. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్తాము.

12.20 మ.

శ్రీ కోరుకంటి చందర్:- ధన్యవాదాలు అధ్యక్షా. సింగరేణి NTPC కార్మికులు దేశానికి వెలుగునిస్తూ వారి రక్తాన్ని చెమటగా మారుస్తున్నారు. ఈరోజు వాళ్ల బతుకులన్నీ ఛిద్రమైపోతున్నాయి. NTPC కాంట్రాక్టు కార్మికుల సమస్యకు సంబంధించి 2018 సంవత్సరంలో నేను ఎమ్మెల్యే అయిన తర్వాత అగ్రిమెంటు చేయించడం జరిగింది. ఇప్పటి వరకు నాలుగున్నర ఏండ్ల కాలమవుతుంది. వారికి ఇస్తామన్న dependent ఉద్యోగాల విషయంలో గాని, వాళ్లకి ఇస్తామన్న మెడికల్ బోర్డ్ విషయంలో ఇబ్బంది పెడుతున్నారు. ప్రస్తుతం చేయతలపెట్టిన RHC ని వెంటనే చేసి, వాళ్లకు అగ్రిమెంట్ తొందరగా చేయించాలని మేము ప్రత్యేకంగా డిమాండు చేస్తున్నాం. అదేవిధంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల విషయంలో సెంట్రల్ బోర్డుకు సంబంధించి లేబర్ యాక్టు ప్రకారం వాళ్ల వేతనాలు సంవత్సరం నుండి చెల్లించకుండా ఇప్పటికీ ఇబ్బంది జరుగుతోంది. వెంటనే వాళ్లకు గెజిట్ నెంబరు జి.ఓ.ఎంఎస్.నెం.22 ను వెంటనే విడుదల చేయిస్తే వాళ్ల వేతనాలు పెరుగుతాయి. కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాం అధ్యక్షా.

جناب محمد معظم خاں(JANAB MOHD.MOAZAM KHAN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر بلدیہ سے کہنا چاہتا ہوں کہ شہر حیدرآباد میں ہر حلقہ میں ہم حلقہ کی ترقی کے لئے جی ایچ ایم سی سے مختلف کاموں کے لئے نمائندگی کر رہے ہیں جیسے فلائی اوورس کی منظوری ہو، باکس ڈرینس کی منظوری ہو، این پی ٹو پائپ لائینس کی منظوری ہو اور نالوں کی توسیع کی منظوری ہو۔ جی ایچ ایم سی منظوری دے چکا ہے، مگر کنٹراکٹرس فنڈس کی کمی کی وجہ سے کام شروع نہیں کر رہے ہیں۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ اب بارش کا موسم ہے اور ہمیں کئی مسائل درپیش ہیں۔ نالوں کی توسیع ضروری ہے۔ منظوری کے باوجود وہ کام شروع نہیں ہو رہے ہیں۔ باکس ڈرینس کا کام بھی منظور ہو چکا ہے، لیکن وہ کام بھی شروع نہیں کیا جا رہا ہے۔ اسی طرح فلک نما، برج کا کام ہے۔ اس برج کا کام بھی مکمل نہیں کیا جا رہا ہے۔ ایسے ہی کشن باغ کا نالہ ہے، وہ کام بھی نہیں کیا جا رہا ہے۔ اسپیکر صاحب! میں آخر میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہ رہا ہوں کہ کنٹراکٹرس کے جتنے پیسے رکے ہوئے ہیں، اگر آپ ان کے پیسے جاری کریں گے تو وہ کام ہوں گے۔ آپ اس کے لئے حکومت اور جی ایچ ایم سی سے کہیئے کہ کنٹراکٹرس کو پیسے جاری کریں۔ کاموں کے لئے منظوری ہو چکی ہے۔ اگر انہیں پیسے دے جائیں گے تو وہ کام ہوں گے۔ پیسہ نہ ہونے کی وجہ سے وہ کام نہیں ہو رہے ہیں۔ شکریہ۔

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ ఎంఐఎం సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాం. గౌరవ మున్సిపల్ శాఖ మంత్రి గారికి ఈ విషయాన్ని తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ చల్లా ధర్మారెడ్డి:- థాంక్యూ అధ్యక్షా. ఇందాకనే మన వాళ్లు కూడా చెప్పడం జరిగింది. వాస్తవంగా గ్రామాలలో

VOAs పాత్ర చాలా బాగుంది. వారికి మినిమం ఒక రూ.10,000/-ల జీతం ఇవ్వాలని మీద్వారా నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ మధ్యన అన్ని రంగాలలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంట్ చేస్తున్నది. ఈరోజు హోం గార్డులను కూడా పర్మినెంట్ చేయవలసిన అవసరముందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే సెకండ్ ఎఎన్ఎంలు దాదాపు 15, 20 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. వారిని కూడా ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, ఆశా వర్కర్లను కూడా గుర్తించాలని మీద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాం అధ్యక్షా. తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుంది.

శ్రీ ఆత్రం సక్కు:– ధన్యవాదాలు అధ్యక్షా. పరిపాలనా సౌలభ్యం కోసం గౌరవ ముఖ్యమంత్రి వర్యులు మా కొమురంభీం జిల్లాను చేస్తూ, మండలాలు కూడా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గిరిజన గూడాలను, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంకా మా నియోజకవర్గంలో రాజుర, కొమ్ముగూడ, రాళ్లపేట్, ఎడవల్లి, దంతనపల్లి, కొత్తపూర్‌లను గ్రామ పంచాయతీలు చేయాలని, అలాగే జైనూరు మండలంలో మూడు గ్రామ పంచాయతీలు కెరమెరి మండలానికి దగ్గరలో ఉంటాయి. ఆ మూడు మండలాలను కెరమెరి మండలంలో కలుపుతూ అనర్పల్లి గ్రామ పంచాయతీగా కెరమెరిలో మరొక మండలాన్ని మంజూరు చేయాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. నూతనంగా ఏర్పడిన గాజుగూడ, లింగాపూర్ మండలాలకు ఎమ్మార్వో, ఎంపిడీఓ, పోలీస్ స్టేషన్ భవనాలు మంజూరు చేస్తూ, ఈ మధ్య జరుగుతున్న గ్రామ పంచాయతీ వర్కర్స్, అదేవిధంగా VAO లు, మిషన్ భగీరథ కార్మికులు, అలాగే part time guest teachers తదితరుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాం. సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుంది.

శ్రీ కె. మహేష్ రెడ్డి:– ధన్యవాదాలు అధ్యక్షా. ప్రభుత్వం నూతనంగా ఉద్యోగాల ఎంపికకు అవకాశాలు ఇస్తున్నది. మొన్ననే టెట్ గాని, గ్రూప్-2, గురుకులాల పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్స్ విడుదల చేసింది. ఇంకా డిఎస్సి ఒకటి మిగిలి పోయింది. త్వరలో దానికి కూడా నోటిఫికేషన్ ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– గౌరవ సభ్యులు అడిగిన అంశాన్ని నోట్ చేసుకున్నాం.

శ్రీమతి గొంగిడి సునీత:– ధన్యవాదాలు అధ్యక్షా. ఇది ఆలేరు నూతన రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సంబంధించిన విషయం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉంటే, 5 మండలాలకు గాను రెవెన్యూ డివిజన్‌గా చౌటుప్పల్ ఉంది. అదేవిధంగా మిగతా 12 మండలాలకు రెవెన్యూ డివిజన్‌గా భువనగిరి ఉంది. ప్రొటోకాల్ డ్యూటీ, ల్యాండ్ అక్విజిషన్ డ్యూటీ ఇవన్నీ కూడా అత్యధికం కావడం, జియోగ్రాఫికల్‌గా కూడా ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా మార్చడానికి ఆవశ్యకత ఉందని గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. సిఎం ఆఫీసు నుంచి జస్టిఫికేషన్ రిపోర్టు పంపమంటూ జిల్లా కలెక్టరు గారికి ఆదేశాలివ్వడం జరిగింది. సంవత్సరం క్రితమే జస్టిఫికేషన్ రిపోర్టు కూడా ప్రభుత్వానికి వచ్చింది కాబట్టి వెంటనే ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా చేయవలసిందిగా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాం.

శ్రీ లావుడ్యా రాములు:– ధన్యవాదాలు అధ్యక్షా. మా వైరా నియోజకవర్గం అటు మధిర వెళ్లడానికి గాని, సత్తుపల్లి

వెళ్లడానికి గాని, లేకపోతే కొత్తగూడెం వెళ్లడానికి సెంటర్ పాయింట్‌గా ఉంది. ఏమైన ప్రమాదం జరిగినా కూడా చాలా ఇబ్బందిగా ఉంటుంది. వైరా అసెంబ్లీ నియోజకవర్గ హెడ్‌క్వార్టర్ కాబట్టి అక్కడ వంద పడకల ఆసుపత్రికి సంబంధించిన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అందువలన ఆ పనులను తొందరగా పూర్తి చేస్తే బాగుంటుందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే బొగ్గు వుట్టిన ప్రదేశం సింగరేణి మండలం. అది సుమారుగా ఖమ్మం నుంచి 50 కిలోమీటర్ల దూరంలో, చివరి తండా అయితే 75 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఆ సందర్భంలో ఏ ఒక్క ప్రమాదం జరిగినా కష్టంగా ఉంటుంది కాబట్టి ఒక 108 వాహనాన్ని అక్కడ ఏర్పాటు చేయవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– గౌరవ సభ్యులు రాములు నాయక్ అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాం.

(JANAB AHMED BIN ABDULLAH BALALA) :جناب احمد بن عبداللہ بلالہ اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے گزارش کروں گا کہ نئے راشن کارڈس کے لئے درخواستیں طلب کی جائیں کیونکہ چار سال پہلے جو درخواستیں طلب کی گئی تھیں، گزشتہ سال ہی ان پر غور کیا گیا۔ راشن کارڈس نہ ہونے کی وجہ سے کئی لوگوں کو تکلیف ہو رہی ہے۔ کئی لوگ کسی اور مقام پر جا کر دو مہینے راشن نہیں لئے تو ان کے نام بھی اس میں سے حذف کر دئے گئے ہیں۔ آپ نئے راشن کارڈس کے لئے درخواستیں طلب کیجئے۔ جو غریب اور below poverty line لوگ ہیں، ان لوگوں کو کم سے کم تکلیف حاصل کرنے کے لئے ایم آر او آفس کے چکر کاٹنے پڑ رہے ہیں۔ غریبوں کے لئے یہ تمام سہولتیں فراہم کرنا ضروری ہے۔ میں گزارش کروں گا کہ آپ راشن کارڈس جاری کرنے کے لئے فوراً نئی درخواستیں طلب کیجئے۔

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– గౌరవ సభ్యులు బలాల గారు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాం.

శ్రీ తూరుపు జయప్రకాశ్ రెడ్డి :– అధ్యక్షా, సంగారెడ్డి జిల్లా నుంచి పటాన్‌చెరు, ఇస్లాంపూర్ వరకు మెట్రో ట్రైన్‌ను ఆల్‌రెడీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మరియు కేటీఆర్ గారు మంజూరు చేశారు. భవిష్యత్తులో సంగారెడ్డి, సదాశివపేట్‌కు మెట్రో ట్రైన్ ప్రపోజల్ తీసుకురావాలని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. దానితోపాటు ఒక చిన్న మాట. ఈ గ్రామ పంచాయతీలలో ఇల్లీగల్ లే-అవుట్స్‌లో తెలియక చాలా మంది ప్లాట్లు కొనుక్కొని ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని చెప్పింది. దయచేసి రెగ్యులరైజ్ చేసినట్లయితే ప్లాట్లు కొన్న వారికి ఇబ్బంది లేకుండా ఉంటుంది కాబట్టి ఆ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ : గౌరవ సభ్యులు జయప్రకాశ్ రెడ్డి గారు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాం. ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతాం.

శ్రీ కాలె యాదయ్య : ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ రాకముందు మా చేవెళ్ల నియోజకవర్గం ఈసీ, మూసీ క్యాచ్‌మెంట్ ఏరియాలో ఉండడం వల్ల, హైదరాబాద్‌కి అత్యంత సమీపంలో ఉన్నప్పటికీ కూడా రాకపోకలు ఇబ్బందిగా ఉండటం వల్ల ముఖ్యమంత్రి గారి దయతో ఈసీ నది, మూసీనది మీద బ్రిడ్జీలు కట్టడం జరిగింది. మొయినాబాద్, చేవెళ్ల, షాబాద్ మండలాలకు రైలు సదుపాయం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో రైలు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అక్కడ నుంచి మాకు 22 కిలోమీటర్లు అవుతుంది. ఆ మెట్రో రైలును చేవెళ్ల వరకు పొడిగించాలని కోరుతున్నాను. ఎందుకంటే, రైలు సౌకర్యం లేని ప్రాంతాలు చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్ మండలాలు. వేరే ప్రాంతాల్లో మెట్రో రైలు వేస్తున్నారు. కాబట్టి మెట్రో రైలును చేవెళ్ల వరకు పొడిగించే విధంగా చూడాలి. ఇప్పటికీ మండలాల్లో ఆసరా పెన్షన్లు కొన్ని పెండింగులో ఉన్నాయి కాబట్టి అవి ఇచ్చేటట్లు చూడాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ : గౌరవ సభ్యులు యాదయ్య గారు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాం. ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతాం.

మధ్య కాలంలోనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సి-ఫార్మ్స్ వేవర్‌ను రైస్ మిల్లర్స్‌కు ఇవ్వడం జరిగింది. అదే విధంగా మా దాల్ మిల్లర్స్‌కు కూడా సి-ఫార్మ్స్ వేవర్‌ను ఇవ్వాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు రోహిత్‌రెడ్డి గారు కోరిన విషయాలను నమోదు చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

జనాబ్ టి.రాజా సింగ్ (JANAB T.RAJA SINGH): شکریہ اسپیکر صاحب۔ حکومت تلنگانہ کی جانب سے آتما گورو بھون کے نام سے بہت سارے سماجوں کو زمین اور گھر کی تعمیر کے لئے پیسے دئے گئے۔ یہ بہت ہی اچھا کام تھا۔ میرے حلقہ اسمبلی گوشہ محل کو ایک منی انڈیا کہا جاتا ہے۔ سب ہی سماجوں کے لوگ میرے حلقہ میں رہتے ہیں، لیکن کچھ سماجیں ہیں جو چھوٹی ہیں جن کو identify نہیں کیا گیا ہے۔ میں آپ کے ذریعہ سی ایم صاحب سے یہ گزارش کرنا چاہوں گا کہ جیسے راجستھان کی چھوٹی چھوٹی سماجیں ہیں، چھتیس قوم سماج ہے، ہمیشوری سماج ہے، مالی سماج ہے، سکھ پال برہمن سماج ہے، یادو سماج ہے، کھتری سماج ہے، موچی سماج ہے، گرما سماج ہے، بندولی سماج ہے، سکھ سماج ہے، والمیکی سماج ہے، ایسے بہت سارے سماج ہیں، ان سب ہی کو ملا کر اگر دو الیکزز مین اور کچھ رقم دی جاتی ہے تو ہم adjustment کر کے ان سب ہی کے لئے ایک چھوٹا سا بھون بنا سکتے ہیں۔ یہ میں آپ کے ذریعہ سی ایم صاحب سے گزارش کرنا چاہوں گا۔ شکریہ۔

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి:- గౌరవ సభ్యులు రాజాసింగ్ గారు ప్రతిపాదించిన అంశాలను నమోదు చేసుకున్నాము.

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, మా కొడంగల్ నియోజకవర్గం కర్ణాటక రాష్ట్ర సరిహద్దులలో ఉన్నందున మా నియోజకవర్గంలో ఎలాంటి పరిశ్రమలు రాకపోవడం వల్ల మా ప్రాంతంలోని యువత అంతా ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం, చిన్న చిన్న ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారు. కాబట్టి ఆ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి అక్కడున్న యువతకు, ప్రజానీకానికి ఉద్యోగావకాశాలు కల్పించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్:- గౌరవ సభ్యులు పట్నం నరేందర్ రెడ్డి గారు అడిగిన క్వశ్చన్ నోట్ చేసుకున్నాము. తగు చర్య నిమిత్తం గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాము.

జనాب سید احمد پاشاہ قادری (JANAB SYED AHMED PASHA QUADRI): جناب اسپیکر صاحب! میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے زیرو اور میں بات کرنے کا موقع دیا۔ حکومت سے میرا ایک مطالبہ ہے کہ آج بی آر ایس کا جشن تاسیس بڑے پیمانہ پر پوری ریاست میں منایا گیا اور ملازمین کے لئے انعامات اور رعایتوں کا اعلان کیا گیا۔ حکومت کی طرف سے بہتر اقدامات کئے جارہے ہیں۔ ابھی حال ہی میں آر ٹی سی کے ملازمین کو باقاعدہ کیا گیا اور انہیں سرکاری ملازمت میں شامل کیا گیا۔ میں اس کے ساتھ ہی ساتھ یہ بھی کہنا چاہتا ہوں کہ آج مکہ مسجد اور شاہی مسجد باغ عام کے تمیں ملازمین ہیں۔ سات سال سے ان کی ملازمت کو باقاعدہ بنانے کی کوشش کی جارہی ہے۔ تمام جماعتوں نے اس کو نظر انداز کیا۔ ہم خصوصیت کے ساتھ کانگریس پارٹی کے دور میں بولتے رہے۔ اس وقت تیقن دیا گیا، لیکن وہ کام نہیں ہوا۔ تلنگوویشم کے دور میں بھی اس مسئلہ کو نظر انداز کیا گیا۔ اب تلنگوویشم کے بعد ہمیں بی آر ایس حکومت سے امیدیں وابستہ ہیں کیونکہ اس ہاؤز میں سی ایم صاحب نے واضح طور پر میری تقریر کے وقت جواب دیتے ہوئے بیان کیا کہ میں مکہ مسجد اور شاہی مسجد کے ملازمین کو permanent کروں گا، میں وعدہ کررہا ہوں کہ میں یہ کام کرکے رہوں گا۔ چار سال سے یہ مسئلہ زیر التواء ہے۔ اب سی ایم صاحب سے میری درخواست ہے کہ وہ مکہ مسجد اور شاہی مسجد کے ملازمین کو باقاعدہ بنانے کا اعلان کریں تاکہ اس دیرینہ مسئلہ کی یکسوئی ہوسکے۔ میں اس موقع پر حکومت کا شکریہ ادا کرتا ہوں۔

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ సభ్యులు పాషాఖాద్రీ గారు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాం. గౌరవ మున్సిపల్ మినిస్టర్ గారికి ఈ విషయాన్ని తెలియజేయడం జరుగుతుంది.

12.30 మ.

శ్రీ రోహిత్ రెడ్డి:- ధన్యావాదాలు అధ్యక్షా, మా తాండూరు నియోజకవర్గంలో కంది పంట చాలా గుర్తింపు పొందిన పంట కావడమే కాకుండా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. ఈ మధ్యకాలంలో కంది పంటకు జి.ఐ. రావడం కూడా చాలా సంతోషకరమైన విషయం. 2009 సంవత్సరం నుండి 2015 మార్చి వరకు ఈ కంది పంట బయట రాష్ట్రాలకు ఎగుమతి అయినవాటికి సి-ఫార్మ్స్ వేవర్‌ను మన ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. మహారాష్ట్ర, డిల్లీ, కర్ణాటక, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో సిఎస్‌టి అనేది లేకపోవడం వల్ల 2015 నుండి 2017 వరకు వివిధ రాష్ట్రాలకు ఎగుమతి చేసిన కందికి సంబంధించి ఆ రాష్ట్రాల నుండి రాకపోవడం వలన మా దగ్గర ఉన్న దాల్ మిల్లర్స్ ఎవరూ కూడా సి-ఫార్మ్స్ సబ్మిట్ చేయలేకపోయారు. ఆ సి-ఫార్మ్స్ వేవర్ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. 2017వ సంవత్సరం తరువాత జీఎస్‌టీ ఉంది కాబట్టి ఆ తరువాత ఎటువంటి ఇబ్బంది లేదు. 2015వ సంవత్సరం నుండి జూన్, 2017వ సంవత్సరం వరకున్న సి-ఫార్మ్స్‌ని వేవర్ చేయాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ

MR. SPEAKER: Zero Hour is over. Now, tea break.

(The House then adjourned at 12.37 p.m. for tea break)

1.20 మ.

(After tea-break, The House Re-assembled at 1.25 P.M with the Hon'ble Speaker in the Chair)

లఘు చర్చ :

MR.SPEAKER:- Please resume your seats. Now, Short Discussion on "Measures taken by the Government for providing infrastructure facilities and also Palle Pragathi – Pattana Pragathi in the State – Outcome".

శ్రీ కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్):- అధ్యక్షా, రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన మరియు పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు తద్వారా సాధించిన ఫలితాలపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో 2014 తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారి సమర్థవంతమైన నాయకత్వంలో ఒక Inclusive growth, మౌలిక సదుపాయాలు కల్పించడం పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిలో తీసుకున్న చర్యలు వీటి ద్వారా వస్తున్న ఫలితాలు ఒక్కొక్కటిగా చూసినట్లైతే మనకు ఆశ్చర్యం కలుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారి నాయకత్వంలో ఇంతకుముందు గౌరవ పురపాలక శాఖ మాత్యులు చాలా సందర్భాలలో రెగ్యులర్‌గా స్టేట్‌మెంట్ ఇస్తుంటారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మిళిత, సమీక్షిత, సమతుల్య, సమగ్రమైనటువంటి చర్యలతో ఎంతో అభివృద్ధిని సాధించాము, ప్రగతిని సాధించాము. అవి మనం కాదు జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వమే దాన్ని గుర్తించి మనకు ఎన్నో అవార్డులు, రివార్డులు ఇచ్చిన సందర్భాలు అనేకం.

వాటిలో కొన్ని అంశాలను మీ ద్వారా సభ దృష్టికి, రాష్ట్ర ప్రజానీకానికి కూడా ఈ విజయాలను తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తాను.

మొట్టమొదటి విజయం మన రాష్ట్రం యొక్క పర్‌క్యాపిటా ఇన్‌కమ్. Our State has the highest per capita income growth in India with Rs. 3.7 lakhs. Our State is the first State to provide drinking water to all households which inspired the Central Government to introduce "Jal Jeevan Mission". Our State has completed world's largest Lift Irrigation Project Kaleshwaram. Our State is best Rural Development model in India with 100% O.D.F (Open Defecation Free) villages. Our State is the second highest in paddy production in the country. Our State has the highest number of I.T. jobs created in India. నిన్ననే మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో చూశాము. దేశంలో వస్తున్న ఐ.టి ఉద్యోగాలలో 100 శాతంలో 44 శాతం మన హైదరాబాద్, మన తెలంగాణ నుంచి వస్తున్నారని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. Highest green cover with growth of Eight percent in India, దీనిని శాతంలోకి మార్చుకుంటే ఐదు లక్షల పదమూడు వేల ఎకరాల కొత్త అటవీ ప్రాంతాన్ని సృష్టించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారికి దక్కుతుందని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. ఇది తన మానస పుత్రిక అయిన హరితహారం ద్వారా సాధించిన విజయం. పట్టణ ప్రగతిలో అనేక చర్యలు తీసుకొని దేశంలోనే Second highest number of అవార్డులు అందుకున్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం, సుమారు 26 అవార్డులను మనం అందుకున్నాము. దేశ జనాభాలో మన రేషియో 2.5% అయితే మనం అందుకున్న అవార్డులు 40% పైనే అందుకున్నాము.

గ్రామాలకు సంబంధించి గత సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గ్రామాలను ఎంపిక చేసిప్పుడు సుమారు 20 గ్రామాలను ఎంచుకుంటే 20 గ్రామాలలో 19 గ్రామాలు మన తెలంగాణ రాష్ట్రానికి వచ్చాయని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. ఇది మనం సాధించిన పెద్ద విజయం. ఈ

అవార్డులను పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారే తీసుకున్న సందర్భాన్ని మనం చూశాము. Our Telangana State is among the top four contributing States to Indian G.D.P. Ease of doing businessలో మనం దేశంలోనే మూడవ ర్యాంకులో ఉన్నాము. మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా చక్కటి ఇండస్ట్రియల్ పాలసీ ఏర్పాటు చేసుకొని ముందుకు వెళుతున్నాము కాబట్టే కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయి. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగిన సంగతి మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మన హైదరాబాద్ నగరం వ్యాక్సిన్ Hub of world which produces one-third of Global Vaccines. మన రాష్ట్రంలోనే Highest per capita power consumption, దేశంలోనే మొదటి రాష్ట్రంగా Highest power consumption, ఎలక్ట్రిసిటీ గతంలో 2014కు ముందు మన పరిస్థితి ఏ రకంగా ఉండే పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయలేక యాజమాన్యాలన్నీ ధర్నాలు చేసిన సందర్భాలను కూడా మనం చూశాము.

1.30 మ. మన రాష్ట్రంలో గడచిన 9 సంవత్సరాలుగా తీసుకున్న నిర్ణయాలు, తీసుకున్న అనేక మార్పులతో ఈరోజు హయ్యెస్ట్ కంజంప్షన్ ఇన్ ఇండియా అని చెప్పడానికి కూడా నేను సంతోషిస్తున్నాను. అదే విధంగా our State is the second largest renewable energy producer in India. అదే విధంగా Our State has the lowest debt-G.S.D.P. Ratio. అదే విధంగా మూడవది Hyderabad is rated by Mercer's, the Best Indian City for five years in a row from 2015-2020.

అంతర్జాతీయ స్థాయిలో కూడా అనేక అవార్డులను మన రాష్ట్రం అందుకున్న సందర్భాలను కూడా చూశాము. ఈ రకంగా మనం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపబడి అనేక అవార్డులు, రివార్డులు అందుకొని మన రాష్ట్ర ప్రజానీకం మెప్పు పొంది యావత్ దేశమంతా ఆకర్షింపబడే విధంగా మన పరిపాలన ముందుకు కొనసాగుతున్నదని చెప్పడానికి నాకెలాంటి సందేహం లేదు. ఈ రకంగా చక్కటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ద్వారా వచ్చిన ఫలితాలను మీ ముందు పెట్టాను. అదే విధంగా చాలా సందర్భాలలో మనం చూస్తుంటాం, వింటుంటాం, under our Hon'ble Chief Minister's able leadership and stable Governance, Telangana triumphs over poverty ఇది ఈ సంవత్సరమే మనం సాధించిన పెద్ద విజయం, చాలా సంతోషించదగిన విషయం.

గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేదరికాన్ని సుమారు 12శాతం మనం తగ్గించుకోగలిగాము. 2015-16లో ఒక సర్వే ద్వారా 13.18 శాతముంటే ఈ సంవత్సరం అది 5.88 శాతానికి తగ్గిందని చెప్పడానికి నేనెంతో సంతోషిస్తూ, ఈ రిపోర్టును ఒకసారి సభ దృష్టికి తీసుకొస్తాను. The National Multi-dimensional Poverty Index a Progress Review of 2023 released by Niti Aayog which has indicated a steep decline in poverty in Telangana to 5.88% during 2019-2021 based on the National Family Health Survey-5 with rural areas registering a phenomenal 12% improvement in the living standards. Poverty in the State as per NFHS-4 (National Family Health Survey-4) was 13.18% during 2015-16. ఇది గణనీయమైన విజయం అంటే పేదరికాన్ని కూడా నిర్మూలించే విధంగా తీసుకున్న చర్యలు ఫలితాలనిస్తున్నదని చెప్పడానికి నేను సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను. Also the Niti Aayog Report has mentioned that of the 12 indicators on which the multidimensional poverty index has been measured, the Government interventions have an increasingly visible impact on the ground on all indicators such as nutrition, child and adolescent mortality, years of schooling, cooking fuel, sanitation, drinking water, electricity, housing, assets, bank account and maternal health. ఈ రకంగా నీతి ఆయోగ్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం పేదరికం మీద తీసుకున్న చర్యలు అంటే మౌలిక సదుపాయాల ద్వారా ఈ వన్నెండు ఇండికేటర్స్ ఏవైతే ఉన్నాయో అవి డ్రింకింగ్

వాటర్, హౌసింగ్, శానిటేషన్ మొదలైన అంశాల పట్ల చేసిన సర్వేలో మన ప్రభుత్వం తీసుకున్న మంచి ప్రయత్నాల ద్వారా పేదరికాన్ని కూడా తగ్గించే విధంగా మనం ముందుకు అడుగులేస్తున్నామంటే ఇంతకంటే విజయం ఇంకేముంటుంది, ఇంతకంటే సాధించే ఫలితాలు ఇంకేముంటాయని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. ఈ రకంగా పేదరిక నిర్మూలనకు కూడా ఈ మౌలికమైన సదుపాయాలతో చేయగల్గుతున్నామని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అదే విధంగా రెండు రోజుల క్రితమే గౌరవ ముఖ్యమంత్రి గారిచ్చిన స్టేట్‌మెంటును నిన్న గౌరవ పురపాలక శాఖామాత్యులు కూడా సభలో అనౌన్స్ చేసినందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాను. హైదరాబాదు నగరం చాలా వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నది. పెరుగుతున్న జనాభాను కూడా దృష్టిలో పెట్టుకొని పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్‌ను ఇంకా మెరుగుపర్చాలనే ఉద్దేశంతో మెట్రో రైలును కూడా నగరానికి నలు దిశలా విస్తరింపజేసే ప్రయత్నంలో భాగంగా 69వేల కోట్ల రూపాయలతో 400 కిలోమీటర్ల దూరాన్ని రాబోయే మూడు నుంచి అయిదు సంవత్సరాలలోపు పూర్తి చేస్తామని చెప్పిన ప్రకటన మాకు చాలా సంతోషమనిపించింది. హైదరాబాదు ప్రజలందరూ భావించేది ఏమిటంటే ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వమనేది కళ్లకు కట్టినట్లు కనబడుతున్నది, చేసే పనినే చెబుతుందనే ఒక విశ్వాసాన్ని ప్రజలందరు వ్యక్తం చేస్తున్నారని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. దాంట్లో భాగంగా ప్యాట్నీ నుంచి కండ్లకోయ వరకు వయా సుచిత్ర, కొంపల్లి రూట్లలో కూడా మెట్రో సౌకర్యం వస్తుందని నేను చెప్పడానికి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను.

గతంలో చాలా సందర్భాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారిని పర్సనల్‌గా కలిసి ప్యాట్నీ నుంచి ఫ్లైఓవర్ నిర్మించుకోవడానికి 150 ఎకరాల స్థలం కావాలని అడిగారు. అదే విధంగా జెబిఎస్ నుంచి షామీర్‌పేట, తూముకుంట వరకు కూడా కావాలని అనుకున్నారు. అదే విధంగా మంత్రివర్యులు కేటీఆర్‌గారు కూడా పర్సనల్‌గా డిఫెన్స్ మినిస్టర్ గారిని కలిశారు. గడచిన ఏడు సంవత్సరాలలో కేంద్రంలో సుమారు ఏడుగురు మంత్రులు మారారు. వారందరినీ గౌరవ మంత్రిగారు కలిసి ఈ యొక్క స్థలం కావాలని కోరితే ఇప్పటివరకు స్పందన రాలేదు. ప్రజలందరూ దాని గురించి వేచి చూస్తున్నారు. గతంలో అరుణ్ జైట్లీ గారిని కూడా కలిశారు. వారిప్పుడు స్వర్గస్థులైనారు. సుష్మా స్వరాజ్, నిర్మలా సీతారామన్, ఈ మధ్య రాజ్‌నాథ్ గారిని కూడా మన మంత్రివర్యులు కేటీఆర్ గారు కలిశారు. ఇంత మంది కేంద్రంలో ఉన్న డిఫెన్స్ మినిస్టర్‌లను కలిసి 150 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తే ఈ రాష్ట్రప్రభుత్వం దేనికంటే దాని ఎక్ఛేంజ్‌కు సిద్ధంగా ఉన్నప్పటికీ మనకు కేంద్రం నుంచి సహకారం లభించకపోగా ఇన్ని రోజులుగా పెండింగు ఉన్న సంగతి కూడా మీ దృష్టికి తీసుకొస్తున్నాను. దీనిని దృష్టిలో పెట్టుకొని ఒకటేసారి దీనికి శాశ్వత పరిష్కారం లభించాలని ఆలోచించి గౌరవ మంత్రివర్యులు డబుల్ డెక్కర్ ప్లాన్ చేసుకుంటూ ఒక లెవల్‌లో స్కైవే, ఇంకొక లెవెల్‌లో మెట్రో రైలు వచ్చే విధంగా చర్యలు తీసుకొని ముందుకొచ్చినందుకు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చి ఈ చక్కటి కార్యక్రమానికి సహకరించి హైదరాబాదు ప్రజల యొక్క బాధలను తొలగించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో పెద్దఎత్తున వర్షాలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం SRDP, SNDPఅనే చాలా చక్కటి ప్రోగ్రామ్‌ని చేపట్టి నాలాల నిర్మాణంతో అంటే ఏవైతే నాలాలు కబ్జా అయి మొత్తం స్ట్రక్చర్స్ వచ్చిన సందర్భంలో రెండు సంవత్సరాల క్రితం హైదరాబాదులోని అనేక ప్రాంతాలు ముంపునకు గురై నగరవాసులు చాలా ఇబ్బంది పడ్డారు. దానిని దృష్టిలో పెట్టుకొని స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంటు ఫేజ్-I కింద సుమారు 980 కోట్ల రూపాయలతో చేసిన పనులు చక్కటి ఫలితాలనిచ్చాయని చెప్పడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. మా ఖుత్‌బుల్లాపూర్ నియోజకవర్గంలో

ఏ చిన్న వర్షం పడినా చాలా ఇబ్బంది అయ్యేది. మా దగ్గర కోల్ నాలా అని ఉంటుంది, దీని వలన ప్రజలందరూ నరకయాతన పడేవారు. అదే విధంగా బాచుపల్లి, నిజాంపేట ప్రాంతంలో కూడా చాలా ఇబ్బందిగా ఉండేది. ఈ మధ్యనే 980 కోట్ల రూపాయలు కేటాయించిన నిధుల నుంచి మా దగ్గర సుమారు 95 కోట్ల రూపాయలు వెచ్చించి దగ్గర, దగ్గర మొత్తం పనులు పూర్తి చేసుకున్నాము. గత సంవత్సరం చిన్న వర్షం పడినా మొత్తం నీరు నిలిచేది.

(ఈ దశలో సంబంధిత ఛాయా చిత్రాన్ని సభలో చూపించారు)

ఈ సంవత్సరం పెద్ద వర్షాలు కురిసినా ఒక్క చుక్క నీరు ఆగకుండా మొత్తం క్లియర్‌గా కిందికి నీళ్లు వెళ్లిపోయినందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నది. నేను కాలనీలకు వెళితే వాళ్లందరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించి మరలా ఈ దఫా కూడా కేసీఆర్‌గారే ముఖ్యమంత్రి అవుతారు. హ్యాట్రిక్ కొడతారని చెప్పి నన్ను ఆశీర్వదిస్తే నాకైతే చాలా సంతోషమనిపించింది. మా దగ్గర "ఆవరణ ఎన్‌క్లేవ్" అని ఉన్నది, అందులో ఒక్కొక్క డూప్లెక్స్ విల్లా ఖరీదు రెండు కోట్ల రూపాయలు ఉంటుంది. గత సంవత్సరమైతే అక్కడ మొదటి అంతస్తు మొత్తం మునిగిపోయింది. కానీ ఈ సంవత్సరం మనం చేపట్టిన పనుల వల్ల ఎక్కడా ఒక్క చుక్క కూడా నీళ్లు ఆగకుండా కిందికి వెళ్లిపోయాయి.

1.40 మ. ఆ రకంగా ఎస్ఎన్‌డిపి చాలా చక్కటి ఫలితాలను ఇచ్చింది. ఇది నిజాంపేట మున్సిపాలిటీ(ఫోటో చూపించడం జరిగింది)కి సంబంధించినది. ఇంతకుముందు ఇట్లా నాలాలపై ఓపెన్‌గా నీళ్లు పోతుండేవి కానీ ఇప్పుడు ఒక్క చుక్క నీరు కూడా ఆగడం లేదు. అలాగే 2016లో బండారి లేఅవుట్‌ను సాక్షాత్ మంత్రిగారే వచ్చి చూసిపోయారు. ఏ చిన్న వర్షం పడినా బండారి లేఅవుట్ అంతా మునిగిపోతుండేది. అందరు కూడా, బండారి లేఅవుట్, తుర్క చెరువు ఏమై పోతుందో అని ప్రపంచమంతా చూశారు. కానీ, మొన్న పడినటువంటి పెద్ద వర్షానికి కూడా ఒక్క చుక్క నీళ్లు ఆగలేదు. అదేరకంగా సుభాష్‌నగర్ రోడ్డు ప్రాంతమున్నది, అక్కడా ఎస్ఎన్‌డిపి పనులు పూర్తయిన తరువాత చక్కటి ఫలితాలు పొందగలుగుతున్నామని ఈ సభ ద్వారా గుర్తు చేసుకొంటూ చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను.

అదేవిధంగా ఎస్ఎన్‌డిపి సెకండ్ ఫేజ్ ఇస్తామని చెప్పినట్లుగా మంత్రిగారి అనౌన్స్‌మెంట్ చూశాం. అది కూడా చాలా సంతోషాన్నిచ్చింది. దాంతోపాటు మనకి Hyderabad Urban Agglomeration అని వింటున్నాం. హైదరాబాద్ చాలా వేగవంతంగా అభివృద్ధి చెందుతుంది. ఒక్కొక్క high raised Buildings చూస్తే, ఒక్కక్కటి 18ఫ్లోర్స్, 28 ఫ్లోర్స్, 40 ఫ్లోర్స్. వాటిని చూస్తే ఒక్కొక్కటి ఒక గ్రామంతో సమానంగా ఉంటుంది. ఇక్కడ వస్తున్నటువంటి పరిశ్రమలు, ఐటి కంపెనీలను చూసి పెద్దఎత్తున ప్రజలు హైదరాబాద్‌కు వస్తున్నారు. కాబట్టి, ఈ జిహెచ్ఎంసిని ఆనుకొని ఉన్నటువంటి మున్సిపాలిటీల్లో కూడా flood free areaను తెస్తామని మంత్రిగారి స్టేట్‌మెంట్ చూశాను. కాబట్టి, రింగురోడ్డు లోపల ఉన్నటువంటి ప్రాంతాలన్నింటిలో SNDP (Strategic Nala Development Programme) and SRDP (Strategic Road Development Programme) ఇంప్లిమెంట్ అయ్యే విధంగా మంత్రిగారు చర్యలు తీసుకోవాలని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికే మాకు చాలా నిధులు వచ్చాయి. మాకు చాలా సంతోషంగా ఉంది. బాలానగర్ ఫ్లైఓవర్ ఒకటే సుమారు రూ.300కోట్లతో పూర్తి చేసుకోవడం జరిగింది. అది నాకు, శేర్‌లింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ గారికి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే గారి నియోజకవర్గానికి చాలా మేలు చేసింది. మా ముగ్గురికి కూడా అది సెంటర్. దానివల్ల చక్కగా ఫ్రీ అయిపోయాం.

అదేవిధంగా బాచుపల్లి ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయి. మల్లంపేట్ దగ్గర ఉన్నటువంటి ORR exit entry దగ్గర పనులు జరుగుతున్నాయి. మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు 200 ఫీట్ల రోడ్డు మంజూరు అయింది. ఇవన్నీ ఇచ్చినందుకు

మీద్వారా మంత్రిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అలాగే Pragathi Nagar to JNTU వరకు ఫ్లైఓవర్ నిర్మిస్తామని గౌరవ మంత్రివర్యులు చెప్పారు. కానీ, అధికారులు Road feasibilityని స్టడీ చేసి, రోడ్డు చిన్నగా ఉందని, రోడ్డు వేయలేకపోతామేమో అనే అనుమానం వ్యక్తం చేస్తూ, ప్రాక్టికల్‌గా పాజిబుల్ అవడం లేదనే అనుమానం వ్యక్తం చేస్తున్నట్లుగా తెలిసింది. మరి దానికి alternate roads వేయాలా? లింక్ రోడ్ వేయాలా అనే ప్రయత్నం చేస్తున్నట్లుగా కూడా తెలిసింది. మొన్న శేర్‌లింగం పల్లి ఎమ్మెల్యే గాంధి గారు, నేను, కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణా గారు కలిసి ఈ అంశాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఏ రకంగానైనా దీనిని శాశ్వతంగా పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలివ్వాలని నేను గౌరవ మంత్రివర్యులకు మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

దేశంలోనే హైదరాబాద్ మొట్టమొదటి నగరం which will be 100 percent free from sewerage. అంటే, 100శాతం సివరేజ్‌ను ట్రీట్‌మెంట్ చేసి నాలాల్లో ఒదిలిపెట్టే ప్రోగ్రాం తీసుకోవడం జరిగింది. సుమారు రూ.3,866కోట్లతో nearly about 1259.50 M.L.D. capacity ట్రీట్‌మెంట్ చేసేటువంటి ఒక డిఫరెంట్ number of STPs plan చేయడం జరిగింది. ఎక్కడైతే చెరువుల దగ్గర ఇబ్బంది లేదో అక్కడ ఇప్పటికే ఈ sewerage treatment plants పనులు ప్రారంభమయ్యాయి. చెరువుల బఫర్ జోన్‌లో కట్టవద్దంటూ కొంతమంది హైకోర్టుకు వెళ్లి, గ్రీన్ ట్రైబునల్‌కి వెళ్లి స్టే తీసుకువచ్చి దానిని ఆపడం జరిగింది. దీనిపైన కూడా ఖచ్చితంగా లీగల్ టీంను పెట్టి బఫర్‌జోన్‌లో కూడా కట్టుకునేవిధంగా, మనకు ఇప్పుడు అంతా అర్బనైజేషన్ అయిపోయింది, నీటి సమస్య లేదు, గ్రౌండ్ వాటర్ పెరిగింది, 2050 వరకు కూడా త్రాగునీటి సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. సుంకిశాల నుండి త్రీఫేజ్ ద్వారా కృష్ణా వాటర్ తీసుకుకోవాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తుంది. ఎక్కడైతే చెరువుల దగ్గర ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడం వల్ల లీగల్ ఇష్యూస్ వచ్చాయో అక్కడ అవసరమనుకుంటే ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయం తీసుకొని చెరువుల Full Tank Level(FTL) తగ్గించి, ఎస్‌టిపి ప్లాంట్స్ మంజూరు అయ్యాయి కాబట్టి, ఎస్టిపి పనులు జరిగే విధంగా ప్రయత్నం చేస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయని మీద్వారా మంత్రివర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

మౌలిక సదుపాయాలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాదు. కరీంనగర్‌లో కూడా చక్కటి కేబుల్ బ్రిడ్జినీ నిర్మించుకోవడం జరిగింది. ఈరోజు ఏ పట్టణానికి పోయినా కూడా, కరీంనగర్ వెళ్లినా, నిజామాబాద్, ఖమ్మం వెళ్లినా, మహబూబ్‌నగర్, వరంగల్ ఎక్కడికి పోయినా అన్ని పట్టణాల్లో మౌలిక వసతుల కల్పిస్తున్న సంగతిని మీదృష్టికి తీసుకువస్తున్నాను. మొన్ననే 500మీటర్లు గల కేబుల్ బ్రిడ్జినీ మానేరు రివర్ పైన ఓపెన్ చేశారు. అది కూడా చాలా బ్రహ్మాండంగా మంచి లుక్ ఇచ్చింది. కరీంనగర్ పట్టణానికే ఒక మంచి ఎలివేషన్ తీసుకువచ్చిందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇలా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మనం చేస్తున్నటువంటి కార్యక్రమాలతో నీళ్ల సమస్య లేదు, కరెంట్ సమస్య లేదు, చక్కటి రోడ్డు నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకుంటున్నాం. సుమారు 10 లక్షల సిసి కెమోరాలను హైదరాబాద్‌లో అమర్చుకున్నాం. తద్వారా నగరంలో శాంతభద్రతలు అదుపులో ఉన్నాయి. న్యూయార్క్ సిటీతో సమానంగా ఈ ప్రపంచంలో ఏదైనా సిటీ ఉందంటే, అది హైదరాబాద్ అని చెప్పడానికినేను గర్వపడుతున్నాను. కాబట్టి, ఆరకంగా Law and Order controlలో ఉన్నది.

ఇంతకుముందు హైదరాబాద్ నగరం మన దేశంలో ఉన్నటువంటి బెంగుళూరు నగరాల్లాంటి ఇతర పట్టణాలతో పోటీ పడుతుండేది. ఈరోజు ఆ పట్టణాలన్ని మన

హైదరాబాద్‌తో పోటీ పడుతున్నాయి. ఈరోజు మనం ప్రపంచంలో ఉన్నటువంటి మొదటి పది నగరాలతో పోటీ పడుతున్నామనడంలో ఎలాంటి సందేహం లేదు. భవిష్యత్తులో ఆ ప్రపంచంలోని నగరాలన్నీ కూడా హైదరాబాద్‌తో పోటీపడేటువంటి రోజులు దగ్గర్లో ఉన్నాయని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ మౌలిక వసతుల కల్పన జరుగుతున్న క్రమంలో హైదరాబాద్‌లోకి ఎన్నో పెట్టుబడులు వస్తున్నాయి. ఒక్కొక్కటి చెప్పుకుంటూ పోతే లిస్టు చాలా ఉంది. కాబట్టి, ఈమధ్య వచ్చిన పెట్టుబడి గురించి తెలియజేస్తాను. Telangana is the country's most preferred investment destinatination ఎవరైనా సరే మన దేశంలో పెట్టుబడులు పెట్టాలంటే ఖచ్చితంగా వారు హైదరాబాద్‌కు రావాల్సిందే. అలాంటి వాతావరణం ఈరోజు మనం ఇక్కడ సృష్టించాం. ఒక నెలన్నర క్రితం United Kingdom(UK)కి సంబంధించినటువంటి LLyods Banking Group is the largest UK retail and commercial financial services provider, వాళ్లు కూడా హైదరాబాద్ నగరానికి పెద్దఎత్తున పెట్టుబడి పెట్టడానికి రావడానికి జరిగింది. దాంతోపాటు Foxcon వారు మొదలు బెంగుళూరు మరియు ఇతర నగరాలకి వెళ్లడం జరిగింది. మన రాష్ట్రంలో రాజకీయంగా ఏదైనా ఉంటే మనం, మనం చూసుకోవాలి. కానీ, ఇతర పార్టీల వారు ప్రభుత్వం మీద ఈర్ష్య, అసూయతోని, ఇక్కడున్న వారే ఫాక్స్‌కాన్ హైదరాబాద్‌కు రావడం లేదు, బెంగుళూరుకు వెళ్లిపోయింది, బెంగుళూరుకు వెళ్లిపోయిందని ప్రచారం చేశారు. కానీ, వారి ఈర్ష్య, అసూయలను కుండబద్దలుకొడుతూ ఫాక్స్‌కాన్ ఛైర్మన్ హైదరాబాద్‌కు వచ్చి మీటింగ్ పెట్టి తప్పకుండా మేము హైదరాబాద్‌లోని కొంగర్‌కలాన్‌లో మా సంస్థను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. దానివల్ల ఇక్కడున్నటువంటి నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు అధికంగా లభించబోతున్నాయి. మనం మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం కాబట్టే ఇవన్నీ ఫలితాలు వస్తున్నాయి.

ఈరోజు మన స్వంత ఆర్థిక వనరులను మనం ఖర్చు పెట్టుకుంటున్నాం. పార్లమెంట్‌లోనే ఆర్థిక శాఖ మాత్యుల వారు ఆన్సర్ చేశారు. Telangana is at the top in own revenue with 74.78 percent expenditure coming from own revenue. Telangana is among the bottom States with debt to G.S.D.P. ratio 28.2%. The State is fiscally prudent. అంటే, చాలా క్రమశిక్షణతో, పద్ధతి ప్రకారం పెట్టుబడులు ఎక్కడ పెట్టాలి, capital expenditure ఎక్కడ పెట్టాలా అని జాగ్రత్తగా చేసుకొంటూ పోతున్నాం.

1.50 మ. కానీ ఇక్కడున్నటువంటి కొంతమంది బాధ్యతగల నాయకులు, కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రివర్యులే ఇక్కడ అప్పులు ఎక్కువైపోయాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అది చాలా బాధాకరం. వాస్తవాలు ఈ సభ ద్వారా ప్రజలకు తెలవాలి. రాష్ట్రంలో ఉన్నటువంటి విపక్ష పార్టీ వాళ్ళు.. ప్రజలెవరూ వాళ్ళని పట్టించుకోవడం లేదు. వారి రాజకీయ మనుగడ కోసం అసత్య ప్రచారాలు చేసి తమ లబ్ధి పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పడానికి ఇదొక ఉదాహరణ అధ్యక్షా. సాక్షాత్తూ కేంద్రంలో ఉన్నటువంటి మంత్రివర్యులే ప్రెస్ మీట్ పెట్టి ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పు ఉందని స్టేట్‌మెంట్ ఇస్తాడు. కానీ అదే కేంద్రమంత్రులు అంతకు ముందు మీకు అంత అప్పులేదు, మీకు 2023 సంవత్సరం వరకు 3 లక్షల 66 వేల కోట్లే అప్పుందని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈరకమైన తప్పుడు ప్రచారాలు కూడా ప్రజలు గమనించాలి. సభలో కూడా వీటిపై తప్పకుండా చర్చ జరగాలి. ఇలాంటి అసత్య ప్రచారాలను త్రిప్పికొట్టాలి. వాస్తవాలను ముందుకు తీసుకువెళ్ళాలని నేను మనవి చేస్తున్నాను.

India Electronics and Semi Conductors Association CEO మిస్టర్ కృష్ణమూర్తి గారు.. అధ్యక్షా ఇవి

నామాటలు కావు. సరే బయట వున్న ప్రజలు చూస్తుంటారు, కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు చూస్తుంటారు. కృష్ణమూర్తిగారు సంవత్సరంలో రెండు,మూడు సార్లు హైద్రాబాదుకు వస్తుంటారు. వారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు, "Every time I visit Hyderabad I see that the City has transformed into something bigger and better. I have never seen a Minister so focused on infrastructure and technology in any other State." కృష్ణమూర్తిగారు ఒక సి.ఇ.ఒ., రాజకీయాలకు సంబంధించిన వ్యక్తి కాదు. వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇది. మనం ఫలితాలను సాధించామని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే అధ్యక్షా. మనం ఇంత చక్కటి ఫలితాలు సాధిస్తున్నాము. ఈరోజు ఎక్కడకి వెళ్ళినా సరే., మునిసిపాలిటీలలో, జి.హెచ్.ఎం.సిలలో పార్కులు, ఓపెన్ జిమ్‌లు, వైకుంఠధామాలు, శానిటేషన్‌కి **సంబంధించిన** ఆటోలు.. నా నియోజకవర్గంలో ఒక గ్రేవ్‌యార్డును ఎంత బ్రహ్మాండంగా చేశారంటే సుభాష్‌నగర్ ప్రాంతంలో మోడల్ గ్రేవ్‌యార్డ్ అధ్యక్షా ఇది. ఇదేవిధంగా మేము నిజాంపేట మునిసిపల్ కార్పోరేషన్‌లో కూడా ఏర్పాటు చేశాము. ఈ రకంగా ప్రతి ప్రాంతంలో ఇక్కడా, అక్కడా అని కాదు. నిజామాబాద్‌లో **వైకుంఠధామాన్ని** నేను, బిగాల గణేష్‌గారు చూశాము. చాలా సంతోషం అనిపించింది. అదే మోడల్‌లో ఇప్పుడు మేము కట్టుకుంటున్నాము. బేగంపేటలో కూడా కూకట్‌పల్లి ఎం.ఎల్.ఎ గారు దగ్గరుండి చేపించారు. ఇలా వైకుంఠధామాలని చాలా బ్రహ్మాండంగా కోవినీ ఎరుగని రీతిలో ఏర్పాటుచేశాము. మమ్మల్ని ప్రజలెవరూ అవి ఏర్పాటు చేయమని అడగలేదు. మేము కూడా ముఖ్యమంత్రిగారిని కొన్ని అడగలేదు. వారొక ప్రణాలికలో భాగంగా ఇవన్నీ కూడా అమర్చుకుంటూ వచ్చారనే సంగతి మనవిచేస్తున్నాను.

ఇంత చక్కని ప్రగతిని సాధించి ప్రజల యొక్కమన్ననలను పొంది చిన్న పిల్లవాడి నుంచి పండు ముసలివాడు దాకా అన్ని వర్గాల వారు అన్ని వృత్తుల వారి గుండెల్లో స్థానం సంపాదించుకున్న నాయకుడు కేసీఆర్‌గారు. వారి నాయకత్వాన్ని ఏమీ చేయలేక విపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తూ తిరుగుతున్నారు. అది చాలా బాధాకరం.

మన రాష్ట్రంలో ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడు ఉండేవాడు. పాదయాత్రలు చేసుకుంటూ అన్నీ అబద్ధాలే చెప్పుకుంటూ తిరిగాడు. అన్నీ అసత్య ప్రచారాలు చేసుకుంటూ తిరిగాడు. హంగూ, ఆర్భాటంతో ప్రచారం చేసుకుంటూ తిరిగాడు. ఆయన ఎక్కడకు పోయినా కూడా .. మనం వేసిన రోడ్లను చూసిండు, మనం నాటిన చెట్లను చూసిండు, మనం చేసిన మిషన్ భగీరథ నీళ్ళని త్రాగిండు, పచ్చని పొలాలను చూసిండు, ఒక రకంగా ఇది మనకు కూడా అడ్వర్టైజ్‌మెంట్ అయింది. కానీ చివరకు ఏమైంది, వారి పార్టీ వాళ్ళే ఈ పాదయాత్రలు పెట్టి పార్టీ పైసలన్నీ వాడేసిండని ఆయన్ని తీసిపడేశారు.

ఇదే రకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఎక్కడో అమెరికాకు వెళ్ళి ఇక్కడ మనకు మూడు గంటలు విద్యుత్ చాలు అంటాడు. ఇంకొక నాయకుడు పాదయాత్ర చేస్తాడు. చేస్తే చేయండి పాదయాత్రలు. తిరిగీ తిరిగీ.. ఏ ఊరు పోయినా వారికి స్పందన లేదు. ఎక్కడకి పోయినా, గంటలు గంటలు కూర్చున్నా, మహబూబ్‌నగర్‌లో ఒక గ్రామంలో అయితే గ్రామస్థులు చాలా స్పష్టంగా మా ప్రభుత్వం బాగుంది, మా మంత్రులు బాగున్నారు, కేసీఆర్ ప్రభుత్వం బాగుందని చెప్పారట. పాదయాత్రలో ఏం చేశారు అధ్యక్షా. వారి పార్టీ నాయకుడి పంచాయితీ తీర్చనీకనే పాదయాత్ర సరిపోయింది. కానీ నాకు కొంచెం బాధ అనిపించింది. ఎందుకంటే ఆయన కాలు ఉబ్బి, జ్వరం వచ్చి చాలా సిక్ అయ్యారు. మన సభలోని సభ్యుడే కాబట్టి నేను కొంచెంసేపు బాధపడ్డాను. కానీ మీరెన్ని పాదయాత్రలుచేసినా ప్రజలు ఈ పార్టీలను నమ్మే పరిస్థితి లేదు. పాదయాత్రలే కాదు తెలంగాణ రాష్ట్రమంతా కూడా మోకాళ్ళ మీద ప్రదక్షణ చేసినా ఖచ్చితంగా రేపు రాబోయేది మళ్ళీ కేసీఆర్‌గారి ప్రభుత్వమే. అందులో ఎలాంటి అనుమానం లేదని ఖరాఖండిగా ప్రజల ముందుకు తీసుకొస్తున్న సంగతి నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

కేంద్రప్రభుత్వం సహకరించినట్లయితే ఇంకా పెద్దఎత్తున మనం ఫలితాలను సాధించడానికి అవకాశం ఉన్నది. తప్పకుండా దానిపైన కూడా మనం పోరాటం చేయాల్సిన అవసరం వుంది. మేము పదే పదే వారి స్టేట్‌మెంట్లు చూస్తుంటాము. వారు ఎంతసేపూ కర్ణాటకలో లేకపోతే ఇంకో దగ్గర ఏమైనా కొంచెం పడిపోతుంది అనగానే **మతాల** మధ్యన విద్వేషం పెంచే ప్రయత్నం చేస్తారు. కర్ణాటకలో చూశాము హలాల్‌అని, హిజాబ్ అని పెద్ద ఎత్తున ఆడ ఆగమాగం చేశారు. మన రాష్ట్రంలో అలాంటివి చేస్తే తిప్పికొట్టడానికి మన ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలి. ఇలాంటి దుష్టశక్తుల నుండి కాపాడే ఒక మహా శక్తి కేసీఆర్‌గారు, టి.ఆర్.ఎస్ పార్టీ అని ప్రజలు నమ్ముతున్నారు. తప్పకుండా రేపు రాబోయే ఎన్నికలలో కూడా మూడవసారి హ్యాట్రిక్ సిఎంగా, వారి నాయకత్వంలో మళ్ళీ సభ్యులందరూ కూడా ఈ సభలోనికి వస్తారని కోరుకుంటున్నాను.

ఆ పరమాత్ముడి యొక్క అనుగ్రహం కేసీఆర్ గారికి ఉంది. ప్రజల యొక్క ఆశీర్వాదం కూడా ఉంది. తప్పకుండ మంచి విజయం సాధించి మళ్ళీ మూడవసారి కూడా కేసీఆర్ గారి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని చెప్పడానికి ఎలాంటి అనుమానం లేకుండా, పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. థాంక్యు, థాంక్యూ వెరీమచ్.

శ్రీ ఆళ్ళ వెంకటేశ్వర రెడ్డి(దేవరకద్ర) :- ధన్యవాదాలు అధ్యక్షా. పల్లె ప్రగతి– పట్టణ ప్రగతి మీద మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గ్రామాలు అభివృద్ధి చెందితేనే మండలాలు అభివృద్ధి చెందుతాయి, మండలాలు అన్నీ అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది, అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందితేనే జిల్లాలు అభివృద్ధి చెందుతాయి, అన్ని జిల్లాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది, అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని మహాత్మాగాంధీగారు కన్న కలలను ఈరోజు నిజం చేస్తూ తెలంగాణ మహాత్మాగాంధీ, తెలంగాణ జాతిపిత కేసీఆర్‌గారి నాయకత్వంలో ఆయన ఆలోచనల నుంచి వచ్చిందే ఈ పల్లె ప్రగతి–పట్టణ ప్రగతి.

ఇక్కడ మనందరం గమనించి ఒప్పుకోవాల్సిన అంశం ఒకటి ఉంది. ఈరోజు రాష్ట్రంలో పల్లె ప్రగతి– పట్టణ ప్రగతే కాకుండా అన్ని రంగాలలో గత తొమ్మిది సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధిని చూస్తే మనకు అర్థమైపోతది. కేసీఆర్ అనే వ్యక్తే లేకపోతే తెలంగాణ ఉద్యమం లేకుండేది, తెలంగాణ ఉద్యమం లేకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడకుండా ఉండేది. కలలో ఊహించనన్ని కార్యక్రమాలు ఈరోజు తెలంగాణలో అమలవుతున్నాయంటే దానికి ముఖ్య కారణం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. ప్రాణంపోయినా సరే తెలంగాణ సాధించాలని 14 సంవత్సరాలు కష్టపడి తెలంగాణ సాధించిండు. ఆ మనసులో కెల్లి వచ్చిన ఒక్కొక్క కార్యక్రమంలో భాగమే ఈ పల్లెప్రగతి–పట్టణ ప్రగతి. 2014వ సంవత్సరం కంటే ముందు పరిస్థితి ఎలా ఉండేది, 2014 వ సంవత్సరం తరువాత పరిస్థితి ఎలా ఉంది. గత తొమ్మిది సంవత్సరాలుగా పల్లెలు కానీ పట్టణాలు కానీ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతున్నాయి. మేము, ప్రతిపక్షానికి సంబంధించిన నాయకుల నియోజక వర్గాల్లో, గ్రామాల్లో అభివృద్ధి చెందే విధానాన్ని చూస్తేనే ముఖ్యమంత్రిగారికి తెలంగాణ ప్రజల మీద తెలంగాణ మీద ఎంతప్రేమ ఉందో అర్థం అవుతుంది.

ఉద్యమ కాలంలో మేము ముఖ్యమంత్రి గారితో., అప్పుడు కేసీఆర్‌గారు పాలమూరు ఎం.పిగా ఉన్నారు. అప్పట్లో చాలా సందర్భాలలో నాలుగైదు గంటలు తెలంగాణ గురించి చర్చించుకునేవాళ్ళం. ఆ చర్చల్లో తెలంగాణ వస్తే ఏమి చేయాలని కేసీఆర్‌గారు మా అందరికీ బ్రీఫ్ చేసేవారు. సార్ మాట్లాడిన తరువాత బయటకి వచ్చి మేము అనుకునేవాళ్ళం. సార్ చెప్పిన దాంట్లో 50 శాతం చేసినా కూడా తెలంగాణ ఎంతోగొప్పగా అభివృద్ధి చెందుతదని ఆరోజు అనుకునేవాళ్ళం. కానీ ఈరోజు 50 శాతం కాదు 100 శాతం కాదు,

200 శాతం తెలంగాణ అభివృద్ధి చెందుతోంది. చెప్పిన కార్యక్రమాలే కాకుండా చెప్పని కార్యక్రమాలను కూడా అమలవుతున్నాయంటే దానికి ముఖ్య కారణం గౌరవ ముఖ్యమంత్రిగారు. ఆయన విజన్ ఉన్న నాయకుడు కాబట్టే ఈరోజు ఇంత అభివృద్ధి అవుతావున్నది.

పల్లెప్రగతిలో భాగంగా ఒక్కొక్క గ్రామానికి వెళ్ళి చూస్తే గ్రామాలు ఎంత గొప్పగా అభివృద్ధి చెందుతున్నాయో అర్థం అవుతుంది. ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, ట్రాక్టర్లు, ట్రాలీలు, ట్యాంకర్లు, క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల పెంపకం, తెలంగాణకు హరితహారం, మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్, అంటే ఒక్కటి కాదు అధ్యక్షా. మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద ప్రతి గ్రామంలో స్కూళ్ళు కట్టడం కానీ, నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయితీలతో గ్రామాలలో పండుగ వాతావరణం తలపిస్తావుంది. వాటికి అవార్డులు రావడానికి కారణం గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ మంత్రుల కృషి. వారితోపాటూ క్రింది స్థాయి వరకు ఎనలేని కృషిని అందిస్తున్న గ్రామ సర్పంచులు కానీ, ఎం.పి.టి.సిలు, జెడ్.పి.టి.సిలు, మండల అధ్యక్షులు, జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు, మునిసిపల్ ఛైర్మన్‌లు, మేయర్లు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, పంచాయితీరాజ్ మునిసిపల్ శాఖల అధికారులు చివరికి సఫాయి సోదర సోదరీమణులకు పేరుపేరునా నా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

2.00 మ. అధ్యక్షా, ఈరోజు 12,789 గ్రామాలుంటే, అన్ని గ్రామాలకు కూడా వంద శాతం ODF సాధించి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా మన తెలంగాణ ఉందంటే, అది అందరికీ గర్వకారణం. ఇది సాధించిన క్రమంలో గౌరవ ముఖ్యమంత్రిగారికి, కేటీఆర్ గారికి, ఎర్రబెల్లి దయాకర్‌రావుగారికి, మా ఎమ్మెల్యేలందరికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేడు తెలంగాణ గ్రామాలను చూసిన వారు ఇవి ఒకప్పటి గ్రామాలేనా అని ఆశ్చర్యపోయే విధంగా వాటిని తీర్చిదిద్దడం అనేది చాలా సంతోషాన్ని కలిగించే అంశం. మొన్ననే అవార్డులు ప్రకటిస్తే 13 జాతీయ అవార్డులు మన తెలంగాణకు రావడం అంటేనే మన పనితీరు అర్థమవుతుంది.

అదే విధంగా మున్సిపాలిటీల్లో దాదాపు 23 పట్టణాలకు అవార్డులు వచ్చాయి. కొత్తగా మున్సిపాలిటీలు చేసుకున్నాము. నా నియోజకవర్గానికి రెండు కొత్త మున్సిపాలిటీలు వస్తే, రెండిటికి రెండు కూడా స్వచ్ఛ సర్వేక్షణ్ విభాగంలో రెండు అవార్డులు రావడం సంతోషం కలిగించే విషయం. అదే విధంగా ఆదర్శ గ్రామం క్రింద పోయిన సంవత్సరం మరియు ఈ సంవత్సరం కూడా మా గ్రామాలు విశాల్‌పూర్ మరియు చక్రాపూర్ అవార్డులు గెలుచుకోవడం చాలా సంతోషకరం. దశాబ్దాల నుండి ప్రజలను పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా అనేక గడ్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది. మరోవైపు అస్తవ్యస్తంగా తయారైన గ్రామీణ, పట్టణ ప్రాంతాలు సంపూర్ణ పరివర్తన పొందడానికి ఈ కార్యక్రమం ఎంతో తోడ్పడి, అద్భుత ఫలితాలు సాధించిందని చెప్పుకోవచ్చు అధ్యక్షా. ఒకప్పుడు పల్లెల్లో, పట్టణాల్లో ఎక్కడ చూసినా చెత్త, చెదారం పేరుకుపోయి, పరిసరాలు అపరిశుభ్రంగా, వాసనలతో ప్రజలు నానా అవస్తలు పడేవారు. ఎన్నో రకాల వ్యాధులకు గురయ్యేవారు. పాడుపడిన ఇళ్లు, నిరుపయోగంగా మారిన బావులు, పసిపిల్లలు పడిపోయే విధంగా బోరు బావులు, వంగి మెలికలు తిరిగిన విద్యుత్తు స్తంభాలు, విరిగిపోయిన కరెంటు పోల్స్, జారిపోయి, షాక్ కొడుతుందేమో అనే విధంగ వేలాడుతున్న కరెంటు వైర్లు, గుంతలమయం అయిన రోడ్లు, బురదల పాలయిన వీధులు, పిచ్చిచెట్లు, మురుగుపేరుకుపోయిన కాలువలు, మిణుకుమిణుకుమనే వీధి లైట్లు, ఇలా పల్లెలు మురికికూపాల్లాగా, పట్టణాలు నరకానికి నకలుగా ఉండేవి అధ్యక్షా.

చివరికి ఎవరైనా మరణిస్తే, వారికి గౌరవప్రదంగా అంత్యక్రియలు చేయడానికి స్థలం వెదుక్కోవలసిన అనాగరిక పరిస్థితి ఉండేది అధ్యక్షా. ఉదాహరణకు మా దగ్గర మూసాపేట మండల్ హెడ్‌క్వార్టర్ ఉంది. అక్కడ చనిపోయిన బాధ కంటే

కూడా ఆ శవాన్ని ఎటు తీసుకుపోవాలి అనే బాధని మేము ప్రత్యక్షంగా చూడడం జరిగింది. కాని నేడు వైకుంఠ ధామాలు అన్ని గ్రామాల్లో ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో మనం చూస్తున్నాము. నేడు పల్లెలు, పట్టణాలు మౌలిక వసతులు కలిగి, పరిశుభ్రతతో, పచ్చదనంతో ఆశాజనకంగా రూపొందాయి. ఈ పరిణామం అంత సులభంగా జరగలేదు. పటిష్టమైన చట్టాలు, సమగ్రమైన ప్రణాళిక, యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతుల నిర్మాణం చేయడం వల్లనే ఈ అద్భుతమైన పరివర్తన సాధ్యపడింది. ఈ సమస్యలన్నింటికి పరిష్కారంగా పల్లెలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి కొరకు చేపట్టిన పల్లె ప్రగతి– పట్టణ ప్రగతి కార్యక్రమాల వలన గ్రామాల రూపు రేఖలు మారిపోయాయని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను.

2014 కంటే ముందు స్థానిక సంస్థలకు తమ విధులకు సంబంధించిన సరైన మార్గనిర్దేశం ఉండేది కాదు. అందుకే ఈరోజు కొత్తపంచాయతీ రాజ్ చట్టాని తీసుకొచ్చి, పురపాలక చట్టాన్ని తీసుకొచ్చి నాయకులు, ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, పారదర్శకంగా, బాధ్యతాయుత పాలన అందించే విధంగా, పనులు సమర్థవంతంగా వసూలుచేయడంతో పాటు, పారిశుధ్యం, పచ్చదనం పెంచే విధంగా వారికి స్పష్టమైన లక్ష్యాలు ఏర్పాటుచేసి, నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులతోపాటు, ప్రజాప్రతినిధుల పై సైతం కఠిన చర్యలు తీసుకునే కఠిన నిబంధనలు ఈ చట్టంలో పొందుపరచడం జరిగింది. స్థానిక సంస్థల పరిధిలో అద్భుతమైన మార్పుని తీసుకురావడం జరిగింది. గతంలో మూడు,నాలుగు గ్రామాలకు కలిపి ఒక కార్యదర్శి ఉంటే, నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక కార్యదర్శిని నియమించింది. పారిశుద్ధ్య నిర్వహణకు, మొక్కల పెంపకానికి కావలసిన సాధనాలను సమకూర్చింది. ఈరోజు తెలంగాణలోని ప్రతి గ్రామం ట్రాక్టర్‌ను కలిగి ఉంది. దేశంలో ఏ రాష్ట్రంలోనూ గ్రామపంచాయతీలకు ఈ రకమైన పరికరాలు లేవు అధ్యక్షా. గ్రామ, పట్టణ పరిపాలనను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రభుత్వం లోకల్ బాడీ కలెక్టర్‌ను కూడా నియమించింది. ఈ చర్యల ఫలితంగానే గ్రామీణ, పట్టణ ప్రాంతాలు కొత్త రూపును సంతరించుకున్నాయి. మన రాష్ట్రానికి జాతీయ స్థాయిలో కీర్తిప్రతిష్టలను సమకూర్చి పెట్టాయి.

ఈ కార్యక్రమాల ద్వారా పల్లెలు, పట్టణాలలో పరిశుభ్రత, మంచినీటి వసతి, చెట్ల పెంపకం, అంతర్గత రహదారుల నిర్మాణం, మురుగు కాలువల నిర్వహణ, హరితహారం, వైకుంఠ ధామాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, క్రీడా ప్రాంగణాల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోగలిగినాము. ఉత్తమ గ్రామ పంచాయతీలకు ఉండవలసిన అన్ని అర్హతలు మనం కల్పించుకోగలిగాము. ఒక ఎమ్మెల్యేగా నాకు ఇది ఎంతో గర్వంగా అనిపిస్తుంది. ఒకప్పుడు పల్లెలు విడిచిపెట్టి, పట్టణాలకు వెళ్లేవారు. కాని ఈరోజు ఏ మాత్రం అవకాశం దొరికినా మళ్లా పల్లెలకు ఎప్పుడు పోదామని హైదరాబాద్‌కి వచ్చిన వాళ్లు కూడా ఆలోచన చేస్తున్నారు. ఇంతకుముందు పల్లెలకు పోతే కరెంటు ఉండేది కాదు. తాగడానికి మంచినీళ్లు ఉండేవి కావు. ఊరు నిండా చెత్త ఉండేది. అది భరించలేకనే చదువుకునే పిల్లలు కూడా ఊర్లకు పోవాలంటే ఇబ్బంది పడేవారు. ఈరోజు మిషన్ భగీరథ వచ్చిన పుణ్యం కావచ్చు, 24 గంటల కరెంటు ఇస్తున్న కార్యక్రమం కావచ్చు, పల్లెలు ఎంత బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతున్నాయో మనం చూస్తున్నాము. భగీరథ పెట్టిక ముందు, కేసీఆర్‌గారు ఎం.పి.గా ఉన్నప్పుడు నేను ఆ నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా ఉన్నాను. నేను కేసీఆర్‌గారి దగ్గరకు పోయి, ప్రతి సంవత్సరం ఒక కోటి రూపాయలు ఎం.పి. నిధులు తీసుకొని వస్తే, ఆ కోటి రూపాయలు నేను ప్రతి సంవత్సరం ఏ గ్రామానికి పోయినా కూడా బోరు, మోటరు, బోరు మోటరు ఇవి తప్ప, వేరే ఒక సి.సి. రోడ్డుగాని, మరొకటిగాని చేయలేదు అధ్యక్షా. అంటే 2014 కంటే ముందు తాగడానికి నీళ్లపరిస్థితి చాలా ఇబ్బందిగా ఉండేది. నేను కళ్లారా చూశాను. 2006 నుండి 2010 వరకు జడ్‌పిటిసి అధ్యక్షుడిగా

ఉన్నాను. అయితే త్రాగునీటి కొరకే మొత్తం నిధులు కేటాయించాము గాని, ఆ ఊళ్లో బోర్లు వేయించి, మంచినీళ్ల పడ్డా, ఉప్పు నీళ్ల పడినా అవే తాగేవాళ్లు ప్రజలు. వేరే పరిస్థితి లేకుండే.

కాని ఈరోజు ఎంతగొప్ప ఆలోచనతో భగీరథ కార్యక్రమం పెట్టి తాండాలుగాని, ఎంత దూరంలోనో ఉండే ఆవాసాలకు గాని నల్లా తిప్పితే కృష్ణా నీళ్లు, గోదావరి నీళ్లు వస్తున్నాయంటే ఎంత గొప్ప ఆలోచనో అందరమూ గ్రహించాలి. ఇవ్వాళ నల్లగొండ, పాలమూరు లాంటి జిల్లాలకు భగీరథ నీళ్లు ఒక వరం లాంటిదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. 2014 కంటే ముందు ఏ ఎమ్మెల్యే ఊళ్లకు పోయినా కూడా మహిళలు బిందెలతోటి స్వాగతం చెప్పేటోళ్లు అధ్యక్షా. నేడు ఆ పరిస్థితి లేదు. భగీరథ పెట్టినప్పుడు మేము ఆ ప్లానింగ్ చూసి భయపడ్డాము. ఒక లక్షా,నలబై వేల కిలోమీటర్లు పైపు లైను వేయాలంటే నిజంగా ఆలోచన చేయడానికే చాలా గుండె ధైర్యం కావాలి. ఈ కార్యక్రమం విజయవంతం అయిన తరువాత ఇతర రాష్ట్రాల వాళ్లు వచ్చి చూసి పోతున్నారు కాని, దాన్ని అమలు చేయాలంటే వారికి ధైర్యం చాలటం లేదు. అటువంటిది మన ముఖ్యమంత్రిగారు మూడు సంవత్సరాల వ్యవధిలో పూర్తిచేసి, నీళ్లు అందించలేకపోతే నేను ఓట్లే అడుగని ప్రజల్లోకి వెళ్లి చెప్పి, ఏ విధంగా సక్సెస్ అయినామో, ఆ సక్సెస్ అయిన ఫలితాలు నేడు మనకి పల్లెల్లో కనిపిస్తున్నాయి.

మంచినీళ్లు త్రాగడం వలన ప్రజల ఆరోగ్యాలు ఎంత బాగుపడ్డాయి అనేది ఆలోచించాలి. పాత కాలంలో మేము ఉళ్లో ఉన్నప్పుడు, ఎవరైనా హైదరాబాద్ నుండి వస్తే, పట్నం నీళ్లు పడ్డట్లున్నాయి, మంచిగైనావు అని. అంటే దాని రీజన్ ఏందంటే హైదరాబాద్ నుండి వచ్చిన వాళ్లు అప్పుడు మంజీరా నీళ్లు తాగేవాళ్లు. ఇవ్వాళ ఆ పరిస్థితి ప్రతి గ్రామంలో నెలకొని ఉంది. గత నాలుగైదు సంవత్సరాలుగా భగీరథ నీళ్లు తాగుతున్నాం కాబట్టే గ్రామాల్లో రోగాలు తగ్గిపోయినయి.

రోగాలు తగ్గడానికి ఇంకొక కారణం ఉంది. పాత ఇళ్లన్నీ కూలగొట్టి, పచ్చగా చెట్లు పెంచడం జరిగింది. ప్రతి ఊళ్లో దాదాపు 40, 50 పాత ఇళ్లు ఉండేవి. బతకడానికి పోయిన వాళ్లు, వలసలు పోయిన వాళ్లు అట్లే వదిలేసి పోయేవాళ్లు. అందులో చెట్లు మొలుస్తుండే, అందులో పాములుంటుండె, వర్షమొస్తే నీళ్లు ఆగుతుండె, దాని వల్ల దోమలు, ఆ దోమలతోటి రోగాలు, ఆ రోగాలతో బీదవాళ్ల ఆర్థిక పరిస్థితి మరింత చితికిపోయేది. పాయిన సంవత్సరం మూడు నెలల పాటు కంటిన్యూగా వర్షాలు పడినా కూడా పల్లెల్లో రోగాలు అంత ఎక్కువగా రాలేదు. అంతకుముందు వర్షాకాలం వచ్చిందంటే చాలు, ఈ రోగాలు, ఆ రోగాలు, మెడికల్ టీంలు గ్రామాలలో తిరిగే పరిస్థితి ఉండేది.

2.10 మ. నేడు ఆ పరిస్థితిని లేకుండా చేసిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేడు రాష్ట్రంలోని ఏ గ్రామానికి వెళ్లినా బి.టి, సి.సిరోడ్లు, ప్రతి గ్రామానికి వైకుంఠధామం, నర్సరీ, ట్రాక్టర్లు ఇవ్వడం ఇవన్నీ ఎంత బాగున్నాయో మనం ఒకసారి చూస్తే అర్థమవుతుంది. ఒక్క గ్రామం నుంచి మరో గ్రామానికి బి.టి.రోడ్లు వేయడం జరిగింది. ఒక విషయం మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నేను 2006వ సంవత్సరం నుంచి 2011వ సంవత్సరం వరకు ఎమ్మెల్యేగా ఉంటే ఒక సంవత్సరం ముందే రాజీనామా చేసి కేసీఆర్ వెంబడి నడిచాను. నేను ఒక రోడ్డు మంజూరు కొరకు అప్పుడున్న ప్రభుత్వాన్ని మంత్రిగారిని నాలుగు సంవత్సరాల నుంచి తిరిగి అడిగినా కూడా ఒక్క బి.టి.రోడ్డును కూడా మంజూరు చెయించుకోలేకపోయాను. నేడు తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టే ప్రతి గ్రామానికి బి.టి.రోడ్లు, తండాలకు కూడా బి.టి.రోడ్లు తెచ్చుకోగల్గుతున్నాము. తెలంగాణ రాష్ట్రం రాకముందు మా దగ్గర 107వాటర్ ట్యాంకులు కడితే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మిషన్ భగీరథ పుణ్యమా అని నా నియోజకవర్గంలోనే 230 ట్యాంకులు కట్టగలిగామంటేనే తెలంగాణ గొప్పతనం, కేసీఆర్ గారి గొప్పతనం అర్థమవుతున్నది. 450చెరువులను ఒక్క నియోజకవర్గంలోనే మంచిగా చేసుకోగలిగాము. నిన్న చర్చల సందర్భంలో చాలా మంది మాట్లాడారు.

మిషన్ కాకతీయ క్రింద ఆ చెరువులను బాగుచేసుకోకపోయింటే ఇటీవల కురిసిన వర్షాలకు సగం చెరువులు మునిగిపోయేవి, తెగిపోయేవి. ముఖ్యమంత్రిగారు గొప్ప విజన్‌తో ఫస్ట్ టర్మ్‌లో ఏమి చేయాలి, సెకండ్ టర్మ్‌లో ఏమి చేయాలన్న ఆలోచనతో పోతున్నారు. నేడు మొట్టమొదటి ప్రాధాన్యత రైతులకు ఇచ్చి రైతులకు గ్రామాలల్లో కావాల్సిన సౌకర్యాలన్నింటిని కల్పిస్తున్నారు కాబట్టి మనం అంత గొప్పగా ముందుకుపోగల్గుతున్నాము. డెవలప్‌మెంట్ విషయంలో ఏది అడిగినా బ్రహ్మాండంగా సహకరిస్తున్న ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గతంలో 2014వ సంవత్సరం కంటే ముందు పాలమూరు జిల్లా నుండి పద్నాలుగు లక్షల మంది ప్రజలు వలసలు వెళ్లిపోయారు. కానీ ఇతర రాష్ట్రాల నుంచి పాలమూరు జిల్లాకు వచ్చి బ్రతికే పరిస్థితి నేడు ఏర్పడింది. తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏ విధంగా అభివృద్ధి సాధించారని కొంత మందికి ఆశ్చర్యకరంగా ఉంటుంది. అంటే 75 సంవత్సరాల క్రితం ఏర్పడిన రాష్ట్రాల కంటే గొప్పగా ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ అన్ని రంగాలలో నెంబర్ వన్ అయిందనే విషయం ఆలోచించాలి. ఈ విషయం ప్రజలందరికి అర్థమయింది కానీ కాంగ్రెస్, బిజేపీ ప్రతిపక్షనాయకులకు మాత్రం ఇప్పటికీ అర్థం కావడం లేదు. భట్టిగారు సభకు ఇప్పుడే వస్తున్నారు. వారు మా కంటే సీనియర్ నాయకులు. 2014వ సంవత్సరం కంటే ముందు ఎవరెవరి నియోజకవర్గాల్లో, గ్రామాల్లో ఎంత అభివృద్ధి అయింది, 2014వ సంవత్సరం తర్వాత ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో ఎంత అభివృద్ధి అయిందనేది లెక్కలు తీస్తే క్లారిటీగా అందరికి అర్థం అవుతుంది. ఒకప్పుడు వలసలు వెళ్లిన పాలమూరు జిల్లాకు నేడు ఇతర రాష్ట్రాల నుంచి వలసలు రావడం జరుగుతున్నది. మా దగ్గర నిన్న,మొన్న నాట్లు వేస్తుంటే బీహార్, ఉత్తరప్రదేశ్‌కు సంబంధించిన కూలీలు వచ్చి పని చేస్తున్నారు. అంత గొప్పగా రాష్ట్రాన్ని, ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రిగారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.మేము కొన్ని సందర్భాలల్లో మా దగ్గరనాయకులకు కూడా చెబుతుంటాము. ఇంత చేసినా కొన్ని చోట్ల ఎందుకో అసంతృప్తి అక్కడక్కడ కనిపిస్తుంటుంది. మేము అనేక సందర్భాలలో చెబుతుంటాము. సర్పంచులు మిగతా వాళ్లకు మీకు బావిలో కప్పలాగా ఇంత అభివృద్ధి చెందినా అర్థమవ్వడం లేదు, కావాలంటే నేనే నాలుగైదు బస్సులు పెడతాను, వేరే రాష్ట్రాలలో నుమారు పదిహేను రోజులు తిరిగిరండీ, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలను తిరిగి వస్తే ఆ రాష్ట్రాల పల్లెలు ఏ విధంగా ఉన్నాయో మనకు స్పష్టంగా కనిపిస్తుంటుంది. మనం ఆ టూర్‌కు వెళ్లివచ్చిన తర్వాత వెంటనే కేసీఆర్‌గారి ఫోటో పెట్టుకుని పాలాభిషేకం చేస్తారని చెబుతున్నాను.

నేను మూడు నాలుగు నెలల క్రితం మహారాష్ట్రలో కొన్ని గ్రామాలు, కర్ణాటకలో కొన్ని గ్రామాలు అసలు ఆ గ్రామాలు ఏ విధంగా ఉన్నాయని స్టడీ చేయడానికి వెళ్లాను. ఆ గ్రామాలు ఏ విధంగా ఉన్నాయంటే 25సంవత్సరాల క్రితం తెలంగాణ పల్లెలు ఏ విధంగా ఉన్నాయో ఆ విధంగా ఆ పల్లెలు ఉన్నాయని వెళ్లి చూస్తే అర్థమయింది. ఈనాటికి కర్ణాటక, మహారాష్ట్రలో కొన్ని గ్రామాలల్లో హ్యాండ్‌పంప్‌తో బోర్ కొట్టుకొని నీళ్లు త్రాగుతున్నారు. ఈనాటికి ఆ గ్రామాల్లో పెంటకుప్పలు అలాగే ఉన్నాయి. సిసిరోడ్లు ఉండవు, నీళ్ల కోసం బిందెలు పట్టుకుని దూరం పోయే పరిస్థితి, హ్యాండ్‌బోర్లతో నీళ్లు త్రాగే పరిస్థితి ఉన్నది. అక్కడి డెవలప్‌మెంట్‌కు తెలంగాణ డెవలప్‌మెంట్‌కు పోల్చి చూస్తే మన రాష్ట్రంలో ఎంత అభివృద్ధి జరిగిందనే విషయం సులభంగా అర్థమవుతుందని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా ఒక సూచన చేస్తున్నాను. మంత్రిగారికి మీ ద్వారా ప్రభుత్వానికి కోరేదేమనగా వచ్చే టర్మ్‌లో..... ఎందుకంటే నుమారు రెండు మూడు నెలల్లో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి వచ్చే టర్మ్ వంద శాతం మళ్లీ కేసీఆర్‌గారి ప్రభుత్వమే వస్తుంది, ఈ విషయంలో ఒక్క ప్రతిపక్ష నాయకులు తప్ప ప్రజలు చాలా క్లారిటీతో ఉన్నారు. 2014వ సంవత్సరంలో 63మందిని గెలిపిస్తే, 2018వ సంవత్సరంలో 88మందిని

గెలిపించారు. 2023వ సంవత్సరంలో 88మంది కంటే గొప్పగా కేసీఆర్‌గారికి గిఫ్ట్ ఇవ్వాలన్న ఆలోచనతో తెలంగాణ ప్రజానికం చాలా క్లారిటీతో ఉన్నారు. వచ్చేది మన ప్రభుత్వమే కాబట్టి నేను మంత్రిగారిని ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, మిషన్ భగీరథ అనే మ్యాసివ్ ప్రోగ్రామ్ తీసుకుని తెలంగాణ రాష్ట్ర వాప్తంగా మూడు సంవత్సరాల కాలంలో భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీళ్లను ఏ విధంగా అందించగలిగామో రాబోయే కాలంలో పట్టణాల్లో మున్సిపాలిటీలలో చాలా ఎక్కువ మున్సిపాలిటీలను ఏర్పాటు చేసుకున్నాము, కొత్త, పాత జి.పిలు ఉన్నాయి. మున్సిపాలిటీలలో కూడా మొత్తం సివరేజ్‌కు సంబంధించిన ఎస్‌టిపిలు ఏర్పాటు చేయాలి. ప్రతి గ్రామంలో రెండు, మూడు గ్రామాలకు కలిసి సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అది చాలా ఖర్చుతో కూడుకున్న ఆలోచన కానీ, రాబోయే తరాలకు ఒక మంచి వాతావరణాన్ని, మంచి వసతులను కల్పించినవాళ్లమవుతాము. మిషన్ భగీరథలాంటి పథకాన్ని దేశంలో పెట్టడానికే భయపడుతున్నారు. ఆ పథకం కూడా చాలా గొప్ప పథకమవుతుంది. ఇటీవల ముఖ్యమంత్రిగారు ఆశీర్వదించి హరీష్‌రావుగారు, కేటీఆర్‌గారి సహకారంతో నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రిని కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జి.పి.లకు సంబంధించి రెండు, మూడు విషయాలు చెబుతాను. వాటి విషయంలో ఒక ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను. సెకండ్ ఫేజు క్రింద కొత్త జి.పి.బిల్డింగులు ఇవ్వలేదు. అక్కడక్కడ జి.పి.బిల్డింగు బిల్లు పెండింగ్ ఉంటే అది క్లియర్ చేయాల్సిందిగా కోరుతున్నాను. లైట్లకు సంబంధించి యాన్యువల్ మెయిన్‌టేనెన్స్ క్రింద ఎవరైతే ఉన్నారో వాళ్లు సకాలంలో స్పందించని కారణంగా గ్రామంలో ఉన్న సర్పంచులకు ఇబ్బందవుతున్నది. వాళ్లు ఇనిషియేటివ్ తీసుకోలేకపోతున్నారు. ఎవరైతే అగ్రిమెంట్ చేసుకున్న సంస్థ ఉన్నదో వాళ్లు వెంటనే వచ్చి దాన్ని సాల్వ్ చేయలేకపోతున్నారు కాబట్టి ఇటువంటి విషయాలలో కొంత క్లారిటీ తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. అవకాశం ఉంటే గ్రామంలో 500మందికి ఒక మల్టీపర్పస్ వర్కర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.అదేవిధంగా మరొక అవకాశం ఉంటే ప్రతి విలేజ్‌కి వాటర్‌మెన్‌ను పెట్టే విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చిన తమరికి, గౌరవసభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- వరంగల్ ఈస్ట్ శాసనసభ్యులు, సహచరుడు గౌరవనీయులు శ్రీ నన్నపనేని నరేందర్ గారి జన్మదినం సందర్భంగా వారికి నా తరపున, సభ తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క(మధిర):- అధ్యక్షా, పట్టణ ప్రగతి-పల్లె ప్రగతి మౌలిక వసతులపైన మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రగతి అనేది నిరంతర ప్రక్రియ. నిత్యం జరుగుతూనే ఉండాలి. జరిగే ప్రక్రియలో మనం కొన్ని టార్గెట్స్ పెట్టుకున్నప్పుడు దానికి సంబంధించి నిధులను కూడా కేటాయిస్తూ ఉండాలి. పల్లె ప్రగతికి సంబంధించి గ్రామ జ్యోతి దగ్గర నుంచి మొదలుపెడితే అనేక పథకాలను ఈ ప్రభుత్వం ప్రకటించింది. ప్రకటించిన పథకాలు ఏవీ కూడా వాటిని చేయడానికి కావాల్సిన నిధులు మాత్రం ఎక్కడా విడుదల చేయలేదు. ప్రభుత్వం ఈ పథకాలు ప్రకటించినప్పుడు నిజంగా గ్రామాలకు నిధులు వస్తాయనే ఆశతో గ్రామపంచాయతీ బోర్డులు పెద్దఎత్తున ఆయా గ్రామాలల్లో అభివృద్ధికి కావాల్సిన అనేక కార్యక్రమాలను డిజైన్ చేసుకొని ప్రభుత్వానికిపంపించడం జరిగింది. కానీ ఏమీ రాకపోగా ఈ మధ్య కాలంలో కొత్త కార్యక్రమాలు చేపట్టారు. పల్లె ప్రగతి పేరు మీద, హరితహారం, వైకుంఠధామాలు, క్రీడాప్రాంగణాలు వీటికి కూడా చాలా చోట్ల గ్రామపంచాయతీ సర్పంచులతో బలవంతంగా పనులు చేయిస్తూ, చేసిన పనులకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల చాలా గ్రామాల్లో సర్పంచులు పెద్దఎత్తున ఆందోళన చెందడమే కాకుండా కొంత మంది సర్పంచులు ఆత్మహత్యలకు ప్రయత్నం చేశారు. కొద్దిమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు.

2.20 మ. వారి గ్రామాల పేర్లు చెప్పమంటే చెబుతాను. ఉదాహరణకు ఇల్లంతకుంట మండలంలో ఆనంద్‌రెడ్డి అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని, అట్లాగే రంగారెడ్డి జిల్లా కేసగూడ గ్రామంలో హజారుద్దీన్ అని అభివృద్ధి పనుల కోసం అప్పులు చేసి, చెసినటువంటి పనులకు నిధులు రాకపోవడంతో చివరికి పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడని పత్రికల్లో చదివాం. అట్లాగే వికారాబాద్ జిల్లాలో యాలాల మండలం తిమ్మెపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అవ్వగారు ఆత్మహత్య ప్రయత్నం చేశారు. ఇవన్నీ నేనేదో ఆ గ్రామాలకు పోయి చూసి చెప్పడం లేదు. (ఈ దిశలో మైక్ కట్ చేయడం జరిగింది)

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, భట్టిగారూ, వాళ్లు ఆత్మహత్య ప్రయత్నం చేశారని మీరెందుకు అంటున్నారండి? ఆత్మహత్య ప్రయత్నం చేశారు, పేపర్లో చూశాము అని చెప్పి ఆయన స్టార్టింగ్, స్టార్టింగే అన్నీ sweeping remarks, అన్నీ అబద్ధపు ప్రచారాలు, సత్యదూరమైన ప్రచారాలు చేసుకుంటూ పోతే వినడానికి మేము సిద్ధంగా లేము. ప్రయత్నం చేశారట, పురుగుల మందు త్రాగారట, మేము పేపర్లో చూశాము, ఇదేంటి అధ్యక్షా? ఒక బాధ్యతాయుతమైన ఫ్లోర్ లీడరు అట, అట అంటూ చాలా చెప్పారు. దానివెనుక ఎన్ని కారణాలుంటాయో, ఆయనకేమి తెలుసు అధ్యక్షా? ఆయన ఎట్లా చనిపోయాడు, ఏంటీ, ఏం కథా. ఇవన్నీ ఏం లేకుండా మేము పేపర్లో చూశామని అంటున్నారు. మా మీద ఒకటి, రెండు పేపర్లు ఉన్నాయి సార్. బాగా పని గట్టుకొని రాస్తాయి. ఇష్టమొచ్చినట్లు రాస్తాయి. అవి తీసుకొచ్చి ఆయన అంత బాధ్యతాయుతమైన మనిషి వచ్చి స్టార్టింగ్, స్టార్టింగే లేస్తూనే అదేంది సార్, మాట మాట్లాడేది. అంటే గ్రామాల్లో అభివృద్ధి జరగలేదు, వైకుంఠధామాలు జరగలేవు, ఇవేమి జరగలేదు, గ్రామ పంచాయతీలో బిల్డింగ్‌లు కట్టబడలేదు, సి.సి. రోడ్లు వేయబడలేదు, ఆయన నియోజకవర్గంలోనే ఊర్లోకి వెళ్లి చూసుకోమనండి. ఏంది సార్ ఇది నాకు అర్థం కాదు. స్టార్టింగ్, స్టార్టింగే ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఎట్లా సార్? దయచేసి ఇట్లా మేము విని కూర్చోలేము. What is this?

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారు సభ సక్రమంగా జరగడానికి కోఆర్డినేట్ చేయాలి గాని, వారే లేచి అడ్డంగా మాట్లాడి, సభ్యులు మాట్లాడుతా ఉంటే, what is this అంటే నేనేమి చెప్పేది అధ్యక్షా. మేము ప్రతిపక్ష సభ్యులం. మాకు వచ్చే సమాచారం ఎక్కడి నుంచి వస్తుంది, పత్రికల నుంచి లేకపోతే మీడియా వ్యవస్థల నుంచే కదా. దాన్ని తీసుకునే మీ దృష్టికి తీసుకువస్తాం. If it is wrong let them rectify it. మీకు అధికారికంగా లెక్కలుంటే...(ఈ దిశలో మైక్ కట్ చేయడం జరిగింది)

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- సార్, చనిపోయిన వార్త అనేది అంత ఈజీగా చెప్పే ముచ్చట కాదు. ఒక సర్పంచ్ చనిపోయిండు, ఒక సర్పంచ్ ఆత్మహత్య ప్రయత్నం చేసిండట, చనిపోయిన విషయం మేము పేపర్లో చూశామట. చనిపోవడం అంత ఈజీగా తీసుకుంటారా సార్, వాళ్లు. మాకు అందిన సమాచారం మేము చెబుతున్నామని అంటరా? ఒక మనిషి చనిపోయిన దానికి అనేక కారణాలుంటాయి. బాధ్యతగల వ్యక్తి మాట్లాడే పద్ధతా సార్ అది? ఏంటి సార్, నాకు అర్థం కాదు. మళ్లా లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ కోఆర్డినేట్ చేయాలంటారు. ఏం కోఆర్డినేట్ చేస్తాం సార్? మా ప్రభుత్వం మీద వారు ఇష్టమొచ్చినట్లు బురద చల్లుతూ ఉంటే చూస్తూ కూర్చుంటమా మేము?

(అంతరాయం)

మా మినిస్టర్ గారు ఆన్సర్‌లో చెబుతారు. ఈ దేశంలో అవార్డులన్నీ తెలంగాణ గ్రామాలకు వస్తున్నాయి. అవి పేపర్లో కనిపిస్త లేవా? ఏవో అట, పుటలు. అవి పేపర్లలో కనిపిస్తున్నాయా? ప్రతిపక్ష నాయకుడు అయినంత మాత్రాన అబద్ధపు ప్రచారాలు చేయాలా? ప్రభుత్వం మీద అబద్ధపు ప్రచారాలు చేస్తూ, బురద చల్లాలా సార్? ప్రతిపక్ష నాయకుడంటే అదేనా సార్, ఏం మాట్లాడుతున్నారు సార్ వాళ్లు?

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, మీరు రాష్ట్రంలో ఉన్న సర్పంచులందరినీ పిలిపించి అడగండి. మీరు నిధులు ఇవ్వకపోవడం వలన వాళ్లు ఎంత ఆందోళన చెందుతున్నారో,

లఘు చర్చ - మౌలిక సదుపాయాల కల్పన మరియు పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల పై.

పాదయాత్రలో భాగంగా నేను ప్రతి గ్రామంలో తిరుగుతున్నప్పుడు అక్కడి వారు నా దృష్టికి తీసుకువచ్చారు, ఈ ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా మమ్మల్ని మానసిక వేదనకు గురి చేస్తోందని చెబుతున్నారు. ఇవి వాస్తవాలు. అట్లాగే నిధులు రాక రాక ఎప్పటికో రిలీజ్ చేస్తే.....

(ఈ దిశలో మైక్ కట్ చేయడం జరిగింది)

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, తమరు కూడా మాతోపాటు సీనియర్ సభ్యులు, డెప్యూటి స్పీకర్‌గా చేశారు, మేము మీకు చెప్పాల్సిన అవసరం లేదు, మీకన్నీ తెలుసు. మీరు ప్రతిపక్ష నాయకుడిగా ఏదైనా సూచనలు చేయండి, ఎక్కడైనా పొరపాట్లు ఉంటే, వాటిని సరిదిద్దమని చెప్పండి. కాని ఒక చిన్న ఎగ్జాంపుల్‌ని పట్టుకొని సభలో ఈ విధంగా మాట్లాడటం కరెక్టు కాదు. మీరు ప్రతిపక్ష నాయకుడైనా మీ గౌరవాన్ని మేము కాపాడుకుంటాం. మీ గౌరవాన్ని కాపాడే బాధ్యత మా పైన ఉంది. ప్రభుత్వానికి సలహాలివ్వండి, సూచనలివ్వండి. మీకు పేరు కూడా బాగా, మంచిగా వస్తుంది. కాని చిన్న చిన్న ఎగ్జాంపుల్స్ పట్టుకొని ఎక్కడో జరిగిన దాన్ని ఎక్కువగా ప్రచారం చేయకండి. దయచేసి మీరు సీనియర్ సభ్యులు కాబట్టి మీకు చెప్పాల్సిన అవసరం లేదు. తమరికి అన్నీ తెలుసు ప్లీజ్.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- నేను చెప్పే అంశాలు ఎక్కడో జరిగినవి కావు సార్, ఈ రాష్ట్రంలో జరిగిన అంశాలే. గ్రామ పంచాయతీ సర్పంచులకు ప్రభుత్వం నిధులు రిలీజ్ చేయడం లేదనేది వాస్తవం. చాలా రోజుల నుంచి ఇబ్బంది పడుతున్నారు.(ఈ దిశలో మైక్ కట్ చేయడం జరిగింది)

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- ఒక్క నిమిషం భట్టి గారు, మీరు చెప్పిన విషయం గురించే, దయచేసి కూర్చోండి. మీరు సీనియర్ శాసన సభ్యులని ఇంతకుముందే సభాపతి గారు చెప్పారు. గ్రామాలలో పరిస్థితి అప్పటికి, ఇప్పటికి ఎట్లా ఉందనేది ఒక్కసారైనా రివ్యూ చేసుకున్నారా? పక్కన రాష్ట్రాలు, మన రాష్ట్రం... నేను ఒక ఉదాహరణ చెబుతాను, మీరు తప్పుడు ఆరోపణలు చేసి, ఇట్లా బట్ట కాల్చి మీద వేసుడు గొప్పతనం కాదు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇయ్యని విధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో సమానంగా, నిధులు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

మీ చట్టం అధ్వాన్నంగా ఉందని, ముఖ్యమంత్రి గారు అందరి అభిప్రాయాలను తీసుకొని, ఈరోజు అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి, ఒక కొత్త చట్టం, మంచి చట్టం తీసుకువచ్చారు. మన తెలంగాణా రాష్ట్రం పథకాల అమలులో నెంబర్ వన్‌గా ఉంది కాబట్టి, కేంద్ర ప్రభుత్వం వరంగల్ గ్రూపు నుండి 60 మంది IKP (Indira Kranthi Patham) మహిళలను ఎంపిక చేసి, వారికి హిందీ, ఇంగ్లీషు భాషలు నేర్పించి ఇతర రాష్ట్రాలకు అక్కడి మహిళా గ్రూపులను పటిష్టం చేసేందుకు పంపించారు. ఆ క్రమంలో మన IKP మహిళా కార్యకర్తలు మన పథకాల గురించి వివరించి చెబుతారు. వాళ్లు మన వాళ్లతో ట్రైనింగ్ తీసుకుంటారు. ఈ మహిళలకు ఒక్కొక్కరికి ఆ రాష్ట్రప్రభుత్వం రోజుకి రూ.2,000/-లు చెల్లిస్తుంది. చత్తీస్‌ఘడ్ పోయి వచ్చారు, వీళ్లు పరిపాలించే రాష్ట్రాలకు పోయి వచ్చారు, బిజెపి పరిపాలించే రాష్ట్రాలకు పోయారు. ఆ గ్రామాల్లో నీళ్లు లేవు, కరెంటు లేదు, మోకాళ్ల వరకు బురద. కార్మికులకు జీతాలు లేవు, గోస. సర్పంచులు చేసే పరిస్థితి లేదు. ఉత్తరప్రదేశ్ సిఎం ఉన్న వాళ్ల అసెంబ్లీ నియోజకవర్గానికి కూడా పోయి వచ్చారు. ఏంది సార్, ఇంత గోస? మన రాష్ట్రాల్లో ఎట్లా ఉందనేది ప్రెస్ మీడియాలలో వచ్చింది. మన రాష్ట్రం పక్కనే చత్తీస్‌ఘడ్ ఉంటుంది. ఎందుకు, ఉత్తగనే బట్ట కాల్చి మీద వేస్తారు. సర్పంచులకు పని విధానం కల్పించాం. గతంలో సర్పంచులు ఉపాధి హామీ పథకం క్రింద రోజూ ట్రిప్పుకు రూ.60/-ల చొప్పున ట్రాక్టర్‌ని కిరాయికి ఇస్తూ రూ.25 లక్షలు, రూ.30 లక్షలు సంపాదిస్తూ, గ్రామాన్ని బాగు చేసుకున్నారు. మంచి సర్పంచుల గురించి చెప్పండి. ఎవరో మీ పార్టీ సర్పంచులో, లేదా ఉత్తగనే ఆరోగ్యం బాగో లేక చనిపోతే, దానిని మీరు రాజకీయం చేసి నాశనమైనారు. ఇంకా సిగ్గు లేకుండా మళ్లీ ఎట్లా చెబుతున్నారు?

శ్రీ రసమయి బాలకిషన్:- అధ్యక్షా, భట్టన్న గారు పాపం నడిచి, నడిచి ఆయన పాద యాత్రను మరచి పోయినట్లున్నారు. భట్టన్న గారు, మీ మీద మాకు గౌరవముంది గాని, మీరు ఇంత పచ్చిగా అబద్దాలు చెబుతారని మేము అనుకోలేదు. దయచేసి మరోలాగ భావించుకోకండి. ఎందుకంటే, మీకు తెలుసు, ఇవ్వాళ పల్లె పల్లెన పచ్చని చెట్లు, నువ్వు పోతా ఉంటే నీకు నీడనిచ్చిన చెట్టును మరచిపోయినవు, నీ కాలు కింద మట్టి అంటని కాళ్లను కూడా మరచి పోయినవు. సరే, అదంతా ఒక ఎత్తయితే, మీరు ఆనంద్‌రెడ్డి అనే వ్యక్తి సోమారంపేట మా సర్పంచ్. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత నేనే ఏకగ్రీవంగా ఆ గ్రామానికి సర్పంచ్‌గా చేశా. చాలా అద్భుతమైన అభివృద్ధి సాధించిన పల్లెలో సోమారంపేట ఒకటి. పాపం దురదృష్టవశాత్తు పాపం ఆయనకు ఆరోగ్యం బాగోలేదు. ఆయన డయాలసిస్ పేషెంట్. ప్రతి రోజు యశోద ఆసుపత్రికి వచ్చి రక్తం మార్చుకొని, ఆయన మళ్లీ ఇల్లంతకుంటకు వచ్చేటప్పుడు పాపం నీరసించి పోయిన సందర్భంలో ఆరోజు ఆరోగ్యశాఖ మంత్రి గారు ఉంటే ఆయనకు ఇబ్బందవుతుందని మేము ప్రభుత్వం తరఫున LOC ఇప్పించి బ్రతికించుకునే ప్రయత్నం చేశాం. అట్లా ఒక రూ.5.00 లక్షలు LOC ద్వారా ఆయనకు వ్యక్తిగతమైన సహాయం కూడా చేశాం. ఆయన మా సొంత కుటుంబ సభ్యుడు. ఆయనే, నాతోని కాదు, నా కుటుంబం ఇబ్బంది పడుతున్నది, నేను లేవలేని పరిస్థితుల్లో ఉన్నాననే భావనతో దురదృష్టవశాత్తు ఆయన చనిపోయాడు. అంటే శవాలను కూడా రాజకీయాలు చేసే నీచ సంస్కృతి నుంచి కాంగ్రెస్ వాళ్లు ఇంకా ఎన్నడు బయట పడతారు అధ్యక్షా. ఈ దేశంలో 50 సంవత్సరాలు మీరే పరిపాలించారు కదా. మరిచి పోయినవా, 'పల్లె పల్లెన పల్లేర్లు మొలిచే' అని పాట పాడలేదా మీ కాంగ్రెస్ పాలనలో. పాట పాడలేదా 'పల్లె కన్నీరు పెడుతుంది' అని చెప్పేసి. కనీసం మీరు తెలుసుకొని మాట్లాడితే, చాలా మంచిగా ఉంటుంది. ఎందుకంటే, బట్ట కాల్చి మీద వేయడము, మీరే ఏడువడమునేది సంస్కారమనిపించుకోదు. మీరు ఇప్పటికైనా దయచేసి తెలుసుకొని మాట్లాడితే మంచిది.

2.30 మ. అధ్యక్షా, స్వర్గీయ ఆనంద్‌రెడ్డిగారి గురించి భట్టిగారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేక, నిధులు రాక ఆత్మహత్య చేసుకున్నారు అని అన్నారు. కానీ అసలు విషయం ఏమంటే, ఆనంద్‌రెడ్డి గారు డయాలసిస్ పేషంటు, అనారోగ్య సమస్యలు, ఇబ్బందులు ఉన్నందున ఆయన ఆత్మహత్య చేసుకొని చనిపోయారు. భట్టిగారు ఆనంద్‌గారు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం వలన ఇబ్బందులతో చనిపోయారని తప్పుడు సమాచారం ఈ సభకు ఇచ్చారు. కాబట్టి భట్టిగారు దయచేసి మిమ్మల్ని నేను డిమాండు చేసేదేమంటే మీరు చేసిన తప్పుడు వ్యాఖ్యలను వెనకకు తీసుకోవాలి అదేవిధంగా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు ఈ సభకు క్షమాపణ చెప్పాలి.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, రసమయి గారు కన్‌సర్న్డ్ ఎమ్మెల్యే కాబట్టి వారి నియోజకవర్గంలో ఏమి జరుగుతోందో వారికి తెలుసు, మీకు కూడా మీ నియోజకవర్గంలో ఏమి జరుగుతుందో తెలుసు , రసమయి బాలకిషన్ గారు చాలా సీనియర్ కాబట్టి వారి నియోజకవర్గంలో ఏం జరిగిందని క్లారిఫికేషన్ ఇచ్చారు, వారు మీరు చెప్పింది కరెక్టు కాదని కూడా చెప్పారు. మంత్రిగారు కూడా ఆనంద్‌రెడ్డి గారి ఆత్మహత్యపై మూడు మాటలు చెప్పారు కాబట్టి మీరు సర్పంచ్ గారి గురించి మాట్లాడిన మాటలు ఏవైతే ఉన్నాయో ఆ మాటలు వెనకకు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సర్పంచ్ ఆనంద్‌రెడ్డి గారికి 18లక్షల రూపాయల ఆర్థిక ఇబ్బంది, ఆరోగ్యం బాగలేదు, చేసిన పనులకు బిల్లులు రాక , చివరకు ఆత్మహత్య చేసుకున్నారు. నేను చెప్పింది రసమయి గారు చెప్పింది కూడా అదే కదా అధ్యక్షా.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, మీరు ఏదైతే చనిపోవడానికి కారణం చూపించారో అది కారణం కాదని

తెలిసాక మళ్లీ అదే మాట్లాడడం మంచిది కాదు దయచేసి మీరు మాట్లాడిన మాటలు వాపసు తీసుకోండి.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నా సమాచారం ఏదైతే ఉందో అది ఈ రాష్ట్ర ప్రతికలలో వచ్చిన సమాచారం ప్రకారం నేను మాట్లాడుతున్నాను. ఒకవేళ ఆ పత్రికలలో వచ్చిన సమాచారం తప్పని వారు చెబితే దానిని నేను విత్‌డ్రా చేసుకుంటాను కానీ తరువాత దాన్ని వెరిఫై చేయాలని వారికి చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- ఓ.కే. భట్టి గారూ...

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ఇక గ్రామపంచాయితీల విషయానికొస్తే ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామని చెప్పిన నిధులు ఇంకా ఇవ్వలేదు. చిన్న పంచాయితీలకు 15 లక్షల రూపాయలు పెద్ద గ్రామ పంచాయితీలకు 25 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకూ ప్రభుత్వ అధికారుల దగ్గరకు గ్రామ పంచాయితీల సర్పంచులు తిరిగి తిరిగి అడిగినా సమాధానం రావడం లేదు అవి వస్తాయని గ్రామ సర్పంచులు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు పెట్టారు. గత ఆరు నెలల నుంచి స్టేట్ ఫైనాన్స్ కమీషన్ నుండి నిధులు రావడం లేదని గ్రామ సర్పంచులు చెబుతున్నారు. ఈ క్రమంలో నిధులు ఇవ్వకుండా అనేక పథకాలు పల్లె ప్రగతి అని అనౌన్స్ చేసి, ఈ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు ఇవ్వకుండా కేంద్రం నుండి వస్తున్న ఎన్.ఆర్.ఇ.జీ.ఎస్ నిధులను.... హరితహారం అని రైతు సమన్వయ వేదికలనీ, వైకుంఠధామాలనీ కట్టి ఈకట్టినభవనాలకు బిల్లులు రాక గ్రామ సర్పంచులు ఇబ్బంది పడుతున్న విషయం నిజమా కాదా? చెప్పమనండి? ఇది మెదటి విషయం.

ఇక రెండవది .. పల్లెప్రగతి పేరు మీద తీసుకొని కట్టే క్రమంలో నేను చాలా గ్రామాలలో అడిగాను, స్వయంగా పాదయాత్రలో భాగంగా చూశాను. గత ప్రభుత్వాలు పేదలకు పంచిన భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లెప్రగతి కార్యక్రమంలో కార్యక్రమాల కోసం అసలే వారు పేదవారు ఉన్న భూమిని కూడా పల్లెప్రగతి కట్టడాలకోసం వెనకకు తీసుకొని వారికి అన్యాయం చేస్తున్న మాట కూడా వాస్తవమే. ఈ విషయాన్ని మీ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు కట్టాలనుకునే రైతు వేదికలుగానీ, హరితహారాలు గానీ, వైకుంఠధామాలు గానీ మీరు కట్టాలనుకుంటే ప్రభుత్వ భూములుంటే వెనకకు తీసుకోండి లేదా బాగా భూములున్న వారి దగ్గర కొనుక్కొనైనా కట్టండి కానీ ఏ భూమిలేని దళితుల, గిరిజనుల, బలహీన వర్గాలకు సంబంధించిన వర్గాల వారికి ప్రభుత్వం ఇచ్చినటువంటి భూములను వెనకకు లాక్కోవద్దనే విషయాన్ని ప్రభుత్వానికి స్పష్టంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఈ విధంగా చాలా గ్రామాలలో జరిగింది.

శ్రీ కె. తారక రామారావు:- గౌరవ శాసనసభ్యులు భట్టి గారూ మేము రాత్రి దాదాపు పదిన్నర గంటల సమయం వరకు ఇక్కడే ఉన్నాము , వారు రాత్రి అన్నారు మేము ప్రిపేరు కావాలంటే కొంచెం సమయం పడుతుంది మేము అలసిపోయి ఉన్నామన్నారు. అలసటలోనే బడలికలోనే వారు వారిని వారే కాంట్రాడిక్ట్ చేసుకుంటూ మాట్లాడుతున్నారు. ఉపన్యాసం మొదలు పెట్టినప్పుడేమో ప్రోగ్రాములు పెట్టారు నిధులు ఇవ్వలేదని మొదటి స్టేట్‌మెంట్, తరువాత అర సెకనులోనే నిధులకు బిల్లులు రావడం లేదని అంటున్నారు. నిధులు ఇవ్వకపోతే బిల్లుల ప్రశ్న ఎక్కడినుండి వస్తుంది? నిధులు ఇవ్వలేదని వారే మాట్లాడుతున్నారు, బిల్లులు రావడం లేదని వారే అంటున్నారు. రెండవది నా పాదయాత్రలో చూశాను ఏమి జరగలేదని అంటున్నారు. మళ్లీ భట్టి గారే హరితహారాలకు, వైకుంఠధామాలకు, డంప్‌యార్డులకు, నర్సరీలకు అన్నింటికి భూములు లాక్కున్నారని వారే అంటున్నారు. భట్టీ గారూ మిమ్మల్ని మీరు కాంట్రడిక్ట్ చేసుకోకండి. మీరు పాదయాత్రచేసి అలసిపోయినట్టు ఉన్నారు. మీరు ఆలోచించి వేరే సభ్యులకు అవకాశం ఇవ్వండి, మాసీతక్క గారు చాలా చక్కగా మాట్లాడుతారు వారికి అవకాశం ఇవ్వండి. మీరు బాగా అలసిపోయారు ఒక సెకనులో

మీది మీరే మాట మారుస్తున్నారు. ఒక సెకను వ్యవధిలోనే నిధులు ఇవ్వలేదని, నిధులు విడుదల కాలేదంటారు, చేసిన పనులకు బిల్లులు రాలేదంటారు, ఒకసారి అసలు పనే జరగలేదంటారు, ఒకసారి ఈపనులన్నింటికి భూములు లాక్కుంటున్నారంటారు. మీది మీరు ఒక క్లారిటికి రండి, మీ పార్టీలో క్లారిటి లేదు మీకు క్లారీటి లేదు. భట్టి గారూ, మీరు ఈ సభలో కూర్చున్నారు కానీ మీకు గాంధీభవన్‌లో గోతులు త్రవ్వుతున్నారు మీ ఫ్రస్టేషన్, మీ బాధ మేము అర్థం చేసుకుంటాము. కానీ ఇంత కన్‌ఫ్యూజన్ పనికిరాదు, మనిషికి ఇంత కన్‌ఫ్యూజనా ? మీరు ఏదో ఒకటి క్లారిటీగా చెప్పండి. మీ బిఆర్ఎస్ ప్రభుత్వం హరితహారాలు కట్టింది, రైతు సమన్వయ వేదికలు కట్టింది, వైకుంఠధామాలు కట్టింది, ఇంటి ఇంటికి త్రాగు నీరు ఇచ్చింది శభాష్ అనండి లేదా మీప్రభుత్వం ఏమీ చేయలేదు అని అనండి? మీరు కన్‌ఫ్యూజ్ అవుతూ మమల్ని కన్‌ఫ్యూజ్ చేయకండి దయచేసి మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయలేదు. వచ్చే ఎన్ఆర్ఈజియస్ నిధులనుండి వాటి పేరుతో సర్పంచులతో కట్టించే ప్రయత్నం చేశారు వాటికి బిల్లులు రాక సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు ఇది వాస్తవం. కట్టించే కట్టడాలు కూడా గత కాంగ్రెస్ ప్రభుత్వం పంచిన భూములను గుంజుకొని కట్టే ప్రయత్నం చేస్తున్నారు అది కూడా చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. మీ బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదు, పేర్లు అనౌన్స్‌మెంట్ చేయడం తప్ప బడ్జెట్ ఎలాట్‌మెంట్ లేదు కేంద్రప్రభుత్వం నుండి లేబర్ కోసం వచ్చే నిధులను ఇటు ఖర్చు చేసే ప్రయత్నం చేస్తున్నారు ఆ నిధులు కూడా ఇవ్వడం లేదని, ఇవన్నీ జరుగుతున్నాయని చాలా స్పష్టంగా చెబుతున్నాను. అంతేకాకుండా క్రీడాప్రాంగణాల పేరిట చాలా గ్రామాలలో కడుతున్నామని చెబుతున్నారు కానీ మీ ప్రభుత్వం చాలా గ్రామాలలో బోర్డులు పెట్టి అలాగే వదిలేసారు. ఆ బోర్డులు కూడా కొన్ని చోట్ల వాగులలో, వంకలలో కొన్ని చోట్ల బరియల్ గ్రౌండ్స్‌లో (చాయా చిత్రం చూపిస్తూ) ఈ మూడు కూడా మీకు ఫోటోలు గ్రామాలతో సహా పంపిస్తున్నాను .ఇవన్నీ కూడా వాగులలో పెట్టిన బోర్డులు మాత్రమే చూడండి మీకు పంపిస్తున్నాను చూడండి అధ్యక్షా.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ అది ఏ ఊరు, ఏ మండలమనేది క్లియర్‌గా చెప్పండి?

(అధికార పార్టీ పక్షం సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం అంకుషాపూర్, కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం, పెద్దపల్లి మండలం, జిల్లా పెద్దపల్లి మారెడుగుండ గ్రామం, ఇప్పలపల్లి గ్రామం, అధ్యక్షా నేను మీకు శాంపిల్స్ కొన్ని మాత్రమే ఇస్తున్నాను నాదగ్గర చాలా ఉన్నాయి. శ్రీరాంపూర్ మండలం పెద్దపల్లి జిల్లా ఇప్పలపల్లి గ్రామం, ఉన్నవే చూపిస్తున్నాను అధ్యక్షా.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన బోర్డులు కావు మీ బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన బోర్డుల గురించే చెబుతున్నాను. మా కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలలో, కాలేజీలలో, ప్లే గ్రౌండ్స్‌లలో పెట్టించాము మేము అంతిమంగా మీ బిఆర్ఎస్ ప్రభుత్వానికి చెప్పేదేమిటంటే గ్రామ సర్పంచులను ఇబ్బంది పెట్టకుండా ఆలస్యం చేయకుండా నిధులు రిలీజ్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

2.40 మ. అట్లాగే పట్టణ ప్రగతికి వస్తే ట్రాక్టర్ల మీద చాలా డబ్బులు సంపాదించుకుంటున్నారని చెబుతున్నారు. ట్రాక్టర్ డ్రైవర్‌కు జీతాలు ఇవ్వలేక, డీజిల్ ఖర్చులు మోయలేక గ్రామ పంచాయతీ సర్పంచులు చాలా ఇబ్బందిపడుతున్నారు. దయచేసి వారికి నిధులు విడుదల చేయండి. ట్రాక్టర్ కిస్తీలు కట్టలేక ఇబ్బందిపడుతున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, మమ్మల్ని మాట్లాడనివ్వరా? ఇంతమందా...

లఘు చర్చ - మౌలిక సదుపాయాల కల్పన మరియు పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల పై.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు: భట్టి విక్రమార్కగారు, పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బడ్జెట్‌లో ఏం పెట్టారనేది మీరు ఒకసారి రివ్యూ చేసుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం పదేండ్లలో రూ.4,000 కోట్లు గ్రామ పంచాయతీలకు ఖర్చు పెట్టారు. రోడ్లకోసం కాదు, బిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్ల కోసం ఖర్చు పెట్టింది చెబితే పరేషాన్ అవుతారు. మేము ఊరు ఊరికి రోడ్లు వేసినవి, సిసి రోడ్లు, మిషన్ భగీరథ లెక్కలు చెబితే మీరు అడ్డంపడిపోతారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామ పంచాయతీలకు పదేండ్లలో రూ.4,000 కోట్లు ఖర్చు పెడితే, బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో రూ.31,426 కోట్లు ఖర్చు పెట్టాము.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

మేము బడ్జెట్‌లో పెట్టి, ఖర్చు పెట్టింది చెబుతున్నాము. ఉత్తగనే గాలికి మాట్లాడితే ఎంత వరకు సమంజసం, మీకు ఏమైనా తృప్తి అనిపిస్తుందా.. ?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: ఈ గ్రామ పంచాయతీ సర్పంచులలో ఎక్కువమంది పేద వాళ్లు, బలహీన వర్గాల వారు, దళితులు, గిరిజనులు ఉన్నారు. వారి దగ్గర డబ్బులు లేవు, అప్పులు చేసి తీసుకువచ్చి ఖర్చు పెట్టారు. వాళ్లకు నిధులు రిలీజ్ చేయండి. ఈ సందర్భంగా మరో చిన్న విషయాన్ని కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను, దీనికి సంబంధం లేకపోయినా.. దేశంలో OBC జనగణన జరగాలని అందరూ అడుగుతున్నారు, మా నాయకుడు రాహుల్ గాంధీ గారు కూడా చెప్పారు. మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. BC జనగణన చేపట్టాలని, ఈ శాసన సభ ఏకగ్రీవంగా తీర్మాణం చేసి పార్లమెంటుకు పంపిస్తే మంచిదని నేను మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ప్రభుత్వం BC జనగణనకు సానుకూలంగా స్పందింస్తుందని నేను అనుకుంటున్నాను. బహుశా మునిసిపల్ మంత్రిగారు విన్నారు అనుకుంటున్నాను. BC జనగణన ఏ దశలో ఉంది, దాని కోసం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చే కార్యక్రమం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

పట్టణ ప్రగతికి సంబంధించి, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు వారి జీవన స్థితిగతులు మెరుగుపర్చుకోడానికి, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్రంలో అర్బన్ సెంటర్లకు వస్తున్నారు, ప్రధానంగా హైదరాబాద్ నగరానికి పెద్ద ఎత్తున వలసలు వస్తున్నాయి. హైదరాబాద్ నగరంతోపాటు ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్ మిగతా పట్టణాలు చూసుకుంటే హైదరాబాద్ నగరానికి పెద్ద ఎత్తున వలసలు వస్తున్నాయి కాబట్టి వారికి కావాల్సిన ఉపాధి అవకాశాలు దొరికే ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వం చాలా పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకుంటున్నాము, హైదరాబాద్‌ను అద్భుతంగా తయారు చేశాము, డల్లాస్‌లాగా, ప్రపంచంలోనే గ్లోబల్ సిటీలా మార్చామని చెబుతున్నారు, కానీ ఉపాధి అవకాశాలు కల్పించే పని చేసింది ఏమీ లేదు. హైదరాబాద్ నగరంలో ఏం చేసినా అది కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే జరిగింది తప్ప, మీరు చేసింది ఏమీ లేదు.

(అంతరాయం)

అప్పటికైనా, ఇప్పటికైనా, ఎప్పటికైనా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: హైదరాబాద్ నగరానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందంటే... ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్‌లో క్యాండిడేట్‌లను పెట్టుకుందామంటే కాంగ్రెస్ నాయకులకు గతి లేకుండా అయ్యింది. హైదరాబాద్‌లో, గ్రేటర్ హైదరాబాద్‌లో ఏం జరిగింది ప్రజలే కాదు, ఈ దేశం, ప్రపంచమంతా చూస్తోంది. కనెక్టివిటీ ఈ రోజు కరోనా వైరస్‌వంటి క్లిష్టపరిస్థితులలో కూడా చూడండి... గౌరవ మునిసిపల్ మంత్రిగారు, పెద్దలు గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశాల మేరకు ఒక నూతన ఒరవడిలో ఎందుకంటే పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని ఈ రోజు ఫ్లై ఓవర్స్, అండర్ పాస్, లింక్ రోడ్లు స్టీల్ బ్రిడ్జీలు... రెండవది స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ యాభై ఏండ్లు వరిపాలించారు, నేడు వరదలు వచ్చినపుడు హైదరాబాద్

నగరంలో కొన్ని ప్రాంతాలు ఇబ్బందులకు గురవుతుంటే గౌరవ మంత్రిగారు నాలాల అభివృద్ధి వ్యూహం పేరుతో అద్భుతంగా 36 ప్రాజెక్టులను తీసుకుంటే దాంట్లో 30 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలు గతంలో కంటే ఎక్కువ వర్షాలు పడ్డాయి, కానీ ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ఉన్నాయి. మీరు ప్రతిపక్ష నాయకులు, మీ పార్టీ ఉన్నది, మీరంతా హైదరాబాద్‌లోనే ఉంటారు, మీకు అటువంటి ఇబ్బందికరమైన పరిస్థితులు ఉంటే మీరు ఎందుకు వెళ్లలేదు. నేడు కరెంట్, మంచినీళ్లు గతంలో హైదరబాద్ సిటీ పరిస్థితి మీకు తెలుసు వర్షాకాలంలో వర్షాలు పడ్డప్పుడు, ఎండకాలంలో పడుతున్న ఇబ్బందులు. గతంలో ఎండాకాలంలో నగరంలో మంచినీళ్లు తాగాలంటే కలుషిత నీరు వచ్చేది, అరకొర నీళ్లు వచ్చేవి. నేను భట్టి విక్రమార్కగారిని అడుగుతున్నాను, మీరు బంజారాహిల్స్‌లోనే ఉంటారు, మీకు ఎప్పుడైనా ఇబ్బంది వచ్చిందా?

(మైక్ లేకుండా భట్టి విక్రమార్కగారు నీళ్లు రావడంలేదని అన్నారు)

నేడు నగరంలో ఎల్ఈడీ లైట్లు, పార్కులు, ఫుట్‌పాత్‌లు అద్భుతంగా ఉన్నాయి, హైదరాబాద్ ప్రజలంతా చాలా సంతోషంగా ఉన్నారు. నేడు భారతదేశం, ప్రపంచం నుంచి కూడా మేము హైదరాబాద్‌లో స్థిరపడతామని వస్తున్న సందర్భాలు ఉన్నాయి. భట్టిగారు మంచినీళ్లు వస్తలేవంటే ఇప్పుడే గౌరవ మంత్రి కెటిఆర్‌గారు మీరు పాదయాత్ర చేసిన తర్వాత కొంత కన్ఫ్యూజన్‌లో ఉన్నారని చెప్పారు. ఒక్కసారి వదినకు అయినా ఫోన్ చేసి అడుగున్నా... నీళ్లు ఉన్నాయా లేదా అని. ఎందుకు నేనేమంటున్నానంటే మీరు ఒక బాధ్యత గల వ్యక్తి, సీనియర్ శాసన సభ్యులు, అనేక పదవులను అలంకరించిన వ్యక్తులు, రేపు ఏమో జరగాలని ఇప్పటినుంచే పోటీపడుతున్న వ్యక్తులు, మహా పాదయాత్ర చేసిన వ్యక్తులు ఈ విధంగా పాసింగ్ రిమార్క్స్ చేస్తే.... జైపాల్ యాదవ్ నియోజకవర్గం గురించి, రసమయి గారి నియోజకవర్గం గురించి చెప్పారు. నేనేమంటున్నానంటే మీరు చెప్పండి కానీ, నిజాలు చెబితే వినేవాళ్లన్నా మెచ్చుకునే పరిస్థితి ఉంటుంది. ఈ రోజు హైదరాబాద్ గురించి దేశ విదేశాలలో నుంచి చాలా మంది మాట్లాడుతున్నారు, సోషల్ మీడియా కూడా మీరు చూస్తున్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారి పరిపాలనలో ఏ ధర్నాలు చేశారో చెప్పండి, హైదరాబాద్ సిటీ గురించి ఏం చేయగలిగారో చెప్పండి, ఎక్కడ అజిటేషన్స్ చేసారో చెప్పగలుగుతారా.... సమస్యలు ఉంటే కదా మాట్లాడడానికి. నేడు విస్తారంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధి పెరుగుతుంటే వారికి కూడా మంచి నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని మిషన్ భగీరథ వాటర్ తీసుకువచ్చి అద్భుతాలు చేశాము. నేడు గౌరవ ముఖ్యమంత్రిగారు మనిషి చివరి మజిలీ వరకు... వైకుంఠధామాల గురించి ఎవరైనా ఎప్పుడైనా ఆలోచన చేసిన చరిత్ర ఉందా ? ఈ రాష్ట్రం కాదు దేశంలో ఎక్కడైనా ఉందా? యాభై ఏండ్లు పరిపాలించారు, మాట్లాడితే అన్నీ అబద్దాలేనా, మళ్లీ బి.సి. జనగణన గురించి మాట్లాడతారు, మేము లేమా మాట్లాడడానికి.. ?

భట్టి విక్రమార్కగారూ నా అభ్యర్థన ఏమిటంటే మీరు దయచేసి అట్టడుగున, బడుగు బలహీన వాళ్ల గురించి మీ పార్టీ మాట్లాడకూడదు, మీరు వ్యక్తి గతంగా మాట్లాడండి, కానీ మీ పార్టీ మాట్లాడకూడదు. మోసం చేసి మమ్మల్ని అడుక్కునే వాళ్లను చేసిందే మీరు కదా.. ? ఇప్పుడిపుపడు తెలివి వచ్చి కెసిఆర్‌గారి నాయకత్వంలో ముందుకు వస్తున్నాము. నేడు గ్రేటర్ హైదరాబాద్ ఇంత అద్భుతంగా అభివృద్ధి కాకపోతే కోకాపేటలో ఎకరం రూ.100 కోట్లు ఎలా ఉంటుంది, చెప్పండి? హైదరాబాద్ అమెరికాతో పోటే పడే స్థాయికి వచ్చింది. మీరు మంచినీళ్లు వస్తలేవని చెబితే, నేను రేపు ఉదయాన్నే అధికారులను మీ ఇంటికి పంపిస్తాను. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఎక్కడ కట్టారంటే నేను హైదరాబాద్ అంతా తీసుకెళ్లి నా పక్కనే నిల్చొని బిల్డింగ్ వెనకాల కనిపిస్తుంది, నా ఇంజనీర్ లేడు, ఇంజనీరు వచ్చిన తరువాత మాట్లాడతానని అంటారు. ఏం చెప్పాలి సార్ ? బిల్డింగులు

కనిపిస్తున్నాయి, లక్ష ఇండ్లు హైదరాబాద్‌లో కట్టామని, అన్ని నియోజకవర్గాలలో ఇచ్చామని ఇచ్చాము, గౌరవ సభ్యులు రాజాసింగ్‌గారు ఉన్నారు, వారి నియోజకవర్గం గోషామహల్, కార్వాన్, జియాగూడ, గోడేకే కబర్, కట్టెలమండి..

2.50 మ. ఇంతెందుకు వారి గాంధీ భవన్ ఎదురుగుండానే కట్టాం, ఈ విధంగా పేద వారి కోసం లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించామంటే పేదవాళ్లు బాగుపడితే మాత్రం వారికి ఇష్టం ఎందుకుండదు సార్? మా ప్రభుత్వం కట్టించిన డబుల్ బెడ్రూం ఇండ్లు మొత్తం పేద, బడుగు, బలహీన వర్గాల వారికేనని తెలియజేస్తున్నాను. భట్టి గారు హైదరాబాదు నగరంలో నివాసముంటూ హైదరాబాదు అభివృద్ధి జరగలేదంటే ఏం చేయాలి, ఒక రాయి తీసుకొని నెత్తి పలగ్గొట్టుకోవాలో ఏం చేయాలో నాకైతే అర్థం కావడం లేదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, శ్రీనివాస్ యాదవ్‌గారు సీనియర్ మంత్రిగారు. వారంటే నాకు గౌరవం కూడా ఉంది. హైదరాబాదు అభివృద్ధి ఈ బీఆర్ఎస్ పార్టీ వల్ల అభివృద్ధి జరగలేదు, మా కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరిగిందని చెప్పాను. నేను అసలు హైదరాబాదు అభివృద్ధి జరగలేదని చెప్పలేదు. అలాగే మంత్రిగారు మాట్లాడుతూ హైదరాబాదు నగరంలో రెండు లక్షల డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించాం, కావాలంటే చూపిస్తానని, నన్ను వారి వెంట రమ్మంటే వెళితే వారు చూపించింది కేవలం 30వేల ఇండ్లు తప్ప వారు లక్ష ఇండ్లు చూపించలేదు, రెండు లక్షల ఇండ్లు చూపించలేదు. అలాగే హైదరాబాదు నగరంలోని త్రాగు నీటికి సంబంధించి కూడా వారు చెప్పారు. నేను ప్రతిరోజూ డబ్బులు చెల్లించి ఒక ట్యాంకర్ తెప్పించుకుంటున్నాను. కావాలంటే వాటర్ వర్క్స్ వాళ్ల దగ్గరి నుంచి సమాచారం తీసుకోండి.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, భట్టి విక్రమార్క గారిని నేనే స్వయంగా హైదరాబాదు నగరంలో మేం కట్టించిన డబుల్ బెడ్రూ ఇండ్లను చూపించడానికి తీసుకెళ్లగా వారు 30వేల ఇండ్లు మాత్రమే చూశారు, ఆ ముప్పై వేల ఇండ్లు చూసిన తరువాత ఏమైందంటే వారి ప్రవర్తన అక్కడ బాగనిపించలేదు. మేం కట్టించిన డబుల్ బెడ్రూం ఇండ్లు ఎలా ఉన్నాయని నేను అడిగితే నేను ఇంజనీర్లను తీసుకురాలేదు, నేను ఇంజనీర్లను తీసుకొని వస్తానంటే, నేను దండం పెట్టి ఇక మీరు వెళ్లండి అవసరం లేదని చెప్పాను. వారు కొల్లూరు ప్రాంతానికి గనుక వచ్చి ఉంటే అక్కడి ఇండ్లను చూసి షాక్‌లో నుంచి బయటకు కూడా వచ్చేవాడు కాదు. కొల్లూరులో ఒకటే దగ్గర 17వేల ఇండ్ల నిర్మాణాలు చేపట్టాము. వాటి ఫోటోలు, వీడియోలను కూడా టి.విలలో అందరూ చూసే ఉంటారు. అంత అద్భుతంగా కనిపిస్తుంటే లోపలనేమో నాతో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు చాలా బాగున్నాయని చెప్పారు, మీడియా వాళ్ల దగ్గరేమో ఇంకొక రకంగా మాట్లాడారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను వారు చెప్పింది యాక్సెప్ట్ చెయ్యను. నాకు మంత్రిగారి మీద గౌరవం ఉన్నది. కానీ ఇలా పూర్తిగా అవాస్తవాలను సభలో చెప్పకూడదు. I am sorry. మంత్రి గారు హైదరాబాదు నగరంలో కట్టిన రెండు లక్షల డబుల్ బెడ్రూం ఇండ్లను చూపిస్తానంటే వారి వెంట వెళ్లాను. కానీ వారు రెండు లక్షల ఇండ్లను చూపించలేదు కదా కనీసం లక్ష ఇండ్లను కూడా చూపించలేక పోయారు.

పట్టణ ప్రగతికి సంబంధించి ప్లానింగ్ మొత్తం ఆనాటి ప్రభుత్వాల ద్వారా జరిగినటువంటి అభివృద్ధే తప్ప ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదు. నిన్న హైదరాబాదు నగరంలో కొద్దిపాటి వర్షం పడితేనే ఎక్కడ చూసినా ట్రాఫిక్ ఆగిపోయింది. డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడ సరిగా ఉన్నదని అడుగుతున్నాను. ఇంటర్నల్ రోడ్లు ఎక్కడ బాగున్నాయి? హైటెక్ సిటీ దగ్గర, ఫైనాన్షియల్ సిటీ దగ్గర, అవుటర్ రింగు రోడ్డు దగ్గర లేదంటే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ దగ్గర వసతులు ఉన్నాయి కానీ హైదరాబాదు అంటే అవి ఒక్కటే కాదు కదా? మిగతా

కాలనీలలో గాని ఓల్డ్ సిటీలో గాని డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడ బాగున్నదో చెప్పాలి? కొంచెం వర్షం పడిందంటే చాలు ఎక్కడి ట్రాఫిక్ అక్కడే గంటల తరబడి ఆగిపోతున్నది.

పట్టణ ప్రగతి అంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తోబాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా అట్లాగే ఉపాధి అవకాశాలు కూడా బాగా దొరికేటట్లు చేసుకునే కార్యక్రమాలు ఈ నగరంలో జరగాలని చెబుతున్నాను. నేనేదో అభివృద్ధే జరగలేదని చెప్పినట్లుగా ఇందాక మంత్రిగారు చెప్పారు. నేను అభివృద్ధి జరగలేదని చెప్పలేదు. అభివృద్ధి మా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగింది. ఆ ఉపాధి అవకాశాలను కూడా మా పార్టీ క్రియేట్ చేసిందని చెప్పాను. ఉదాహరణకు BHEL, ECIL, BDL, DRDL, IIT, ICRISAT, ట్రిపుల్ ఐ.టి, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ సిటీ, అవుటర్ రింగు రోడ్డు, మెట్రో రైలు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వంటి వాటన్నింటిని మా ప్రభుత్వం డిజైన్ చేయడం వల్లనే చాలా మందికి ఉపాధి అవకాశాలు దొరికాయి. అలాంటి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేయాలి కదా? ఏదో ఆ దుర్గం చెరువు దగ్గర హ్యాంగింగ్ ఫ్లైఓవర్ కట్టించేసి దానితోనే మేం మొత్తం అద్భుతం చేసేశాం, గ్లోబల్ సిటీ చేశామని చెబుతున్నారు. గ్లోబల్ సిటీ ఈ ప్రభుత్వం వల్ల కాలేదు, మా కాంగ్రెస్ పార్టీ వల్ల అయింది. మా పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి వల్లనే హైదరాబాదు నగంలోని భూముల రేట్లు పెరిగితే ఈ బీఆర్ఎస్ పార్టీ వాటిని అమ్మకానికి పెట్టుకున్నది. కోకాపేటలో ఎకరానికి వంద కోట్ల రూపాయలు వచ్చాయని ఇందాక మంత్రిగారు చెప్పారు, వంద కోట్లు ఆక్షన్ పెడితే ఎలా వస్తున్నాయంటే గతంలో మా కాంగ్రెస్ పార్టీ చేసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వల్ల ఇక్కడున్న వ్యవస్థలను ఏర్పాటు చేయడం వల్ల, అనేక కంపెనీలు ఏర్పాటు చేసినందున చాలా వరకు ఉపాధి అవకాశాలు పెరిగినందున ఇక్కడ ఉన్న భూములను ఈ ప్రభుత్వం ఆక్షన్ పెడితే పెరుగుతున్నాయి తప్ప ఈ ప్రభుత్వం ఏదో అభివృద్ధి చేస్తే పెరగలేదు.

ఇక అవుటర్ రింగు రోడ్డును మా ప్రభుత్వం కట్టింది. ఈ ప్రభుత్వం దానిని 30 సంవత్సరాలకు లీజుకివ్వాలని ఆలోచనచేసి ఇస్తున్న క్రమంలో దానిమీద పెద్దఎత్తున రాష్ట్రంలో దుమారం కూడా రేగింది. దానికి సంబంధించిన సమాచారమేమైనా ఇస్తున్నారా? అసలు అవుటర్ రింగు రోడ్డును ఎంతకు అగ్రిమెంటు చేసుకున్నారంటే అది 7వేల 387 కోట్ల రూపాయలకు ఐఆర్‌బి ఇన్‌ఫ్రా అనే కంపెనీకి ముప్పై సంవత్సరాలకు లీజుకు ఇచ్చారు. ఈ అవుటర్ రింగు రోడ్డు ప్రజలకు ఉపయోగపడాలని మా కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టించింది. దానిని ఈ ప్రభుత్వం ఇంటర్నేషనల్ గ్లోబల్ కంపెనీ అని చెప్పి ఒక ప్రైవేటు సంస్థకు అప్పజెప్పారు. ఆ ముప్పై సంవత్సరాలకు వచ్చే ఆదాయాన్ని ఒక్కసారే ఈ ప్రభుత్వం తీసుకొని భవిష్యత్తులో అంటే నాలుగు నెలల తరువాత మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తున్న తరుణంలో ఆ డబ్బులన్నింటిని ఈ ప్రభుత్వం తీసుకొని పరిపాలన చేస్తామంటే రాబోయే ప్రభుత్వాలు ఏం చేయాలి?

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం పన్నులు వసూలు చేసి బడ్జెట్‌ను ప్రవేశ పెడతాము. 30 సంవత్సరాలకు వచ్చే పన్నులను ఇప్పుడే ఆక్షన్ పెట్టి ఏదో ప్రైవేటు కంపినీకిచ్చేసి ఆ డబ్బులన్నింటిని ఈ ప్రభుత్వం తీసుకొని ముందుకు పోతే వచ్చే ప్రభుత్వాలు ఏం చేయాలి? ఇదెక్కడి న్యాయమని అడుగుతున్నాను. 2016-17లో దాని ఆదాయం 123.53 కోట్ల రూపాయలు. 2017-18లో 202 కోట్ల రూపాయలు అంటే 63శాతం పెరిగింది. 2018-19లో 304 కోట్ల రూపాయలు అంటే 68శాతం పెరిగింది. 2021-22లో 421 కోట్ల రూపాయలు. 2022-23లో 542 కోట్ల రూపాయలు అంటే 28శాతం అంటే యావరేజ్‌గా 15శాతం పెరిగింది. మధ్యలో కరోనా వలన ఒకటి, రెండు సంవత్సరాలు ఆదాయం రాలేదేమో గాని మిగతా సమయాల్లో ఒకసారి 65శాతం, ఒకసారి 68శాతం, ఆ తరువాత 28శాతం వచ్చింది. యావరేజ్‌గా 15శాతం పెంచుకుంటూ పోయినా గాని దాదాపు 30 సంవత్సరాలకు కనిష్టంగా 15శాతం పెరిగినా 2.7 లక్షల కోట్ల రూపాయల ఆదాయం వచ్చే ఈ నెహ్రూ అవుటర్ రింగు రోడ్డును కేవలం 7వేలా 387 కోట్ల

రూపాయలకు ఐఆర్‌బి ఇన్‌ఫ్రా అనే కంపెనీకి 30 సంవత్సరాలకు లీజుకివ్వడం కరెక్టు కాదు. ఇవి రాష్ట్ర ప్రజల ఆస్తులు, ఇవి మనం సృష్టించుకున్నవి. దీనిపైన తప్పనిసరిగా సమగ్రమైన సమాచారాన్ని సభకు ఇవ్వాల్సిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఐఆర్‌బి ఇన్‌ఫ్రా గురించి నేను పత్రికలలో చదివాను.

3.00 మ. అధ్యక్షా, ఈ I.R.B. Infra గురించి నేను పత్రికల్లో చాలాచోట్ల చదివాను. ఈ కంపెనీకి ప్రభుత్వం 27th April, 2023 నాడు Letter of Award ఇచ్చింది. Bombay Stock Exchange కి special purpose vehicle ఏర్పాటు చేసుకుంటున్నాం అన్నట్లుగా I.R.B. Golconda Expressway Pvt. Ltd. SPV incorporate చేస్తూ.....

మిస్టర్ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి. నలభై నిమిషాలు అయింది.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, నలభై నిమిషాల్లో వాళ్లే 36 నిమిషాలు మాట్లాడారు. నేను మాట్లాడింది కేవలం నాలుగు నిమిషాలు మాత్రమే సార్. ఈ ఐఆర్‌బి కంపెనీకి అవుటర్ రింగ్‌రోడ్డుని ఈ రకంగా ధారాదత్తం చేయడాన్ని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది. వ్యతిరేకించడమే కాకుండా మీద్వారా ప్రభుత్వానికి చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను. దీనిని విత్‌డ్రా చేసుకోవాలి, అవుటర్ రింగ్‌రోడ్డు హైదరాబాద్‌కి మణిహారం లాంటిది. దీని ద్వారానే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందుతోంది. దీని చుట్టూనే రేపు అనేక పెద్ద, పెద్ద పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీస్ వస్తాయి. కాలనీలు వస్తాయి, రకరకాల ఉపాధి అవకాశాలు దొరికే వన్నీ వస్తాయి. కాబట్టి, దీనిని ప్రభుత్వం ఆదాయం పెంచుకొనేట్లుగా ఉపయోగించుకోవాలి తప్ప ప్రైవేట్ కంపెనీకి ధారాదత్తం చేయవద్దని మాత్రం ప్రభుత్వానికి చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ letter of intent ఇచ్చిన తరువాత, నాకు ఇంకో సమాచారం కూడా వచ్చింది. I request the Minister to correct me. I.R.B. Infra agreement చేసినప్పుడు 30 రోజుల్లో 25శాతం పేమెంట్ చేయాలని, 120 రోజుల్లో మొత్తం పేమెంట్ చేయాలని చెబుతున్నారు. ఈ అగ్రిమెంట్లు గానీ, ఈ కంపెనీ గానీ, ఇదంతా చూస్తే, అంతా కూడా doldrums లో ఉన్నటువంటి కంపెనీ అని అనిపిస్తుంది. దీనిని అటువంటి కంపెనీకి అప్పగించి రాష్ట్ర ఆదాయాన్ని నష్టపోయేట్లుగా చేయవద్దని ప్రభుత్వాన్ని కోరుతూ, దానిని విత్‌డ్రా చేసుకోవాలని నేను పక్కాగా డిమాండ్ చేస్తున్నాను.

అట్లాగే, పట్టణ ప్రగతికి సంబంధించి అధ్యక్షా. చాలా చోట్ల ఉన్నటువంటి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల గురించి చాలా సందర్భాల్లో నేను మంత్రివర్యులకు తెలియజేశాను. చివరికి మధిర మున్సిపాలిటీకి సంబంధించి కూడా సభలో రెక్వెస్ట్ చేశాను, పోయినసారి సభా సమావేశాలు జరిగేటప్పుడు వారిని పర్సనల్‌గా కలిసి రెక్వెస్ట్ లెటర్ కూడా ఇచ్చాను. మీరు పట్టణ ప్రగతి మీద సీరియస్‌గా ఉంటే దానిని కూడా చేయవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాద్ నగరంలో ఉన్నటువంటి డ్రైనేజీ సిస్టంను కూడా అప్‌డేట్ చేయవలసిందిగా కోరుతున్నాను. Trenchless drainage system చేయడానికి కొత్తగా సిస్టమ్ ఏదో వచ్చిందంట. అది ఏమైనా ఉపయోగపడితే, ఎక్కడా రోడ్లు పగులగొట్టకుండా చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, గతంలో ఒకసారి డిల్లీలో చేశారట. అది సాంకేతికంగా సౌండ్ సిస్టమో కాదో ఒకసారి డిపార్ట్‌మెంట్ అధికారులతో వెరిఫై చేపించి పనికి వస్తుందంటే ఆ రకంగా చేస్తే ఇటువంటి చిన్న, చిన్న వర్షాలు పడ్డప్పుడు కూడా water logging జరగకుండా ఉపయోగపడుతుందని చెప్పి మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

పట్టణ ప్రగతి – పల్లె ప్రగతి కార్యక్రమాలన్ని కూడా పేరుకే గొప్పగా ఉన్నాయి గానీ, నిధుల కేటాయింపుల్లో చాలా తక్కువగా ఉంది. దయచేసి నిధులు కేటాయించండి. అభివృద్ధి కార్యక్రమాలు చేయండి. చేసి పట్టణాల్లో జీవనోపాధి అట్లాగే standard of living పెరిగేందుకు పనికి వచ్చే కార్యక్రమాలు చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ యం.రఘునందన్ రావు(దుబ్బాక):- అధ్యక్షా, పల్లె ప్రగతి – పట్టణ ప్రగతి కార్యక్రమంలో జరుగుతున్నటువంటి లఘు చర్చలో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ప్రతిపక్ష శాసనసభ్యులుగా మేము ఏమైనా సూచనలు చేసినా, ఏమైనా గ్రామాల పేర్లు ఉటంకించినప్పుడు గానీ, ఒకవేళ అవి సరి అయినటువంటివి కానట్లయితే, లేదా మా నోటినుండి వచ్చిన పదాలు తప్పయితే ఎదురుదాడే శరణ్యంగా కాకుండా మంత్రులు మాట్లాడేటప్పుడు వాటికి సవరణలు, సూచనలు చేసి సరిదిద్దితే బాగుంటుందనేది మా విజ్ఞప్తి.

జనవరి నెల నుండి గ్రామ పంచాయతీలకి SFC నిధులు వస్తలేవు అనేది వాస్తవం. దీనిని అంగీకరించడానికి సిద్ధంగా లేక మంత్రిగారి మెప్పుకోసమో, మరోదానికోసమో మమ్మల్ని మాట్లాడనీయకుండా గోల చేస్తానంటే నేను అంతకంటే ఎక్కువ చెప్పాల్సింది ఏమి లేదు. సర్పంచ్‌లకి SFC నుండి వచ్చే నిధులు గత జనవరి మాసం నుండి రాకుండా చాలా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు అవస్థలు ఎదుర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి 15th Finance Corporation నుండి వస్తున్న నిధులని కేవలం అభివృద్ధి కార్యక్రమాలకే వాడాలనే డైరెక్షన్స్ ఉన్నప్పటికీ కూడా ఆ రకంగా కాకుండా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది జీతాల కోసం, కరెంట్ బిల్లుల కోసం, tractor instalments కోసం కూడా ఆ నిధులని మళ్లించాల్సి వచ్చిన పరిస్థితి అనేది వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల నుండి వస్తున్నటువంటి ఆవేదన, వారి నుండి వస్తున్నటువంటి విజ్ఞప్తి లేఖలు.

అవును గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడం లేదా, గ్రామ పంచాయతీల్లో మార్పు కనబడటం లేదా అంటే, కనబడుతున్నటువంటి మార్పుకి అనుకూలంగా మాకు డబ్బులు రాలేదు సార్, మేము పనులు చేసి ఏడాది కాలం నుండి బిల్లులు రాకా అవస్థలు పడతావున్నామని చెప్పి చాలామంది సర్పంచ్‌లు అన్ని మండల పరిషత్తు సమావేశాల్లో మా దృష్టికి తీసుకు వస్తున్నటువంటి అంశాన్ని మీద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అంతా బాగుంది, మేము అన్ని బాగా ఇస్తున్నాం. కోరిన నిధులన్ని ఇస్తున్నామని చెబుతున్న గౌరవ మంత్రివర్యుల గారికి తమరి ద్వారా ఒక విజ్ఞప్తి. ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి గ్రామ పంచాయతీలకి ఏ జిల్లాలో ఎన్ని పంచాయతీలకి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి చిన్న పంచాయతీలకు రూ.15లక్షలు, పెద్ద పంచాయతీలకు రూ.25లక్షల నిధులని ఏ, ఏ జిల్లాల్లో ఏ, ఏ గ్రామాలకి ఇప్పటివరకు అందజేశారో దయచేసి సభముందు వివరాలు ఉంచాలని చెప్పి మీద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారనేటువంటి అంశంలో ఎవరికైనా భిన్నాభిప్రాయం ఉంటే, దయచేసి ఆ వార్తలు వ్రాసినటువంటి దినపత్రికల మీద రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఏమైనా చర్యలు తీసుకుందా? లేదా ఏ ఒక్క సర్పంచ్ కూడా గ్రామ పంచాయతీల లోపల జరిగినటువంటి అవస్థల వల్ల ఆత్మహత్య చేసుకోవడమో లేదంటే సర్పంచ్ పదవికి రిజైన్ చేసినారనే మాట అవాస్థవమా, ఇప్పటివరకు అట్లాంటి సంఘటనలు ఎక్కడా జరగలేదా దయచేసి గౌరవ మంత్రి వర్యులు తమరిద్వారా తెలియజేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకో రెండు నెలలు అయితే, సర్పంచ్‌ల చెక్‌పవర్స్ దాదాపు అయిపోతాయి. January 21st is the due date for Sarpanch elections. కాబట్టి, సర్పంచ్‌లంతా ఆవేదనకు గురి అవుతున్నారు. సర్పంచ్‌లకి రావాల్సినటువంటి నిధులతోపాటు Multi Purpose Workers (MPW) గా గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న వర్కర్స్ అందరినీ Multi Purpose Workers(MPW)గా గుర్తిస్తూ ఒక జి.ఓ. ఇచ్చిన కారణంగా గత నెల రోజులుగా సుమారు అన్ని గ్రామ పంచాయతీల్లో ఉన్నటువంటి గ్రామ పంచాయతీ వర్కర్లు సమ్మె చేస్తున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌లే ట్రాక్టర్లు

నడుపుతూ తాత్కాలికంగా వచ్చినటువంటి కొంతమంది కార్మికులచేత, కూలీల చేత వారే పనులు చేపిస్తూ అవస్థలకు గురి అవుతున్నారు. రూ.8,500/- జీతాన్ని ఇటీవల రూ.9,500/-లకు పెంచిన మాట వాస్తవమే. కానీ, ఆ Multi Purpose Workers(MPW)గా వారిని గుర్తిస్తూ ఇచ్చిన జి.ఓ.ను రద్దు చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్లు రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మండల కేంద్రాల్లో చేస్తున్నటువంటి ధర్నా కార్యక్రమాలు నా సహచర శాసనసభ్యులందరు చూసే ఉంటారని చెప్పి మీద్వారా, సభ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

ప్రతిపక్షంగా మేము చేసేటువంటి సూచనల్లో సద్విమర్శలు ఏమైనా ఉంటే మీద్వారా గౌరవ మంత్రి గారు స్వీకరించి గ్రామ పంచాయతీలకు రావాలని, మీ ముందు ఉంచినటువంటి ఈ ఏకగ్రీవమైనటువంటి గ్రామ పంచాయతీల నిధులు అదేరకంగా Multi Purpose Workers(MPW)కు సంబంధించినటువంటి జి.ఓ. తొలగించి ఎవరిపని వారే చేసేలాగా పారిశుద్ధ్య కార్మికులు పారిశుద్ధ్య పనులు, కారోబారులు కారోబారులుగా, పంచాయతీ సెక్రటరీలు పంచాయతీ పనులు చేసే రీతిగా వారికి వెసులుబాటు కల్పించాలని తమరిద్వారా గౌరవ మంత్రిగారికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

గ్రామ పంచాయతీల్లో చిన్న గ్రామ పంచాయతీలుగా ఉన్నటువంటి గ్రామ పంచాయతీలకు వస్తుల రూపంలో వచ్చే నిధులు ప్రతినెల రూ.20,000/- కూడా వసూలు కావడం లేదు. ఈ నిధుల ద్వారా అక్కడున్నటువంటి Multi Purpose Workers(MPW)కు గానీ, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి గానీ ఆ డబ్బులు జీతాలకే సరిపోవడం లేదు. Tractor instalments కట్టలేక కొన్ని చిన్న గ్రామ పంచాయతీలు ఉదాహరణకు నా నియోజకవర్గం పరిధిలోని అల్మాస్‌పూర్ అనేటువంటి పంచాయతీలో ట్రాక్టర్ కొద్దిగా ఇబ్బంది వచ్చి అక్కడ ఉండేటువంటి సర్పంచ్ గారు ఫైనాన్స్ వాళ్లతోటి బాధపడలేక తన స్వంత డబ్బులు కట్టాల్సివచ్చిందని ఈమధ్యన ఆవేదన వ్యక్తం చేశాడు. చిన్న పంచాయతీలకు ఆ అవస్థ రాకుండా గతంలో గ్రామ పంచాయతీ పరిధిలో గానీ, మున్సిపాలిటీల పరిధిలో గానీ రిజిస్ట్రేషన్ జరిగితే, ఆ రిజిస్ట్రేషన్ వల్ల వచ్చినటువంటి డబ్బుల నుండి స్టాంప్ డ్యూటీని సంబంధిత పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ఇచ్చేవారు. దానిని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత తొలగించినట్లు సర్పంచ్‌లు మా దృష్టికి తీసుకురావడం జరిగింది. దయచేసి ఆ స్టాంప్ డ్యూటీ ద్వారా వచ్చేటువంటి ఆదాయం తిరిగి గ్రామ పంచాయతీలకు మరియు మున్సిపాలిటీలకు వచ్చేలాగా చర్య తీసుకోవాలని అన్ని గ్రామ సర్పంచ్‌ల నుండి వస్తున్న విజ్ఞప్తి. ఇంకా కేవలం ఆరు నెలలు మాత్రమే కాల వ్యవధి ఉంది. కాబట్టి, దయచేసి గ్రామ పంచాయతీలకు, ఏకగ్రీవ పంచాయతీలకు ఇవ్వాల్సినటువంటి డబ్బుల్ని వెంటనే విడుదల చేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

3.10 మ. పట్టణ ప్రగతి విషయానికి వచ్చినపుడు అనేక మునిసిపాలిటీలకు ప్రక్కనున్నటువంటి గ్రామ పంచాయితీలను అనుసంధానం చేస్తూ కొత్త కొత్త మునిసిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పాటైన ఏ మునిసిపాలిటీకి కూడా ఇప్పటిదాకా కేడర్ స్ట్రెంథ్‌ని, అంటే మునిసిపల్ కమీషనర్ గారు, డి.ఇ., ఎ.ఇ ఇలా స్పెసిఫిక్‌గా ఉండాల్సిన పోస్టులను ఇప్పటి వరకు రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన మునిసిపాలిటీలకు మంజూరు చేయలేదు. రెండు మునిసిపాలిటీలకు కలిపి ఒకరే ఎ.ఇ ఉండడం వల్ల పర్మిషన్లు కానీ, గ్రామ, మునిసిపాలిటీల పరిధుల్లో జరుగుతున్న పనులలో నాణ్యతను పాటించడంలో కొంత ఇబ్బంది వస్తుంది. వీటి విషయంలో గౌరవ మంత్రిగారు జోక్యం చేసుకోవాలని కోరుతున్నాను.

దుబ్బాక నియోజకవర్గకేంద్రాన్ని చుట్టుప్రక్కల ఉన్న ఏడు గ్రామ పంచాయితీలను కలిపి నూతన మునిసిపాలిటీగా ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని మునిసిపాలిటీలకు ఇచ్చినట్లే మా మునిసిపాలిటీకి కూడా టి.యు.ఎఫ్.ఐ.డి.సి క్రింద 20 కోట్ల రూపాయలను గౌరవ మంత్రివర్యులు కేటీఆర్‌గారు మంజూరు చేశారు. అయితే ఈ ఏడు

గ్రామపంచాయితీలకు వసతులు కల్పించాలనుకున్నప్పుడు మీరిచ్చిన 20 కోట్ల టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు కేవలం దుబ్బాక, లచ్చపేటకి మాత్రమే సరిపోయాయి. చుట్టుప్రక్కల ఉన్న ధర్మాపూర్, చేర్వాపేట, దుంపలపల్లిలలో కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది, అది గౌరవ ముఖ్యమంత్రిగారు చదువుకున్న ఊరు కాబట్టి మీరు కూడా ప్రత్యేకంగా శ్రద్ధపెట్టి టి.యు.ఎఫ్.ఐ.డి.సి క్రింద ఇంకొక 50 కోట్ల రూపాయల నిధులను మా దుబ్బాక మునిసిపాలిటీ డెవలప్‌మెంట్ కోసం ఇవ్వాల్సిందిగా మీద్వారా నేను గౌరవ మునిసిపల్ శాఖా మంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళుతున్నాను.

దుబ్బాకలో మాస్టర్‌ప్లాన్ ఇంప్లిమెంటేషన్‌తో ఒక అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడం కోసం సర్వేని పూర్తి చేశారు. మునిసిపల్ జనరల్ బాడీలో తీర్మానం చేసి ఒక ప్రైవేటు ఏజెన్సీతో పూర్తిగా మార్కింగ్స్ కూడా చేయడం జరిగింది. అయితే మాస్టర్‌ప్లాన్ అప్రూవల్ పెండింగులో ఉండటం వల్ల దుబ్బాక మునిసిపాలిటీకి కావలసినటువంటి ఓఆర్ఆర్ ఏర్పాటులో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. అది గౌరవ ముఖ్యమంత్రిగారు పుట్టి పెరిగిన ఊరు. కాబట్టి దీనిమీద వారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని నేను మీద్వారా కోరుతున్నాను.

2020-25 సంవత్సరంలోపల అన్ని మునిసిపాలిటీలలో వెజ్-నాన్‌వెజ్ మార్కెట్‌ల ఏర్పాటులో భాగంగా, దుబ్బాక మునిసిపాలిటీలో వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ ఏర్పాటు కొరకు నాలుగు కోట్ల రూపాయలను మంజూరు చేశారు. 2020-21 సంవత్సరంలో ఆ మార్కెట్ల టెండరు ప్రక్రియ పూర్తి అయింది. దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి గౌరవ మంత్రివర్యులు ప్రారంభించిన తరువాత, గతంలో ఉన్న 30 పడకల ఆసుపత్రి భవనాన్ని వెజ్-నాన్‌వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కొరకు కేటాయిస్తూ 2021వ సంవత్సరంలో ఒక జి.ఒని విడుదల చేశారు. కానీ స్థానికంగా ఉన్న రాజకీయ కారణాలచేత ఇప్పటివరకు దానికి శంకుస్థాపన చేయలేదు. మిగతా మునినిపాలిటీలన్నిట్లో వెజ్-నాన్ వెజ్ మార్కెట్లు పూర్తవుతున్నాయి. 2020 సంవత్సరంలో నాలుగు కోట్ల రూపాయలు మంజూరై కాంట్రాక్టరుతో అగ్రిమెంటు పూర్యయ్యి రెండు సంవత్సరాలు అయింది. ప్రస్తుతం అన్నీ రేట్లు పెరిగిపోయాయి, అప్పుడు అగ్రిమెంటు చేసుకున్న రేట్లతో ఇప్పుడు మేము పనులు చేయలేమని కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. ఈ విషయంలో గౌరవ మునిసిపల్ మంత్రిగారు వెంటనే జోక్యం చేసుకుని ఈ శాసన సభ సమావేశాలు ముగిసిన వెంటనే దుబ్బాకలో వెజ్-నాన్‌వెజ్ మార్కెట్‌కి శంకుస్థాపన చేయడానికి రావల్సిందిగా మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

2020 సంవత్సరంలో నేను శాసనసభ్యునిగా గెలిచిన తరువాత దుబ్బాకలో ఎస్.టి.పి ప్లాంట్ కోసం శంకుస్థాపన చేశాము. సివిల్ పనులన్నీ పూర్తయ్యాయి. అయితే కాంట్రాక్టరుకి ఈరోజు వరకు డబ్బులు చెల్లించలేదనే ఒకేఒక్క సాకుతో రెండు సంవత్సరాల క్రితం పూర్తయినటువంటి ఎస్.టి.పి ప్లాంట్‌లో మిషనరీని ఫిట్ చేయడం లేదు. ఈరోజు వరకు కూడా ఎస్.టి.పి ప్రారంభానికి నోచుకోలేదు. గౌరవ మునిసిపల్ మంత్రివర్యులు ఇక్కడే ఉన్నారు కాబట్టి ఈ విషయంలో కూడా వారు జోక్యం చేసుకుని ఆ కార్యక్రమాన్ని కూడా తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నాము.

ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక ఇంటిగ్రేటెడ్ ఆఫీసు కాంప్లెక్సు ఏర్పాటులో భాగంగా దుబ్బాకలో ఇంటిగ్రేటెడ్ ఆఫీసు కాంప్లెక్సు ఏర్పాటు కోసం 2016వ సంవత్సరంలో 18 కోట్ల రూపాయలను విడుదల చేశారు. రూ.14/- నుంచి 15/- కోట్ల రూపాయల వరకు పనులు చేసి కాంట్రాక్టరు ఆ పనిని ఆపేశాడు. మళ్ళీ నేను శాసన సభ్యునిగా గెలిచిన తరువాత కొంత పని ముందుకు సాగింది. అక్కడ భూమి నల్ల మట్టితో ఉండటం వల్ల పునాది లెవల్లోనే సుమారు పది కోట్ల రూపాయలు ఖర్చు అయిపోయాయి. అది పూర్తి కావాలంటే ఇంకొక ఆరు కోట్ల రూపాయలు అదనంగా మంజూరు చేయాలని గౌరవ మునిసిపల్ శాఖ మంత్రిగారికి మా మునిసిపాలిటీ నుంచి ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపించడం జరిగింది. ఆ విషయంలో కూడా వారు తొందరగా స్పందించాలని కోరుతున్నాను.

2016వ సంవత్సరంలో దుబ్బాక కొత్త మునిసిపాలిటీగా ఏర్పాటైనపుడు గౌరవ ముఖ్యమంత్రిగారు వారు చదువుకున్న స్కూలులో హైస్కూలుని నిర్మించాలనే ఉద్దేశ్యంతో పది కోట్ల రూపాయలను వెచ్చించి శంకుస్థాపన చేశారు. ఆరోజు వారు పెద్ద మనసుతో లైబ్రరీ ఏర్పాటు కోసమని రెండు కోట్ల రూపాయలను విడుదల చేశారు. తరువాత జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా ఆ లైబ్రరీ నిధులను ఇతర పనులకు మళ్ళించారు. దుబ్బాక నుంచి చాలా మంది అభ్యర్థులు పోటీ పరీక్షలకు ప్రిపేరు అవుతున్నారు. పాత లైబ్రరీ భవనాన్ని కూల్చి వేసి, ముఖ్యమంత్రిగారి పేరుమీద నిర్మించిన పాఠశాలలోని రెండు గదులలోకి లైబ్రరీని తరలించారు. అది ఊరికి దూరంగా ఉండటం వల్ల విద్యార్థులు అక్కడకు వెళ్ళడానికి సానుకూలంగా లేరు. కాబట్టి ముఖ్యమంత్రిగారు గతంలో దుబ్బాకలో లైబ్రరీకోసం మంజూరు చేసిన రెండు కోట్ల రూపాయలను వెంటనే పట్టణ ప్రగతి కార్యక్రమం క్రింద విడుదల చేయాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్‌లలో నిర్మించినట్లు మా దుబ్బాకలోకూడా ఒక ఆడిటోరియం నిర్మాణానికి ఇతర మునిసిపాలిటీలలో ఇచ్చినట్లు మాకు కూడా రెండు కోట్ల రూపాయలు ఇచ్చారు. ఆ పనులకు సంబంధించిన టెండర్లు పూర్తయ్యాయి కానీ పనులు మొదలుపెట్టలేదు.

మిన్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎమ్. రఘునందన్ రావు:- చేస్తాను సార్, మునిసిపాలిటీల గురించే చెపుతున్నాను, నేను పాజిటివ్‌గానే మాట్లాడుతున్నాను, ఏమి విమర్శలు చేయడం లేదు. ఆడిటోరియం కోసమని రెండుకోట్ల నిధులు మంజూరుచేశారు. మంత్రిగారు వచ్చి శంకుస్థాపన చేస్తే మిగతా మునిసిపాలిటీలలాగా మాకు కూడా అది అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది.

చివరగా.. దుబ్బాక నియోజకవర్గంలో నేను ఎం.ఎల్.ఎగా గెలిచినప్పటి నుంచీ గౌరవ ముఖ్యమంత్రి, ఆర్ అండ్ బి మంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకొస్తూనే వున్నాను. మా నియోజకవర్గంలో ఉన్న మండల కేంద్రాలలో రోడ్లకు డివైడర్లు లేవు. కేటిఆర్‌గారు ఈసారి మా దుబ్బాక వచ్చే సందర్భంలో హబ్సీపురా చౌరస్తాలో డివైడర్‌ని దానితోపాటూ సెంట్రల్ లైటింగ్‌ని కూడా మంజూరు చేయాలని, వాటికి కావలసిన నిధులను పట్టణ ప్రగతి కార్యక్రమం క్రింది మాకు ఇవ్వాల్సిందిగా గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాము. మెదక్, సిద్దిపేట హెవేలా, 765డిజి నేషనల్ హైవే నుంచి దుబ్బాక మునిసిపాలిటీ వరకు నాలుగు లైన్ల రోడ్డు ఇవ్వాలని పలు రకాలుగా వినతి పత్రాలు ఇచ్చాము. దానిని కూడా పరిశీలించవలసిందిగా కోరుతున్నాము అధ్యక్షా.

(డెప్యూటీ స్పీకర్ శ్రీ టి. పద్మారావు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

3.20 మ.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): ڈپٹی اسپیکر صاحب! پلے گراؤنڈ اور پٹا پرگتی پر بات کرنے کے لئے آپ نے مجھے جو اجازت دی ہے، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ شہروں میں جاری ترقیاتی کاموں میں تیزی لانے کے لئے کن چیزوں کی ضرورت ہے اور کون سے کام ہو رہے ہیں، میں پہلے آپ کے ذریعہ حکومت کے علم میں لاؤں گا۔ SRDP کے تحت حکومت تلنگانہ نے پورے شہر میں برجس کا ایک جال بچھایا ہے اور چوطرف برجس بنائے جا رہے ہیں۔ ہمارے اکبر صاحب نے پہلے بھی کہا تھا کہ پگلی باؤلی سے اگر ہم اس طرف آئیں تو ہم دیکھتے ہیں کہ حکومت نے برجس کا ایک جال بچھایا ہے۔ ایسا محسوس ہی نہیں ہوتا کہ ہم حیدرآباد میں ہیں بلکہ معلوم ہوتا ہے کہ ہم کسی بیرونی ملک میں ہیں۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہی کہنا چاہوں گا کہ پرانے شہر میں بھی کئی برجس بنائے گئے ہیں، لیکن اور بھی کئی کام باقی ہیں۔ ملک پیٹ سے آئی ایس سدن تک جو اسٹیل برج تعمیر ہو رہا ہے، وہ کام رکا ہوا ہے، اس کام میں تیزی لائی جائے، وہ کام ہونا ضروری ہے، وہاں پر ٹرافک جام ہو رہی ہے، کچھ جائیدادیں بھی سڑکوں کی توسیع میں لینا ہے، اس کام کو بھی مکمل کیا جائے۔ ایسے ہی بنڈلہ گوڑہ میں ایک برج کے لئے ہمارے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب کے ذریعہ نمائندگی کی گئی تھی۔ اس کام کو بھی کیا جائے۔ اسی طرح بابا نگر کے پاس بھی ایک برج کے لئے نمائندگی کی گئی۔ وہ بھی کام باقی ہے۔ میں منسٹر صاحب کا شکریہ ادا کرتا ہوں کہ انہوں نے SRDP کے تحت نئے پل پر دو برجس کے تعمیر کی بات کی ہے۔ آپ نے وعدہ کیا کہ عنقریب اس کا سنگ بنیاد رکھا جائے گا۔ نہ صرف وہ Pedestrian Bridge بلکہ چادر گھاٹ پر ایک نیا برج بھی بنانے کا وعدہ کیا۔ منسٹر صاحب نے حالیہ بارش کے دوران وہاں کا دورہ بھی کیا۔ موسیٰ رام باغ اور عنبر پیٹ کو جو برج جوڑتا ہے، اس برج کو بھی بنانا ضروری ہے کیونکہ جب بھی موسیٰ ندی میں پانی چھوڑا جاتا ہے تو پانی موجودہ برج کے اوپر سے بہتا ہے۔ میں ساتھ ہی ساتھ یہ بھی کہوں گا کہ سڑکوں کی توسیع کے لئے چند دن پہلے منسٹر صاحب نے سو کروڑ روپے منظور کئے، لیکن storm water drain کا پانی بالا پور اور بابا نگر سے ہوتے ہوئے آ رہا ہے، وہاں پر سڑک کی توسیع ضروری ہے۔ سڑکوں کی توسیع میں جتنے لوگ متاثر ہوئے، ان تمام لوگوں نے اپنے کاغذات دے دیئے ہیں، لیکن ابھی تک ان کو چیکس نہیں دیئے گئے۔ میں آپ کے ذریعہ حکومت سے گزارش کروں گا کہ جلد سے جلد انہیں چیکس دے کر سڑکوں کی توسیع کا کام کیا جائے۔

اسی طرح SNDP کے تحت نالوں کو ترقی دی جا رہی ہے۔ کام ہو رہے ہیں، لیکن میں آپ کے ذریعہ حکومت سے کہوں گا کہ پرانے شہر میں صرف ایک ہی major nala ہے جس میں تمام چھوٹے چھوٹے نالے آ کر ملتے ہیں جس کی وجہ سے وہ major nala کافی نہیں ہو رہا ہے، اس لئے ہم کو ایک اور نالہ کی ضرورت ہے۔ اس سے پہلے منسٹر صاحب نے کہا تھا کہ اس کا پلان بنایا جائے گا۔ وہ پلان بنایا جائے اور تیزی سے اس کام کو کیا جائے۔ میں منسٹر صاحب سے کہنا چاہوں گا کہ بالا پور کے پاس سے جو نالہ شروع ہوتا ہے، وہ ایک ہی نالہ آ کر موسیٰ ندی میں ملتا ہے۔ بعض وقت ایسے حالات ہو رہے ہیں کہ اگر یاقوت پورہ وغیرہ میں بارش نہ بھی ہو اور ایک قطرہ پانی بھی نہ پڑے، لیکن اوپر کے علاقوں میں جب بارش ہوتی ہے تو یہاں پر نالہ overflow ہو کر سب لوگوں کے گھروں میں پانی داخل ہو جا رہا ہے۔ ملک پیٹ ریلوے انڈر پاس کے پاس ایک اور ریلوے برج بنایا جا رہا ہے۔ بالا پور کا نالہ چوڑا ہے، لیکن یاقوت پورہ کے پاس

3.30
మ.

اس کے ساتھ ہی ساتھ میں کہنا چاہتا ہوں کہ ڈبل بیڈروم کے تقریباً مکانات تیار ہیں۔ حکومت نے اعلان کیا ہے کہ اس مہینہ میں سب لوگوں کو ڈبل بیڈروم مکانات دئے جائیں گے۔ منسٹر صاحب نے پہلے بھی وعدہ کیا تھا کہ شہری علاقوں میں 12% اور دیہی علاقوں میں 10% غریب مسلمانوں کو بھی ڈبل بیڈروم مکانات دئے جائیں گے۔ تو جو مطالبہ اکبر الدین اویسی صاحب نے مجلس کی جانب سے کیا تھا، میں وہ مطالبہ پھر سے دہرا رہا ہوں اور منسٹر صاحب سے کہہ رہا ہوں کہ آپ اس پر غور کیجئے اور جو وعدہ پہلے کیا گیا تھا، اس کو پورا کرتے ہوئے شہری علاقوں میں 12% اور دیہی علاقوں میں 10% غریب مسلمانوں کو بھی ڈبل بیڈروم مکانات دئے جائیں تا کہ غریب مسلمانوں کو بھی گھر مل سکے۔

اس کے ساتھ ہی ساتھ اضلاع میں بھی حالیہ بارش میں کئی جگہوں پر سڑکیں تباہ ہوگئی ہیں، کئی جگہ نالے overflow ہوگئے اور storm water drains choke ہوگئے۔ تو میں چاہوں گا کہ چاہے وہ بودھن ہو، نظام آباد ہو، کریم نگر ہو یا محبوب نگر ہو یا رنگا ریڈی ہو، تمام اضلاع میں بھی storm water drains اور roads کے کاموں کو حکومت نئے سرے سے لے کر اچھے طریقہ سے پلان بنائے۔ ابھی مجھ سے پہلے کانگریسی قائد جناب ملو بھٹی وکرمارکا صاحب کہہ رہے تھے کہ تھوڑی بارش ہونے پر ٹرافک جام ہو جاری ہے، حالانکہ بارش ہونے پر ٹرافک جام نہیں ہو رہی ہے بلکہ بارش ہوتے ہی ساری ٹرافک رک جارہی ہے اور روڈس خالی ہو جارہے ہیں، اور جیسے ہی بارش رک رہی ہے، سب لوگ روڈس پر ایک ساتھ نکل رہے ہیں جس کی وجہ سے بہت دیر تک ٹرافک جام ہو جارہی ہے۔ اس کے لئے ٹرافک پولیس کے ذریعہ صحیح پلان بنا کر کس طریقہ سے پبلک کو divert کیا جائے، یہ دیکھا جائے تا کہ پبلک جو بارش رکتے ہی ایک ساتھ سڑکوں پر نکل رہی ہے، اس مسئلہ کی یکسوئی کی جاسکے۔

اس کے ساتھ ہی ساتھ میٹرو ریل کے بارے میں میں حکومت کا شکریہ ادا کرتا ہوں کہ اس نے پرانے شہر میں میٹرو ریل کے لئے منظوری دی ہے۔ میں امید کرتا ہوں کہ ان شاء اللہ عنقریب پرانے شہر میں میٹرو ریل کا کام شروع ہوگا۔ میں ایم آئی ایم کی جانب سے حکومت سے یہ بھی مطالبہ کرتا ہوں کہ نہ صرف پرانے شہر میں بلکہ گول سے لے کر ملک پیٹ سے ہوتے ہوئے جو میٹرو ریل جارہی ہے، آپ اسے ایل بی نگر سے آئی ایس سدن چوراستہ کے پاس سے موڑیئے۔ وہاں سے آپ بابا نگر اور بنڈلہ گوڑہ سے لے جاتے ہوئے اسے ایرپورٹ تک connect کرسکتے ہیں۔ حال ہی میں سی ایم صاحب نے مادھاپور سے ایرپورٹ تک کی روٹ کا افتتاح کیا۔ تو وہی میٹرو ریل جو مادھاپور سے ایرپورٹ جارہی ہے، وہ وزیر داخلہ کے دفتر کے سامنے سے جارہی ہے۔ وہاں سے لے کر لکڑی کا پل، مہدی پٹنم، ٹولی چوکی اور شیخ پیٹ سے لے جا کر اس کو connectivity دے سکتے ہیں۔ ایک اور میٹرو ریل کو آپ نئے پل، سالار جنگ میوزیم، بہادر پورہ اور حمجرہ سے لے جا کر اس کو بھی connectivity دے سکتے ہیں۔ اس طریقہ سے ہم ایک اچھے طریقہ سے میٹرو ریل کا جال بچھا سکتے ہیں جہاں لوگ اس سے زیادہ سے زیادہ استفادہ کرسکتے ہیں۔ تو میں آپ کے ذریعہ یہ کہوں گا کہ ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب سارے پلانس بنا کر آپ کو لکھ کر دیں گے۔ تو اگر آپ ان تمام روٹس پر بھی میٹرو ریل کے کاموں کو take up کریں گے تو عوام کو بھی سہولت ہوگی اور میٹرو ریل کو بھی زیادہ سے زیادہ آمدنی ہوگی۔ تو میں چاہوں گا کہ ان تمام چیزوں کو نوٹ کیا آ کر وہ نالہ تنگ ہو جارہا ہے، تو وہاں سے ہوتے ہوئے وہ نالہ اعظم پورہ سے ملک پیٹ کی طرف جارہا ہے۔ قدرتی بات ہے کہ جب پانی بڑے نالہ سے چھوٹے نالہ میں آئے گا تو وہ ضرور overflow ہوگا۔ تو پدما نگر، ملک پیٹ کے پاس وہ نالہ جو موسی ندی میں جا کر مل رہا ہے، وہاں اس نالہ کا size ڈبل کرنا ضروری ہے تا کہ پانی یہاں پر overflow ہونے کے بجائے آسانی سے موسی ندی میں بہہ جائے۔ اس کے ساتھ ہی ساتھ آس پاس میں جتنے بھی storm water drains بنائے جارہے ہیں، سب کو لا کر اسی نالہ میں ملایا جارہا ہے۔ تو میں آپ کے ذریعہ یہی گزارش کروں گا کہ ایک ماسٹر پلان بنایا جائے تا کہ جتنے بھی storm water drains بنائے جارہے ہیں، ان کو نالہ میں ملانے کے بجائے ایک بڑا باکس ڈرین بنا کر پانی کو اس میں بہاتے ہوئے الگ سے موسی ندی میں ملایا جائے۔ موسی ندی بارش کے پانی ہی کے لئے ہے، لیکن آج اس ندی میں زیادہ تر sewage water بہہ رہا ہے۔ میں آپ سے گزارش کروں گا کہ آپ موسی ندی کے beautification کو take up کیجئے۔ موسی ندی وقار آباد سے شروع ہوتی ہے۔ بارش میں عوام کو سہولت پہنچانے کے لئے اگر کوئی چیز ہے تو وہ موسی ندی ہے۔ تو آج میں آپ سے گزارش کروں گا کہ آپ موسی ندی کی boundary کو fix کیجئے۔ میرے حلقہ آصفہ کی جہاں تک تعلق ہے، میں یہ کہنا چاہتا ہوں کہ وہاں جتنے بھی encroachments ہیں، کہیں پر بھی ڈبل بیڈروم اسکیم یا کسی اور ہاؤزنگ اسکیم کے تحت آپ تمام متاثرہ لوگوں کو مکان فراہم کریں یا انہیں معاوضہ دیں۔ وہ لوگ وہاں سے منتقل ہونے کے لئے تیار ہیں، کیونکہ جب بھی موسی ندی میں پانی چھوڑا جاتا ہے، تمام گھروں میں پانی داخل ہو جاتا ہے۔ ہمارے محمود علی صاحب نے بھی وہاں کا دورہ کیا تھا۔ تو میں آپ سے یہی گزارش کروں گا کہ آپ سب سے پہلے موسی ندی کی boundary کو fix کریں۔ اگر آپ اس کی boundary کو fix کریں گے تو موسی ندی کے development کے لئے بھی کام کیا جاسکتا ہے۔ Sewage کا پانی جو موسی ندی میں بہہ رہا ہے، اس کو بھی الگ کرنے کے لئے آپ کام کروا سکتے ہیں۔ تو بہر حال میری آپ سے گزارش ہے کہ آپ موسی ندی کا development کریں۔ موسی ندی کے development کے لئے ایک ماسٹر پلان بنایا جائے۔ منسٹر صاحب نے عوام کی سہولت کے لئے اور maintenance کے کام میں آسانی کے لئے سیوریج بورڈ میں نئے Sections بنائے ہیں، لیکن وہاں پر ایرٹیک مشینس نہیں ہیں۔ دونوں Sections کے درمیان disconnection ہو رہا ہے اور وہ ایک دوسرے کو گاڑی نہیں دے رہے ہیں۔ تو جتنے بھی نئے Sections بنائے گئے ہیں، آپ ان کو ایرٹیک مشینس دیجئے۔ میں نے آپ سے پہلے بھی گزارش کی تھی کہ آپ ہر سیکشن کے لئے maintenance کے کام کرنے کے لئے MoM کو sanction کروائیں تا کہ عوام کو سہولت ہو سکے، کیونکہ آج پرانے شہر کے تمام علاقوں میں سیوریج کی شکایات زیادہ ہیں۔ میں آپ سے یہ بھی کہوں گا کہ ایک مین ٹرنک سیوریج لائن propose کیجئے جو تمام سیوج کو صحیح طریقہ سے لے کر جائے تا کہ عوام کو سہولت ہو۔ کئی کام ہو رہے ہیں، لیکن جن چیزوں سے تکلیف ہو رہی ہے، ان کے بارے میں میں حکومت کے علم میں لانا چاہتا ہوں کیونکہ یہ کام ضروری ہیں۔

عیسائیوں کے لئے ہے نہ کہ صرف ایل بی نگر کے عیسائیوں کے لئے۔ تو میں یہی کہوں گا کہ عیسائیوں کے قبرستان کے لئے اور زمین دی جائے اور ہر حلقہ اسمبلی سے ایک ممبر کو اس کمیٹی میں رکھا جائے تا کہ تمام علاقوں کے عیسائیوں کو تدفین کے سلسلہ میں سہولت ہو سکے۔

ٹولی چوکی کے فلائی اوور کا کام بھی باقی ہے۔ میں آپ کے ذریعہ حکومت سے کہوں گا کہ وہ ٹولی چوکی کے فلائی اوور کے کام کو جلد سے جلد مکمل کریں۔ جی ایچ ایم سی میں ڈوا کر اسسٹنٹ ہیلپ گرویس کے ذریعہ کئی لوگوں کو فائدہ پہنچایا جا رہا ہے۔ ساؤتھ سرکل اور چار مینار زون میں کئی لوگ اس سے استفادہ حاصل کر رہے ہیں۔ اس کو اور آگے بڑھانے کی ضرورت ہے۔ اس کے ساتھ ہی ساتھ نہ صرف اس کو ترقی دینے کی ضرورت ہے بلکہ petty vendors فائنانسروں کو سود دیتے دیتے پریشان ہو رہے ہیں۔ سود خور لوگ چھوٹے کاروبار کرنے والوں کو سود پر پیسے دے رہے ہیں۔ دس ہزار روپے دے کر اس پر روزانہ تین سو روپے وصول کر رہے ہیں۔ جب تک وہ دس ہزار روپے نہیں لوٹاتا اس سے روزانہ سو روپے وصول کئے جاتے ہیں۔ دس ہزار روپے دے کر ہر ماہ دو ہزار یا تین ہزار روپے وصول کر رہے ہیں۔ تو میں آپ کے ذریعہ حکومت سے کہوں گا کہ street vendors کے لئے اگر دس ہزار روپے کی اسکیم لائی جائے تو غریبوں کی کافی مدد ہو سکتی ہے اور وہ خود سے اپنا کاروبار کر سکتے ہیں۔ خواتین کے لئے جس طریقہ سے سیلف ہیلپ گرویس بنائے جا رہے ہیں، petty vendors کا بھی ایک گروپ بنا کر ان کی بھی دس ہزار روپے سے مدد کی جا سکتی ہے تا کہ وہ مل کر کاروبار کر سکیں۔ یہ بہت ضروری ہے۔ ایسا کرنے سے حکومت کو غریبوں کی دعا ملے گی اور ایک بہت اچھا کام ہوگا۔ آپ اس کے لئے 15-20 کروڑ روپے دیجئے۔ اس سے شہر کے تمام street vendors کو دس دس ہزار روپے مل سکتے ہیں اور آپ کو ان کی دعا بھی لگ سکتی ہے۔ امید کرتا ہوں کہ آپ اس کام کو کریں گے۔

اس کے ساتھ ہی ساتھ میں یہ بھی کہوں گا کہ زو پارک بہت اچھا ہے، آپ اس کو ترقی دیجئے۔ وہاں پر کئی ہزار سیاح آتے ہیں۔ آپ جس طریقہ سے ہر چیز کو ترقی دے رہے ہیں میں چاہوں گا کہ آپ زو پارک پر بھی concentrate کر کے اس کو بھی ترقی دیجئے۔ ہمارے کے ٹی آر صاحب دہلی جاتے رہتے ہیں۔ مودی صاحب نے تو وہاں کے زو میں چیتے بھی لا کر رکھے ہیں۔ وہاں جانور مر رہے ہیں۔ اگر یہاں پر ان جانوروں کو لایا جائے تو سب جانور زندہ رہ سکتے ہیں۔ تو ان جانوروں کو یہاں پر لا کر رکھئے اور زو پارک کو ترقی دیجئے کیونکہ یہاں سیاحوں اور شہریوں کے لئے تفریح کی جگہیں کم ہیں۔ تو میں چاہوں گا کہ آپ زو پارک کو بھی ترقی دیجئے۔

آخر میں میں لال دروازہ کی مندر کے بارے میں کہوں گا کہ ہم نے سرمنیوا س یادو صاحب کے ساتھ بھی ایک میٹنگ کی تھی۔ آپ اس کام کو شروع کر کے جلد سے جلد اس کو مکمل کیجئے۔ وہ لوگ بار بار اس کے لئے گزارش کر رہے ہیں۔ سی ایم صاحب نے اس کے لئے پیسے بھی الاٹ کر دئے ہیں تا کہ ان کے عرصہ دراز کے مطالبہ کی یکسوئی ہو سکے۔ آپ اس سے واقف ہیں، ہم نے بیٹھ کر میٹنگ منعقد کی تھی۔ اکبر صاحب بھی مسلسل اس کے لئے نمائندگی کر رہے ہیں۔ اس لئے آپ اس کام کو بھی شروع کیجئے۔

ضیاء گوڑہ میں slaughter house کا کام باقی ہے۔ میں آپ کے ذریعہ حکومت سے کہوں گا کہ وہ اس کو فوراً take up کریں۔ ایسے ہی کاروان میں سڑکوں کی توسیع کے کام باقی ہیں۔ اسی طرح ملک پیٹ اور پرانے شہر کے دیگر علاقوں میں سڑکوں کی توسیع کے کام باقی ہیں۔ ان کو بھی شروع کیا جائے۔

اس کے ساتھ ہی ساتھ پبلک ٹرانسپورٹ کے بارے میں میں کہنا چاہتا ہوں کہ حکومت نے آر ٹی سی کو اپنے اندر ضم کر دیا۔ آر ٹی سی کے کئی روٹس بند ہو گئے۔ میں سمجھتا ہوں کہ جو روٹس بند ہو گئے، حکومت آر ٹی سی کو اپنے اندر لینے کے بعد وہ تمام روٹس پھر شروع ہوں گے۔ پرانے شہر میں ایک عرصہ سے منی بسوں کا مطالبہ کیا جا رہا ہے۔ میں امید کرتا ہوں کہ حکومت جلد سے جلد ان منی بسوں کے لئے ٹنڈر بلائے گی اور پرانے شہر کی جو چھوٹی گلیاں ہیں، ان میں منی بسوں کو چلانے کے لئے کام کرے گی تا کہ وہاں کے لوگوں کو سفر کرنے کے لئے آسانی ہو۔

چار مینار پیدل راہرو پراجیکٹ کے بارے میں منسٹر صاحب نے پرسوں کہا کہ وہ اس پراجیکٹ کو 2024 تک مکمل کر دیں گے۔ منسٹر صاحب، میں اور جناب احمد پاشاہ قادری صاحب جی ایچ ایم سی اور ایس پی پی کے تمام ذمہ دار عہدیداروں کے ساتھ مل کر چنتی گڑھ گئے تھے۔ گولڈن ٹمپل کے پاس جو Pedestrianization Zone ہے، وہاں کا ہم پورا معائنہ کر کے آئے۔ پھر اس کے بعد اسی طریقہ سے لاڈ بازار کا facade بنانے کے لئے کوشش کی۔ امرتسر جا کر آنے کے بعد تقریباً چار سال ہو گئے۔ اسی طرز پر یہاں بھی کام کرنے کی بات کی گئی۔ منسٹر صاحب نے ہمارے اکبر صاحب کو بتایا کہ اس کام کے لئے ٹنڈر ہو گیا ہے اور وہ عنقریب کھول دیا جائے گا۔ میں کہوں گا کہ آپ کاموں کو speed up کرتے ہوئے جلد سے جلد ان کو کروائیں تا کہ لاڈ بازار اور اس کے اطراف کا علاقہ خوبصورت نظر آئے۔ پرسوں بھی آپ نے نئے پل سے ایک ٹرام چلانے کے پروگرام کے بارے میں کہا تھا۔ وہاں پر اس ٹرام کو بھی شروع کیا جائے۔

اس کے ساتھ ہی ساتھ میں حکومت کا شکریہ ادا کرتا ہوں کہ اس نے کووڈ کے دور میں درگاہ فقیر ملاؒ کے پاس جو 150 ایکڑ زمین ہے، اس میں سے 135 ایکڑ زمین قبرستان کے لئے دی جو استعمال میں آ رہی ہے۔ اس میں اور 115 ایکڑ دینا باقی ہے۔ وہ 115 ایکڑ زمین بھی دی جائے۔ اس سے پہلے بھی مجلس نے مطالبہ کیا تھا کہ شہر کے اطراف سوا ایکڑ زمین قبرستانوں کے لئے دی جائے تا کہ اس سوا ایکڑ میں سنی مسلمانوں، شیعہ مسلمانوں اور مہدوی مسلمانوں کو قبرستان کی جگہ دی جائے تا کہ ان سب کو سہولت ہو کیونکہ شہر میں تو قبرستانوں کی جگہ ختم ہوتی جا رہی ہے اور مزید جگہ کا کوئی امکان نہیں ہے۔ تو شہر کے اطراف کہیں بھی سوا ایکڑ زمین قبرستان کے لئے دی جائے تو بہت اچھا ہوگا۔ میں حکومت سے یہ بھی کہوں گا کہ میں نے اس سے پہلے بھی عیسائیوں کے قبرستان کے لئے اسمبلی میں مسئلہ اٹھایا تھا۔ پانچ ایکڑ کا وعدہ کرنے کے بعد تین ایکڑ زمین عیسائیوں کے قبرستان کے لئے حلقہ اسمبلی ایل بی نگر میں الاٹ کی گئی۔ میں آپ کے ذریعہ حکومت سے کہوں گا کہ وہ ہر علاقہ کے عیسائیوں کا قبرستان ہے، نہ کہ صرف ایل بی نگر میں رہنے والے عیسائیوں کا۔ آپ عیسائیوں کے لئے اور زمین دیں کیونکہ وہ زمین ان کے لئے کافی نہیں ہو رہی ہے۔ اس کی ایک کمیٹی بنا کر ہر حلقہ اسمبلی سے اس کا ایک ممبر رکھیں تا کہ شہر کے جتنے بھی حلقوں کے عیسائی لوگ ہیں، ان سب کو وہاں پر تدفین کے لئے کسی قسم کی تکلیف نہ ہو۔ اب ہو یہ رہا ہے کہ اگر ملک پیٹ سے کسی عیسائی میت کو دفن کرنے کے لئے لے جایا جا رہا ہے تو کہا جا رہا ہے کہ یہ قبرستان ایل بی نگر کے عیسائیوں کے لئے ہے جبکہ وہ قبرستان ہر علاقہ کے

తో సెట్ చేసే పనులు చేస్తాయి. ఇలాంటి పనులు ఎక్కడ ఉన్నాయో ఆ ప్రధానరోడ్లలో కొద్దిగ మంచిగా రోడ్లు వేశారు కానీ లోపలికి వెళ్లితే బస్తీలల్లో కానీ, స్లమ్స్‌లల్లో కానీ వెనుకబడ్డ ప్రాంతాలల్లో ఎక్కడ కూడా గత ప్రభుత్వాలు సహాయసహకారాలు అందించలేదు. వాస్తవానికి పట్టణాల విషయానికి వస్తే హైదరాబాద్‌కు మెట్రోపాలిటన్ సిటీగా 200సంవత్సరాల చరిత్ర ఉన్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ విషయానికి వస్తే ఏ పట్టణంలోనైనా గతంలో మూడు కార్పోరేషన్లు ఉండేవి, 65 మున్సిపాలిటీలు ఉండేవి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత 129 మున్సిపాలిటీలను చేసుకుని, 12కార్పోరేషన్లు, ఒక జిహెచ్‌ఎమ్‌సిని చేసుకోవడం జరిగింది. దీనిలో భాగంగానే పట్టణాలకు కావాల్సిన మౌలిక అవసరాలను రోడ్లను, వాటర్‌సప్లై, విద్యుత్తుకానీ, మురికినీరును శుద్ధిచేసే సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్‌కానీ, ఇప్పటివరకు భారతదేశ చరిత్రలోనే మానవ వ్యర్థ పదార్థాలను ట్రీట్ చేయడానికి ఏఫ్ఎస్‌టిపి (Faecal sludge treatment plant)ని పెట్టిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే ఉన్నది.

3.40 మ. ఒక పార్టీ 50 సంవత్సరాలు పరిపాలిస్తే, మిగతా రాజకీయ పార్టీలు దగ్గర దగ్గర 10 సంవత్సరాలు పరిపాలించడం జరిగింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని వారు ఎందుకు చేయలేదని నేను ఇవ్వాళ అడుగుతున్నాను. ఇంతకుముందు భట్టి విక్రమార్క గారు చెప్పారు, రఘునందన్ గారు కూడా చెప్పారు. ఏమి అభివృద్ధి జరగలేదు, బిల్లులు రాలేదని వారు అడుగుతున్నారు. పైన మాకు అవి కావాలి, ఇవి కావాలని అడుగుతున్నారు. మరి అవి కావాలి, ఇవి కావాలని అనుకున్నప్పుడు ఇక్కడ బిల్లులే రానప్పుడు మీకు ఎక్కడి నుంచి వస్తాయి? మీరు కోరికలు కోరుకుంటున్నారు, తీర్చుకునే కోరికలు తీర్చుకుంటున్నారు, కాని ప్రభుత్వం మీద బురద చల్లడమనేది సబబు కాదు. మేము ఏ స్థాయిలో అభివృద్ధి చేశామనేది ఒక బుక్‌లెట్ ద్వారా డిపార్ట్‌మెంట్ బజాప్తాగా ఈరోజు ప్రచురించడం జరిగింది. కాని అన్నీ తెలిసి, అవగాహన ఉండి కూడా ఎక్కడా కుడా మీరు దాని

తో సెట్ చేసే పనులు చేస్తాయి. ఇలాంటి పనులు ఎక్కడ ఉన్నాయో ఆ ప్రధానరోడ్లలో కొద్దిగ మంచిగా రోడ్లు వేశారు కానీ లోపలికి వెళ్లితే బస్తీలల్లో కానీ, స్లమ్స్‌లల్లో కానీ వెనుకబడ్డ ప్రాంతాలల్లో ఎక్కడ కూడా గత ప్రభుత్వాలు సహాయసహకారాలు అందించలేదు. వాస్తవానికి పట్టణాల విషయానికి వస్తే హైదరాబాద్‌కు మెట్రోపాలిటన్ సిటీగా 200సంవత్సరాల చరిత్ర ఉన్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ విషయానికి వస్తే ఏ పట్టణంలోనైనా గతంలో మూడు కార్పోరేషన్లు ఉండేవి, 65 మున్సిపాలిటీలు ఉండేవి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత 129 మున్సిపాలిటీలను చేసుకుని, 12కార్పోరేషన్లు, ఒక జిహెచ్‌ఎమ్‌సిని చేసుకోవడం జరిగింది. దీనిలో భాగంగానే పట్టణాలకు కావాల్సిన మౌలిక అవసరాలను రోడ్లను, వాటర్‌సప్లై, విద్యుత్తుకానీ, మురికినీరును శుద్ధిచేసే సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్‌కానీ, ఇప్పటివరకు భారతదేశ చరిత్రలోనే మానవ వ్యర్థ పదార్థాలను ట్రీట్ చేయడానికి ఏఫ్ఎస్‌టిపి (Faecal sludge treatment plant)ని పెట్టిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే ఉన్నది.

శ్రీ నన్నపనేని నరేందర్ (వరంగల్ ఈస్ట్):- అధ్యక్షా, పట్టణ మౌలిక సదుపాయాల కల్పన మరియు పల్లె ప్రగతి కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల మీద లఘుచర్చలో నాకు మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అదేవిధంగా నాకు రాజకీయ జన్మనిచ్చిన పెద్దలు రాష్ట్రముఖ్యమంత్రివర్యులు కేసీఆర్‌గారు, కేటీఆర్‌గారు నా జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మంత్రివర్యులకు, సహచరశాసనసభ్యులు ప్రతిఒక్కరికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

పట్టణాలు-పల్లెల విషయానికి వస్తే గత ప్రభుత్వాలు బాహర్ షేర్వానీ అందర్ పరేషానీ అన్నట్లుగా

తో సెట్ చేసే పనులు చేస్తాయి. ఇలాంటి పనులు ఎక్కడ ఉన్నాయో ఆ ప్రధానరోడ్లలో కొద్దిగ మంచిగా రోడ్లు వేశారు కానీ లోపలికి వెళ్లితే బస్తీలల్లో కానీ, స్లమ్స్‌లల్లో కానీ వెనుకబడ్డ ప్రాంతాలల్లో ఎక్కడ కూడా గత ప్రభుత్వాలు సహాయసహకారాలు అందించలేదు. వాస్తవానికి పట్టణాల విషయానికి వస్తే హైదరాబాద్‌కు మెట్రోపాలిటన్ సిటీగా 200సంవత్సరాల చరిత్ర ఉన్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ విషయానికి వస్తే ఏ పట్టణంలోనైనా గతంలో మూడు కార్పోరేషన్లు ఉండేవి, 65 మున్సిపాలిటీలు ఉండేవి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత 129 మున్సిపాలిటీలను చేసుకుని, 12కార్పోరేషన్లు, ఒక జిహెచ్‌ఎమ్‌సిని చేసుకోవడం జరిగింది. దీనిలో భాగంగానే పట్టణాలకు కావాల్సిన మౌలిక అవసరాలను రోడ్లను, వాటర్‌సప్లై, విద్యుత్తుకానీ, మురికినీరును శుద్ధిచేసే సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్‌కానీ, ఇప్పటివరకు భారతదేశ చరిత్రలోనే మానవ వ్యర్థ పదార్థాలను ట్రీట్ చేయడానికి ఏఫ్ఎస్‌టిపి (Faecal sludge treatment plant)ని పెట్టిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే ఉన్నది.

3.40 మ. ఒక పార్టీ 50 సంవత్సరాలు పరిపాలిస్తే, మిగతా రాజకీయ పార్టీలు దగ్గర దగ్గర 10 సంవత్సరాలు పరిపాలించడం జరిగింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని వారు ఎందుకు చేయలేదని నేను ఇవ్వాళ అడుగుతున్నాను. ఇంతకుముందు భట్టి విక్రమార్క గారు చెప్పారు, రఘునందన్ గారు కూడా చెప్పారు. ఏమి అభివృద్ధి జరగలేదు, బిల్లులు రాలేదని వారు అడుగుతున్నారు. పైన మాకు అవి కావాలి, ఇవి కావాలని అడుగుతున్నారు. మరి అవి కావాలి, ఇవి కావాలని అనుకున్నప్పుడు ఇక్కడ బిల్లులే రానప్పుడు మీకు ఎక్కడి నుంచి వస్తాయి? మీరు కోరికలు కోరుకుంటున్నారు, తీర్చుకునే కోరికలు తీర్చుకుంటున్నారు, కాని ప్రభుత్వం మీద బురద చల్లడమనేది సబబు కాదు. మేము ఏ స్థాయిలో అభివృద్ధి చేశామనేది ఒక బుక్‌లెట్ ద్వారా డిపార్ట్‌మెంట్ బజాప్తాగా ఈరోజు ప్రచురించడం జరిగింది. కాని అన్నీ తెలిసి, అవగాహన ఉండి కూడా ఎక్కడా కుడా మీరు దాని

విషయం పక్కకు పెట్టి, ఈ విధంగా మాట్లాడటమనేది సబబు కాదనేది మీ అందరికి చెబుతున్నాను.

ముఖ్యంగా పట్టణ ప్రగతికి సంబంధించి రూ.4,000 కోట్ల నిధులతో అభివృద్ధి చేయడం, అలాగే ఇతర రూ.5,000 కోట్లతో Telangana Urban Finance Infrastructure Development Corporation Limited (TUFIDC) ద్వారా అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఒక్క మాటగా చెప్పాలంటే, తెలంగాణ రాష్ట్రమే కాదు వరంగల్ గురించి కూడా చెబుతాను. వరంగల్‌లో నేను కార్పోరేటర్‌గా, తర్వాత మేయర్‌గా పని చేశాను, ప్రస్తుతం శాసన సభ్యుడిగా ఉన్నాను. నేను కార్పోరేటర్‌గా పని చేసినప్పుడు 5 సంవత్సరాలు కలిపితే రూ.2 కోట్ల నిధులిచ్చేంత పరిస్థితి లేదు ఆనాడు. గత ప్రభుత్వాలు చేసిన పరిస్థితి అట్లాంటిది. ఇదే వరంగల్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్దలు గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ముఖ్యమంత్రి యొక్క ప్రత్యేక నిధి నుండి రూ.900 కోట్ల నిధులు కేటాయించి, ఆరోజు దానికి నాంది పలకడం జరిగింది.

అదేవిధంగా మున్సిపల్ శాఖామాత్యులు కె.టి. రామారావు గారు పట్టణానికి దగ్గర దగ్గర రూ.500 కోట్ల నిధులతో ఈరోజు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ చేయడం జరిగింది. గతంలో 2017 సంవత్సరంలో గాని, 2020 సంవత్సరంలో గాని ఏదైతే వర్షపాతానికి గురై, ఏదైతే ముంపునకు గురైనప్పుడు 10 నుండి 12 సెంటీమీటర్ల వర్షం పడింది. ఆనాడే మొత్తం ముంపునకు గురై మునిగిపోయే పరిస్థితి ఉన్నది. కేటీఆర్ గారు అక్కడ పర్యవేక్షించి ముంపునకు గురైన ప్రాంతాలకు నిధులు కేటాయించి క్రమబద్ధీకరణ చేసుకున్నాం. దాని తర్వాత మొన్న వచ్చిన 29 సెంటీమీటర్ల వర్షపాతానికి తట్టుకొని నిలబడి ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా బయట పడ్డామంటే దాని ప్రక్షాళన చేసుకున్నాం. మీరు వదిలిన దరిద్రాన్ని కడుక్కుంటూ, ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మున్సిపల్ శాఖ మంత్రి కె.టి. రామారావు గారి ఆధ్వర్యంలో ఈరోజు స్టార్మ్ వాటర్ డ్రెయిన్‌లను కట్టుకున్నాం, అవి ఆన్ గోయింగ్‌లో ఉన్నాయి కాబట్టే ఈరోజు 29 సెంటీమీటర్ల వర్షం వచ్చినా గాని తట్టుకోగలిగామని మేము ఘంటాపథంగా చెబుతున్నాము. ఇతర రాజకీయ పార్టీల వారు వచ్చి చూస్తారు, వెళతారు. ఒకరు వెయ్యి కోట్లు అంటారు, మరొకరు 2 వేల కోట్లు అంటారు, చూస్తరు, అయ్యో ఇట్లా అయిపోయిందని అంటారు. ఎవరు చేసిన పాపం ఇది? మీరు చేసిన పాపం కాదా? మీరు అధికారంలో ఉన్నప్పుడు ఏమి పట్టించుకోకుండా వదిలి వెళ్లారు కాబట్టే ఇవ్వాళ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ తరపున పట్టణ ప్రగతి క్రింద ప్రత్యేకమైన నిధులు కేటాయించడం వలన ఈరోజు పట్టణాలలో పార్కులు గాని, వైకుంఠధామాలు గాని, బండ్స్ డెవలప్‌మెంట్ గాని, వాటర్ సప్లై గాని, మిషన్ భగీరథ గాని, స్ట్రీట్ లైట్స్ గాని ఇవన్నీ అభివృద్ధి చేసుకున్నది నిజం కాదా అని మేము అడుగుతున్నాం.

ఈనాడు హైదరాబాద్ పట్టణాన్ని ఉన్నత స్థాయికి తీసుకురావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇవ్వాళ హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దే దిశగా తీసుకువెళ్లడం జరిగింది. కాని మీకు దయచేసి చెబుతున్నాం. చేసిన పనిని చేసినట్లు చెప్పాలని మిమ్ములను కోరుతున్నాను. కరీంనగర్ జిల్లా గాని, కరీంనగర్ కార్పోరేషన్ గాని, ఖమ్మం కార్పోరేషన్ గాని, నిజామాబాద్ గాని ఈరోజు గొప్పగా అభివృద్ధి చెందాయి. ఇవి అభివృద్ధి చెందలేదని చర్చ పెట్టండి, మేము చర్చకు సిద్ధం. మొన్ననే ఆత్మీయ సమ్మేళనంలో ప్రతీది కూడా చెప్పగలిగాం. ప్రతీది ప్రజల దగ్గరికి తీసుకుపోగలిగాం. నాడు, నేడు అనే అంశంలో ప్రతీది కూడా మేము ప్రభుత్వం తరపున ప్రజల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కాని ఏదో ఎల్లయ్యకు ఇంత బిల్లు రాలేదు, మల్లయ్యకు ఇంత బిల్లు రాలేదని ఈ విధంగా చేయడమనేది శోచనీయం. మీరు లెజిస్లేటివ్ మెంబర్స్‌గా ఉండి, ప్రభుత్వం బ్రాడ్‌గా ఒక ఉదార స్వభావంతో వేల కోట్లు ఖర్చు పెట్టినా ఇక్కడ చిన్న చిన్న అంశాలను భూతద్దంలో పెట్టి చూడటమనేది చాలా తప్పని నేను తెలియజేస్తున్నాను.

మా సునీతక్కకు కూడా యాదగిరి డెవలప్‌మెంట్ అథారిటీ కొత్తగా వచ్చింది. ఎందుకు చెబుతున్నామంటే, మీరు, మీ చరిత్రలో ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతికి వెళ్లి అక్కడ అభివృద్ధి చేశారు తప్ప, తెలంగాణలో ఒక్క దేవాలయాన్ని కూడా మీరు అభివృద్ధి చేయలేదు. ఇవ్వాళ మా ప్రభుత్వం యాదగిరి గుట్టను చాలా గొప్పగా అభివృద్ధి చేసుకొని, దానిని ఈరోజు మున్సిపాలిటీ క్రింద ఏర్పాటు చేయడం జరిగింది. మరి ఇది పట్టణ ప్రగతి క్రిందకు రాదా? టూరిజం క్రిందకు రాదా? ఈరోజు ప్రజలు వాటిని అనుభవిస్త లేరా? ప్రజల అవసరాల రీత్యా వాటిని ఏర్పాటు చేయలేదా అని ఈ సందర్భంగా మీకు చెబుతున్నాను. ఇంకొక మాట ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈరోజు ముంపుకు ఎందుకు గురవుతున్నాయంటే, మీరు నాలాల మీద బిల్డింగ్స్ పర్మిషన్స్ ఇచ్చి, పట్టణాలన్నీ కుదేలయ్యే విధంగా చేసిన చరిత్ర, 50 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీది కాదా అని నేను ఈరోజు అడుగుతున్నాను. దానికి రెమెడీగా ఇవ్వాళ క్రింద స్టార్మ్ వాటర్స్ డ్రెయిన్, పైన రోడ్డు ఇవ్వడం జరిగింది. ఆనాడు పేదలు నాలాల మీద వారికి తెలియకుండా, అన్యాయంగా వీళ్లు పర్మిషన్స్ ఇస్తే వారు కట్టుకున్నందుకు వారికి అన్యాయం జరగకూడదని, ఇదే నా వరంగల్ పట్టణంలో 187 ఇండ్లు నా నియోజకవర్గంలోనే వాళ్లకు నష్టం జరగకుండా దాని పక్కన ఉన్న రోడ్డును తీసివేసి, క్రింద డ్రెయిన్, పైన రోడ్డు ఇచ్చి, దాన్ని సవ్యంగా తయారు చేయడం జరిగింది. దానిని పెద్దలు, రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు కూడా విజిట్ చేయడం జరిగింది. అది ఇవ్వాళ బ్రహ్మాండంగా పోవడం జరుగుతున్నది. మీరు చేసిన పాపానికి ఆ 187 ఇండ్లను కూల్చేస్తే ఇవ్వాళ వారు రోడ్డున పడిపోయే పరిస్థితి ఉండేది. తెలంగాణ ప్రభుత్వానికి మీరు చేసిన దానికి మేము తప్పన పడిపోయే వాళ్లం. అయినా దానికి రూ.10కోట్లు, రూ.15కోట్లతో ఖర్చయ్యే దాన్ని రూ.47కోట్లతో ఇవ్వాళ అండర్ గ్రౌండ్ డ్రైనేజిని కట్టడం జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. నాలాల మీద కట్టింది మీరే, చెరువులను కబ్జాలు చేసింది మీరే, మళ్లీ మీదికెళ్లి పట్టణాలలో మాకు ఆ సదుపాయం లేదు, ఈ సదుపాయం లేదని అంటున్నారు. మీకు పక్కా ప్రణాళిక లేదు. మున్సిపల్ చట్టాన్ని మార్చే ఆలోచన కూడా మీకు లేదు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తర్వాతనే దాంట్లో సంస్కరణలు తీసుకొచ్చి, మున్సిపాలిటీ చట్టంలో పలు మార్పులను తీసుకొచ్చిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, పట్టణంలో మీరు కూడా కార్పోరేటర్‌గా చేశారు. చివరిగా నేను చెప్పేదేమిటంటే, పట్టణాల మీద అవగాహన లేని వాళ్లు, పట్టణాల గురించి మాట్లాడటమనేది నవ్వుగా ఉన్నది. కాబట్టి నేను ఈరోజు ఎవరినీ ఏమనొద్దని అనుకుంటున్నాను. ఎందుకంటే ఈరోజు నా జన్మదినం కాబట్టి, నాకు ఈ అవకాశమిచ్చిన మా మున్సిపల్ శాఖామాత్యులకు, అధ్యక్షుల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు.

శ్రీ కె. తారక రామారావు:– అధ్యక్షా, రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పన మరియు పల్లె ప్రగతి – పట్టణ ప్రగతి కొరకై ప్రభుత్వం తీసుకున్న చర్యలు - దాని ఫలితాలు అనే అంశం మీద గౌరవ సభ్యులు ఆళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి గారు, కె.పి. వివేకానంద్ గారు, భట్టి విక్రమార్క గారు, బలాల గారు, అదేవిధంగా సోదరుడు ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న నన్నపునేని నరేందర్ గారు, సోదరుడు రఘునందన్ రావు గారు అందరూ కూడా మాట్లాడడం జరిగింది.

అధ్యక్షా, ఇట్లాంటి గంభీరమైన సబ్జెక్టు గురించి మాట్లాడేటప్పుడు డెఫినెట్‌గా రాష్ట్ర ప్రభుత్వ పరంగా కొంత ఆశిస్తాం. ముఖ్యంగా సీనియర్ శాసన సభ్యులు, పెద్దలు మాట్లాడినప్పుడు... గతంలో ప్రభుత్వంలో ఉన్నవాళ్లు, కీలకమైన పాత్రలో ఉన్నవాళ్లు మాట్లాడినప్పుడు లేదా క్షేత్ర స్థాయిలో ప్రతినిధులుగా తిరుగుతున్న వాళ్లు ఉన్నప్పుడు సహజంగా వారి నుంచి ఏమైన నిర్మాణాత్మకమైన సూచనలు వస్తాయేమోనని ఆశిస్తాం. కాని దురదృష్టం ఈరోజు రాష్ట్రంలో

political bankruptcy ఎక్కువైంది. రాజకీయ భావదారిద్రం అంటే, మంచిని మంచిగా గుర్తించలేని పరిస్థితి. కనీసం ఒక కొత్త రాష్ట్రంలో రాష్ట్రం బాగుపడుతుంటే, పల్లెలు, పట్టణాలు బాగుపడుతుంటే, ఆఖరికి మా రాజకీయ ప్రత్యర్థులైన కేంద్రప్రభుత్వం కూడా గుర్తించక తప్పని అనివార్య పరిస్థితి కలిగి, పెద్ద ఎత్తున అవార్డులు ఇస్తుంటే, రోజూ పత్రికలు చదువుతున్నప్పటికీ మేము కళ్లు ఉన్నా చూడని వారిలా ప్రవర్తిస్తాం అన్నట్టు వారు ఉంటే నేను చెప్పకూడదనుకున్నాను కానీ చెప్పక తప్పడం లేదు. జనరల్‌గా మనం నీతి పద్యాలు అనగానే వేమన పద్యాలు, సుమతి శతకాలు అవే గుర్తుకువస్తాయి. తెలంగాణ వచ్చిన తరువాత తెలంగాణ అస్థిత్వ ప్రతీకలుగా ఉన్న చాలా మంది పెద్దలను, మహానుభావులను ఇప్పుడు మనం గుర్తు చేసుకుంటున్నాము. ప్రస్తుతం సినిమా పరిశ్రమలో కూడా ఏదైనా సినిమాలో తెలంగాణ యాస ఉంటేనే ఆ సినిమా హిట్ అయ్యే స్థాయికి వచ్చింది, రేడియో పెడితే తెలంగాణ భాష, తెలంగాణ యాస, మరుగున పడినవన్నీ బయటకు వచ్చినవి. అదే క్రమంలో తెలంగాణకు సంబంధించిన ఒక తత్వ జ్ఞాని, ఒక దళిత మహాకవి దున్న ఇద్దాసు గారు.. ఆయన ఒక గొప్ప మాట చెప్పారు. ఎందుకు చెపుతున్నానంటే.. ఈ మహాకవి ప్రపంచంలో జరిగే లోకం నీతిని, గురించి చెబుతూ లోకం మంచిని గుర్తించని వారి పద్ధతి గురించి మాట్లాడుతూ ఒక మంచి కవిత చెప్పారు, లోకంలో నీతిని ఒక తత్వ గీతంలో చెప్పారు. "మడుగు సింగారం మత్స్యానికే ఎరుక - కడల కడల తిరిగే కప్పకేమెరుక, వర్ష ఋతువు మన సింగారం కోకిలకు ఎరుక - కంపగూటిలో ఉండే కాకికేమెరుక, బాటసింగారం అశ్వానికే ఎరుక - గరిక తుట్టెలు తినే గాడిదకేమెరుక" అన్నారు. నేనేమి అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్‌లో మాట్లాడం లేదు అధ్యక్షా. లోకం నీతి తెలిసిన ఒక మహానుభావుడు దున్న ఇద్దాసు అనే తెలంగాణ బిడ్డ దళిత మహాయోగి చెప్పిన మాట ఇది. మా సోదరుల మాటలు ముఖ్యంగా మా ప్రతిపక్ష నాయకుల

3.50 మ.

మాటలు వింటుంటే నవ్వాలో ఏడ్వాలో తెలియక ఈ పద్యం చెప్పాల్సివస్తుంది. బాధాకరం ఏంటంటే చదువుకున్న వారు, బాగా జ్ఞానం ఉన్నవారు విషయ పరిజ్ఞానం ఉన్న వారు, కానీ రాజకీయంలో, నేను మునిసిపల్ మంత్రినే కాదు పరిశ్రమల మంత్రిగా కూడా ఉన్నాను. పరిశ్రమల మంత్రిగా మ్యాన్యుఫాక్చర్ సెక్టారును ఆకర్షించే ప్రయత్నం చేస్తూంటాము, మ్యాన్యుఫాక్చర్ సెక్టర్‌లు రావాలని పిల్లలకు ఉద్యోగాలు రావాలని ప్రయత్నం చేస్తుంటాము. ఈరోజు రాష్ట్రంలో ప్రతిపక్షాల పరిస్థితి ఏంటంటే ఇష్యూస్ లేవు, సమస్యలు మాట్లాడటానికి ఏమి లేవు, they are trying to manufacture లేని ఆందోళనను,లేని అసమ్మతిని, ప్రజలలో లేని అసంతృప్తిని, లేని అపోహలను, they are trying to manufacture dissatisfaction ఏదో ఒకటి చేసి, బట్టకాల్చి మీద వేయాలి, ఒకరి మీద ఒకరు పోటీపడి పాదయాత్ర చేయాలి, పక్కింట్లో ఏదో జరుగుతుంటే ఊర్లో హడావిడి అన్నట్లు కర్నాటకలో ఏదో గెలిస్తే ఇక్కడ ఏదో వస్తుంది, రాబోతున్నట్లు మేము అర్జంట్‌గా పదవిలో కూర్చోవాలని తాపత్రయంతో ఒకరి మీద ఒకరు పడి పోటి పడుతూ ముందుకు పోతున్నారు.

కోటి ఆశలు, ఆకాంక్షలతో ఒక ఉద్యమ పార్టీగా గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్‌గారి నాయకత్వంలో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కఠోర అభివృద్ధి దీక్షతో ఒక అందమైన తటాకంలా ఈరోజు ఈ రాష్ట్రాన్ని తయారుచేసుకొనే ప్రయత్నంలో ఉన్నాము. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు పట్టని ఈ జాతీయ పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు, అధికారమే పరమావధిగా ఈ రోజు నిండిన చెరువులో వేల కప్పలు దూరినట్లు చొరబడేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. ఇలాంటి పార్టీ నేతలకు తెలంగాణ అభివృద్ధి అర్థం కాదు, అధికార పీఠం కోసం కొట్లాడే కాకుల మందకు తెలంగాణ అభివృద్ధి సింగారం ఎన్నటికి అర్థం కాదు. మేము ఎంత చెప్పినా కంఠశోష తప్ప వాళ్లకేమి అర్థం కాదని మాకు తెలుసు. నేను

తొమ్మిందేండ్లు మంత్రిగా పని చేశాను, నాకు ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. జనరల్‌గా చిన్న పిల్లలు కొత్తగా స్కూల్‌కు వెళ్లినప్పుడు ఎక్కాలు రావు ,కొంచెం కష్టమైతది, తరువాత మెల్లగా తనుకులాడి తనుకులాడి, తట్టుకొని తట్టుకొని మెల్లగా ఎక్కాలు నేరుస్తారు, చిన్న పిల్లలకు ఎక్కాలు రావు మా ప్రతిపక్షాలకు లెక్కలు రావు. ఎన్ని లెక్కలు చెప్పినా బేకార్. తొమ్మిందేండ్ల నుంచి ఎన్ని లెక్కలు చెప్పినా, ఎంత చెప్పినా, పేపర్‌లు చూపెట్టినా, ఫోటోలు చూపెట్టినా ఎన్ని చూపెట్టినా ప్రతిపక్షాలకు దండుగే అధ్యక్షా.

ఈ సందర్భంగా నేను ఇంకొక మాట చెప్పాలి. భట్టి విక్రమార్క గారు ఒక మాటన్నారు.నేను డేటా తెప్పించా ఇప్పుడే చూపిస్తాను. వారు ట్యాంకర్ రోజూ ఆర్డర్ చేస్తా అన్నరు, చేశారా? చేయలేదు. ఎప్పుడైనా విశ్వసనీయత అనేది ఒకసారి పోతే మళ్లీ రాదు ఈరోజున కాంగ్రెస్ వాళ్లు లేచి మాట్లాడుతుంటే వారు యాభైయేళ్లు పదిసార్లు ప్రజలు ఓట్లు వేసి గెలిపించి ఇక్కడ కూర్చోబెడితే వారే ఈ రోజు లేచి ఈ గ్రామం దరిద్రంగా ఉంది ఈ మునిసిపాలిటీ బాగాలేదని అంటుంటే ఒక వేలు మమ్మల్ని చూపిస్తే నాలుగు వేళ్లు వాళ్ల వైపు లేవా కనీసం మాట్లాడేటపుడు ప్రజలు ఏమనుకుంటారో ప్రజలు ఆలోచిస్తారా ఆలోచించరా, వీళ్లను చూసి నవ్వుకుంటారనైనా ఉండాలి కదా? విశ్వసనీయత అనేది ఎప్పుడో పోగొట్టుకొన్న పార్టీ ఇక్కడకు వచ్చి హడావిడిగా ఊకదంపుడు ఉపన్యాసం ఇచ్చి, ఏవో నాలుగు మాటలు చెప్పి, బయట ఒకాయన మామీద నిందలు వేస్తుంటే, ఆ నిందలు మళ్లీ ఇక్కడ ఉటంకించి ఆయన ఈయన పోటి పడి, వీళ్ల పోటీని చూస్తుంటే నాకు ఏమి గుర్తుస్తోందంటే, వెనకటికి పాకిస్తాన్ క్రికెట్ టీమ్ ఉండేది. ఆ క్రికెట్ టీమ్‌లో ఆడేవాళ్లు పదకొండు మంది, కానీ కెప్టెన్ ఒకరుంటే ఎక్స్‌కెప్టెన్‌లు పదకొండుమంది ఉంటరు. అదే విధంగా, కాంగ్రెస్ పార్టీ వాళ్లు నలుగురు ఎమ్మెల్యేలు ఉంటరు, కానీ ఆ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒక దగ్గర కూర్చొని పనిచేయలేరు, కానీ నాలుగు కోట్ల మందిని పరిపాలిస్తమని బయలుదేరిండ్రు. కాంగ్రెస్‌పార్టీ వారు ఉన్నది నలుగురు బయట మాత్రం పదిమంది ముఖ్యమంత్రి అభ్యర్థులమని ఒకరి మీద ఒకరు పోటిపడుతూ, ఒకరి మీద ఒకరు గావు కేకలు, పెడబొబ్బలు, అరుపులతోటి ప్రభుత్వం మీద దాడిచేసి ఏదో ఒక రకంగా ప్రతిష్ట పెంచుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. విశ్వసనీయత అనేది ఒకసారి పోతే తిరిగి అంత ఈజీగా రాదు. కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడో క్రెడిబిలిటీ కోల్పోయిన పార్టీ, ఎక్స్‌పైరీ డేట్ దాటిపోయిన మందు, సచ్చిన పాము కానీ ఆ పార్టీని పెద్దగా పట్టించుకోము ప్రజలు ఎప్పుడో కోరలు పీకి తీసి పారేసారు, సచ్చిపోయిన పాముతో సమానం. కాంగ్రెస్‌పార్టీ వారే ఏదో ఊహించుకుంటున్నరు. పక్కింట్లో పెళ్లైతే అదేదో హడావిడి అన్నట్లు, కర్నాటకలో ఏదో ఐతే ఇక్కడేదో అవుతుందని మా శ్రీధరన్న, భట్టి అన్న, ఇంకా కాంగ్రెస్ సోదరులు ఊహించుకొని రేపు నాకు ఆ పదవి, నీకు ఈ పదవి అని, ఆల్‌రెడీ సీతక్కను సీఎంను చేశాడు ఆయన. అంతా గమ్మత్తు గమ్మత్తు నడుస్తోంది. సీతక్క సీఎం ఏంది , అది జోక్ అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మరి వాళ్లదేందో వాళ్లకే తెలియాలి నేను ఎక్కువ చెప్పను. కానీ వాస్తవం ఒక్కటే అధ్యక్షా. వీరి విశ్వసనీయత ఎప్పుడు పోయిందంటే కాంగ్రెస్ పార్టీ వాళ్లు 2004లో తెలంగాణ ఇస్తున్నామని చెప్పారు. పదేండ్లు పెండింగ్‌లో పెట్టి వందలమంది ప్రాణాలు తీసిన రోజే కాంగ్రెస్‌పార్టీ అడ్రస్ గల్లంతయింది. 2014వ సంవత్సరంలో, 2018 వ సంవత్సరంలో ప్రజలు ఎన్నికలలో తోమి తోమి అక్కడ కూర్చోపెట్టారు, మళ్లీ ఇక్కడకు రానిచ్చే పరిస్థితి లేదు ఏదో ఊహించుకుంటున్నారు ఊహించుకోమనండి మాకేం పరవా లేదు.

వాస్తవమేమిటంటే ఈ తొమ్మిదేండ్లలో గౌరవ ముఖ్యమంత్రిగారి నాయత్వంలో ఒక్కొక్కటిగా ఒక్కొక్కటిగా పనిచేసుకుంటూ పోతున్నాము. శిధిలం నుండి శిఖరం వైపు, విధ్వంసం నుండి వికాసం వైపు, అగాధం నుండి ఆకాశం, వైపు ఈ తొమ్మిదేండ్ల ప్రగతి ప్రస్థానంలో మౌళిక సదుపాయాలను ఒక్కొక్కటిగా చేసుకుంటూ ముందుకు

పోతున్నాము. ఒక ప్రాంతం ముందుకు పోవాలన్నా, పురోగమన దిశగా సాగాలన్న ఒక రాష్ట్రం రాకెట్ వేగంతో దూసుకుపోవలన్నా, ఒక దేశం అగ్రగామిగా ఎదగాలన్నా మూల మంత్రం మౌళిక సదుపాయాలు, మౌళిక సదుపాయాలంటే ప్రతిపక్షం వాళ్లు ఏమైనా చెబుతారేమో అనుకున్నాను. మౌళిక సదుపాయాలంటే కేవలం పల్లెలు, పట్టణాలే కాదు హౌసింగ్ మాట్లాడొచ్చు, ఆర్&బి మాట్లాడొచ్చు, ఏదైనా మాట్లాడొచ్చు, ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మాట్లాడొచ్చు, కానీ, ఇంతకుముందు మేం చెప్పినట్లు political bankruptcy .. ఓట్ల కోసమే మేము మాట్లాడుతాం, ఏమి మాట్లాడితే ఓట్లు వస్తాయి, ప్రభుత్వాన్ని ఎట్లా బదనాం చేస్తే ఓట్లు వస్తాయనే ఆలోచన తప్ప ఇంకొక ఆలోచన లేదు.

అధ్యక్షా, ఉపాధి కల్పనకైనా, ఉత్పాదకతకైనా ప్రతి రంగంలో ప్రగతి సాధించాలన్నా పెంచాలన్నా, ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలన్నా, మౌళిక వసతులే మూల స్తంభాలు. అందుకే తెలంగాణ సోయితో తెలంగాణ దృక్పథంతో, తెలంగాణ దృక్కోణంతో ఈ రీ-ఇన్వెస్టెన్, రీ-ఓరియంటేషన్, రీ-డిజైనింగ్‌తో గత పది సంవత్సరాలుగా పరిపాలన ముందుకు సాగుతోంది.

4.00 సా. రేపటి ఎన్నికల కోసం, మూడు నెలల తర్వాత జరిగే ఎన్నికల కోసం మాత్రమే ఆలోచించే వాళ్లకు ఇది అర్థం కాదు. ఎందుకంటే వాళ్లది రాజకీయం, మా ముఖ్యమంత్రిగారిది రాజనీతిజ్ఞత. ఒక స్టేట్స్‌మ్యాన్ వచ్చే తరం గురించి ఆలోచిస్తాడు. ఒక సగటు రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల గురించి మాత్రమే ఆలోచిస్తాడు, అది కెసిఆర్‌గారికి, మిగతా నాయకులకు ఉన్న తేడా. రాబోయే తరాల గురించి, యాభై ఏండ్ల గురించి, వందేండ్ల గురించి ఆలోచిస్తున్నాము కాబట్టే ఈ తొమ్మిది పదేండ్లలో పటిష్టమైన పునాదులు వేసి, పది కాలాలు నిలిచే పథకాలకు రూపకల్పన చేసి, రాబోయే తరాలు మమ్మల్ని గుర్తు చేసుకునే విధంగా కార్యక్రమాలు తీసుకొని ముందుకు పోతున్నాము. అవరోధాలు, ఆటంకాలు, ప్రతిపక్షాల రూపంలో అవాంతరాలు, ఎన్ని అడ్డం వచ్చినా ఉక్కు సంకల్పంతో ఈ రోజు ఉద్యమ స్ఫూర్తితో, నవ్య, భవ్య తెలంగాణను నిర్మించుకునే దిశగా ముందుకు పోతున్నాము. కట్టడం మాత్రమే మాకు తెలిసిన పని, పడగొట్టడం కూల గొట్టడం ప్రతిపక్షాలకు తెలిసిన పని. మాది నిర్మాణం, మా పని నిర్మాణం, మా విధానం నిర్మాణాత్మకం, పునాదులు తీయడం మాకు తెలుసు. ప్రతిపక్షంలో ఉన్న వాళ్లకు సమాధులు తవ్వడం మాత్రమే తెలుసు, వాళ్లకు వేరే విషయాలు తెలియవు పాపం. మౌలిక వసతుల మాట అంటే ఏదో నాలుగు డైలాగులు కొట్టగానే జరిగిపోవు, ఆచరణలోకి దిగిన తర్వాత అడుగడుగునా ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. కొత్త రాష్ట్రానికి చేయూత నివ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపెట్టినా, చేతు లెత్తేసినా, కావాలని ఆర్థిక ఇబ్బందులు సృష్టించి ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేసినా, మౌలిక సదుపాయాల కల్పనలో మా ప్రయాణం ఆగలేదు. ఒక వైపు సంక్షేమంలో స్వర్ణ యుగాన్ని సాధిస్తూనే, పేదలను కడుపులో పెట్టుకొని చూసుకుంటూనే, మరొకవైపు ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కి ఇంత భారీ స్థాయిలో నిధులివ్వడం అంటే అది మాటలకు అందని సాహసమని చెప్పక తప్పదు.

ప్రతిపక్షాలకు, ఇతర పక్షాలకు రాష్ట్ర బడ్జెట్ అంటే కేవలం జమా ఖర్చుల లెక్కల పట్టిక, కానీ మాకు బిఆర్ఎస్ పార్టీకి, మా ముఖ్యమంత్రి కెసిఆర్‌గారికి మా దృష్టిలో బడ్జెట్ అంటే ప్రజల జీవనాడి, రాష్ట్రానికి జీవనాడి. అందుకే మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశాము. మీరు ఏం చేశారు, ఏమీ ఇవ్వలేదని భట్టిగారు అన్నారు, పల్లెలకు ఏమీ ఇవ్వలేదు, దేనికీ ఏమీ ఇవ్వలేదని ఎత్తేసినట్లు మాట్లాడారు. లెక్కలు ఇక్కడ ఉన్నాయి క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ అంటే అసెట్ క్రియేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్రియేషన్ కోసం ఖర్చు చేసే మొత్తాన్ని క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ అంటాము. కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న ఛత్తీస్‌ఘడ్‌లో 2015 నుంచి 2022 వరకు తీసుకుంటే క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ కింద పెట్టిన ఖర్చు... ఛతీస్‌ఘడ్ చిన్న రాష్ట్రమని భట్టిగారు అంటారు, దానికి బడ్జెట్ లేదు, అది పేద రాష్ట్రం, వాళ్లను మనమే సాదాలి కాబట్టి వాళ్లను ఎట్లా చూస్తారని

అంటారు, నాకు తెలుసు. అందుకే శాతాల వారీగా చెబుతున్నాను. రాసుకోండి, కావాలంటే పంపిస్తాను చూసుకోండి. రాజస్థాన్ రాష్ట్రం గత ఏడు సంవత్సరాలలో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మీద పెట్టిన ఖర్చు 16 శాతం, ఛత్తీస్‌ఘడ్ 15 శాతం, కానీ తెలంగాణలో 26 శాతం బడ్జెట్ నేడు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మీద పెడుతోంది. ఒక వైపు సంక్షేమం, రెవెన్యూ ఎక్స్‌పెండీచర్‌లో భాగంగా ఉద్యోగులకు జీతాలు ఇచ్చుకుంటూనే, పెన్షనర్లకు పెన్షన్లు ఇచ్చుకుంటూనే, పేద వారిని కడుపులో పెట్టుకొని చూసుకుంటూనే మౌలిక వసతులకు పెద్దపీట వేసుకొని ముందుకు పోతున్నాము కాబట్టే లెక్కలు ఇట్లా ఉన్నాయి భట్టిగారు. ఏదో ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తే సరిపోదు, లెక్కల సహితంగా నేను మాట్లాడుతున్నాను. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ మౌలిక వసతులు ప్రభుత్వ ఆస్తి, అవి ప్రజల అస్థిత్వం, అది ఎంత పెంచితే ప్రజలకు అంత ప్రగతి, దేశ వ్యాప్తంగా మన రాష్ట్రానికి అంత పరపతి.

అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్.కెనడీ గారు.. నేను అమెరికా వెళ్లిన కొత్తలో, 1998లో ఆయన మీద ఉన్న ఆసక్తితో కొంత ఆయన గురించి చదువుకున్నాను. ఆయన ఒక గొప్ప మాట అన్నారు. అమెరికాలో రోడ్లు బాగుండడానికి కారణం అమెరికా ధనిక దేశం కాబట్టి అని చాలామంది అనుకుంటారు. కానీ అమెరికా ధనిక దేశం కావడానికి రోడ్లు బాగుండడమనే మాట ఆయన చెప్పారు. ఆయన అన్న మాట ఏమిటంటే America's infrastructure is good not because America is rich but America is rich because it has good infrastructure. ఈ మౌలికమైన సూత్రాన్ని అర్థం చేసుకోని ఏ ప్రభుత్వం కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఇన్వెస్ట్‌మెంట్ పెట్టదు.. కానీ కెసిఆర్‌గారి ప్రభుత్వం పల్లెల్లో, పట్టణాల్లో అన్ని రకాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టింది, ఆ లెక్కలు కూడా మీకు చెబుతాను. అన్ని రంగాలకు సమ ప్రాధాన్యత ఇచ్చాము, నేను ఎప్పుడూ చెబుతాను, బయట మాట్లాడినా అసెంబ్లీలో మాట్లాడినా, ఇవాళ తెలంగాణ సమూనా అంటే ఏందంటే సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్య మాడల్, సమతుల్య అభివృద్ధి సమూనా తెలంగాణ. Telangana Model is holistic, integrated, inclusive, balanced. నేను ఊరికే మాటలకోసం చెప్పడంలేదు, పదాల పడికట్టు చేయడం లేదు. ఈ మాట ఎందుకంటున్నా అంటే, ఈ రోజు సమీకృత అభివృద్ధి అంటే ఏమిటి? భట్టిగారు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా రాష్ట్రప్రజలు చూస్తున్నారు. ఈ వేదిక ద్వారా నేను ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. నేను చెప్పేది తప్పైతే ప్రభుత్వ ప్రతినిధిగా, కెసిఆర్‌గారి ప్రతినిధిగా, భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ ప్రతినిధిగా నేను చెప్పిన మాటలో తప్పులు ఉంటే ఖచ్చితంగా రాబోయే ఎన్నికలలో మమ్మల్ని ఓడించండి, నేను చెప్పేది నిజమైతే ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు గల్లంతు చేయాలని ప్రజలందరికీ పిలుపునిస్తున్నాను. నేను ఇక్కడ మాట్లాడిన మాటలు తప్పైతే ఎన్నికలలో మమ్మల్ని శిక్షించండని నేను ప్రత్యేకంగా ప్రజలకు శిరస్సు వంచి, వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను. సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్య అభివృద్ధి అంటే ఏమిటి? ఇవాళ తెలంగాణలో పల్లె మురిసింది, ప్రతి పట్టణం మెరుస్తా ఉన్నది. తెలంగాణలో వ్యవసాయం బాగుపడుతోంది, పారిశ్రామిక రంగం పరుగులు పెడుతోంది, పల్లెల్లో హార్వెస్టర్ల సందడి, పట్నంలో ఇన్వెస్టర్ల హడావిడి, ఇవాళ తెలంగాణలో వైద్య ఆరోగ్య రంగంలో నవశకం మొదలైంది. విద్యా రంగం అపూర్వ విజయాలను సాధిస్తోంది. ఐ.టీ. రంగం దూసుకుపోతోంది, పర్యావరణం పరుగులు పెడుతోంది. కెసిఆర్ కిట్ అందుకున్న తల్లి బాగుంది, ఆసరా పెన్షన్ అందుకున్న అవ్వ బాగుంది, రైతుబంధు అందుకున్న అన్నదాత మొహంలో చెప్పలేనంత ఆనందం, కళ్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న తల్లిదండ్రులలో సంతోషం, ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణలో సంక్షేమం సముద్రమంత, అభివృద్ధి ఆకాశమంతా అని చెప్పక తప్పదు.

(ఈ దశలో అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

ఇవాళ తెలంగాణలో ఏ పల్లెలో, ఏ పట్టణంలో చూసినా సంక్షేమం, సంతోషం ఉన్నది తప్ప సంక్షోభం లేదు. సంక్షోభం

ఉన్నది అంటే ఇక్కడ ప్రతిపక్షాల్లో ఉన్నది. ప్రజల్లో లేదు, పల్లెల్లో లేదు, పట్టణాల్లో లేదు, నేను పూర్తి స్థాయిలో లెక్కలు మీకు చెబుతాను. నేను వాటర్ ట్యాంకరు ఆర్డర్ చేస్తున్నానని భట్టిగారు అన్నారు, నేను ఎందుకైనా మంచిదని భట్టి అన్న ముందే మేధావి, ఆయనతో పెట్టుకునేటప్పుడు మర్యాదగా మాట్లాడాలని లెక్కలు తెప్పించాను. డాక్యుమెంటరీ ఎవిడెన్స్ తెప్పించాను. భట్టిగారు అడ్రస్ కేవలం వెరిఫికేషన్ కోసమే చెబుతున్నాను మీరు ఏమీ అనుకోవద్దు, నేను బయటకు ఇవ్వడంలేదు. అందుకే వదినమ్మని అడుగన్నా అని చెప్పాను, మీరు వినలేదు. CAN No.**061336924** ఆయన ఉండేది బంజారాహిల్స్, తట్టిఖానా అనే ప్రాంతంలో హౌస్ నెం. **8-2-293/174** మీకు ఇంటి నెం. తెలియదా? బంజారాహిల్స్‌లో మీ ఇంటి నెం. ఇది. మీరు కిరాయికి ఉన్నట్లు ఉన్నారు, ఎవరో రాజేందర్ రెడ్డి పేరు మీద ఇళ్లు ఉంది. అన్నా నేను చెప్పేది ఏమిటంటే ప్రూఫ్ కూడా తెచ్చాను, క్యాన్ నెం. తెచ్చాను, HMWSSB వెబ్ సైట్ నుంచి మీరు ఏం ఆర్డర్ చేశారో అవి కూడా తెచ్చాను. అన్నా మీరు రోజుకు ఒక ట్యాంకర్ ఆర్డర్ చేస్తున్నానని అన్నారు. అన్నా మీరు బిజీగా పాదయాత్ర చేస్తున్నావు, మీ ఇంట్లో మీటర్ చెడిపోయింది. ఆ మీటర్ ఎప్పుడు చెడిపోయిందో ఆ లెక్క కూడా మావాళ్ల దగ్గర ఉంటుంది. జనవరి **2022** నుంచి మీ ఇంట్లో మీటర్ చెడిపోయింది, నిజంగా ఆ మీటర్ బాగు చేసుకుంటే మీకు కూడా ప్రభుత్వం హైదరాబాద్‌లో ఇరవై వేల లీటర్లు ఉచితంగా ఇస్తున్న పథకం వర్తిస్తుంది, ఈ హైసల్ కట్టుడు కూడా తప్పుతది. అన్నా మీరు ఇప్పటివరకు బిల్ అయితే కడుతున్నారు. బిల్లు రూ.**2,96,433**, లెడ్జర్ ప్రకారం రూ.**2,95,279** కట్టారు. మీరు ఇంకా రూ.**1,153** మాకు బాకీ ఉన్నారు, మీటర్ గనుక బాగుచేసుకుంటే ఫ్రీ వాటర్ కూడా మీకు వస్తుంది. జనవరి **2022** నుంచి ఈ రోజు వరకు ఒక్క ట్యాంకర్ కూడా మీరు బుక్ చేయలేదు. మీకు తెలియదు, బుకాయించారు, ఏదో నోటికి అదరగొడదామంటే అదరగొడదామని ఏదో మాట్లాడారు తప్ప ఇట్లా, ఈ రకంగా సత్యదూరమైన మాటలు చెబితే.... ఇవి మీకు పంపుతాను, వదినమ్మతోని మాట్లాడుకొని రేపు మాకు వివరణ ఇచ్చినా మాకు సంతోషం. ఎటుపడితే అటు మాట్లాడతాము, ఏది పడితే అది చూపెడతాము, కట్టుకథలకు, పెట్టుబడులకు పుట్టిన విషపుత్రికల్లాంటి పత్రికలు రాసిన ప్రతి వార్తను తీసుకువచ్చి ఇక్కడ మాట్లాతామంటే కుదరదు భట్టిగారు. పత్రికల విశ్వసనీయత గురించి శ్రీ శ్రీ గారు ఎప్పుడో చెప్పారు, కొన్ని పత్రికలు కట్టుకథలకు, పెట్టుబడులకు పుట్టిన విషపుత్రికలని ఆయన ఎప్పుడో చెప్పారు. ఇవాళ అనువంటి దుకాణాలు కొన్ని ఉన్నాయి. వాటికి తెలంగాణ అస్తిత్వమే గిట్టదు, నచ్చదు వాళ్లకు, కెసిఆర్ అంటే నచ్చదు, వాళ్ల చెప్పచేతుల్లో ఉండే వాళ్లు కావాలి, అట్లా మీరు కనిపిస్తున్నారేమో మాకు తెలియదు. వాళ్ల చెప్పచేతల్లో ఉండే పార్టీలు కావాలి, చెప్ప చేతల్లో ఉండే నాయకులు కావాలి, కాబట్టి వాళ్ల ఆడించే కీలు బొమ్మల కోసం ప్రయత్నం చేస్తున్నారేమో! కెసిఆర్ లాంటి కొరుకుడు పడని కొయ్య అంటే కొంతమందికి కోపం ఉంటుంది.

4.10 సా. బరాబర్ ఉంటది, తప్పేంటి కానీ ఆ బ్లాక్‌మెయిల్ రాతలకు, చిల్లరగాళ్లు రాసే పిచ్చి, పిచ్చి కథనాలకు భయపడేవాళ్లెవరూ ఇక్కడ లేరు. మేం మోడీకే చెప్పాము, బిజెపి నాయకులకే చెప్పాము. మోడీనా, ఈడీనా, బోడీనా ఏం చేసుకుంటావో చేసుకోపో అని చెప్పాము. అది మా దమ్ము, అది మా సత్తా. వీడెవడో ఇక్కడ మాట్లాడితేనో, ఇక్కడెవడో పిచ్చికూతలు రాస్తేనో భయపడేవాళ్లు ఎవరూ లేరు. ఒకటి, రెండు పత్రికలను అడ్డం పెట్టుకొని వాళ్లేదో పిచ్చి వార్తలు రాసి మళ్లీ అవి పట్టుకొచ్చి ఈ కాంగ్రెస్ నాయకులు ఈ సభలో ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కరెక్టు కాదు. మా సభ్యులు రమయి బాలకిషన్‌గారు సర్పంచుగారు ఎలా చనిపోయారనేది వివరించి చెబుతుంటే అదేదో పత్రిక రాసిందని చెబుతున్నారు, ఆ పత్రికకు కొన్ని ఎజెండాలుంటాయనేది భట్టి గారికి తెలియనిది కాదు. ఏ పత్రికకు ఏం ఎజెండా ఉందనేది తెలియదా అని అడుగుతున్నాను. అలాంటప్పుడు అవి కూడా పేర్లతో సహా మమ్మల్ని చెప్పమంటారా? భట్టిగారు చాలా

సీనియర్ శాసనసభ్యులు, చాలా విషయ పరిజ్ఞానమున్న వారు. భట్టి గారికి నేను సిన్సియర్‌గా చెప్పేదేమంటే వారు ఈ మధ్యనే బ్రహ్మాండమైన పాదయాత్ర చేశారు. లాస్ట్ టైం ఇలా పాదయాత్ర చేద్దామనుకుంటున్నానని నాకు చెబితే చేయండి అన్నా, మంచి పని చేస్తున్నారని చెప్పాను. మా ప్రభుత్వం వేసిన రోడ్లు బాగున్నాయి, హరితహారంలో చెట్లు బాగున్నాయి, చక్కగా నీళ్లను ఇస్తున్నాము కాబట్టి వాటన్నింటిని ఆస్వాదిస్తూ బ్రహ్మాండగా ముందుకు నడవండన్నా అని చెప్పాను. భట్టిగారు నిక్షేపంగా వందేళ్లు ఆరోగ్యంతో చక్కగా అదే ప్రతిపక్షంలో ఉండాలని కోరుకుంటున్నాను. మూడు మాసాల తరువాత ఆ ప్రతిపక్షంలో ఉంటారో లేదంటే బయట ఉంటారో నాకైతే తెలియదు, అది వారి ఇష్టం.

సభ్యులు భవిష్యత్తు గురించి గాని, వర్తమానం గురించి గాని మాట్లాడేటప్పుడు ఎక్కడ బయలుదేరామనేది కూడా ఒకసారి గుర్తుచేసుకోవాలి. 2014లో ఈ రాష్ట్రం తన ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు మనం ఎక్కడున్నామనేది ఒకసారి గుర్తుచేసుకుందాం. తొమ్మిది సంవత్సరాల క్రిందట పల్లెల్లో పాడుబడ్డ ఇండ్లు, పడావుబడ్డ భూములు, ఎండిపోయిన చెరువులు, వలవల ఏడుస్తూ వలసలు, కటిక చీకట్లు, కరువు కోరలు, నెర్రెలుబారిన నేలలు, శిథిలమైన బ్రతుకులు, చేనుకాడ చెట్లకు వేలాడే శవాలు ఒక్కమాటలో చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్ననాడు ఊరు వల్లకాడు. చెట్టు మీద పిట్టలెగరవు, చేదుడుబావిలో ఊటలూరవు, వచ్చావచ్చని ఊర్లు పలుగురాళ్లు తేలాయని మా గోరేటి వెంకన్న అద్భుతమైన కవి, వారు ఆనాడు పల్లె కన్నీరును పాట కట్టి పాడిండు. ఆ పాటను ఇదే కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడుకొని అధికారంలోకి వచ్చారు. గత కాంగ్రెస్ పార్టీ పాలనలో కాడి ఏడ్చింది, కర్రు ఏడ్చింది, కొలిమి ఏడ్చింది, ఎద్దు ఏడ్చింది, వ్యవసాయం కూడా ఏడ్చింది కాబట్టే ప్రజలు కాంగ్రెస్ నాయకులను ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెబితే కూడా ప్రజలు ఆ పార్టీని పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఢిల్లీ నుంచి ఎగురుకుంటూ వచ్చి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తామని చెబితే కూడా ప్రజలు పట్టించుకోకుండా కేవలం లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పిన కేసీఆర్ గారినే మరొకసారి అధికారంలోకి తీసుకొచ్చి ముఖ్యమంత్రిగా కూర్చోబెట్టారు. విశ్వసనీయత అనేది అంగట్లో కొనుక్కుంటే దొరికేది కాదు. ప్రత్యేక తెలంగాణను ఇవ్వకుండా వెయ్యి మంది విద్యార్థులను బలిదానం తీసుకున్న వాళ్లు హంతకులే సంతాపం చెప్పినట్లు ఇవ్వాళ ఈ సభలో నిలబడి ఈ ఊరు ఇట్లెందుకుంది, ఆ రోడ్డు అట్లెందుకుందని అంటే యాభై సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం చేశారు? ఇవ్వాళ మళ్లీ పెద్ద, పెద్ద డైలాగులు కొడితే ఎలా కుదురుతుందండీ నాకు అర్థం కాదు. విశ్వసనీయత లేని వాళ్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతానంటే కుదురదు. నేను నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నానని ఈ ప్రతిపక్షాలకు అనిపిస్తుండొచ్చు, పల్లె ఇంట్లుడెనా, కరెంటు అట్లుండెనా, వ్యవసాయం అట్లుండెనా అని వారికి అనిపించొచ్చు. ఎవరో కాదు ఇదే ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒక మహా నాయకుడు, గాంధీకి వారసుడు, ఆయన ఇదే శాసనసభలో జనవరి,25, 2014నాడు గౌరవనీయులు రేవంత్‌రెడ్డి గారు అద్భుతమైన ఉపన్యాసం కాంగ్రెస్ పార్టీ పాలన ఎంత గొప్పగా ఉండేదనే దాని గురించి చెప్పారు, I am quoting from Assembly records. నేనేం వేరే మాట్లాడటం లేదు. భట్టిగారూ, నేను వారి ప్రసంగాన్ని మాత్రమే సభాపతి గారి పర్మిషన్ తీసుకొని ఇక్కడ ఉటంకిస్తున్నాను, కావాలంటే వారికి కూడా పంపిస్తాను. కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో కరెంటు పరిస్థితి గురించి వారు మాట్లాడుతూ "నేను చదువుకోవడానికి హైదరాబాదులో ఉంటే....

(ఈ దశలో గౌరవ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క గారి నుంచి అంతరాయం)

అధ్యక్షా, నేను మీకు లెటర్ ఇచ్చి పర్మీషన్ తీసుకున్న తరువాతనే రేవంత్‌రెడ్డి గతంలో చేసిన ప్రసంగాన్ని ఇక్కడ

ఉటంకిస్తున్నాను. కావాలంటే ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి చెక్ చేసుకోవాలని కోరుతున్నాను. భట్టిగారు డెప్యూటీ స్పీకర్‌గా గతంలో పనిచేశారు. కాబట్టి వారికి రూల్స్ గురించి అవగాహన ఉండాలి. I have given a letter to the Hon'ble Speaker. నేను మాట్లాడేది, నేను చెప్పేది....

(ఈ దశలో గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అమ్మా, నేను మీ అధ్యక్షుడు చెప్పిన మాటలే చెబుతున్నాను తప్ప నేనేం కొత్తది చెప్పడం లేదు లేదంటే బయటిది చెప్పడం లేదు, భయమెందుకు పడుతున్నావమ్మా ? రేవంత్‌రెడ్డిగారు కాంగ్రెస్ పార్టీ పరిపాలన గొప్పతనం గురించి ఏం మాట్లాడాడంటే "అధ్యక్షా, నేను చదువుకోవడానికి హైదరాబాదులో ఉంటే నా తండ్రిగారు చనిపోతే నేను మా గ్రామానికి వెళ్లాను. పద్ధతి ప్రకారం దహన సంస్కారాలైన తరువాత స్నానం చేసి ఇంటికి వెళ్లాలి, ఎండాకాలం వస్తే ఏ బావిలోనైతే రోజుల తరబడి ఈతలు కొట్టామో ఆ బావి ఎండిపోయింది, బోరు దగ్గరికెళ్లి స్నానం చేద్దామంటే కరెంటు లేదు. నాకున్న పరిచయాలతో కరెంటు వేస్తే బోరులో నీళ్లు వస్తలేవు, స్నానం చేయాల్సిన సమయంలో నెత్తిమీద నీళ్లు చల్లుకొని ఇంటికొచ్చినం, తెలంగాణ ప్రాంతం నిర్లక్ష్యం కావడానికి కాంగ్రెస్ పార్టీ పాలకులే కారణమన్న విషయం అప్పుడు అర్థమైంది. ఈ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ గనుక ప్రాజెక్టులు కట్టి ఉంటే తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారి ఉండేదా" అని ఈనాటి ప్రదేశ్‌కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనాడు ఇదే శాసనసభలో మాట్లాడిన మాట. ఆయన ఇంకొక మాట కూడా మాట్లాడారు."జూబ్లీహిల్స్‌లో బంగ్లా ఉండి, ఫారెన్ కారులో తిరిగే నాకు, నా తండ్రి చనిపోతే నెత్తి మీద నీళ్లు చల్లుకునే దుస్థితి ఈ సమైక్య రాష్ట్రంలో వచ్చింది అంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ దుష్పరిపాలన" అని రేవంత్‌రెడ్డి గారు మాట్లాడారు. వారు అక్కడితో ఆగకుండా మహబూబ్‌నగర్ జిల్లా గురించి చెప్పారు. అదే జిల్లాకు చెందిన మా మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి గార్లు మరియు మా మహబూబ్‌నగర్‌కు చెందిన ఎమ్మెల్యేలు ఇక్కడున్నారు. అదే ప్రసంగంలో ఇంకొన్ని విషయాలు మాట్లాడారు. "మహబూబ్‌నగర్ జిల్లా గురించి మాకంటే మీకే ఎక్కువ తెలుసు, అక్కడ కరువు ఎట్లా విలయతాండవం చేస్తున్నదో, అక్కడి నుంచి లక్షల మంది ప్రజలు ఎట్లా వలసలు పోతున్నారో మీకు తెలియనిది కాదు. అక్కడ ఏ గ్రామానికి వెళ్లి చూసినా కమ్మరి గాని కుమ్మరి గాని వడ్రంగి గాని వాళ్ల ఇండ్లలో కంప చెట్లు మొలవడం వల్ల ఆ ఇండ్లు కూలిపోతే ఆ ఇండ్లలో కేవలం చిన్న పిల్లలు, వాళ్లకు కావలాగ ముసలివాళ్లు ఉన్నారు తప్ప ఏ ఇంట్లో కూడా యువకులు లేకుండా గ్రామాల నుంచి పనుల కోసం వదిలి వలసలు వెళ్లారంటే దానికి కారణం కాంగ్రెస్ పాలన కాదా అని నేను అడుగుతున్నాను. నిజంగానే మా గ్రామాలు అభివృద్ధి చెంది ఉంటే నిజంగానే, మా గ్రామాలలో వ్యవసాయం ఉంటే ఒక గ్రామం నుంచి 70 మంది కూలీలు వలసలు వచ్చి ఇదే శాసనసభలో పనిచేస్తున్నారంటే తెలంగాణ ప్రాంతం ఎంత అభివృద్ధి చెందిందో మీరు ఆలోచన చేయండి. ఈ రోజున ప్రభుత్వం పాలమూరు జిల్లాలో వలసలను ఆపామని చెబుతున్నది కానీ పాలమూరు జిల్లా వలసలు ఆపలేదు. కొన్ని లక్షల మంది ముంబైలో కుంగిపోతున్నారు. అప్పులు చేసి పథాన్‌లకు అప్పులు కట్టలేని పరిస్థితులలో భార్యాభర్తలు అక్కడ ఉంటున్నారు. చిన్న పిల్లలు, ముసలివాళ్లు తప్ప అక్కడి గ్రామాలలో ఎవరూ లేని పరిస్థితి ఉన్నది. ఏ మంత్రి వస్తారో రండి, కాంగ్రెస్ దుష్పరిపాలన పరిస్థితిని నేను ఈరోజు మహబూబ్‌నగర్‌లో చూపెడతాను".

ఇంకొక మాటా కూడా రేవంత్ రెడ్డి గారు చాలా గొప్పగా చెప్పారు. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్య గురించి కూడా ఇదే శాసనసభలో అనర్గళంగా మాట్లాడారు. కాంగ్రెస్ పరిపాలన ఎంత చెత్తగుండెనో ఆయన మాటల్లోనే చెబుతాను. "నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య వలన అక్కడి ప్రజల నడుం వంగిపోయి కాళ్లు, చేతులు వంకరపోయి బ్రతుకుతున్నారు. ఆ జిల్లాలోని గ్రామాలలో తల్లిదండ్రులు కూలీ పనికి పోయేటప్పుడు తమ

సొంత పిల్లలను తాడుతో మంచాలకు కట్టివేసే పరిస్థితి వచ్చిందంటే ఈ కాంగ్రెస్ పరిపాలన వల్లనే వచ్చింది. అక్కడ పెద్దలు జానారెడ్డి గారు ఉన్నారు, కాదంటే చెప్పమనండి. ఆనాటి నల్గొండ జిల్లా గురించి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నివేదిక ఏం ఇచ్చిందంటే నెమ్మదిగా నల్గొండ జిల్లాలో మనుషులు నివశించలేని పరిస్థితి వస్తుందని అధికారికంగా చెప్పారు." ఇది నేను చెప్పడం లేదు, రేవంత్ రెడ్డి గారు తేది.25.01.2014నాడు ఈనాటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చాలా బాగా మాట్లాడారు, దీనిని భట్టి గారికి పంపిస్తాను.

ఇప్పుడు నేను చెప్పిందేదీ నా మాట కాదు, నా కవిత్వం కాదు, వారు పార్టీలు మారవచ్చు, కాంగ్రెస్ పార్టీలో నాయకులు లేరని పాపం పక్క పార్టీ నుంచి నాయకులను తెచ్చుకొని వాళ్లకు నాయకత్వం అప్పజెప్పుకొని పాపం పాత వాళ్లందరు బాధ పడుతున్నారు, అది వాళ్ల ఖర్మ, నేనేం చేయలేను. ఆనాడు కాంగ్రెస్ పార్టీ దుష్టపరిపాలనలో కరువు రక్కసి ఇనుప గజ్జలు కట్టి ఆడిన విలయతాండవాన్ని తెలంగాణ ప్రజలు మరచిపోలేదు. నాడు ఇల్లిల్లు శోకాలతో తెలంగాణ పల్లె అల్లాడుతుండేది. అందుకే తెలంగాణ ప్రజలు యుద్ధభేరి మోగించి గౌరవ కేసీఆర్ గారి నాయకత్వంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి, తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వకపోతే ఈపు పలగ్గొడతామని అంటే ఆనాడు కాంగ్రెస్ ఇవ్వక తప్పని అనివార్య పరిస్థితిని కల్పించి గౌరవ కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని కేసీఆర్ గారిని రెండు సార్లు ముఖ్యమంత్రిని చేశారు. ఇన్ని ఆశలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం, సాధించుకున్న తెలంగాణలో ఏం చేసుకున్నాం, గడచిన తొమ్మిది సంవత్సరాలలో ఏం మారిందంటే భట్టి గారికి ఏం కనబడటం లేదు కాబట్టి నేను కొంత చూపెట్టే ప్రయత్నం చేస్తాను. భట్టిగారు ఈ సభలో నాలుగు ఫోటోలు చూపెట్టారు, నా దగ్గర నాలుగు వందల ఫోటోలున్నాయి కాబట్టి చూపెట్టేటైం దయచేసి నాకు ఇవ్వాలి. తొమ్మిది సంవత్సరాల తరువాత రాష్ట్రంలోని ఏ పల్లెకు వెళ్లినా ఏం కనబడుతున్నదంటే పచ్చని పొలాలు, పంట రాసులు, మత్తడి దుంకే చెరువులు, కరెంటు వెలుగులు, వాపసైతున్న వలసలు, ముస్తాబవుతున్న ఇండ్లు, తెల్లైన ఊర్లు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నాయి. తల్లడిల్లిన పల్లె నిత్య కళ్యాణం, పచ్చ తోరణంగా తుళ్లిపడుతున్నది. దశాబ్ద కాలంలో పల్లెల రూపురేఖలు ఈరోజు పోల్చుకోలేనంతగా మారిపోతున్నాయి.

4.20 సా. అధ్యక్షా, మన పల్లెలు సిరిమల్లెలు. తొమ్మిదేళ్లలో లక్షల కోట్ల సంపద. నేను ఉద్దేశ్య పూర్వకంగా మాట్లాడుతున్నాను ఈ మాట. ఈరోజు లక్షల కోట్ల సంపద గ్రామాలల్లో సృష్టించబడ్డది. రైతుబంధు, ఆసరా, కళ్యాణ లక్ష్మి, పంటల కొనుగోలు ద్వారా ధనలక్ష్మి గ్రామాల్లో ఆనంద తాండవం చేస్తున్నది. ప్రతి ఊర్లో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బొడ్రాయి పండుగలు చేస్తున్నారు. తెలంగాణలో ఈరోజు భూమి బంగారం అయింది. కాంగ్రెస్ పాలనలో కొన్ని ప్రాంతాల్లో 20వేలకు ఎకరం దొరికేది. కానీ, ఈరోజు తెలంగాణలో ఏ మారుమూల ప్రాంతానికైనా పోండి ఛత్తీస్‌ఘడ్ బార్డర్ ములుగు పోండి, మహారాష్ట్ర బార్డర్‌లో ఆదిలాబాద్ పోండి, అలంపూర్ పోండి ఆంధ్రా బార్డర్‌లో, భద్రాచలం పోండి ఎక్కడికి పోయినా ఎకరా 25 లక్షలు, 30 లక్షలకు తక్కువ ఎక్కడా కూడా లేదు. ఇది వాస్తవమా కాదా? ప్రతిపక్ష సోదరులు, ప్రజలు కూడా ఆలోచించాలని నేను కోరుతున్నాను. పెరగలేదా అధ్యక్షా సంపద ఈ రాష్ట్రంలో. సుస్థిరమైన పాలన, సమర్థనాయకత్వం వల్ల ఈరోజు వాస్తవాలు ఇవి కాదా, మెరుగైన పరిస్థితి వాస్తవం కాదా?

అధ్యక్షా, నాడు కాంగ్రెస్ పరిపాలనలో సినిమాల్లో కరువు, కటిక దరిద్ర్యం సీన్స్ ఏమైనా తీయాలంటే, సినిమా వాళ్లు తెలంగాణకు వచ్చి షూటింగ్‌లు చేసేది. కరువు నేల ఎక్కడా అంటే, అయితే రాయలసీమ లేదా తెలంగాణ. కానీ, ఈరోజు పచ్చదనంతో పాడిపంటలతో పరవశించిపోయే పల్లె అందాలు చూపించాలంటే సినిమావాళ్లు తెలంగాణ ఊర్లను వెతుక్కుంటూ వస్తున్నారు.

మా సిరిసిల్ల ముద్దుబిడ్డ, మా తెలంగాణ సోదరుడు వెల్దండి వేణు అనే తమ్ముడు ఒక సినిమా తీశాడు. బలగం అనే సినిమా తీశారు. అన్నా! మీరు ఫంక్షన్‌కు రావాలి, నేను సిరిసిల్ల బిడ్డని, మీ తమ్మున్ని, మీరు వచ్చి నన్ను ఆశీర్వదించాలి అని అన్నాడు. అంటే నేను అన్నాను, సిరిసిల్ల బిడ్డవు నీవు, మరి సిరిసిల్లలోనే ఫంక్షన్ పెట్టు తమ్మి అని అన్నాను. దిల్‌రాజు గారి కూతురు హన్షిత రెడ్డి ఆ సినిమా ప్రొడ్యూసర్. అలా పిలవడంతో నేను ఆ ఫంక్షన్‌కు పోయాను. పోతే, నిజంగా ఆ సినిమా ఎంత బాగుంది అంటే, ఆ సినిమాలో అనుబంధాలను చూపెట్టిన తీరు, జనాల మనుసులను కదిలించింది, కన్నీళ్లు పెట్టించింది. ఊరూరా ఆ సినిమాను పెద్ద, పెద్ద ప్రొజెక్టర్లు పెట్టుకొని చూపెట్టుకున్నారు. బంధాలతోపాటు ఆ సినిమాలో చూపెట్టిన అందాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చాలామందిని ఆశ్చర్యపరిచాయి. ఆ షూటింగ్ ఎక్కడా అయిందంటే, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలంలో అయింది. నేను ఇక్కడికి వచ్చాక ఆ సినిమాను నా కుటుంబ సభ్యులతో కలిసి చూశాను. ఆ సినిమా చూశాకా నన్ను వాళ్లు అడిగిన మాట ఏమిటంటే, ఈ సినిమాలో చూపెట్టిన గ్రామం నిజంగా సిరిసిల్ల జిల్లాదేనా? అది మీ కోనరావుపేటనా, కోనసీమనా? అని మా కుటుంబసభ్యులే ఈరోజు ఆశ్చర్యపోయి అడిగే పరిస్థితి.

నిజంగా కూడా, చాలామంది అడుగుతున్నారు. తెలంగాణ కరవు సీమలన్నీ ఈరోజు కోనసీమలయ్యాయి. పెద్దలు ఒక సామెత చెబుతారు. కంటే కానుపు కోసం, చస్తే బొంద కోసం మాత్రమే వలస పోయినోళ్లు వాపస్ వస్తారు అని చెబుతారు. ఆనాటి కవులు పల్లెకోసం పాడుకున్నారు. బ్రతుకుతెరువు లేక, పొట్టచేత పట్టుకొని ఉన్న ఊరును, కన్న తల్లిని విడిచిపెట్టి వలవల ఏడుస్తూ ఆనాడు పల్లె వలస పోయింది. పాలమూరు అంటేనే ఆనాడు వలసల జిల్లా అని పేరు పడ్డది. ఎక్కడికి పోయినా, ఏ సైటుకు పోయినా పాలమూరు లేబర్ పాలమూరు లేబర్. ఆ జిల్లాలో ఏ ఊరికి పోయినా ముసలోళ్లు, చిన్న పిల్లలు తప్ప వయసులో ఉన్న వాళ్లు కనిపించేది కాదు. యువకులు, నడి ఈడులో ఉన్న మనుషులు కనపడకపోయేది. ఇప్పుడు చూడండి, ఇప్పుడు ఏంది పరిస్థితి. మా సీతక్కకు తెలియదా, మా భట్టన్నకు తెలువదా, మా శ్రీధరన్నకు తెలువదా, మా రఘున్నకు తెలువదా, ఎవలకు తెలియదు. ఈరోజు దుబ్బాకలో, ముస్తాబాద్‌లో.. వారి పక్కకే ఉంటుంది ముస్తాబాద్. ఉత్తరప్రదేశ్ నుంచి, బెంగాల్ నుండి, బిహార్ నుండి, ఛత్తీస్‌ఘడ్ నుండి కూలీలు వచ్చి నాట్లు వేస్తున్న దృశ్యాలు కనపడడం లేదా అధ్యక్షా. ఇక్కడి పొలాల్లో పత్తి ఏరుతున్న మాట వాస్తవం కాదా. ఇట్లాంటి చిత్రాలు, రివర్స్ మైగ్రేషన్ చూస్తామని అనుకున్నామా? ఇది సంపద సృష్టించడం వల్ల జరిగిన చమత్కారం కాదా, ఇది కనబడడం లేదా? 68 లక్షల మెట్రిక్ టన్నులున్న తెలంగాణ వరిధాన్యం ఉత్పత్తి మూడున్నర కోట్లు అయిన మాట వాస్తవం కాదా. ఏమీ జరగలేదు, ఏమీ కాలేదు అని ఇవాళ సత్య దూరమైన మాటలు మాట్లాడితే ఎట్లా అధ్యక్షా.

అధ్యక్షా, ఇంకొక మాట చెప్పాలి. తెలంగాణలో ఉన్నటువంటి ఆడబిడ్డలందరూ, చూస్తున్న తల్లులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. గుర్తు తెచ్చుకోండి కాంగ్రెస్ పరిపాలనలో ఎన్నెన్ని వెతలు, బాధలు. బతుకమ్మ పండుగ వస్తే, బతుకమ్మను ఇడిచిపెడుదామంటే చెరువులో నీళ్లు ఉండకపోతుండేది. చెరువులో ఒక పాక్క తవ్వి, బోర్లకెళ్లి తెచ్చి నీళ్లు పోసి బతుకమ్మను సాగనంపేవారు. అది ఆనాటి కాంగ్రెస్ పరిపాలన. ఆనాడు చెరువులల్లో నీళ్లు ఉండెనా అధ్యక్షా. తెలంగాణలో మరీ ముఖ్యంగా ఊళ్లల్లో నీళ్ల కోసం అనుభవించిన బాధ ఏందో తెలంగాణలోని ప్రతి అమ్మకు, ప్రతి తల్లికి తెలుసు, బతుకమ్మకు కూడా తెలుసు. అధ్యక్షా, ఈరోజు నిండిన చెరువుల నీళ్ల అలలమీద బతుకమ్మలు ఉయ్యాలలూగుతున్న దృశ్యాలు బ్రహ్మాండంగా కనబడుతున్నాయి. మిషన్ కాకతీయ ద్వారా 28,000 చెరువులను రూ.5,500కోట్లతో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా అద్భుతంగా అభివృద్ధి చేశాం.

కరెంట్ కష్టాలైతే ఇక చెప్పరాదు. రేవంత్‌రెడ్డి గారు ఇదే శాసనసభలో స్వయంగా చెప్పారు. కాంగ్రెస్ పరిపాలనలో ఆఖరికి ఎవరైనా చచ్చిపోతే కూడా ఆడికిపోయి బతిమిలాడుకోవాలి. ఏఇ, డిఇఇకి ఫోన్ చేసి అయ్యా, దహన సంస్కారాలైన తరువాత ఇంటికి స్నానం చేసుకొని పోవాలే, దయచేసి ఒక ఇరవై నిమిషాలు కరెంట్ ఇవ్వండని అడుక్కునే పరిస్థితి ఉండేది ఆరోజు కాంగ్రెస్ పరిపాలనలో. వాళ్లు వచ్చి ఇక్కడ నిలబడి మాకు నీతులు చెబితే ఏమనుకుంటారు బయట చూసేవాళ్లు. ఈరోజు 24 గంటలు నాణ్యమైన కరెంట్ వస్తోంది. కొత్త సబ్‌స్టేషన్లు, కొత్త విద్యుత్ లైన్లు, కొత్త ట్రాన్స్‌ఫార్మార్లు. బ్రహ్మాండంగా 24 గంటలు రైతాంగం కోసం ఉచిత విద్యుత్ ఇస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ. దానికోసం ఖర్చు చేస్తున్నది సాలీనా రూ.12,000కోట్లు.

అధ్యక్షా, పల్లె ప్రగతి కార్యక్రమం మా ముఖ్యమంత్రి గారి మానస పుత్రిక. పల్లెల సర్వతోముఖాభివృద్ధి కోసం ఈ కార్యక్రమం తీసుకున్నాం. పారిశుద్ధ్యం, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, నర్సరీలు, హరితహారం, పల్లె ప్రకృతివనాల వంటి కార్యక్రమాల ద్వారా పల్లెల సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. పల్లెల ముఖచిత్రం మారుతోంది. భట్టన్న గారు కూడా వారి పాదయాత్రలో చూసే ఉంటారు. కానీ, ఆయనకు మనసు ఒప్పుకోవడం లేదు. జాతీయ స్థాయి అవార్డుల పరంపర కొనసాగుతోంది. భట్టి విక్రమార్క గారికి, రఘునందన్ రావు గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పనులు ఏమీ జరగడం లేదు అని అంటున్న వారందరు ఆలోచించాలని, ఆత్మవిమర్శ చేసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, తెలంగాణ జనాభా భారతదేశంలో కేవలం 2.5శాతం. అట్లాంటి తెలంగాణ ఈరోజు భారత దేశంలో జాతీయ పంచాయతీ అవార్డులు డిక్లేర్ చేస్తే మా దయాకర్ రావు గారి నేతృత్వంలో, మా పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ నేతృత్వంలో, మా గౌరవ సర్పంచ్‌ల నేతృత్వంలో 30శాతం అవార్డులు సాధించి అద్భుతంగా పని చేస్తున్న మాట వాస్తవం. ఇది వారికి కనబడటం లేదా? నేను రఘునందన్ రావు గారిని అడుగుతున్నాను. గల్లీలో బిజేపి వారు పని అవుతలేదు అంటారు. డిల్లీలో బిజెపి వారేమో పిలిచి అవార్డులు ఇస్తున్నారు. మరి ఏ బిజెపి కరెక్ట్, గల్లీ బిజెపినా, ఢిల్లీ బిజెపినా లేదా ఇంకేమైనా బిజెపి ఉందా? ఏం మాట్లాడుతారు అధ్యక్షా వీళ్లు. ఈరోజు ఒకటి కాదు అధ్యక్షా.

ఇప్పుడే మా సోదరుడు వచ్చి ఇచ్చిపోయాడు. ఆనాడు పాలమూరులో పల్లెపల్లెనా పల్లేర్లు మొలిచినాయి, ఈరోజు పచ్చటి పైర్లతో బ్రహ్మాండంగా పచ్చటి పైర్లతో ఉన్న పాలమూరును చూపెట్టండని మా సోదరుడు ఇప్పుడే వచ్చి ఒక ఫోటో ఇచ్చిపోయాడు. ఈరోజు తెలంగాణలో ఏ పల్లెను ఫోటో తీసినా, ఏ ఊరును చిత్రీకరించినా మంచినీళ్ల మిషన్ భగీరథ ట్యాంక్ కనబడుతుంది, మత్తడి దుముకే మిషన్ కాకతీయ చెరువు కనిపిస్తుంది, పల్లె ప్రకృతి వనం కనిపిస్తుంది, నర్సరీ కనపడుతుంది, రైతు వేదిక కనబడుతుంది, డంపింగ్ యార్డ్ కనబడుతుంది, వైకుంఠధామం కనబడుతుంది. ఇవన్నీ కూడా కనబడుతాయి. ఇవన్నీ ఊరు కోసం తెలంగాణ ప్రభుత్వం సృష్టించిన ఉమ్మడి ఆస్తులు. ప్రతి పంచాయతీకి ట్రాక్టర్ ఉంది, ప్రతి పంచాయతీకి ట్రాలీ ఉంది. పల్లె ప్రకృతి వనాల్లో ఊర్లో పెద్దలు మార్నింగ్ వాక్‌లు చేస్తున్నారు. మన పల్లెల ప్రగతిని ఈరోజు దేశమే ప్రశంసిస్తున్నది, ఇతర రాష్ట్రాలను నేర్చుకోమని ప్రోత్సహిస్తున్నది. ఉత్తమ పంచాయతీల పురస్కారాల్లో అగ్రభాగం పురస్కారాలు మనకే లభిస్తున్నాయి. One picture is worth of thousand words అంటారు. భట్టిగారు రెండు ఫోటోలు చూపించారు. అధ్యక్షా, జీవితంలో చాయిసెస్ ఉంటాయి. ఒక తెల్ల గోడ చూపెడితే, ఆశావాహులైతే ఆ తెల్లగోడను మొత్తంగా చూడవచ్చు. నిరాశావాదులు, కేవలం నిరాశా నిస్పృహలో ఉండేవాళ్లు, frustrations లో ఉండేవాళ్లైతే వారికి తెల్లగోడలో చిన్న నల్లమచ్చనే కనబడుతుంది.

భట్టిగారికి ఎందుకో గానీ, వారు అంత పెద్ద పాద యాత్ర చేసిన తరువాత కూడా వారికి మంచి కనబడటం లేదు.

అందుకే కొంత చూపెట్టే ప్రయత్నం చేస్తాను. అధ్యక్షా ఇది(ఫోటో చూపెడుతూ) ఒక sample village in Telangana. This is a village called Mukhra. ఈ గ్రామం పేరు ముక్రా, మండలం ఇచ్చోడ, బోథ్ నియోజకవర్గం. ఈ ఒక్క ఫోటోలో చూడండి, ఒకే ఒక ఫోటోలో మీకు ఏమేమి కనబడతాయి అంటే మిషన్ భగీరథ ట్యాంక్, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, డంప్‌యార్డ్, నర్సరీ, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, మిషన్ కాకతీయలో భాగంగా చేసిన చెరువులు. ఇలా అన్నీ కావాలంటే వారిని చూసుకోమని చెప్పండి, నేను పంపిస్తానని విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, ఇది(ఫోటో చూపిస్తూ) ఆ గ్రామం యొక్క గ్రామ పంచాయతీ భవనం.

4.30 సా. (ఫోటోలు సభ్యులకు చూపిస్తూ) అదే గ్రామంలో ట్యాంకరు ద్వారా చెట్లకు నీళ్ళు పడుతున్న గ్రామపంచాయితీ సిబ్బంది. అదేవిధంగా దేశాయిపేట రైతువేదిక. 2600 రైతువేదికలు ఈ రకంగా నిర్మాణం చేశాము బట్టి గారు (ఫోటోలను చూపిస్తూ). నిన్న శ్రీధర్‌బాబు గారు వద్దు అన్న చెక్‌డ్యాంలు. ఇగో చక్కగా చెక్‌డ్యాంలతో గ్రామాలలో అలరారుతున్నారు. అధ్యక్షా, ఇదుగోండి., ఇది ఇచ్చోడ మండలంలోని మరొక ఊరు. అక్కడ పల్లె ప్రకృతి వనంలో పెద్దలు, పెద్ద వయస్సులో ఉన్న తాతయ్యలు బ్రహ్మాండంగా ఉయ్యాలలూగుతున్నారు. మీరు కూడా ఆ పనిచేసుంటే బాగుండేదేమో. పాదయాత్రలో భాగంగా మీరు కూడా ఉయ్యాల ఊగితే ఆహ్లాదకరంగా ఉండేది (భట్టి విక్రమార్కను ఉద్దేశించి).

అధ్యక్షా, పల్లె ప్రకృతి వనం – నిర్మల్ జిల్లా, తానూరు మండలం ఉమ్రి అనే ఊరు ఇది. చూడండి. చంద్రాపూర్ గ్రామం, వనపర్తి మండలం, వనపర్తి జిల్లా, మా మంత్రి నిరంజన్‌రెడ్డిగారి నియోజకవర్గం లోనిది. అక్కడ బ్రహ్మాండమైన గోదాము, గోదాము ప్రక్కనే బ్రహ్మాండమైన పల్లెప్రకృతి వనం. ఇది.. మా రాజేందర్‌గారు ఇక్కడ సభలో లేరు. రఘునందన్‌రావు గారేమో 30 రోజులు సమావేశాలు పెట్టాలంటారు, రాజేందర్‌గారేమో రెండురోజు సమావేశాలకు కూడారారు. వీళ్ళ చిత్తశుద్ధి ఇంత బాగుంది.

ఇవి హుజూరాబాద్ నియోజకవర్గంలోని సింగాపూర్ గ్రామపంచాయితీలో హరితహారంలో పెరిగిన చెట్లు. మా జుక్కల్ ఎంఎల్ఏ హనుమంత్‌షిండె గారి నియోజకవర్గంలో నిజాంసాగర్ మండలంలోని గర్గుల్ అనే గ్రామపంచాయితీకి క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ అవార్డు వచ్చింది. ఇదే ఆ గ్రామము (ఫోటోని సభ్యులకు చూపిస్తూ). వనపర్తి జిల్లా, ఘన్‌పూర్ మండలం రుక్కన్నపల్లి గ్రామంలో అద్భుతమైన నర్సరీ. ఎంత అద్భుతంగా నర్సరీని మెయింటైన్ చేస్తున్నారో ఈ ఫోటో చూడండి. అస్సెట్ క్రియేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేషన్ అంటే ఇది. 50 ఏళ్ళు మీరు పట్టించుకోకుండా పదిలిపోతే 16 వేల నర్సరీలు ఈరోజు రాష్ట్రంలో ఏర్పాటు చేసింది కెసిఆర్ ప్రభుత్వం కాదా భట్టిగారు. ఆత్మవిమర్శ చేసుకోండి.

(ఫోటోలు సభ్యులకు చూపిస్తూ) ఇది తలారివానిపల్లి, బెజ్జంకి మండలం, మానకొండూరు నియోజకవర్గంలో అమెన్యూ ప్లాంటేషన్. ఇది మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ బంగ్లా బీచ్‌రాజపల్లి అమెన్యూ ప్లాంటేషన్. ఇది జనగామ జిల్లా, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో నెల్లుట్ల అనే గ్రామంలోని వైకుంఠధామం. అధ్యక్షా దీనికి జాతీయ అవార్డు వచ్చింది.

ఇది ముకుర అనే గ్రామంలో కంపోస్టు ద్వారా ఎరువు సృష్టిస్తున్న విధానం. గ్రామాలలో ఈరోజు గ్రామస్థులు సేంద్రీయ ఎరువులు ఉత్పత్తి చేస్తున్నారు. ఇది మల్యాల గ్రామం. హరీష్‌రావుగారి నియోజకవర్గం, నారాయణ్‌రావుపేట మండలం సిద్దిపేటలో బ్రహ్మాండంగా తయారు చేస్తున్న వైనం. మా మంత్రి దయాకరరావు గారు, ఆయన ఇప్పుడు ఇక్కడ లేడు. ఇప్పటిదాకా ఆయన ఆవేశపడ్డాడు, ఇప్పుడు ఇక్కడ లేడు ఎక్కడో పోయిండు. ఆయన నేతృత్వంలో మా ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో రికార్డులు బద్దలు కొడుతూ బ్రహ్మాండంగా ... 30 శాతం అవార్డులు దేశ స్థాయిలో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా 30

శాతం అవార్డులు తీసుకున్నారు. ఇది మా సర్పంచులు. ఇది మా వనితీరు. ఇది మాకు కేంద్రప్రభుత్వం ఇచ్చిన సర్టిఫికెట్లు. ఇగ మీరు కాదంటే మీ ఖర్మ. నేనేమీ చేయలేను. మా సీతక్క ఇక్కడనే ఉంది. మా సీతక్కగారు ఇక్కడనే ఉన్నారు. సీతక్క గారిని ప్రజలు అక్కడ గెలిపించినా ఆ ప్రజల మీద పగపట్టకుండా, వాళ్ళు మా వాళ్ళు కాదనే భేషజాలు పెట్టుకోకుండా ముఖ్యమంత్రిగారు ములుగుని జిల్లా చేసినారు అధ్యక్షా. జిల్లా చేయడమే కాదు, జిల్లాని అద్భుతంగా నడిపాము కాబట్టే ఈరోజు ములుగు జిల్లా ది బెస్ట్ జిల్లాపరిషత్ ఇన్ ఇండియాగా జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న విషయాన్ని కూడా మా సోదరి గుర్తించాలని నేను కోరుతున్నాను.

భట్టి అన్నకు భేషజం ఉండొచ్చు, సీతక్కా.. మీకు ఉండొద్దు. ఎందుకంటే మీరు ముఖ్యమంత్రని ఇప్పటికే రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కాబట్టి మీకన్నా అలా భేషజం ఉండొద్దని నేను ఆలోచిస్తున్నాను. (సార్ ఏంటి సార్ ఇది – మైకు లేకుండా కాంగ్రెస్ సభ్యుల కామెంట్లు) మీరు కాదంటారా శ్రీధర్‌బాబు. శ్రీధర్‌బాబు గారికి, భట్టి అన్నకు ఇష్టం లేనట్టుంది అధ్యక్షా. మేము ఏమీ చేయలేము. అది వాళ్ళ పార్టీ. అందుకే నేను చెప్పాను. వాళ్ళు పాకిస్తాన్ క్రికెట్ టీం లాగా. ఒక కెప్టెన్ ఉంటాడు, 11 మంది ఫార్మర్ కెప్టెన్లు ఉండి, వాళ్ళది వాళ్ళే కొట్టుకుంటుంటారు. వీళ్ళేమో ఇక్కడ ఉన్నారు, గాంధీభవన్‌లో వాళ్ళకు గోతులు తవ్వుతున్నారు వెనుకాల. అది వేరే సబ్జెక్టు. అందులోకి నేను పోను.

తెలంగాణ రాకముందు మొత్తం కాంగ్రెసు పార్టీ హయాంలో గ్రామాలలో పెట్టిన ఖర్చు– మస్తుగ మాట్లాడిండు భట్టన్న. పేర్లు పెట్టారు నిధులు ఇవ్వలేదు అంటాడు. బిల్లులు ఇస్తలేవు అంటాడు. ఏది కరెక్టు సార్. ఏదో ఒక క్లారిటీ ఉండాలి. ఇంత కన్ఫ్యూజన్ ఎందుకు. అధ్యక్షా నేను మిమ్మల్ని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మా భట్టి విక్రమార్క గారు పాదయాత్ర చేసి అలసిపోయారు. ఒక వారంరోజుల పాటు వారికి ఖచ్చితంగా నిమ్స్‌లో బ్రహ్మాండమైన ఫిజియోథెరఫీ చేపించి వారికి విశ్రాంతి ఇవ్వండి. తప్పకుండా మళ్ళీ వారు పందేళ్ళ పాటూ ఆరోగ్యంగా ఉండే విధంగా, వారు అక్కడే ఉండే విధంగా మీరొక రూలింగ్‌కూడా ఇచ్చి , వారిని అక్కడకు పంపాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా రూరల్ రోడ్స్– ఇంకా చాలా వున్నాయధ్యక్షా చెప్పాలంటే. ఈరోజు ఏమీ ఖర్చు పెట్టలేదు అన్నారు. కాబట్టి చెప్పాల్సి వస్తుంది. అధ్యక్షా, 2004వ సంవత్సరం నుంచీ 2014వ సంవత్సరం వరకు 10 ఏళ్ళు మాకంటే ముందు కాంగ్రెసు ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అధికారంలో ఉంది. వాళ్ళు మొత్తం 10 ఏళ్ళలో పంచాయితీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్‌కు పెట్టింది రూ.1785 కోట్లు. కాంగ్రెస్ పార్టీ హయాంలో తెలంగాణలో రూ.1785 కోట్లు రూరల్ డెవలప్‌మెంట్‌మీద ఖర్చు పెట్టారు. 4,357 కోట్ల రూపాయలు పంచాయితీ రాజ్ శాఖకు ఖర్చు పెట్టారు. మొత్తం కలిపితే రూ.6,142 కోట్ల 53 లక్షలు. అదే బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్ళలో రూరల్ డెవలప్‌మెంట్ మీద పెట్టిన ఖర్చు రూ.10,500 కోట్లు, పంచాయితీ రాజ్ శాఖకు రూ.18,446 కోట్లు, మొత్తం కలిపితే రూ.28,945 కోట్ల 61 లక్షలు. వారు రూ.6,142 కోట్లు ఖర్చు చేస్తే, మేము దగ్గరదగ్గర రూ.30 వేల కోట్లు, అంటే ఐదు రెట్లు, ఐదువందల పర్సెంటు ఖర్చు పెట్టాము. ఇది చూసినంక కూడా వాళ్ళు నాకు తెలవది, నేను వినలేదు, నేను చూడలేదు, నేను ప్రిపేరు కాలేదు అంటే మేము ఏమీ చేయలేము అధ్యక్షా. దాన్ని వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాను.

వైట్ పేపర్ – అధ్యక్షా, మమ్మల్ని ఎవరూ అడగలేదు. ప్రతిపక్షం డిమాండు చేయలేదు. మమ్మల్ని ప్రజలెవరూ నిలదీయలేదు. ఇది మేము తయారు చేశాము. మీకందరికీ కూడా ఇచ్చాము. దయచేసి గౌరవ శాసనసభ్యులు కూడా చూడాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ ప్రతిపక్ష శాసన సభ్యులు కూడా భట్టిగారు దయచేసి తప్పకుండా చూడాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. పదేళ్ళలో తెలంగాణ పురపాలక శాఖ ఏమేమి ఖర్చు చేసింది మొత్తం లెక్కలతో

సహా ప్రజల ముందు వైట్ పేపర్.. సహజంగా ప్రతిపక్షం వాళ్ళు ఏమి చేస్తారంటే వైట్ పేపర్ పెట్టాలి, వైట్ పేపర్ పెట్టాలి., శ్వేత పత్రం ప్రచురించాలి అని లొల్లి పెడతారు సార్. వాళ్ళకు ఆ అవకాశం ఇవ్వకుండా మేమే పెట్టినం. మేమే మొన్న జూన్ 2వ తేదీనాడు రిలీజ్ చేశాము. దయచేసి తప్పకుండా చదువుకోండి. ఎందుకంటే పేపర్లలో వచ్చినవన్నీ వాస్తవాలు, ఇగ వాళ్ళు రాసినవే ప్రామాణికాలు, వాళ్ళు రాసిందే బైబిలు, అదే భగవద్గీత, అదే ఖురాన్ అనుకుంటే కుదరదు. ఇది ప్రభుత్వం యొక్క సాధికారిక లెక్క. దయచేసి అందరూ తప్పకుండా చదువుకోండి. ఇలాంటి చర్చలు వచ్చినపుడు కనీసం మీకు ఉపయోగపడతాయి. ప్రజలకు కూడా చెప్పండి. తప్పైతే తప్పని చెప్పండి, ఒప్పైతే ఒప్పని చెప్పండి. అంతేకాని నోటికొచ్చినట్టు విమర్శ చేయకండని నేను భట్టిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, కనీసం మిషన్ భగీరథ గురించైనా కాంగ్రెసు వాళ్ళు చెప్తారనుకున్నాను. మంచినీళ్ళ గురించి చెప్తారు అనుకున్నా. దాని గురించి కూడా ఒక్కమాట చెప్పలేదు. ఆనాడు ఎట్లుండే అధ్యక్షా. ఇదే రాష్ట్రంలో.. మా ఆళ్ళ వెంకటేశ్వర రెడ్డిగారు మాట్లాడుతుంటే నేను విన్నాను. గతంలో కూడా నేను విన్నాను. మా ముఖ్యమంత్రిగారు 2009వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం వరకు మహబూబ్‌నగర్ ఎం.పిగా ఉన్నారు. అపుడు నేను జెడ్.పి.టి.సిగా ఉన్నాను. ఆనాడు మాకు ముఖ్యమంత్రిగారు కొన్ని డబ్బులు తన ఎం.పిల్యాడ్స్ నుంచి 50 లక్షల రూపాయలు ఇస్తే అవి తీసుకువెళ్ళి నా మండలంలో దేవరకద్రలో కొన్ని ఊర్లలో బోర్లు, మోటర్లు వేయించి అంతో, ఇంతో నీళ్ళు తాపించే ప్రయత్నం చేశాను. ఆనాడు కాంగ్రెసు ప్రభుత్వానికి కనీసం మంచినీళ్ళు త్రాగించాలనే ఆలోచన కూడా లేకుండే అనే మాట ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి గారు చెప్పింది వాస్తవం కాదా సార్?

2009వ సంవత్సరంలో నేను మొదటి సారి శాసనసభ్యుడిగా గెలిచినపుడు శ్రీధర్‌బాబుగారు మా జిల్లా మంత్రిగా ఉన్నారు. మేము ఆయన్ని బ్రతిమిలాడుకున్నాం సార్. ఊర్లల్లకు పోతే ఆడవాళ్ళు అడ్డం వస్తున్నారు. బిందెలు అడ్డం పెడుతున్నారు. లొల్లి పెడుతున్నారు, నీళ్ళు లేవు అంటున్నారు, బోర్లకు, మోటర్లకు నీళ్ళు ఇవ్వండి, నిధులు ఇవ్వండి అంటే ఇచ్చేది కాదు అధ్యక్షా. ఎన్నడూ ఇవ్వలేదు. మా వేములవాడ ఎంఎల్ఏ రమేషన్న కూడా అదే చెప్తున్నాడు. వాస్తవం అధ్యక్షా ఇది. జానారెడ్డిగారు ఆనాడు నీళ్ళ మంత్రి. నీళ్ళకోసం ఆయన దగ్గరకు పోతే కన్నీళ్ళు పెట్టించాడు తప్ప నీళ్ళు మాత్రం ఇవ్వలేదు. ఎన్నడూ కూడా నీళ్ళు ఇచ్చే ప్రయత్నం చేయలేదు. దోసెడు నీళ్ళకోసం కోసెడు దూరం నడిచింది తెలంగాణ ఆడబిడ్డ. గుక్కెడు నీళ్ళ కోసం గుక్కవట్టి ఏడ్చింది తెలంగాణ. నాడు గుక్కెడు తాగునీటి కోసం పుట్టెడు కష్టాలు. ఖాళీ బిందెలతో కాలి నడకన కిలోమీటర్ల ప్రయాణాలు. ఇది మీ పరిపాలన సార్!

4.40 సా. అదే విధంగా వాటర్ ట్యాంకర్లు సాక్షిగా నీటి యుద్ధాలు. ఫ్లోరైడ్ భూతంతో పంగిన నడుములు. జీవచ్ఛవాలుగా మారిన మనుషులు, చిలుము పట్టిన నీళ్లతో ప్రతి నిత్యం చెలగాటం. ఒకటా, రెండా అధ్యక్షా? కాంగ్రెస్ దుష్పరిపాలన పాపానికి దశాబ్దాల పాటు దూపకేడ్చింది తెలంగాణ. ఊళ్లకు పిల్లనివ్వొద్దని సామెతలుండేది అధ్యక్షా. కొన్నికొన్ని ఊర్లకు పిల్లనివ్వకపోదురు నీళ్లు లేవని చెప్పి. నేను చెప్పేది వాస్తవమా, కాదా, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుగారు గుండెమీద చెయ్యి వేసుకుని చెప్పాలి. వారి నియోజకవర్గం 180 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంటుంది. మారుమూల పల్లెలుంటయి. అక్కడ చాలా గ్రామాల్లో నీళ్లు లేకపోతే ఈ ఊరికి పిల్లనివ్వొద్దనే వారు అధ్యక్షా. వాస్తవం కాదా, వారిని అడగండి. మానేరు ఒడ్డున ఉన్న ప్రాంతంలో కూడా నీళ్లు లేని మాట వాస్తవం.

కాని ఈరోజు అధ్యక్షా.. ఇందాక నేను రేవంత్‌రెడ్డిగారు చెప్పిన మాటని కూడా ఉటంకించి చెప్పాను. మళ్లా చెబుతున్నాను. ప్రపంచంలో ఏ తల్లయినా సరే, తెలిసి, తెలిసి తన పిల్లలకు విషం పెట్టదు. కేవలం కాంగ్రెస్ పార్టీ దుష్పరిపాలన వల్ల, వారి అసమర్థ విధానాల వల్ల కడుపులో పడ్డ బిడ్డకు గత్యంతరం లేని పరిస్థితుల్లో విషం నీళ్లు

తాగించింది మా నల్లగొండ తల్లి. ఇది వాస్తవమా, కాదా ఆలోచించమని చెప్పి నేను కోరుతున్నాను. చందమామ లాంటి పిల్లలు కాళ్లు, చేతులు వంకర్లు పోయి, నడుములు వంగిపోయి, వాళ్ల పనులు వాళ్లు చేసుకోలేని దుస్థితిలోకి నెట్టింది కాంగ్రెస్ పరిపాలన. పేద తల్లులు తమ బిడ్డలను మంచాలకు కట్టేసి పోవాల్సిన విషాద సన్నివేశాలను వారి కళ్లముందు ఆవిష్కరించింది కాంగ్రెస్ పరిపాలన.

చూడు చూడు నల్లగొండ, గుండె నిండా ఫ్లోరైడ్ బండ... అని పాటలు పాడుకునే దుస్థితి తెచ్చింది కాంగ్రెస్ పరిపాలన. బొక్కలు వంగి, బతుకులు కుంగిన మునుగోడు గోడు విన్నవాడెవడు లేడు. ఆఖరికి ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయిగారి టేబుల్ మీదకు ఒక ఫ్లోరైడ్ బాధితుడయిన అంశాల స్వామి అనే ఒక తమ్ముడిని తీసుకెళ్లి వడుకోబెట్టారు. ఆనాడు మా దుశ్చర్ల సత్యనారాయణగారు జలసాధన సమితి నడిపి, కాంగ్రెస్ దుష్పరిపాలన మీద వారు చేసిన పోరాటం ఈ సందర్భంగా గుర్తు చేసుకోక తప్పదు. ప్రధాన మంత్రిగారి దగ్గరకు పోయినా కాని పరిష్కారం దొరకలేదు. ఇది ఎవరు పెట్టిన శాపం అధ్యక్షా? ఎవరు చేసిన పాపం అధ్యక్షా ఇది? కాంగ్రెస్ పరిపాలన కాదా? పదిసార్లు వీళ్లకు ఓటేసిన పాపానికి ప్రజలకు వీళ్లిచ్చిన ఫలితం కాదా? నేను చెప్పేది తప్పా? తప్పని చెప్పమనండి అధ్యక్షా? ఎంత దుర్మార్గం? ఆ తల్లుల కడుపుకోతకి, ఆ పిల్లల కన్నీళ్లకు వీళ్ల పరిపాలన కారణం కాదా? కాదని ఈరోజు చేతులు దులుపుకుంటారా? దయచేసి ఆలోచించమని కోరుతున్నా. అంశాల స్వామి, పానుగంటి తిరుపతమ్మ ఎంతో మంది బిడ్డలను గోసపెట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా? నీళ్లమంత్రిగా ఉన్నా గుక్కెడు నీళ్లివ్వలేది దుస్థితి ఆనాడు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులది. కాంగ్రెస్ నాయకుల దుష్పరిపాలన కాదా అధ్యక్షా ఇది?

ఇంతకుముందు రేవంత్‌రెడ్డి గారి మాటలను నేను చెప్పాను. ఆనాడు కాంగ్రెస్ పరిపాలనలో వీళ్లు నల్లగొండ జిల్లాను మానవరహిత జిల్లాగా మార్చే పనిచేస్తే, పరిపాలన అందిస్తే, మేము ఈరోజు ఫ్లోరైడ్ రహిత జిల్లాగా దాన్ని చేసినామని కేంద్ర ప్రభుత్వమే కేసీఆర్‌గారి నాయకత్వానికి కితాబిచ్చిన మాట వాస్తవమా, కాదా అని నేను అడుగుతున్నా. నల్లగొండ జిల్లా ప్రజలను ఆలోచించి, తీర్పు ఇవ్వమని నేను కోరతాఉన్నా అధ్యక్షా. మిషన్ భగీరథ పంతం- ఫ్లోరైడ్ భూతం అంతం. విషం నీళ్ల నుంచి విమోచనం. ఐదేళ్లలో మేం చేసిన పని మీరు అరవై ఏళ్లలో ఎందుకు చేయలేకపోయిన్రు? ఇవ్వాళ ఒకాయన మాట్లాడుతున్నాడు బయట- ఒక్క ఛాన్సియ్యండి, ఒక్క ఛాన్సియ్యండి అని. ఒక్క ఛాన్సా అధ్యక్షా? వీళ్లకు పది ఛాన్సులిచ్చారు. ఇక్కడనే కాదు. ఢిల్లీలో కూడా ఇచ్చారు. ఇక్కడ పది ఛాన్సులు, అక్కడ పదిహేను ఛాన్సులిచ్చినా, ఏమీ చేయలేని అసమర్థులు మళ్లీ ఏదో కావాలి, ఆకాశంలోంచి నిన్ననే ఊడిపడ్డం, మేమిప్పుడే కొత్తగా పుట్టాం అంటే, అట్ల ఎవరు నమ్మరు సార్. పక్క పార్టీనుండి తెచ్చుకుని, అధ్యక్షుణ్ణి చేసుకుంటే, కొత్త సీసాలో పాత సారాలాగా, విషయం మాత్రం గదే తప్ప ఏం మారలేదు అధ్యక్షా.

ఇంటింటికి నల్లాపెట్టి, నీళ్లియ్యకపోతే ఓట్లడగనని చెప్పే దమ్మున్న నాయకుడు భారతదేశంలో ఒక్క కేసీఆర్ తప్ప ఎవరన్నా ఉన్నారా అని ఆలోచించమని చెప్పి నేను కోరతాఉన్నా. ఎన్నడన్నా ఒక్క కాంగ్రెస్ నాయకుడు ఆ తెగువ చూపిండా అని నేను అడుగుతా ఉన్నా. ఆ తెగువ చూపెడితే ఎప్పుడో తెలంగాణ వస్తుండె అధ్యక్షా. ఇవ్వాళ కొండ,కోనల్లోని తాండాలు, గోండు గూడేల్లో గోదావరి పరవళ్లు తొక్కుతా ఉంది. గమ్యాన్ని ముద్దాడిన మిషన్ భగీరథక ఇవన్నీ కూడా సజీవ సాక్ష్యాలు. బంజారాహిల్స్‌లో ఉండే మా భట్టన్న ఏ నీళ్లు తాగుతున్నాడో, ఈరోజు ఖమ్మం జిల్లా మధిరలో ఉన్న బంజారా తాండాలో ఉన్న ఆ గిరిజన బిడ్డలు కూడా అవే నీళ్లు తాగుతున్నారనే విషయాన్ని వారు గుర్తించకపోవచ్చు.కాని ప్రజలు గుర్తిస్తా ఉన్నారు కాబట్టే, ముఖ్యమంత్రిగారిని ఇవ్వాళ అభినందిస్తా ఉన్నారు. తాగునీటిని కూడా ప్రజల ప్రాథమిక హక్కుగా గుర్తించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అధ్యక్షా.

నాకు బాగా గుర్తుంది అధ్యక్షా. ఈ మిషన్ భగీరథ కార్యక్రమం ప్రారంభమైనప్పుడు నేను అప్పుడు పంచాయత్‌రాజ్‌లో రూరల్ వాటర్ సప్లై మినిస్టర్‌గా ఉన్నాను. అప్పుడు మొట్టమొదటిసారి మమ్మల్ని ముఖ్యమంత్రిగారు పిలిచినారు. వారు మాతో ఏమన్నారంటే నేను ఒక శాసన సభ్యుడిగా సిద్దిపేటలో 1995లోనే ఎల్ఎండి నుండి నీళ్ల తీసుకొచ్చి ఇంటింటికి నీళ్లిచ్చాను. 65 కిలోమీటర్ల దూరం నుండి నీళ్లు తీసుకొచ్చి, పెద్ద ప్రాజెక్టు చేసినం. ముఖ్యమంత్రిగారి నియోజక వర్గంలోనే నీళ్లు లేనప్పుడు నేను ఆ పని చేసిన. మరి అదే పని ఇప్పుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రమంతా చెయ్యాలనుకుంటున్నా. నాకు ఆ సబ్జెక్టు మొత్తం తెలుసు. ఈ పనంతా రెండు,మూడేళ్లలో చెయ్యాలని మాతో చెప్పారు. నా పక్కన మా ఈఎన్‌సి ఉన్నారు. ఆయన పేరు సురేందర్ రెడ్డి. ఆయనది పామాపురం అనే ఊరు. వనపర్తి జిల్లా. ఆయన అప్పటికే గుడ్లలో నీళ్లు కుక్కుకుంటున్నాడు. నాకు అర్థం కాలే. ఎందుకబ్బా ఈయన ఇట్లా సంతోషంతో ఏడుస్తున్నడా, బాధతో ఏడుస్తున్నాడా అనేది అర్థం కాలేదు. ముఖ్యమంత్రిగారున్నంత సేపు ఆయన ఏం మాట్లాడలేదు. ఆ తరువాత ఆయన నన్ను మెల్లగా పక్కకు తీసుకుపోయాడు. సార్ మీకు నేను దండం పెడతా. మా డిపార్టుమెంటుకి సంవత్సరానికి నాలుగు వందల కోట్లకి మించిన పనులు చేసిన సత్తా లేదు. మమ్మల్ని అట్లా తయారుచేసిర్రు. మాకు గింత పెద్ద ప్రాజెక్టు అప్పజెప్పితే మేము ఏడికెల్లి చేస్తాము. అది కూడా మూడేళ్లలో చేయాలంటున్నారు ముఖ్యమంత్రిగారు. ఎట్లయితది సార్ ఇది? ఇది అసాధ్యం సార్ అన్నాడు. నేను మెల్లగపోయి ముఖ్యమంత్రిగారికి చెప్పాను– మా ఈఎన్‌సీగారు భయపడుతున్నారు సార్, సాధ్యం కాదేమో అంటున్నాడు. మీకేమో గుండె ధైర్యం ఎక్కువ, ఏం చెయ్యమంటారు సార్, అంటే ఇంజనీర్ ప్రశాంత్‌రెడ్డిగారిని, నన్ను పిలిచి, మీరు, మంత్రిగారు, ఈఎన్‌సీగారు మొత్తం ఒక 10,15 మంది బృందం బయలుదేరి వెళ్లండి, సిద్దిపేట చూడండి, తరువాత గుజరాత్‌లో వాళ్లేదో చేశారట, ప్రధానమంత్రిగారు ఉత్తరం రాశారు. అక్కడికి కూడా వెళ్లి, మాట్లాడి రండి అన్నారు. అప్పుడు మేము సిద్దిపేట, కోమటిబండ అంతా తిరిగి, చూశాము. తరువాత గుజరాత్ కూడా పోయాము. గుజరాత్‌లో అధికారులతో మీటింగులు జరిగాయి. అక్కడ మంచి నీళ్లకు సంబంధించి ఒక అథారిటీ ఉంది. మేము కూడా గుజరాత్‌లో ఏముంది, ఏం జరిగింది, ఏం లేదు అంతా చూశాము. వాస్తవం ఏందంటే అంతా డొల్ల. గుజరాత్ మోడల్ అంటేనే డొల్ల. పైన పటారం, లోన లొటారం.

అక్కడ చూస్తే ఏముంది అధ్యక్షా? 70 శాతం గ్రామాలకు నీళ్లిచ్చామన్నారు. నీళ్లు కూడా ఎక్కడిదాకా ఇచ్చారు? ట్యాంకుల దాకా ఇచ్చారు తప్ప, నల్లా పెట్టింది లేదు, నీళ్లిచ్చింది లేదు, ఏం లేదు. ఓ డబ్బా తప్ప ఏం లేదు. అక్కడ ఇంజనీర్లు ఛీఫ్ ఇంజనీర్లతో మాట్లాడుతున్నాము. మీరు ఎట్లా చేశారు, what are the learnings, మీరు చేసిన తప్పులేంది, ఏం నేర్చుకోవాలి, ఎట్ల చెయ్యాలని అడిగినాము. ఒక సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ అడిగాడు– మీరు ఎన్ని రోజుల్లో చేద్దామనుకుంటున్నారు అని. మా ముఖ్యమంత్రిగారేమో మూడేళ్లలో చెయ్యాలంటున్నారు, కచ్చితంగా చెయ్యాలి, అసెంబ్లీలో మాట కూడా ఇచ్చారు, మూడేళ్లలో మేము చేసి, ఓట్లు కూడా అడగమన్నారు అని మేము చెప్పాము. ఆయన మా మొహం మీదనే నవ్విండు అధ్యక్షా. 12 ఏండ్లయింది ఇక్కడ ప్రారంభమై. ఇక్కడ పనిచేసిన మా ముఖ్యమంత్రి నేడు దేశానికి ప్రధాన మంత్రి అయిండు. మీకు కోరికలు ఎక్కువున్నట్లుంది, మీకు స్పీడు ఎక్కువున్నట్లుంది, over ambitious and over confident గా ఉన్నారు మీరు. ఇది అయ్యే పని కాదు అని నవ్వి, పంపించేశాడు.

అట్లాంటిది ఈరోజు కేంద్రప్రభుత్వంలోని జల వనరుల శాఖ మంత్రి, ఆయన పేరు షెకావత్. వారు పార్లమెంటులో లేచి, చెప్పాడు అధ్యక్షా. ఏం చెప్పిండు?

ఉర్దూలో... తెలంగాణ రాజ్‌మే హమారీ సర్కార్ నహీ హై, హమారీ పార్టీ వహా నహీ చలా రహీ హై.. బట్ మై తెలంగాణ కో అభినందన్ దేతా హూ.. పూరే భారత్ మే ఆజ్ తెలంగాణ పహలీ రాజ్ హై జో హర్ ఘర్ కో జల్ దే రహా హై... అని చెప్పి, పెకావత్ గారు స్వయంగా, ఆయన చెప్పక తప్పని అనివార్య పరిస్థితి వచ్చింది.

(ప్రతిపక్ష సభ్యులని ఉద్దేశిస్తూ) వారికి విశ్వాసం లేదు అధ్యక్షా. వినే ఓపిక కూడా లేదు అధ్యక్షా. కాని వాస్తవం ఏమిటంటే మా ముఖ్యమంత్రిగారికి ఆత్మస్థైర్యం ఎక్కువ, ధైర్యం ఎక్కువ. వారికి నిజంగా కూడా దేవుడి ఆశీర్వాదం ఉంది. అందుకే ఆయన ఏదనుకుంటే అది జరుగుతుంది. ఒక్కటి మాత్రం పక్కా గా చెబుతున్నాను. ప్రజలకు ఇంటింటికి నీళ్లు తాగిపిచ్చాము అధ్యక్షా. మా భట్టన్నా, శ్రీధరన్నా, మా సీతక్క ఏమనుకున్నా పక్కాగా చెబుతున్నాను ప్రజలకు నీళ్లు తాగిచ్చినం, ప్రతిపక్షాలకు మూడు చెరువుల నీళ్లు తాగిస్తాం, మూడవసారి మళ్లీ కచ్చితంగా, తప్పకుండా కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా అక్కడ కూర్చుంటారు. మీరు అక్కడ ఉంటరో, లేదో మీరు చూసుకోండి.నేను చెప్పలేదు. ఇంకా ఘోరం ఏందంటే పాపం, ప్రజల్లో గెలిచొచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇక్కడున్నారు. ఓడిపోయినోళ్లందరూ అక్కడ మీటింగు పెట్టుకుని, ఏదో చేస్తున్నారట. ఏం చేస్తున్నారో కొద్దిగా అది కూడా తెలుసుకోండి. ఏదో గూడుపుఠాణి జరుగుతోందట.

ఇవ్వాళ కొండా, కోనల్లోని తాండాలు, గోండు గూడేల్లో గోదావరి వరవళ్ల గమ్యాన్ని ముద్దాడిన మిషన్ భగీరథకు సజీవ సాక్ష్యాలు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అనే ఒక అద్భుతమైన యజ్ఞంలో పనిచేసిన మా ఇంజనీర్లకు, వేలాది కార్మికులకు, ఈ ప్రాజెక్టులో పనిచేసిన ప్రతి ఒక్కరికి అందరికీ నేను హృదయపూర్వకంగా, రాష్ట్రప్రజల తరపున, రాష్ట్రశాసన సభ తరపున సెల్యూట్ చేస్తున్నా అధ్యక్షా. ఎందుకంటే దేశానికి ఒక స్ఫూర్తివంతమైన ప్రాజెక్టునందించి, ఆనాటి కాంగ్రెస్ దుష్పరిపాలన.....

సరే అధ్యక్షా. ఈ రోజు మేము చెప్పేది ఒకటే అధ్యక్షా. రూ.44 వేల కోట్లతో మిషన్ భగీరథ పథకాన్ని తీసుకున్నాం. గ్రామాల్లో వంద ఎల్‌పిసిడీల నీళ్లిస్తున్నాం, మున్సిపాలిటీల్లో 130 ఎల్‌పిసిడీలు నీళ్లిస్తున్నాం, మున్సిపల్ కార్పొరేషన్‌లో 150 ఎల్‌పిసిడీల నీళ్లిస్తున్నాం అధ్యక్షా. నాడు, నేడు అని చెప్పాల్సివస్తే, చెప్పాలి అధ్యక్షా. ఎందుకంటే కాంగ్రెస్ పరిపాలనలో ఏముండె, మా పరిపాలనలో నీళ్ల పరిస్థితి ఏంటి అనేది చెప్పాలి. ఆనాడు కాంగ్రెస్ పరిపాలనలో, ఐదు దశాబ్దాల కాంగ్రెస్, ఒకరోజు, రెండు రోజులు కాదు. 50 ఏళ్లు పనిచేసిన కాంగ్రెస్ పరిపాలనలో మొత్తం రాష్ట్రంలో ఇచ్చిన తాగునీటి నల్లా కనెక్షన్లు, అంటే జనావాసాల సంఖ్య 4035.

4.50 సా. | ప్రస్తుతం 24వేల జనావాసాలకు ఇస్తున్నాము. అంటే వారు నాలుగు వేలు ఇస్తే మా ప్రభుత్వం 24వేల జనావాసాలకు తాగునీటి నల్లాకలెక్షను ఇచ్చింది. ఆనాడు కాంగ్రెస్ పరిపాలనలో ఫ్లోరైడ్ రక్కసితో తల్లడిల్లిన పల్లెలు 1174, నేడు ఒక్క పల్లె కూడా ఆ విధంగా లేదు. గతంలో తెలంగాణలో 18శాతం కూడా నల్లా కనెక్షను లేకుండె. నేడు వందశాతం అయ్యాయి. 60 సంవత్సరాలలో మేము అధికారంలోకి రాకముందు గ్రామాలలో 17వేల నీళ్లట్యాంకులు కడితే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తొమ్మిదేళ్లల్లో 37వేలనీళ్ల ట్యాంకులకు ఆ సంఖ్యను చేర్చాము. గతంలో తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 24,500కిలోమీటర్ల వాటర్ పైప్‌లైన్ ఉంటే నేడు లక్షా యాభై వేల కిలోమీటర్ల పైప్‌లైన్ ఉన్నది. కేంద్రప్రభుత్వం 2024వరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ జల్ పూర్తి చేస్తామంటే తెలంగాణ రాష్ట్రప్రభుత్వం 2019నాటికే ఆ లక్ష్యాన్ని చేరుకున్నాము. ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సస్టేనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్‌లో అత్యంత కీలకమైన సురక్షిత త్రాగునీటి సరఫరాను తెలంగాణ అందుకుంది. ఈ విషయాలను గర్వంగా చెప్పుకోవాలి కానీ, మా గౌరవ భట్టి విక్రమార్కగారికి మరియు ఇతర సోదరులకు దీనికి కూడా బేషజం అడ్డువస్తోంది. మా మిత్రులు హౌసింగ్ శాఖ

మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. హౌసింగ్ గురించి మిత్రులు ఎవరైనా మాట్లాడుతారనుకున్నాను ఎందుకో మాట్లాడలేదు. అయినా చెప్పకతప్పదు,ఎందుకంటే గోరేటి వెంకన్న ఒక మంచి పాట రాశారు. గల్లీ చిన్నది, గరీబోళ్ల కథ పెద్దది, వారు ఉన్న ఇళ్లు కిల్లికొట్టు కన్న చిన్నది అంటూ ఒక మంచి పాట పాడారు. అది కాంగ్రెస్ పరిపాలన చూసిన తర్వాత వాళ్లు కట్టిన డబ్బా ఇళ్లను చూసిన తర్వాత సహజంగానే ప్రజాకవులు అలాంటిపాటలే రాస్తారు.

అధ్యక్షా, వాళ్లు కట్టిన డబ్బా ఇండ్లకు మా ప్రభుత్వం కట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు పోలికలేదు. తమరి నియోజకవర్గానికి నేను స్వయంగా వచ్చాను. స్పీకర్‌గారి నియోజకవర్గమైన బాన్సువాడలో ఒకట్రెండు కాదు, పన్నెండువేల ఇండ్లను నిర్మించి ప్రజలకు అందించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాట్లాడితే ఇందిరమ్మ ఇండ్లని అంటుంటారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నిర్మించిన ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు - ఏడు ఇందిరమ్మ ఇండ్లతో సమానం. ఇది వాస్తవం కాదా? తమరి నియోజకవర్గంలో పన్నెండువేల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కట్టించారంటే ఇందిరమ్మ ఇండ్లతో పోలిస్తే సుమారు 85 వేల ఇందిరమ్మ ఇండ్లతో సమానం. ఇది ప్రగతి కాదా, ఇది సాధించిన విజయం కాదా? రాష్ట్ర వ్యాప్తంగా 2,28,700డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయి. ఇందాక భట్టిగారు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఎక్కడున్నాయంటే శ్రీనివాస్‌యాదవ్‌గారు ఇప్పటికే సమాధానం చెప్పారు. ఆగష్టు, 15వతేదీ నుండి ఆ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాము. మరో రెండు,మూడు నెలలు ఆ కార్యక్రమాన్ని కొనసాగిస్తాము. మొత్తం లక్ష ఇండ్లు పేదలకు పంచి ఇస్తాము. రాష్ట్రవ్యాప్తంగా కూడా పురోగతిలో ఉన్నాయి. గ్రామగ్రామాలల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి. తర్వలోనే ప్రతిపక్షాల ఆశల మీద నీళ్లు చల్లుతూ గృహలక్ష్మీ కార్యక్రమాన్ని ప్రారంభించుకోబోతున్నాము. తప్పకుండా ఆ కార్యక్రమాన్ని కూడా పూర్తి చేస్తాము. 60సంవత్సరాలు పరిపాలన చేసిన వాళ్లు కనీసం ఇలాంటి కార్యక్రమాన్ని చేయాలన్న కల్పననైనా చేశారా? ఇలాంటి పని చేయాలనే ఆలోచన ఏమైనా చేశారా? చేయకుండా అభాండాలు వేసే ప్రయత్నం చేస్తారు.

పల్లె ప్రగతిలో హౌసింగ్ ఒక వైపు ఉంటే, పట్టణ ప్రగతి గురించి కూడా ఒక్క మాట చెప్పాలి. దేశానికి పల్లెలు పట్టుకొమ్మలైతే, పట్టణాలు మాత్రం ఆర్థిక అభివృద్ధి కేంద్రాలు, ఆర్థిక ఇంజన్లుగా ఉన్నాయి. ఆ విషయాన్ని గుర్తించి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు మున్సిపాలిటీలల్లో కూడా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశారు. మా మీద అభాండాలు వేసే ప్రయత్నం ప్రతిపక్షాలు చేస్తాయని మాకు తెలుసు. అందుకే నేను లెక్కలు తెప్పించుకున్నాను. మేము ఎక్కడా పక్షపాతం కానీ, వివక్ష కానీ చూపలేదు. ఇప్పటివరకు రూ.25కోట్లు మధిర మున్సిపాలిటీకి కేటాయించడం జరిగింది. మంథని మున్సిపాలిటీకి రూ.15కోట్లు కేటాయించడం జరిగింది. మంథని గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు, శ్రీధర్‌బాబుగారు మంత్రిగా ఉన్నప్పుడు కూడా అన్ని నిధులు ఇవ్వలేదు, ఆ విషయం కాదంటే వారినే చెప్పమనండీ, నేను దేనికంటే దానికి సిద్ధం. సంగారెడ్డి రూ.50కోట్లు, సదాశివపేటకు రూ.55కోట్లు, దుబ్బాకకు రూ.30కోట్లు, జమ్మికుంటకు రూ.40కోట్లు, హుజూరాబాద్‌కు రూ.40కోట్లు ఈ లెక్కలన్నీ కేవలం TUFIDC నుంచి ఇచ్చిన నిధులు. ఇవి కాకుండా పట్టణ ప్రగతి కార్యక్రమం క్రింద ఇచ్చిన నిధుల వివరాలను తీసుకుంటే మధిరకు పదికోట్ల పన్నెండు లక్షల రూపాయలు, మంథనికి నాలుగు కోట్ల డెబ్భై మూడు లక్షల రూపాయలు, సంగారెడ్డికి ఇరవై ఐదు కోట్ల రెండు లక్షల రూపాయలు, సదాశివపేటకు పన్నెండు కోట్ల తొంభై మూడు లక్షల రూపాయలు, దుబ్బాకకు తొమ్మిది కోట్ల డెబ్భై నాలుగు లక్షల రూపాయలు, జమ్మికుంటకు పదమూడు కోట్ల ముప్పై రెండు లక్షల రూపాయలు, హుజూరాబాద్‌కు పద్నాలుగు కోట్ల ఇరవై అయిదు లక్షల రూపాయలు ఇవన్నీ సాధికార లెక్కలు. కాదంటే వారిని చెప్పమని నేను అడుగుతున్నాను. వారి హయాంలో మేము కూడా ఎమ్మెల్యేలుగా ఉన్నాము. 2009వ

సంవత్సరం నుంచి 2014వ సంవత్సరం వరకు ఇదే శాసనసభలో నేను కూడా ఎమ్మెల్యేగా ఉన్నాను. గతంలో సిరిసిల్ల మున్సిపాలిటీలో .. అది నిత్య కృత్యం. గతంలో మూడు నెలలకొసారి కార్మికులకు జీతాలు వచ్చేవి. మున్సిపల్ కార్మికులకు, శానిటేషన్ సిబ్బందికి రెక్కాడితేకానీ డొక్కాడని జీవులకు మూడు నెలలకొకాసారి జీతాలు ఇచ్చేవారు. మళ్లీ ఆ కార్మికులు టెంట్ వేసి లొల్లి పెట్టి ధర్నా చేసేవరకు నిధులు విడుదల కాకపోయేది. నేడు ఆ ప్రతిపక్షాల వాళ్లు వచ్చి రకరకాలుగా మాట్లాడుతున్నారు. మా గంగుల కమలాకర్‌గారు నవ్వుతున్నారు. ఆయన కార్పోరేటర్‌గా గెలిచి నేడు మంత్రి స్థాయికి వచ్చిన నాయకుడు. క్షేత్రస్థాయిలో, మున్సిపాలిటీలో ఎలాంటి కష్టాలుంటాయో ఆయనకు తెలుసు. గతంలో కాంగ్రెస్ పరిపాలనలో మున్సిపాలిటీలకు నిధులు రాకుండా ఉండేవి. వాస్తవం కాదంటే వాళ్లను చెప్పమనండీ, లెక్కలుంటే ఇవ్వమనండి, I will correct myself. మన ప్రభుత్వంలో మనం ఎంత పెద్దమొత్తున నిధులు కేటాయిస్తున్నామంటే ప్రతిపక్ష మిత్రులకే కాదు మీకు కూడా కొంత చెప్పే ప్రయత్నం చేస్తాను. మొత్తంగా పురపాలక శాఖ ఆధ్వర్యంలో ఈ పది సంవత్సరాలల్లో..... భట్టిగారూ నేను సిన్సియర్‌గా కోరుతున్నాను. (సంబంధిత పుస్తకాన్ని చూపిస్తూ) అన్నా దయచేసి ఇప్పుడు కాకపోయినా కొన్ని రోజులకైనా ప్రశాంతంగా ఈ పుస్తకం మొత్తం చదవండీ, ఏమైనా తప్పులు ఉంటే మాకు చెప్పండి. నిజంగా సిన్సియర్‌గా తయారు చేశాము. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత పది సంవత్సరాలల్లో పురపాలక శాఖ ద్వారా ఏమేమి కార్యక్రమాలు చేశాము ఎంత ఖర్చు పెట్టామని చెప్పాను. అదే ఖర్చును నేను క్లుప్తంగా చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను.

2014వ సంవత్సరం నుంచి 2023వ సంవత్సరం మధ్యన పురపాలక శాఖ ద్వారా పట్టణాలలో హైదరాబాద్‌తో సహా కలిపి రూ.1,21,294కోట్లు ఖర్చు చేశాము. పర్సెంటేజ్ గురించి కూడా ప్రతిపక్షాలు మాట్లాడుతారు కాబట్టి ఇవన్నీ చెబుతున్నాను. 2004వ సంవత్సరం నుంచి 2014వ సంవత్సరం వరకు కాంగ్రెస్ పరిపాలనలో ఆ పదేళ్లల్లో మున్సిపాలిటీల మీద చేసిన ఖర్చు రూ.26,211కోట్లు, మా ప్రభుత్వం పదేళ్లల్లో చేసిన ఖర్చు రూ.1,21,294కోట్లు అంటే 462శాతం ఎక్కువ. మొత్తం నిధులు మేమే ఇచ్చామని కొంతమంది ప్రతిపక్షనాయకులు చెప్పుకుంటారు. వాళ్ల నిధులతోనే దేశం నడుస్తుందనే ధోరణిలో కొంత మంది ఉంటారు. కేంద్రం మిథ్య అని ఎన్‌టిరామారావుగారు అప్పుడెప్పుడో చెప్పారు. నిజంగాకూడా అనక తప్పదు. కేంద్రమంటే ఏమిటి? రాష్ట్రాల సమాహారమే కేంద్రం. కేంద్రమనేది ప్రత్యేకంగా ఉంటుందా? కానీ ప్రతిపక్షాలవారు మాట్లాడే మాటలు ఏ విధంగా ఉంటాయంటే ఏదో కేంద్రం మొత్తం దయదలచి ఇస్తేనే ఇక్కడ రాష్ట్రాలు బ్రతుకుతున్నట్లు, లేకపోతే కొంప కొల్లేరు అయిపోయినట్లు మాట్లాడుతారు. మా ప్రభుత్వం పదేళ్లల్లో చేసిన ఖర్చు రూ.1,21,294కోట్ల ఖర్చులో కేంద్రం నుంచి వచ్చింది కేవలం రూ.9,934కోట్లు మాత్రమే. రాష్ట్రప్రభుత్వం తన సొంత నిధులతో ఖర్చు చేసిన భారీ మొత్తం రూ.1,11,360కోట్లు. దయచేసి మిత్రులు నోట్ చేసుకోవాలని నేను కోరుతున్నాను. ఇందాక భట్టిగారు కొన్ని ఫోటోలను చూపెట్టారు కాబట్టి మళ్లీ కొన్ని నేను చూపెడతాను. (సంబంధిత ఫోటోను చూపిస్తూ) ఇది పట్టణ ప్రగతి కార్యక్రమానికి సంబంధించిన ఫోటో. గౌరవ శాసన సభ్యులందరికి దాదాపుగా అందరికి కూడా మున్సిపాలిటీలు ఉన్నాయి. (సంబంధిత ఫోటోను చూపిస్తూ) ఇది పద్మావతి కాలనీ పార్కు మహబూబ్‌నగర్ పట్టణంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌గారి నియోజకవర్గంలోనిది. (సంబంధిత ఫోటోను చూపిస్తూ) ఇది కూడా వారి నియోజకవర్గమే ఇది ఆధునికంగా మేము నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్. (సంబంధిత ఫోటోను చూపిస్తూ) ఇది ఖమ్మం కార్పోరేషన్‌లో మంత్రి పువ్వాడ అజయ్‌గారి నాయకత్వంలో భట్టిగారు మీ జిల్లాలో నిర్మాణం చేసిన ఇంటిగ్రెటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్. (సంబంధిత ఫోటోను చూపిస్తూ) ఇది ఇక్కడే బోడుప్పల్‌లో నిర్మాణం చేసిన ఓపెన్ జిమ్ మా మంత్రి

మల్లారెడ్డిగారి నియోజకవర్గంలోనిది. (సంబంధిత ఫోటోను చూపిస్తూ) రాష్ట్రమొత్తంగా ఈ విధంగా ఆధునికమైన వాహనాలు స్వచ్ఛ ఆటో టిప్పర్లు ప్రతి మున్సిపాలిటీకి ఇచ్చాము. కొన్ని మున్సిపాలిటీలల్లో ఇంకా కావాలి అంటే ట్రాక్టర్లు కూడా ఇచ్చాము. నేడు ధనికులు, పెద్దలు సంపన్నులు బెంజ్ కారులో తిరుగుతారు. మేము భారత్ బెంజ్ అనే కంపెనీతో మాట్లాడి చెత్తసేకరణకు కూడా వాళ్ల వాహనాలే పెట్టాము. నేడు బెంజ్ వాహనాలలో చెత్తను హైదరాబాద్ సేకరిస్తున్నాము కావాలంటే మీరందరూ (సంబంధిత ఫోటోను చూపిస్తూ) ఆ ఫోటోను చూడవచ్చు. (సంబంధిత ఫోటోను చూపిస్తూ) ఇవన్నీ భారత్‌బెంజ్ వాహనాలు. (సంబంధిత ఫోటోను చూపిస్తూ) మధిర, మంథని, దుబ్బాకతో సహా ప్రతి మున్సిపాలిటీలలో మేము కడుతున్న Faecal Sludge Treatment Plant ను మీరు చూడవచ్చు. ఎక్కడైనా ఏమైనా అనుమానాలు ఉంటే మమ్మల్ని అడగవచ్చు. గత సంవత్సరం ఆక్టోబర్-2 గాంధీజయంతి కల్లా రాష్ట్రవ్యాప్తంగా వేలాది టాయిలెట్లను నిర్మించడం జరిగింది. Animal birth control centersను కట్టాము. ఎందుకంటే విశ్వనగరాలు కావాలి, నాగరికంగా మున్సిపాలిటీలుండాలంటే వీధి కుక్కల సంగతి కూడా చూడాలి. (సంబంధిత ఫోటోను చూపిస్తూ) ఇది సంగారెడ్డి మున్సిపాలిటీ Animal birth control center. అన్ని మున్సిపాలిటీలల్లో కూడా పెట్టబోతున్నాము.

5.00 సా. మా కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ గారు కూడా ఇక్కడే ఉన్నారు. TUFIDC (Telangana Urban Finance Infrastructure Development Corporation Limited) అనే ఒక సంస్థను పెట్టాం. ఆ సంస్థను పెట్టడానికి ఒకటే ఒక కారణం, ఇప్పటిదాకా రూ.7,800కోట్లు ఆ సంస్థ ద్వారా కేటాయించాం. దాని వల్ల వచ్చిన అభివృద్ధి ఇది. ఇవ్వాళ మీరు ఏ పట్టణాలకు వెళ్లండి, బ్రహ్మాండమైన median, బ్రహ్మాండమైన గ్రీనరి ఇవన్నీ కూడా విస్తరించిన రహదారులు. ఇవన్నీ సంకేతాలు కావా సార్ అభివృద్ధికి.

ఇటు చూడండి సార్. (అందుకు సంబంధించిన ఛాయా చిత్రాలను సభలో ప్రదర్శిస్తూ వివరించారు) మా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్థన్‌రెడ్డి గారు అర్బన్ మిషన్ కాకతీయ క్రింద డెవలప్ చేసిన ట్యాంక్‌బండ్. ఎంత అద్భుతంగా ఉన్నదో ఒకసారి చూడవచ్చు మీరందరు. ఇంత చక్కటి డెవలప్‌మెంట్ నాగర్‌కర్నూల్‌లో గతంలో ఉండెనా సార్? ఇది నల్గొండలో సార్. ఎమ్మెల్యే మా భూపాల్ రెడ్డి గారు... ఒకసారి సిఎం గారు స్వయంగా వెళ్లి చూసి, చూసిన తర్వాత మమ్మల్ని మందలించి, డబ్బులిచ్చి డెవలప్‌మెంట్ చేయిస్తే ఇదీ నల్గొండ. గతంలో ఇదే నల్గొండ నుంచి వారు ప్రాతినిధ్యం వహించారు కాని పట్టించుకోలేదు. ఇవ్వాళ మా భూపాల్‌రెడ్డి గారి నాయకత్వంలో చక్కగా అద్భుతమైన డెవలప్‌మెంట్ అక్కడ రహదారుల విస్తరణ కార్యక్రమంలో భాగంగా TUFIDCలో కనబడుతోంది. ఇది మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం. ఇక్కడ బ్రహ్మాండమైన జంక్షన్ డెవలప్‌మెంట్ సార్. ఇది భూత్పూర్. చిన్న మున్సిపాలిటీ. మహబూబ్‌నగర్ పక్కనే ఆళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యే గారు అక్కడి నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. వారి నేతృత్వంలో భూత్పూర్‌లో medianలు, బ్రహ్మాండమైన రహదారులు.

సార్ ఇది సత్తుపల్లి. మా వెంకటవీరయ్య ఎమ్మెల్యే గారి నాయకత్వంలో బ్రహ్మాండంగా కొత్త మున్సిపల్ కార్యాలయాన్ని కట్టుకున్నాం. చాలా చక్కగా బ్రహ్మాండమైన వసతులు, హంగులతో నిర్మాణం చేసుకున్నాం. ఇది మరిపెడ. మా రెడ్యానాయక్ గారి నియోజకవర్గంలో కొత్త ఇండోర్ స్పోర్ట్ కాంప్లెక్స్ కట్టుకున్నాం. చక్కగా దానిమీద పి.వి. సింధు గారి ఫొటో కూడా పెట్టుకున్నాం. ఇది మా కామారెడ్డిలో గంప గోవర్ధన్ గారి నేతృత్వంలో కట్టిన కొత్త ఆడిటోరియం. చక్కటి ఆడిటోరియం. ఇది కూడా TUFIDC లో కట్టినాం. ఇవన్నీ asset creation కాదా? ఇదంతా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కాదా?

ఇవి భవిష్యత్తు తరాల కోసం మేము కట్టిన ఆస్తులు కావా? ఇవన్నీ ఏమి లేనట్లు..... ఇది తొర్రూరు. మంత్రి దయాకర్‌రావు గారి నియోజకవర్గంలోని తొర్రూర్‌లో కట్టిన పిల్లల పార్కు. ఇది నారాయణపేట. మా రాజేందర్ రెడ్డి గారు పిలిస్తే నేనే పోయాను. ఇది అక్కడ కట్టిన Lake Front development. ఇది కూడా TUFIDC లో మా రాజేందరన్న కట్టించిన మంచి, బ్రహ్మాండమైన ట్యాంక్‌బండ్. ఇది ధర్మపురిలో మా మంత్రి ఈశ్వరన్న TUFIDC లో కట్టించిన వైకుంఠధామం. ఇంత చక్కటి కార్యక్రమం స్వయంగా మంత్రి గారే చేశారు. రాజేందర్ గారి నియోజకవర్గంలోని జమ్మికుంటలో TUFIDC లో డెవలప్ చేసిన పార్కు.

ఇది నర్సంపేట మున్సిపాలిటీలో మా పెద్ది సుదర్శన్‌రెడ్డి గారి నియోజకవర్గంలో బ్రహ్మాండమైన central median development రహదారుల విస్తరణలో భాగంగా చేసిన కార్యక్రమం. ఇది మధిరలో అధ్యక్షా. వారు పొద్దున అండర్ గ్రౌండ్ డ్రైనేజి గురించి మాట్లాడారు. మధిరలో ఆనాడు వారి ప్రభుత్వంలో డ్రైనేజీలు వారు కట్టించక పోయినా, కొత్తగా TUFIDC లో డబ్బులతో కట్టించింది కేసీఆర్ గారి ప్రభుత్వమని కనీసం గుర్తించాలని వారిని నేను కోరుతున్నాను. సూర్యాపేటలో మా మంత్రి గారి నేతృత్వంలో అక్కడ బ్రహ్మాండమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం జరుగుతోంది. దానికి సంబంధించిన మొత్తం అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం 80 కోట్ల పైచిలుకు రూపాయలతో మంత్రి గారి నేతృత్వంలో అక్కడ జరుగుతోంది. ఇది జనగామలో మా గౌరవ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గారి నేతృత్వంలో జనగామ జిల్లా కేంద్రం అయిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి. ఇదిగో ఇది కూడా మీరు చూడవచ్చు.

ఇక బాన్సువాడ గురించైతే నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు సార్. మీరే బ్యాటరీ కారులో తిరుగుతున్నారు. గల్లీ గల్లీకి పోయి అన్ని మీరే చూసి మాకు ఫోన్ చేసి మరీ ఆదేశిస్తున్నారు. అక్కడ కూడా అద్భుతంగా బాన్సువాడ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటైంది. మున్సిపాలిటీ నుంచి ఇవ్వాళ అద్భుతమైన బాటలో ముందుకు పోతోంది. ఇది నల్గొండ అధ్యక్షా. నల్గొండకు వెల్కమ్ చెప్పే కేంద్రం. అక్కడ ముగ్గురు మహానుభావుల విగ్రహాలుంటాయి. అంబేద్కర్ గారు, జగ్జీవన్‌రామ్ గారు, గౌతమబుద్ధుడు. మా ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారి నేతృత్వంలో ఆ జంక్షన్‌ని కూడా సుందరీకరించుకున్నాం. అధ్యక్షా ఇది సిరిసిల్లలో ఆధునికమైన మోడర్న్ మెకనైజ్డ్ దోబీఘాట్ పెట్టాం. అదే పద్ధతిలో మా రజక సోదరులందరికీ రిలీఫ్ ఇచ్చేందుకు రాష్ట్రంలో ప్రతి మున్సిపాలిటీలో ఈ మోడర్న్ మెకనైజ్డ్ దోబీఘాట్‌ల నిర్మాణాన్ని తీసుకున్నాం. దీన్ని కూడా తప్పకుండా పూర్తి చేస్తాం.

అదేవిధంగా నల్గొండది మరొక బొమ్మ అధ్యక్షా. ఇది కూడా మీ జిల్లా బోధన్‌లో TUFIDC లో భాగంగా చేసిన కార్యక్రమం అధ్యక్షా. ఏమీ చేయలేదని అంటారు. ఏమి చేయలేదు, ఏమి జరగలేదని అంటున్నారు. అధ్యక్షా, ఎన్నో కార్యక్రమాలు.. హైదరాబాద్ విషయానికి వస్తే, చెప్పాలంటే చాలా ఉన్నాయి. కొన్ని మళ్లీ వారికి చూపెట్టే ప్రయత్నం చేస్తాను. వరద నీరు గురించి మాట్లాడారు, నాలాల నిర్మాణం చేయాలన్నారు, ట్రాఫిక్ ఆగుతుందన్నారు. రవాణా మంత్రి గారిది మీ జిల్లానే భట్టి గారు. 2014 సంవత్సరంలో రాష్ట్రం వచ్చిననాడు భట్టన్నా రాష్ట్రంలో ఉన్న మొత్తం ప్రైవేటు వాహనాల సంఖ్య 71 లక్షలు. ఈరోజు రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు వాహనాల సంఖ్య కోటి 50 లక్షలు. సబ్జెక్టు కరెక్షన్ కొద్దిగా అటు ఇటుగా. ఒక కోటి 52 లక్షలు. మంత్రి గారు ఇంకో 2 లక్షలు ఎక్కువగా ఉందని చెబుతున్నారు. సహజంగా ట్రాఫిక్ సమస్య వస్తుంది కదా. ఎందుకంటే, నగరాలు విస్తరిస్తున్నాయి, అభివృద్ధి అవకాశాలు పెరుగుతున్నాయి, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి, సంపద పెరుగుతోంది, ప్రజలు బండ్లు కొనుక్కుంటున్నారు. సహజంగా రోడ్లు పెంచక పోతే, కొంత ట్రాఫిక్ సమస్య వస్తది. అందుకే ప్రజా రవాణా కూడా పెంచుతున్నాం కదా. మెట్రో విస్తరిస్తున్నాం.

ఆర్టీసీని ఇవ్వాళ రాష్ట్రప్రభుత్వమే తీసుకొని చక్కగా దానిని కూడా ముందుకు తీసుకొని పోయే ప్రయత్నం చేస్తా ఉంది.

ఆర్టీసి కార్మికులకు మొన్ననే ముఖ్యమంత్రి గారు శుభవార్త ఇచ్చారు. ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం. అయితే హైదరాబాద్‌లో వరదలు, నీళ్లు. కరెక్టే, నేను కాదనడం లేదు. అధ్యక్షా. వీళ్లకు 50 ఏళ్ల అవకాశమిచ్చినప్పుడు హైదరాబాద్‌ను ఏదో చందమామ లాగ మాకు ఇచ్చి పోయినట్లు, దానికేదో మేము మసిపూసి పాడు చేసినట్లు మాట్లాడుతున్నారు. వారిని గుండెమీద చేయి వేసుకొని ఆలోచించమని అడుగుతున్నాను. నిజంగా మీరే అంతా చేసి ఉంటే, ఎందుకు హైదరాబాద్ ప్రజలు మిమ్మల్ని నిర్దుందంగా తిరస్కరిస్తున్నారు? ఎందుకు ఇవ్వాళ హైదరాబాద్‌లో రాజకీయంగా ఇంత అథమ పరిస్థితుల్లో మీరు ఉన్నారు ఆలోచించుకోండి. ఆత్మ విమర్శ చేసుకోండి. మీరు చెప్పిన మాటల్లో అణు మాత్రం వాస్తవమున్నా హైదరాబాద్ మేమే చేసినాం అనే మాటలో... ఇది వరకు ఒకాయన ఇట్లే చెప్పుకున్నాడు. నేనే కట్టినా హైదరాబాద్ అన్నడు. ఆ సందర్భంగా నేను ఒక చిన్న కథ చెబుతా అధ్యక్షా. పేరు చెప్పను గాని కథ చెబుతా. హైదరాబాద్ నేనే కట్టిన అని ఒక పెద్దాయన ఇది వరకు ఇట్లే చెప్పుకుంటుండేది. ఆయన ఒక రోజు ఎర్రగడ్డ హాస్పిటల్‌కి ఏదో ఇనాగురేషన్ ఉంటే పోయిండు. ఇనాగురేషన్ చేసిండు అక్కడ పేషెంట్స్ ఉన్న వార్డులోకి పోయాడు. పోయినంక అక్కడ ఇద్దరు, ముగ్గురు పేషెంట్స్‌తో మాట్లాడుతున్నాడు. ఒక పేషంట్ ఆయనకు ఎదురుగా వస్తున్నాడు. బాగున్నవా అని ఈ పెద్ద మనిషి అన్నాడట. ఆయన పేరు చెబితే బాగుండదు. ఆయన, బాగానే ఉన్నా సార్ అన్నాడట. నన్ను గుర్తు పట్టినవా అన్నాడట. అవతలాయన, నేను గుర్తు పట్టలేదు సార్, ఎవరో నాకేమి ఎరుక అన్నాడట. అరె, హైదరాబాద్ నేనే కట్టానయ్యా, నన్ను గుర్తు పట్టకపోవడమేంది అన్నాడట. అంటే అవతాలయన అన్నాడట, సార్ నిన్న మొన్నటిదాక వైజాగ్‌కు సముద్రం నేనే తెచ్చానని చెప్పుకున్నా, నువ్వు కూడా మందులేసుకో, జల్దీ నయమవుతది నీకు కూడా అని చెప్పిండట. (నవ్వులు)

చాలా మంది చాలా చాలా చిత్రమైన మాటలు మాట్లాడుతుంటారు. 450 సంవత్సరాల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను నేను కట్టినా అంటే నేను కట్టినా అని అంటున్నారు. మీరు ఎప్పుడొచ్చారు సార్? ఎప్పుడొచ్చారు, 450 సంవత్సరాల క్రింద హైదరాబాద్ ఉంది, మీరు ఎక్కడోళ్లు? మీరు వచ్చింది 1956లో. అంతకుముందు ఉన్నది ఏమి లేనట్టు, గతంలో ఉన్నోళ్లు ఎవరేమి చేయనట్టు, మొత్తం మీరే చేసినట్టు.. 50 ఏళ్లు అవకాశాలిస్తే, అంతో ఇంతో ఎవరైనా చేస్తరు సార్. అంతో ఇంతో ఎవరైన చేస్తరు, కాని మొత్తం మేమే చేసినమంటే ఎట్లా సార్? నేను చేయలేదని అంటలేను శ్రీధరన్న. మీ లాగ అట్లా అనను. నేను మీ లాగ ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు చెప్పను. మాకు ఆ ధైర్యముంది, స్థైర్యముంది. Yes, మీరు కొన్ని మంచి పనులు చేశారు, నేను కాదంట లేదు. మీరు ఓఆర్ఆర్ ప్రారంభించారు, పూర్తి చేసింది మేము. ఆఖరికి పోయి నేనే ప్రారంభించిన కండ్లకోయను. మీరు మెట్రో అనేది స్టార్ట్ చేశారు, పూర్తి చేసింది మేము. మేము ఉన్నది ఉన్నట్టు చెబుతాం. రాజశేఖర్ రెడ్డి గారు ఆరోగ్యశ్రీ తెచ్చారని మా ముఖ్యమంత్రి గారు ఇక్కడ నిలబడి చెప్పారు. మాకు ఆ ధైర్యముంది. ఉన్నది ఉన్నట్టు చెప్పే దమ్ము మాకుంది, మీకు లేదు. ఇవ్వాళ తెలంగాణకు అవార్డులు వస్తుంటే గుర్తించే దమ్ము మీకు లేదు. గుర్తించి, కనీసం ప్రభుత్వాన్ని గౌరవించే సంస్కారం మీకు లేదు, మాకుంది.

కాంగ్రెస్‌లో గతంలో పని చేసిన కొంతమంది ముఖ్యమంత్రులు మంచోళ్లే, పని చేశారు. కాని రాజశేఖర్ రెడ్డికాంగ్రెస్ ఇప్పుడిక్కడ లేదు, అది ఆంధ్రాకు వెళ్లిపోయింది. ఇక్కడున్నది వేరే కాంగ్రెస్. దాని గురించి నేను చెప్పా. అధ్యక్షా, హైదరాబాద్‌లో వరదలు, నీళ్లు. Yes, కరెక్టే. అధ్యక్షా, ఇది స్ట్రాటెజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో మేము తీసుకున్న ఫలితాలు. Rome was not built in a day. Yes, we know that. నేను ఇక్కడ నిల్చొని బుకాయించను. తెలంగాణ మొత్తం భూతల స్వర్గమైపోయింది అని నేను చెబుతలేను. సవుస్యలున్నాయి, ఉంటాయి. నేను అమెరికాలో చదువుకున్నా. అక్కడ కూడా సమస్యలున్నాయి. ఇంకా ఉన్నాయి. ఇప్పటికి కూడా మీరు పోతే ఇంకా ఉంటాయి.

అక్కడ కూడా రోడ్ల మీద అక్కడక్కడ అడుక్క తింటుంటరు. ఇంకా కూడా రోడ్లు వేస్తున్నారు. ఇంకా కూడా కాలువలు కడుతున్నారు. మనిషి భూమి మీద ఉన్నంత కాలం, మనిషి నెత్తిలో **మిరులు** తిరుగుతున్నంత కాలం సమస్యలుంటాయి. ఒకటైపోతే ఇంకోటి వస్తది. అయిపోయాయని నేను అంటలేను సార్. సిన్సియర్‌గా, కమిటెడ్‌గా, స్పిరిటెడ్‌గా నిబద్ధతతోని పని చేస్తున్నాం. మీరు దశాబ్దాలు అపరిమ్మితంగా విడిచిపెట్టి పోయిన ఒక్కొక్కటి, ఒక్కొక్కటి, ఒక్కొక్కటి చేసుకుంటూ వస్తున్నాం.

మా నాన్న ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నేను ఎర్రమంజిల్ కాలనీలో ఉంటుండే. ఆరోజు నేను 135 నెంబరు బస్సులో స్కూలుకు పోయేటోన్ని. ఆ బస్సు ఆనంద్‌నగర్ మీదికెళ్ళి, వెంకటరమణా కాలనీ మీదికెళ్ళి, ఖైరతాబాద్ మీదికల్లి పోతా ఉండేది. మా HMWSSB ఎండి కిషోర్‌గారు ఇక్కడే ఉన్నారు. ఆ జలమండలి ఆఫీసు ముంగటికెళ్ళి పోవాలి. మా కర్మానికి కాంగ్రెస్ పాలనలో.. ఖర్మానికి గాదు, స్కూల్ ఎగ్గొడితే మాక్కూడా బాగుంటుండేది అప్పుడప్పుడు గాని. ఆడికి పొగానే బస్సు ఆగి పోతుండేది సార్. ఏందయ్యా అంటే, కరెక్టుగా అక్కడ బిందెలు, కుండలు, ధర్నాలు. ఎవరు మళ్లా, అటు కాంగ్రెసోళ్ల ప్రభుత్వంలో ఉంటే టిడిపోళ్లు, టిడిపోళ్లు ప్రభుత్వంలో ఉంటే కాంగ్రెసోళ్ల ధర్నా. మొత్తం మాకు ట్రాఫిక్ జామ్. జల మండలి ఆఫీసు ముందు బైఠాయింపు, అక్కడిక్కడ బ్రేక్ డౌన్, మాకు వాహన్, చలో ఘర్. ఇదీ పరిస్థితి అధ్యక్షా. ఇది వాస్తవం కాదా? మంచినీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ఈ రాష్ట్రాన్ని వదిలిపెట్టి పోయింది వాస్తవం కాదా? కరెంటు ఇయ్యకుండా ఆగం చేసింది వాస్తవం కాదా? మేము చెబితే మీకు కోపం వస్తుంది గాని ఇగో ఇవి ఫలితాలు. స్ట్రాటెజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఫలితాలు. ఒక ఫేజ్ తీసుకున్నాం, రూ.985 కోట్లు ఖర్చు పెట్టాం, మిగతావి కూడా చేస్తాం. ఇది కుత్బుల్లాపూర్‌లో **కోల్** కాలువ. ఇందాక వివేక్ గారు మాట్లాడినారు. అక్కడ చక్కగా ఫలితాలొస్తున్నాయి. ఇది మొన్న 'హిందు' అనే పత్రిక రాసింది. SNDP (Strategic Nala Development Programme) covered areas, largely, free from flooding this season. ఇంగ్లీషు బాగా వచ్చు శ్రీధర్‌బాబు గారికి, ఇది అక్కడ ఇవ్వు. (సంబంధిత పేపర్‌ని గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారికి పంపించడం జరిగింది) చదువుకో శ్రీధరన్న. డెఫినెట్‌గా చదవాలి, మీరు కూడా గుర్తించాలి. అధ్యక్షా, ఇది మల్కాజ్‌గిరి నియోజకవర్గం. మొత్తుల్లకుంట నుంచి చినరాయుని చెరువుకు పోయేది. ఇది వరకు నీళ్లొచ్చేది. SNDP చేసినంక ఇక నీళ్లొస్తలేవు వర్షంపడ్డా. SNDP లో మల్కాజ్‌గిరిలో ఇదిగో మీరు విడిచిపెట్టి పోయింది అట్లుండే, మేము కట్టినంక ఇట్లయింది.

5.10 సా. అధ్యక్షా, వీళ్లు పరిపాలిస్తున్న రాష్ట్రాలు ఎంత గొప్పగా పరిపాలిస్తున్నరు , ఎంత ఎక్స్‌ట్రార్డినరీ పర్‌ఫార్మెన్స్ అక్కడ ఉన్నదనేది కూడా చెప్పాలి. రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ గత ఐదేండ్లో, ఆరేండ్లో, పదేండ్లనుండో ఉన్నరు (ఛాయా చిత్రాన్ని సభలో చూపిస్తూ) రాజస్థాన్ గురించి పేపర్‌లో ఈ విధంగా రాయడం జరిగింది. Rajasthan - Big promises but no development, says residents of this Barmer village, still awaiting basic facilities. నీళ్ల లేక బిందెలు మోసుకుంటూ అక్కడ తిరుగుతున్న దుస్థితి. Rajasthan Government declares power holidays for industries from tomorrow. This is the Congress performance in Rajasthan. As Mercury soar in Rajasthan, people render acute water shortage in Jaipur. ఇక మధ్యప్రదేశ్‌లో బిజెపి అధికారంలో ఉన్నది. వాళ్లు బాగా మాట్లడుతున్నరు All water sources, except one hand pump, dry up in Madhya Pradesh. Nashik villages face acute water crisis - villagers fetch muddy water. అక్కడ మిషన్ భగీరథ చేసి ఉంటే అక్కడ ఉన్న నాయకులకు కూడా తెలివి వచ్చి ఉంటే, మా గౌరవ కేసిఆర్ గారిలా చేసి ఉంటే మీరు కూడా బాగుపడేవారు కదా? అక్కడ చేయరు కానీ ఇక్కడ వచ్చి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి వచ్చి ఇక్కడ సుద్దులు చెబుతుంటరు. ఆయనకు తన సొంత ఊరువాళ్లే నో రోడ్, నో ఓట్ అని చెప్పారు. రోడ్ వేయకపోతే

ఓట్ వేయమని ముఖ్యమంత్రిగారికే మొహం మీద చెప్పినటువంటి పరిస్థితి యూపిలో ఉన్నది(ఛాయా చిత్రాన్ని చూపిస్తూ) దీని మీద మోడీ గారి బొమ్మ పెట్టి మరీ వేశారు. Double engine fails. Villages in Gujarat - villagers talk of boycotting elections. ప్రధానమంత్రి సొంత రాష్ట్రం ఇరవై ఏడు ఏండ్లు పరిపాలించిన రాష్ట్రం గుజరాత్. గుజరాత్ మోడల్ అని దేశాన్ని గుల్ల చేసిన మోడల్ ఇది వాళ్ల పరిస్థితి. వాళ్ల పరిస్థితి అట్లుంటే హైదరాబాద్‌లో కరోనా లాక్‌డౌన్‌లో మీరంతా ఇంట్లో ఉన్ననాడు మీ కిషన్‌రెడ్డి కుర్కురేలు పంచుతున్ననాడు మేము చేసిన పనులు అధ్యక్ష, (ఛాయా చిత్రాన్ని చూపిస్తూ) మేము లింక్ రోడ్లు వేశాం, కార్మికులు పోతుంటే నేను మా ఇఎన్‌సి, మా సెక్రటరీ అందరం వెళ్లి వాళ్లకు బతిమలాడి పైసలు ఎక్కువ ఇచ్చి లాక్‌డౌన్ టైమ్‌లో ఎక్కువ జీతం దొరుకుతుందని చెప్పి పనులు చేయించి కొత్త, కొత్త లింక్ రోడ్లు వేయించాము. ఒకటి కాదు, రెండు కాదు, హైదరాబాదులో మీరెక్కడకి పోయినా అవి కనిపిస్తాయి. అక్షయ ఫుడ్‌కోర్టు నుండి గోకుల్ నగర్ వయా ఐడిపిల్ కావాలంటే పంపిస్తాను (ఛాయా చిత్రాలను చూపించారు) చూసుకోండి . ఇది లింక్‌రోడ్ రాధికా క్రాస్ రోడ్ నుండి బాలాజీనగర్ డంపింగ్ యార్డ్ వరకు కొత్తగా వేసిన లింక్‌రోడ్, సెంట్రల్ గ్రౌండ్‌వాటర్ బోర్డ్ నుంచి ఫతుల్లా దాకవేసిన రోడ్డు, బాంబే హైవే నుండి లెదర్ పార్క్ వరకు వేసిన రోడ్డు, ఖాజాగూడ రోడ్ మీద వేసిన లింక్ రోడ్, ఇక్కడ చాలా షూటింగ్‌లు కూడా జరుగుతున్నాయి.

అధ్యక్షా, ముందు చూపుతో ఒక పటిష్టమైన ఆలోచనతో, ఒక ప్రణాళికతో , ఏదైనా విపత్తు వచ్చినా హైదరాబాదు తట్టుకోవాలి, దీర్ఘకాలం మనగలగాలని దేశంలో ఏ నగరంలో లేని విధంగా మన రాష్ట్రంలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ అని పెట్టాము. జనరల్‌గా ఎన్‌డిఆర్‌ఎఫ్ ఉంటది కానీ మేము నగరాలలో డిఆర్‌ఫ్ తీసుకొచ్చాము. డిఆర్‌ఫ్ కేవలం హైదరాబాద్‌లోనే కాదు వరంగల్, కరీంనగర్, ఖమ్మం వంటి నగరాలలో అందుబాటులో ఉంది, భవిష్యత్తులో చిన్న చిన్న పట్టణాలకు కూడా డిఆర్‌ఎఫ్‌ను తీసుకొస్తున్నాము. అదే విధంగా ఆధునిక వాహనాలు, వారికి ప్రత్యేక యూనిఫామ్‌లు, ప్రత్యేక శిక్షణనిచ్చి ఎలాంటి విపత్తు వచ్చినా వాళ్లకు ప్రత్యేక ట్రైనింగ్ ఇచ్చి అంటే ఎక్కడైనా చెట్లు విరిగిపోయినా, వరదలు వచ్చినా, విపత్కర పరిస్థితులు వచ్చినా వారికి బోట్లు ఇచ్చి, వాహనాలు ఇచ్చి (ఛాయా చిత్ర పటాలను చూపిస్తూ) ఇదంతా డిఆర్‌ఎఫ్. ఇదంతా మేము చేసిన ప్రయత్నం కాదా? ఇదంతా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేషన్ కాదా? డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ మొబైల్ యొక్క వాహనాలు, ఇవి వాహనాలలో ఉన్న బోట్స్, మేము బోట్స్ కూడా తెప్పించి ఎక్కడైనా వరదలొస్తే కాపాడాల్సి వస్తే వెంటనే కాపాడడానికి ఇవన్నీ అందుబాటులో ఉంచామనేది వాస్తవాలు కాదా?

అదే విధంగా ఈ రోజు స్వచ్ఛ ఆటోలు మీ మంథనిలో ఉన్నాయి, దుబ్బాకలో ఉన్నాయి, మధిరలో ఉన్నాయి, లేదంటే చెప్పండి రేపే పంపిస్తాము. అంతే కాకుండా సెకండరీ కలెక్షన్ పాయింట్స్ పెట్టాము, ఇవి కూడా భారత్ బెంజ్ వాహనాలు, భారత్ మొబైల్ సెకండరీ ట్రాన్స్‌ఫర్ పాయింట్స్, ఇవాళ ఆధునికమైన పద్ధతిలో చెత్తను శాస్త్రీయంగా వేరు చేసి ట్రీట్‌మెంట్ చేస్తున్నాము. వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ 24 మెగావాట్ల వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌లు జవహర్‌నగర్‌లో పెట్టాము, ఇంకా విస్తరిస్తున్నావు, మరో ఇరవై నాలుగు మెగావాట్లు పెంచుతున్నాము, మరో పద్నాలుగున్నర మెగావాట్లు దుండిగల్‌లో పెడుతున్నాము, వచ్చే సంవత్సరంకల్లా మరో నూటొక్క మెగావాట్ల విద్యుత్తును చెత్త నుండి ఉత్పత్తి చేయబోతున్నాము. కన్‌స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్ అంటే భవన నిర్మాణ శిథిలాలు కూడా ఉపయోగపడాలనే ఉద్దేశంతో వాటిని కూడా పునర్వినియోగించాలని సర్క్యులర్ ఎకానమీ ఉండాలని, సస్టైనబుల్ డెవలప్ మోడల్ ఉండాలని రెండు కట్టాము, ఇంకా రెండు కడుతాము. SRDPలో భాగంగా మీరెక్కడికైనా వెళ్లండి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు మా ప్రభుత్వ పాలనకు తేడా చూడండి. అందులో మా సుధీర్‌రెడ్డి గారి నియోజకవర్గమైన ఎల్బీనగర్ చౌరస్తా ఇంతకుముందు ఎట్లా

ఉందో అది మీ పాలన, ఇప్పుడు కొత్తగా ఎలా అయ్యిందో అది మా పాలన ఇప్పుడు ఎక్కడ ఒక్క నిమిషం ఆగకుండా స్పీడ్ బ్రేకర్ లేకుండా బ్రహ్మాండంగా పోయేది మా పాలన, ఇది వరకు గంటలు గంటలు రోడ్ల మీద నిలబెట్టే దుస్థితిలో ఉంచింది మీ పాలన (ఛాయా చిత్రాలను చూపిస్తూ)ఇవి SRDPలో కట్టిన ఫ్లైఓవర్‌లు, కావాలంటే పంపిస్తా చూసుకోండి. ఇంకా చాలా ఉన్నాయి మొత్తం 35 ఫ్లైఓవర్‌లు కట్టినాము.

ఇంకా బిజేపి వాళ్లు కూడా మాట్లాడుతున్నరు, మా ప్రభుత్వం మీద కిషన్‌రెడ్డి గారు, రఘునందన్ గారు, రామచంద్రారెడ్డి గారు, లక్ష్మన్ గారు మాట్లాడుతున్నారు కానీ మీరందరూ ఒకటే గుర్తు పెట్టుకోండి మా ప్రభుత్వం ముప్పై ఐదు ఫ్లైఓవర్‌లు కట్టింది కానీ మీరు హైదరాబాద్‌లో రెండు ఫ్లైఓవర్‌లు కట్టలేకపోతున్నారు. ఉప్పల్ ఫ్లైఓవర్ కట్టలేదు, అంబర్‌పేట ఫ్లైఓవర్ కట్టడానికి చేతకాదు కానీ పెద్ద పెద్ద మాటలు చెబుతారు. దయచేసి మా మిత్రులందరినీ కోరేదొక్కటే వాస్తవాలను వాస్తవాలుగా అంగీకరించండి బేషజానికిపోకండి. ప్రజలు విజ్ఞులు. అనత్యాలు మాట్లాడినంత మాత్రాన, నోటికొచ్చినట్టు తిట్టినంత మాత్రాన ఎన్నికలలో ప్రజలు ఆశీర్వదిస్తారని, ఆమోదిస్తారని అనుకోవడం కరెక్టు కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్క హైదరాబాద్‌లో సుమారు ఆరువందల కోట్ల రూపాయలతో ఐదులక్షల ముప్పైవేల వీధి దీపాలను ఎల్ఈడి లాంప్స్‌గా చేశాము. నాలుగు లక్షల పైచిలుకు వీధి దీపాలను మార్చినాము. తెలంగాణ ఇస్తే ఏమైతదన్నరు, హైదరాబాద్ ఆగమైతదన్నరు, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తింటదన్నరు. కానీ ఇవాళ హైదరాబాద్ ఆగం కాలేదు, విశ్వ వేదికలో ప్రముఖ భాగమైందని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. ఇవాళ తెలంగాణ భారతావనికి ఆహార భద్రత అందిస్తుంటే హైదరాబాద్ భారతావనికి ఆర్థిక భద్రత అందిస్తోంది. అత్యధిక ఐటి ఉద్యోగాలు భారతదేశంలో సృష్టించి ఐటి రంగంలో బెంగళూరును వెనకకు నెట్టింది హైదరాబాద్ అని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. డబుల్ ఇంజన్ ఉన్న రాష్ట్రాలు డక్కాముక్కీలు తింటుంటే , ఇరవైఏండ్ల క్రితం ఏర్పడిన రాష్ట్రాలు ఆపసోపాలు పడుతుంటే తొమ్మిదేండ్లలో తెలంగాణ సగర్వంగా తలెత్తుకొని నిలబడిందంటే దానికి ఆయువు పట్టు మన హైదరాబాద్. దేశంలో పరుగులు పెట్టాలంటే కావలసింది డబుల్ ఇంజన్‌లు కాదు, హైదరాబాద్‌లాంటి గ్రోత్ ఇంజన్‌లు. దాని మెనుక కేసీఆర్ లాంటి విజనరీ లీడర్‌లు ఉంటే తప్పకుండా సాధ్యమవుతుందని తెలియజేస్తున్నాను. అందుకే, అప్పుడప్పుడు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతుంటే బాధ అనిపిస్తుంది. కేంద్రం నుంచి వచ్చి మేము ఇచ్చిన పైసలతో ఇది చేసుకుంటున్నారు, అది చేసుకుంటున్నారు, మేము ఏదో నిధులిచ్చినం అని చెబుతుంటారు, ఇవ్వాళ శాసనసభా వేదికగా చెబుతున్నాను, పన్ను రూపంలో తెలంగాణ ప్రజలు రూపాయి కడుతుంటే, కేంద్రం నుంచి వస్తున్నది కేవలం 45 పైసలు. ఇవ్వాళ తెలంగాణ పైసలతో ఉత్తరప్రదేశ్‌లో ఊళ్లు బాగు పడుతున్నాయి, బీహార్‌లో బ్రిడ్జీలు నిర్మాణం అవుతున్నాయి. రాజస్థాన్‌లో రోడ్లు రిపేర్ అవుతున్నాయి, మన ప్రజల చెమట చుక్కలతో భావి భారత నిర్మాణం జరుగుతుంటే అది మన రాష్ట్రానికి గర్వ కారణం. అందుకే చెబుతున్నాను, చేతనైతే సెల్యూట్ తెలంగాణ, థాంక్యూ తెలంగాణ అని అనండి కానీ వచ్చి తెలంగాణ మీద అభాండాలు వేసి పోయే పని చేయవద్దని కేంద్ర ప్రభుత్వ పెద్దలను కోరుతున్నాను.

ఇవ్వాళ హైదరాబాద్ నలు దిశలా విస్తరిస్తోంది, ఒక్కప్పుడు కరెంటు కోతలతో తల్లడిల్లిన హైదరాబాద్ నిరంతర వెలుగు, జిలుగులతో మెరిసిపోతుంది. ఒకప్పుడు Mumbai never sleeps అంటుండే, ఇప్పుడు Hyderabad never sleeps అని సగర్వంగా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. సమైక్య రాష్ట్రంలో కమ్ముకున్న చిమ్మ చీకట్లను చీల్చుకొని వెలుగుల ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది మన రాజధాని నగరం హైదరాబాద్. ఒకప్పుడు పవర్ హాలీడేలతో తల్లడిల్లిన నగరంలో ఈ రోజు పవర్ ఫుల్ డేలు తప్ప పవర్ హాలీడేల ముచ్చట లేనే లేదు. కాంగ్రెస్ నాయకులకు కంటెంట్ లేదు, వాళ్లుంటే ప్రజలకు

కరెంట్ లేదు. ఐదు దశాబ్దాలలో కంటెంట్ లేని నాయకులు ఉన్నారు కాబట్టే ప్రజలకు కరెంట్ ఇవ్వలేక పోయారు. మళ్లీ కాంగ్రెస్ నాయకులే వచ్చి మూడు గంటల కరెంట్ చాలు అంటారు. అది ప్రజలే ఆలోచించుకోవాలి, మూడు పంటలు ఇస్తానంటున్న కెసిఆర్ కావాలా, మతం మంటలంటున్న బిజెపి కావాలా, ఎవరు కావాలో ప్రజలే ఆలోచించుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్.. ఈ రోజు పటిష్టమైన ప్రణాళికల వల్ల గ్రీన్ సిటీ అవార్డు, ప్రపంచంలో ప్యారిస్‌ను తలదన్ని బొగోటాను తలదన్ని, మెక్సికోను తలదన్ని హైదరాబాద్ చేజిక్కించుకున్నది. పటిష్టమైన ప్రణాళికల వల్ల ఈ రోజు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్, గ్రాండ్ ఇమేజ్‌గా మారి విశ్వవేదికపైన మెరుస్తున్నది. హైదరాబాద్ ప్రజలకు నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నికలు సమీపిస్తున్న వేల తొందరపడి గందరగోళపడి, అయోమయం పడి, ఆగమాగమై, సంక్రాంతికి గంగిరెద్దులాగా వచ్చే నాయకుల మాటలు విని ఆగమైతే కష్టపడి నిర్మించిన బ్రాండ్ ఇమేజ్ ఆఫ్ హైదరాబాద్ ఛిద్రమైతది, హైదరాబాద్ దెబ్బతింటే, తెలంగాణ ఆగమైతదని ప్రజలు ఆలోచించాలని నేను కోరుతున్నాను.

5.20 సా. ఇవ్వాళ కోకాపేటలో ఒక ఎకరం ధర రూ.100 కోట్లు పలుకుతోంది, ఇది హైదారాబాద్ ప్రగతికి, తెలంగాణ పరపతికి నిలువెత్తు నిదర్శనం కాదా? ఇక్కడ ఉన్న పారదర్శక విధానాలకు, ఇక్కడ ఉన్న సమర్థ నాయకత్వానికి ఇదొక నిదర్శనం కాదా? ఇవ్వాళ మీకు అర్థం కాకపోవచ్చు, ఇక్కడ ఉన్న ప్రతిపక్షాలకు మనసు రాకపోవచ్చు. కానీ వాస్తవం ఏంది పక్క రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు మాజీ ముఖ్యమంత్రి, ఆయన మొన్న ఒక మాట అన్నారు, నేను టి.వి.లో చూశాను. ఒకప్పుడు ఆంధ్రాలో ఒక ఎకరం అమ్మితే, తెలంగాణలో వందెకరాలు కొనుక్కునే పరిస్థితి ఉండేది. ఇవ్వాళ తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో యాభై ఎకరాలు కొనుక్కునే పరిస్థితి వచ్చిందన్నారు, ఆ మాట వాస్తవం కాదా? ఇది చంద్రబాబు నాయుడుగారు స్వయంగా చెప్పలేదా? చంద్రబాబు నాయుడుగారు ఇంకా ఏమన్నారు, హైదరాబాద్‌లో కాదు తెలంగాణలో అక్కడ ఉన్న ప్రభుత్వానికి రైతుల మీద ప్రేమ ఉంది, అందుకే వాళ్లు మీటర్లు పెట్టడంలేదు, మెడ మీద కత్తి పెట్టినా కెసిఆర్ ప్రభుత్వం ఒప్పుకుంట లేదు, వాళ్లకు రైతుల మీద ప్రేమ ఉందని అన్నారు. మంచిని మంచిగా గుర్తించినందుకు నేను ఈ వేదిక ద్వారా చంద్రబాబు నాయుడుగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పక్క రాష్ట్రప్రతిపక్ష నాయకుడైన చంద్రబాబు నాయుడుగారికి అర్థమైంది కానీ ఇక్కడ ఉన్న ప్రతిపక్షాలకు మాత్రం అర్థమైతలేదు. I thank Chandrababu Naidu garu. చంద్రబాబు నాయుడుగారు ధన్యవాదాలు ఇక్కడ మంచి జరిగిందని ఒప్పుకున్నందుకు. మిమ్మల్ని నేను కూడా అభినందిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు కూడా చెప్పారు, తెలంగాణలో ఉన్న సుస్థిరత, తెలంగాణలో ఉన్న పటిష్ట శాంతి భద్రతలను మెచ్చుకుంటూ దిశ సంఘటన జరిగిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం స్పందించిన తీరుకు నిండు శాసన సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి I salute KCR అని అన్నారు, I thank the Chief Minister of Andhra Pradesh State i.e., జగన్మోహన్ రెడ్డిగారు. జగన్మోహన్ రెడ్డిగారికి, చంద్రబాబు నాయుడు గారికి అర్థమవుతుంది, ఇక్కడ భట్టి విక్రమార్క గారికి మాత్రం అర్థమైతలేదు. రఘునందన్ గారికి, రాజేందర్ గారికి, శ్రీధర్ బాబు గారికి మాత్రం సొంత రాష్ట్రం ముందుకు పోతుంటే మెచ్చుకునే ఓపిక లేదు, అర్థమైంది కానీ అంజాన్ కొడుతున్నారని నేను అనుకుంటున్నాను, అంతే తప్ప ఏమీ లేదు.

నేడు DRF గురించి మాత్రమే కాకుండా ఇంకా చాలా విషయాలు చెప్పాను, ఒక్క మాట మాత్రం చెబుతాను. ఏం చేస్తామని కొత్తగా మొదలు పెట్టినా కొంతమందికి అనుమానాలు ఎక్కువ ఉంటాయి. నేడు కెసిఆర్‌గారు 400 కిలో మీటర్లకు మెట్రోను విస్తరిస్తామని అంటుంటే, కొంతమంది అనుమాన పక్షులకు అనుమానాలు ఉన్నాయి. నేను వారిని కోరుతున్నాను.

కెసిఆర్‌గారికి సంకల్ప బలం, దైవ ఆశీర్వాదం, ప్రజల మద్ధతు పుష్కలంగా ఉన్నాయి, ఆ అనుమాన పక్షులన్నీ బ్రహ్మాండంగా ఇంట్లో పడుకోవచ్చు, వంద శాతం మేమే వస్తాము, మేమే పూర్తి చేస్తాము, బరాబర్ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటాము. ఎవ్వరికీ అనుమానాలు అవసరం లేదు, ప్రజా రవాణాను తప్పకుండా పటిష్టపరుస్తాము, మెట్రోని వేగంగా పూర్తి చేస్తాము. నేను ఒకటే అడుగుతున్నాను. మా తమ్ముళ్లు, సోదరులు చెప్పాలని కోరుతున్నాను. అనుమాన పక్షులకు ఎప్పుడూ అపోహలే. కాళేశ్వరం మొదలు పెట్టినప్పుడు అట్లే అన్నారు. నేను ఒకటే అడుగుతున్నాను, కెసిఆర్‌గారు కాళేశ్వరం చేస్తామని అన్నారు, అయ్యిందా కాలేదా? మిషన్ భగీరథ పెట్టినప్పుడు సాధ్యమైతదా అన్నారు అయ్యిందా కాలేదా? మిషన్ కాకతీయ మొదలు పెట్టినప్పుడు ఐతదా పోతదా అన్నారు అయ్యిందా కాలేదా? మొన్నటికి మొన్న సచివాలయం కడుతుంటే ఎగతాళి చేశారు అయ్యిందా కాలేదా? ప్రపంచంలోనే పెద్ద అంబేద్కర్ విగ్రహం పెడతామని చెప్పాము, పెట్టినమా లేదా?

(అధికార పక్ష సభ్యులు అయ్యింది అయ్యింది అని నినదించారు)

ఇవ్వాళ అనుమానపడ్డోల్లే చీకట్లో పోతున్నారు, సెల్ఫీలు దిగుతున్నారు. అంబేద్కర్ విగ్రహం దగ్గరకు మెల్లిగా వెళ్లి సెల్ఫీలు దిగి ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టుకుంటున్నారు, బయటకు వస్తలేరు, శ్రీధర్ బాబుగారు కూడా వెళ్లినట్లు తెలిసింది, పోవాలి అన్నా, అంబేద్కర్‌గారికి దండం పెట్టుకుంటే మీకు మంచి జరుగుతుంది.

ఉద్యమం మొదలు పెట్టిన నాడు, రాష్ట్రం వస్తది అన్న నాడు కూడా చాలామంది అనుమాన పక్షులు అన్నారు. తెలంగాణ తెస్తా అని చెప్పి కెసిఆర్‌గారు తెలంగాణ తెచ్చిండా లేదా? ఇంకా ఏం చెప్పాలి, అది మా కమిట్‌మెంట్. కంటెంట్ లేని కాంగ్రెస్‌కు కమిట్‌మెంట్ ఉన్న కెసిఆర్‌కు పోలికేంది. శ్రీధర్ బాబుగారు అన్నారు కాబట్టి చెప్పక తప్పడంలేదు, నేను చెప్పాద్దు అనుకున్నా వారు అనవసరంగా గిల్లారు. 1956లో తెలంగాణకు ఆంధ్రకు ఇష్టం లేని బలవంతపు పెళ్లి చేసిన పాపాత్ములు ఎవరు? 1968లో ఆనాడు 370 మంది పిల్లలను కాల్చి చంపింది ఎవరు? 1971లో 11 మంది పార్లమెంటు సభ్యులను ప్రజలు గెలిపించినా వాళ్ల ఆశయాన్ని తుంగలో తొక్కి వాళ్లను కాంగ్రెస్‌లో కలుపుకున్నది వాస్తవం కాదా? 2004లో మాటిచ్చి, 2014 దాకా సావగొట్టి, వెయ్యి మందిని సంపింది ఎవరు? ఇవ్వాళ సిగ్గులేకుండా మాట్లాడుతుంది ఎవరు?

(అధికార పక్ష సభ్యులు ..... కాంగ్రెస్, కాంగ్రెస్ అని నినదించారు)

తెలంగాణ సాధనలో కాంగ్రెస్ పాత్రకు, బిఆర్ఎస్ పాత్రకు తేడా ఏమిటంటే, నాకు అప్పుడప్పుడు నవ్వు వస్తుంది. మేము ఇచ్చినాము అని కాంగ్రెస్ నాయకులు అంటారు. బ్రిటీష్ వాళ్లతో భారతీయులు కొట్లాడి స్వాతంత్ర్యం తెచ్చుకున్నారు, బ్రిటీష్ వాళ్లు స్వాతంత్ర్యం మేము ఇచ్చామంటే బాగుంటదా... చెప్పుకోడానికి ఎంత గలీజ్‌గా ఉంటుంది చెప్పడానికి. తెలంగాణ సాధనలో వాళ్లకు, మాకు తేడా ఏమిటంటే నవ మాసాలు మోసి, ఆపసోపాలు పడి ప్రసవించిన తల్లికి ఎంతైతే వేదన ఉంటదో అంత బాధ మాకు ఉంటది, కాంగ్రెస్ నాయకులు కేవలం మంత్రసాని పాత్రను మాత్రమే పోషించారు, ఇందులో అంతకంటే వాళ్ల పాత్ర ఏమీ లేదు. సోనియమ్మ వెయ్యి మందిని బలి తీసుకున్న బలిదేవత అని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిగారు స్వయంగా చెప్పారు.

(ఈ దశలో కాంగ్రెస్ పక్ష నేతల నుంచి అంతరాయం)

ఇది నేను చెప్పలేదు, సోనియా గాంధీని బలిదేవత అని నేను అనలేదు, ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడే సోనియా గాంధీని బలిదేవత అని అన్నాడు. సభలో టి.వి పెట్టివ్వండి, అన్ని వీడియోలు ఇక్కడే పెట్టి చూపెడతాము.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

మీ అధ్యక్షుడు అన్న మాటలకు మీరే వాకౌట్ చేస్తారా? వాళ్ల అధ్యక్షుడు అన్న మాటలతో వాళ్లు విభేదిస్తారేమో గాని

నాకు తెలియదు కానీ, వాళ్ల అధ్యక్షుడు అన్న మాటల్ని.... భట్టి అన్నా నువ్వు మంచోనివే, నేను మిమ్మల్ని అనలేదు.

ఎయిర్ పోర్టు ఎక్స్‌ప్రెస్ టెండర్ అయిపోయింది, బ్రహ్మాండంగా ముందుకు పోతున్నాము. ఆ కార్యక్రమాన్ని కూడా కచ్చితంగా పూర్తి చేస్తాము. 31 కి.మీ. ఎయిర్ పోర్టు ఎక్స్‌ప్రెస్ పూర్తి చేస్తాము. హైదరాబాద్ విశ్వనగరం కావాలంటే ఎయిర్ పోర్టు ఎక్స్‌ప్రెస్ ఉండాలి, బరాబర్ పూర్తి చేస్తాము. మా శ్రీధర్ బాబు గారు ఢిల్లీకి వెళ్లేటప్పుడు జల్ది పోయేటట్లు చేస్తాము, అక్కడికి వెళ్లి హైకమాండ్‌తో మాట్లాడుకొని టికెట్ తెచ్చుకోవాలి కాబట్టి, ఇప్పుడే కాదు వచ్చే ఎన్నికల సమయం వరకు పూర్తి చేస్తాము. రఘునందన్ గారు, రాజేందర్ గారు ఈ బిజెపి పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు పని చేసే వాళ్లను చెయ్యనివ్వరు, ఒక్క పైసా ఇయ్యరు, వరదలు వస్తే సాయం చెయ్యరు కానీ బురద రాజకీయం చేస్తారు. ఒక్క పైసా సాయం చేయరు మీదికెళ్లి మోకాలు అడ్డం పెడతారు. రఘునందన్ గారు మీరు దుబ్బాకకి వెళ్లాలి అంటే ఎక్కడి నుంచి వెళ్తారు? రాజీవ్ రహదారి మీద నుంచి వెళ్లాలి, ఆ రోడ్లు ఎట్లా ఉన్నాయి, కంటోన్మెంట్ దగ్గరికి వెళ్లగానే ఇరుక్కొనిపోతలేరా? తూంకుంట నుంచి జూబ్లీ బస్ స్టాండ్ వచ్చే వరకు గంట, గంటన్నర సమయం పడుతోంది. ఆ రోడ్ల విస్తరణ కోసం స్థలం ఇవ్వండి అంటే ఇయ్యరు, ఏం బుద్దో అర్థంకాదు. ఒక నగరం పెరుగుతుంటే రాష్ట్రం బాగుపడుతుంటే దేశం బాగుపడదా? కనీసం ఈ పద్ధతి అన్నా వదులుకోండి. కంటోన్మెంట్‌లో 96 ఎకరాల భూమి కావాలని ఇప్పటికే యాభై సార్లు ఢిల్లీకి వెళ్లి ఐదుగురు కేంద్ర మంత్రులను కలిశాను. అరుణ్ జైట్లీ, నిర్మలా సీతారామన్, సుష్మా స్వరాజ్, మనోహర్ పారికర్, రాజ్‌నాథ్ సింగ్ .. ఈ ఐదుగురిని కలిసి అడిగాను. మా సికింద్రాబాద్ కంటోన్మెంటుకు మోక్షం కలిగించండి. సిద్దిపేట, సిరిసిల్ల, దుబ్బాక, కరీంనగర్, రామగుండం, మంచిర్యాల పెద్దపల్లి, కాగజ్‌నగర్, మంథని వెళ్లే అందరికీ సులువుగా ఉంటుందని చెప్పాము. ప్యాటీ నుంచి నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్, నాగ్‌పూర్ వెళ్లేందుకు ఆ రోడ్డుమీద కంటోన్మెంట్ భూములు ఇవ్వమని అడిగాము. పని చేయరు, చెయ్యనియ్యరు, అమ్మ పెట్టదు, అడుక్క తిన నియ్యదు అన్నట్లు ఆగమాగం చేస్తున్నారు. ఇకనైనా బుద్ధి మార్చుకోండి. ఎగిరెగిరి పడ్డోళ్ల అంతు ప్రజలు చూస్తారు, నిన్న మొన్నటి వరకు ఒకాయన ఉండే ఇక్కడ హైదరాబాద్ ఎన్నికల్లో వినోదం అందించారు. బండి పోతే బండి ఫ్రీ, మనిషి పోతే మనిషి ఫ్రీ, కారు పోతే కారు ఫ్రీ ఏదిపోతే అది ఫ్రీ అని అన్నారు, ఆఖరికి ఆ బండే పెడ్డుకు పోయింది. ఆయన ఎక్కడికి వెళ్లాడో తెలియదు, ఆయననే పాపం ఎటో వెళ్లి పోయాడు. కానీ ఇప్పుడు వేరే వాళ్లు వినోదం అందిస్తున్నారు. ఇకనైనా మీ వైఖరి మార్చుకోండి, మతం పేరు మీద రాజకీయం చేస్తే ఓట్లు రాలతాయనే దిక్కుమాలిన ఆలోచన వదులుకోండి. ఈ రాజకీయ భావదారిద్ర్యం మంచిది కాదు, తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం శాశ్వతంగా ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని కోరుతున్నాను.

సభ్యులు బలాలగారు మూసి ప్రాజెక్టు చేయాలని కోరారు. తప్పకుండా చేస్తాము, కరోనా వల్ల రెండు సంవత్సరాలు రూ.లక్ష కోట్ల పై చిలుకు నష్టం జరిగింది కాబట్టి చేయలేక పోయాము, తప్పకుండా పూర్తి చేస్తాము, ఓల్డ్ సిటీ మెట్రో కూడా పూర్తి చేస్తాము. ఏ అనుమానం కూడా అవసరం లేదు. హైదరాబాద్‌లో మంచినీళ్ల గోసను తీర్చాము, భవిష్యత్తులో రోజు మంచి నీళ్లు ఇవ్వాలి, ఒక దశ తర్వాత విశ్వనగరం అంటే 24X7 తాగు నీరు ఉండాలన్నది మా కల. మా కల అంటే రేపే ఇస్తవా, ఎల్లుండే ఇస్తవా అని మాట్లాడతారు, టైం పడుతుంది, మేమే ఉంటాం, మేమే చేస్తాం, మీరు అక్కడే ఉండండి, ప్రశాంతంగా మాట్లాడుతూ ఉండండి మేము వింటూ ఉంటాం.

నుంకిశాల దగ్గర బ్రహ్మాండమైన ప్రాజెక్టు చేస్తున్నాము, రూ.2,215 కోట్లతో హైదరాబాద్ ప్రజల యాభై సంవత్సరాల భవిష్యత్తు అవసరాలను తీర్చే విధంగా 60 TMCల నీళ్లను నుంకిశాల నుంచి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాము. వచ్చే ఎండాకాలంలోగా పూర్తి చేస్తాము. Hyderabad will become the first city in India to be treating 100%

of its sewerage. వచ్చే సెప్టెంబరు మాసం వరకు వంద శాతం STPలు కట్టి, సివరేజీ ట్రీట్‌మెంట్ చేయబోతున్నాము, కొత్త రికార్డును కూడా హైదరాబాద్ మహా నగరం సాధించబోతుంది. దీనికిగాను 1,259 MLD సామర్థ్యం కలిగిన 31 STPలను కట్టబోతున్నాము. సభ్యులు వివేక్ మాట్లాడుతూ STPలలో అక్కడక్కడ సమస్యలు ఉన్నాయన్నారు వాటిని అధిగమించాము.

5.30 సా. | అదే మాదిరిగా ఇంకా కొన్ని వేరే ప్రాజెక్టులను కూడా తీసుకుంటున్నాము. అదే మాదిరిగా హైదరాబాదు మీద ఒక సంపూర్ణమైన కమిట్‌మెంటుతో, పూర్తిస్థాయి ఆలోచనతో త్రాగునీరు గాని, సీవరేజ్ గాని, డ్రైనేజీ గాని, SNDP ఫేజ్-II గాని, SRDP ఫేజ్-II గాని, ఇవన్నీ తీసుకుంటాము. వీటితోబాటు ఇంకా HMDA ద్వారా కూడా చాలా కార్యక్రమాలు చేస్తున్నాము. ఇంకా హరిత పట్టణాలు రూపొందించే ప్రయత్నంలో ఉన్నాము. ఇప్పటికే బస్తీ దవాఖాలు మొదలైనవి, చాలా చేయాల్సి ఉన్నాయి. నేను వాటి లోతుల్లోకి పోను. కానీ ఒక్కటి మాత్రం చెబుతాను. ఒకప్పుడు what Bengal does today, India does tomorrow అనేది కానీ ఇప్పుడు what Telangana does today, India does tomorrow అనే స్థాయికి ఈరోజు తెలంగాణ వచ్చింది, ఆచరిస్తుంది, దేశం అనుసరిస్తుంది అనే స్థాయికి కచ్చితంగా వచ్చింది. ఇవ్వాళ మన నినాదాలు అందరికీ విధానాలుగా మారుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా మన పథకాలను కాపీ కొడుతున్నది. వాళ్లు ఒప్పుకోరు, అయినప్పటికీ imitation is the best form of flattering. మన రైతుబంధు పథకం పి.ఎం కిసాన్ అయింది, మిషన్ భగీరథ హర్ ఘర్ జల్ అయింది. మిషన్ కాకతీయ అమృత్ సరోవర్ అయింది. షాదీ ముబారక్ షాదీ షగున్ అయింది. మన ఫార్మాసిటీ వాళ్ల బల్క్ డ్రగ్ పార్క్ స్కీం అయింది. మన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు పి.ఎం మిత్ర పథకమైంది. మన టి.ఎస్.ఐపాస్ వాళ్ల సింగిల్ విండో అయింది. ఒక పెద్దాయన 2014లో చాయ్‌పే చర్చ అన్నారు. ఇవ్వాళ చాయ్‌పే చర్చ బందయింది. ఇవ్వాళ దేశం మొత్తంలో సిలిండర్‌పై చర్చ జరుగుతున్నది. నిత్యావసర వస్తువుల ధరల మీద చర్చ జరుగుతున్నది. హర్యానా, మణిపూర్‌లో మత ఘర్షణల మీద చర్చ జరుగుతున్నది, ఇవన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారు. అందుకే ఈ కేంద్రానికి కచ్చితంగా కీలు విరిచి వాత కూడా పెడతారు.

భట్టిగారు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో ఏం అభివృద్ధి జరగలేదని చెబుతున్నారు. నేను మా మిత్రులందరిని కోరేదేమంటే జరిగిన అభివృద్ధి గురించి కచ్చితంగా భట్టన్నకు గుర్తు చేయాలి, చెప్పాలి. నేను సభ్యులను కొన్ని ప్రశ్నలు అడుగుతాను, వాటికి సభ్యులు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

దేశంలో ఇంటింటికి నల్లా నీళ్లు ఇచ్చిన
మొట్టమొదట రాష్ట్రమేది ... తెలంగాణ

ప్రపంచంలో అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్
ప్రాజెక్టు ఎక్కడున్నది ...తెలంగాణ

దేశంలో వరి ధాన్యం ఉత్పత్తిలో
నంబర్ వన్ రాష్ట్రమేది ... తెలంగాణ

ఇండియాలో అత్యధిక తలసరి
ఆదాయమున్న రాష్ట్రమేది ... తెలంగాణ

దేశంలో 24గంటలు రైతులకు ఉచిత
విద్యుత్తు ఇస్తున్న ఒకే ఒక రాష్ట్రమేది ... తెలంగాణ

బీడీ కార్మికులకు జీవనభృతి
అందిస్తున్న ఒకే ఒక రాష్ట్రమేది .... తెలంగాణ

ప్రపంచంలో ఎకరానికి పదివేల పెట్టుబడి
ఇచ్చే ఒకే ఒక రాష్ట్రమేది .... తెలంగాణ

రైతులకు జీవిత బీమానిచ్చి బ్రతుకుమీద
ధీమానిచ్చే రాష్ట్రమేది .... తెలంగాణ

లక్ష నూటపదహార్ల కానుకనిచ్చి 13లక్షల
మంది ఆడ బిడ్డలకు పెళ్లి చేసిన రాష్ట్రమేది ... తెలంగాణ

ఈ ఏడాది అత్యధికంగా ఐ.టి ఉద్యోగాలు
కల్పించిన రాష్ట్రమేది .... తెలంగాణ

(అధికార పార్టీ సభ్యులు .. పైవిధంగా తెలంగాణ, తెలంగాణ అని ముక్త కంఠంతో సభలో నినదించారు)

అందుకే సార్ "జై తెలంగాణ" అంటున్నాము. అది మా పెర్ఫార్మెన్స్. అది మా ట్రాక్ రికార్డు. ప్రతిపక్షాల మాదిరిగా ఊకదంపుడు ఉపన్యాలు కొట్టం సార్. నేను చెప్పినవి స్టాటిస్టిక్స్. Sir, I dare Mr.Bhatti Vikramarka Garu, I dare Mr.Raghunandan Rao Garu, ఒకవేళ నేను చెప్పింది తప్పయితే మాకంటే బెటర్ పెర్ఫార్మెన్స్ కాంగ్రెస్ ప్రభుత్వం గాని, బిజేపి ప్రభుత్వం గాని దేశంలో ఎక్కడైనా ఉన్నదని వారు రుజువుచేస్తే నేను రేపు పొద్దున ఫస్ట్ అవర్‌లోనే నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. నేను చెప్పింది తప్పని రుజువు చేస్తే I will quit my Ministry by tomorrow morning. ఇది మా ధైర్యం. ఉన్నది ఉన్నట్టు చెప్పకోవడానికి సిగ్గెందుకు సార్? ఈ రాష్ట్రంలో మీరు సిటిజన్స్‌గా ఉన్నారు. అది ఒప్పుకోరు. మాదేమో గల్లీ పార్టీ. మా నాయకుడు గల్లీ నుంచి వచ్చినవాడు. సింగిల్ విండో నుంచి మొదలై ముఖ్యమంత్రి స్థాయికి వచ్చినవాడు మా నాయకుడు. గల్లీలో పుట్టి బ్యాగ్రౌండు లేకుండా ముఖ్యమంత్రి స్థాయి వరకు వచ్చినవాడు మా నాయకుడు. కాంగ్రెస్ వాళ్లదేమో ఢిల్లీ పార్టీ. మాదేమో ప్రభుత్వంలోనైనా, పార్టీలోనైనా ఒక నిర్ణయం తీసుకోవాలంటే, ఒక పాలసీ తీసుకోవాలంటే ధైర్యం, సాహసం, తెగువ, తెలివి, స్థైర్యం, స్వేచ్ఛ, స్వతంత్రం, వెన్నుముక వంటివన్నీ ఉన్న నాయకుడు మా నాయకుడు. కేసీఆర్ గారు నిర్ణయాలు తీసుకోవడంలో మెరుపువేగం, అమలు చేయడంలో రాకెట్ స్పీడు. రైతుబంధు ఆలోచన క్షణాల్లో ఆచరణగా మారింది. రైతుబీమా ఆలోచన క్షణాల్లో ఆచరణగా మారింది. దళితబంధు ఆలోచన క్షణాల్లో ఆచరణగా మారింది. కానీ మా కాంగ్రెస్, బిజెపి ప్రతిపక్షాల అధిష్టానం మాత్రం ఢిల్లీలో ఉంటారు. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా వారు ఢిల్లీకి ఉరకాలి. ఈలోపల ఇక్కడ జనం మునుగుతరు, చస్తరు, కానీ ఈ ప్రతిపక్ష సభ్యులు మాత్రం నిర్ణయం కోసం ఢిల్లీ వెళ్లాలి. ప్రజల గ్రహపాటు వల్లనో, పారపాటు వల్లనో దబ్బున తప్పిదారి అంటే అది కూడా వన్ బిలియన్ ఛాన్స్ అనుకోండి, ఈ ప్రతిపక్ష పార్టీలు చచ్చినా మన రాష్ట్రంలో అధికారంలోకి రారు. దబుక్కున కాంగ్రెస్ గాని బిజెపి పార్టీ గాని మన రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఎట్లుంటదనేది గౌరవసభ్యులు దయచేసి చెప్పాలి.

ఒక మాట ఇవ్వాలంటే ... ఛలో ఢిల్లీ
మేనిఫెస్టో తయారు చేయాలంటే .... ఛలో ఢిల్లీ
బి-ఫామ్‌లు తెచ్చుకోవాలంటే ... ఛలో ఢిల్లీ
ఒక హామీ అమలు చేయాలంటే ... ఛలో ఢిల్లీ
ఒక పథకం ప్రవేశపెట్టాలంటే ... ఛలో ఢిల్లీ
ఒక ఫైలు మీద సంతకం చేయాలంటే ... ఛలో ఢిల్లీ
ఒక సమస్య తీర్చాలంటే ... ఛలో ఢిల్లీ
ఒక కొత్త సమస్య వచ్చినా ... ఛలో ఢిల్లీ
బస్తీలో రోడ్డు వేయాలంటే ... ఛలోఢిల్లీ
అదే రోడ్డుపై కాంగ్రెస్ నేతలు
కుస్తీకి దిగినా ... ఛలో ఢిల్లీ
బాత్రూమ్‌కు పోవాలంటే ... ఛలో ఢిల్లీ

(అధికార పార్టీ సభ్యులు .. పైవిధంగా ఛలో ఢిల్లీ, ఛలో ఢిల్లీ అని సభలో చెప్పారు)

ఢిల్లీ అనుమతి లేనిదే పాపం ఈ ప్రతిపక్ష పార్టీలతో ఏమీ కాదు. ఎవరో ఊరు, పేరు లేనివారు మన రాష్ట్రానికొచ్చి ఇక్కడి నాయకుల టికెట్లు ఫైనల్ చేస్తారు. గెలిచిన సభ్యులేమో శాసనసభలో ఉంటే, ఓడిపోయిన వారేమో గాంధీభవన్‌లో కూర్చొని ఇక్కడున్న కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల ఫ్యూచర్‌ను డిసైడ్ చేస్తున్నారు. ఇది ఈ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల పరిస్థితి. ఈ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన నలుగురు శాసనసభ్యులు ఒక దగ్గర కూర్చొని మాట్లాడుకోలేరు, వీళ్లు నాలుగు కోట్ల మందికి పరిపాలనను ఇస్తారట, అది రాష్ట్రప్రజలు నమ్మాలట. మాకు బాసులు ఢిల్లీలో లేరు. మా బాసులు తెలంగాణ గల్లీలలో ఉన్నారు. అందుకే ఎలాంటి లొల్లులు

లేకుండా పరిపాలన ముందుకు సాగుతున్నది. ఈ ప్రతిపక్షాలేమో ఢిల్లీ పెద్దలు వదిలిన బాణాలు. కానీ తెలంగాణ ప్రజలు గల్లీ నుంచి తయారు చేసిన మూడక్షరాల బ్రహ్మాస్త్రం కేసీఆర్. అందుకే నిర్ణయాలు వెరుపు వేగంతో జరుగుతున్నాయి. ప్రజల జీవితాలలో వెలుగులు నిండుతున్నాయి.

రాజకీయాలు, ప్రజా జీవితం అంటే టెన్షన్ పథ్ కాదు. తెలంగాణ జనపదంతో కలిసి కదం తొక్కితే అప్పుడు ఆదరణ ఉంటుంది గాని జన్‌పథ్ చుట్టూ చక్కర్లు కొడితే, అక్కడ ఆగమాగమైతే ఈ ప్రతిపక్షాలతో ఏమీ కాదు.

చివరగా నేను చెప్పేది ఇవ్వాళ రాష్ట్రప్రజలు చూస్తున్నారు. రాష్ట్రప్రజల ముందు స్పష్టంగా ఈ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వాళ్లు కూడా అన్ని ఆలోచిస్తున్నారు. వాళ్లందరినీ ఒకటే ఒక మాట అడుగుతున్నాను. నేను కొద్ది కాలం జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, ఢిల్లీలో గడిపాను. ఆ తరువాత ఇంకా ఇతర ప్రాంతాలలో కొన్ని పుస్తకాలు చదువుతున్నప్పుడు నాకు ఒక కొటేషన్ బాగా నచ్చింది. “In life, when politics decides your future, you decide what your future politics is” అనేది ఒక సామెత. అంటే ప్రజలు రాజకీయాలలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భాగస్వాములవ్వాలనేది దాని ఉద్దేశం. ఈ ఎన్నికల సమయంలో తెలంగాణ రాజకీయ రణక్షేత్రంలో కొన్ని రాబందులు మళ్లీ తిరుగుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న సమయంలో మన తెలంగాణ కవి, మన జగిత్యాల ముద్దు బిడ్డ అయిన అలిశెట్టి ప్రభాకర్ గారు చెప్పిన ఒక మాటను ఇక్కడ గుర్తు చేయాలనుకుంటున్నాను. “జాగ్రత్త! ప్రతి ఓటు మీ పచ్చిటి నెత్తుటి మాంసపు ముద్ద. చూస్తూ, చూస్తూ వేయకు గద్దకు. ఓటు కేవలం కాగితం మీద గుర్తు కాదు, నీ జీవితం కింద ఎర్త్. గుర్తు పెట్టుకో” అంటే తప్పుడు నిర్ణయం తీసుకుంటే గందరగోళం అవుతారని చెప్పారు. నేను చెప్పేది ఏమిటంటే తెలంగాణతో బీఆర్ఎస్‌ది పేగు బంధం, దానిని ఎవరూ మార్చలేరు, తెంచలేరు, తుంచలేరు. జనం కోసం తుచ్ఛ రాజకీయాలు చేయాల్సిన అవసరం మాకు లేదు.

భట్టిగారు చాలా చెప్పారు. దానికి కూడా నేను సమాధానం చెబుతాను. పాపం సావాస దోషం వలన ఒకాయన ఓఆర్ఆర్ గురించి బయట మాట్లాడితే భట్టిగారు అదే విషయాన్ని ఈ సభలో మాట్లాడి అనవసరంగా ఏదేదో అన్నారు, నేను దానికి కూడా సమాధానం చెబుతాను. నేను రాష్ట్ర ప్రజలకు కూడా విజ్ఞప్తి చేసేదేమంటే ఇవ్వాళ గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో బ్రహ్మాండంగా, అద్భుతంగా ముందుకు పోతున్నాము. దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి బ్రహ్మాండంగా అందరినీ ఒప్పించి, మెప్పించి ఇవ్వాళ విజయాలు సాధించి ఉత్సాహంగా పరిపాలనలో కొత్త పుంతలు తొక్కుతూ ముందుకు పోతున్నాం. ఈ క్రమంలో ఛాయిస్ ప్రజల ముందు ఉన్నది. నేను చెప్పింది తప్పయితే, నేను చెప్పిన దాంట్లో అవాస్తవాలు ఉంటే మమ్మల్ని శిక్షించండి, ఓడించండి అభ్యంతరం లేదు. కానీ వాళ్లు చెప్పింది తప్పైతే వాళ్ల అయిదు దశాబ్దాల పరిపాలనను గుర్తు తెచ్చుకొని మళ్లీ వాళ్లు అధికారంలోకి వస్తే అంటే కాంగ్రెస్ అంటేనే అంధకారం. కాబట్టి వాళ్లకు అధికారం అప్పజెబితే ప్రజలకు అంధకారమే. అది కూడా గుర్తుతెచ్చుకోవాలని రాష్ట్రప్రజలను కోరుతున్నాను.

భట్టి గారు ఇంకా చాలా విషయాలు మాట్లాడారు. నేను సమాధానం చెప్పాల్సినవి ఇంకా చాలా ఉన్నాయి. వాటి గురించి కూడా చెబుతాను. వారు ఓఆర్ఆర్‌లో ఏదో కుంభకోణం, లంబకోణం జరిగిందని అన్నారు. ఓఆర్ఆర్‌ను కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో కట్టారు, దానినేదో మేం అప్పనంగా ఇతరులకు అప్పజెప్పామని అన్నారు. భట్టి గారు మాత్రమే కాదు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కూడా బయట నోటికొచ్చినట్లు మాట్లాడిండు. ఆయనకు పాపం చిన్న వ్యాధి ఉన్నట్లు ఉంది. ఆయన ఏది మాట్లాడినా వేల కోట్ల కుంభకోణం, లక్షల కోట్ల కుంభకోణం అంటారు. కొత్త సెక్రటేరియట్ భవనాన్ని నిర్మించడానికి పాత సెక్రటేరియట్‌ను

తొలగించి కొత్త సెక్రటేరియట్ నిర్మాణం చేపడతామంటే ఆ పాత సెక్రటేరియట్ కింద వదివేల కోట్ల రూపాయల నేలమాలిగ ఉన్నది, కేసీఆర్ గారు ప్రగతి భవన్ నుంచి సారంగం తవ్వి అండ్లకు పోయి తెచ్చుకుంటుండు అని ఈ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు మాట్లాడుతున్నాడు. ఇలాంటి ఆయన మాట్లాడే మాటలను మేం సీరియస్ తీసుకోవాలా అని అడుగుతున్నాను. కోకాపేటలో భూముల అమ్మకం జరిగిందంటే అందులో పది వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని అంటారు. కరోనా వచ్చి అదేదో వ్యాక్సిన్ కొనుగోలు చేస్తున్నామంటే యాభైవేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని అంటారు. నోరు తెరిస్తే వేల కోట్లు, లక్షల కోట్లు తప్ప ఇంకొకటి ఉండదు. నాకు తెలిసినంత వరకు RTI అంటే రైట్ టు ఇన్ఫర్మేషన్ అని మనం అనుకుంటాము. కానీ కొంత మందికి అది రూట్ టు ఇన్‌కమ్‌గా ఉన్నది.

5.40 సా. అధ్యక్షా, వారి పేర్లు నేను చెప్పను కానీ. వారు నోరు తెరిస్తే ఏది పడితే అది, వేల కోట్లు, లక్షల కోట్లు. అది తప్ప ఇంకో పని లేదు. అధికారులను harass చేస్తారు, కాంట్రాక్ట్ సంస్థలను harass చేస్తారు. ఎందుకు చేస్తున్నారో మాకు తెలుసు అది కూడా చెబుతున్నాను నేను. వారి అధ్యక్షుడు ఎందుకు మాట్లాడిండో, వారికి ఏమి కావాలో అన్ని మాకు ఎరికే, తెలువక కాదు. I.R.B. Infrastructure Developers గురించి మాట్లాడారు కదా అదేదో కంపెనీ అని ఇప్పుడు చెబుతాను. దాని కథ ఏమిటంటే, భట్టన్నా ఆ కంపెనీ దివాళా తీసిన కంపెనీ అన్నావు. మాట్లాడేటప్పుడు ఒకసారి ఆలోచించుకోవాలి. ఇదే మాట మీ అధ్యక్షుడు మాట్లాడారు. వెంటనే వరువునష్టం దావా వేశాం. ఇటు హెచ్ఎండీఏ వేసింది, అటు ఆ సంస్థ మీ అధ్యక్షుడి మీద వెయ్యికోట్ల వరువు నష్టం దావా వేసింది. మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. తెల్లారి లేస్తే మీ అధ్యక్షుడు కెసిఆర్ మీద నోటికి వచ్చినట్లు మాట్లాడుతాడు. నిన్నగాక మొన్న ఏమంటాడు అధ్యక్షా. కెసిఆర్ గారిని ఉరివేసి రాళ్లతో కొట్టాలంట. ఉరివేసి రాళ్లతో కొట్టాలి, పిండం పెట్టాలంటా. ఇదా సంస్కారం ఉన్న నాయకుడు మాట్లాడే మాట? ఇదా ఒక ముఖ్యమంత్రి కావాలని కలలు కనే నాయకుడు మాట్లాడే మాట? సిగ్గు పడాలా, లేదా? డెబ్భై ఏళ్ల వయసున్న ఒక నాయకుడు, రెండుసార్లు ప్రజల చేత ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డ నాయకుడు, తెలంగాణను సాధించిన నాయకుడు, ఆయనను పట్టుకొని ఏదో మాట్లాడుతాడు. రాజకీయ విభేదాలు ఉంటే మాట్లాడాలి. మీరు కూడా విమర్శిస్తున్నారు. మీరు సంస్కారవంతంగా మాట్లాడుతున్నారు, I welcome you. భట్టన్న మాట్లాడుతున్నాడు, శ్రీధరన్న మాట్లాడుతున్నాడు. మీరేమో సంస్కారవంతంగా మాట్లాడుతున్నారు, అంటున్నారు మీరు, పడుతున్నాము మేము. కానీ, ఆ పెద్దాయనను పట్టుకొని నోటికి వచ్చినట్లు మీ పిసిసి ప్రెసిడెంట్ మాట్లాడుతూ, ఆయనను ఉరేసి రాళ్లతో కొట్టి పిండం పెట్టాలా? ఇవా మాటలు, ఇదా సంస్కారం? ఇదా అధికారంలోకి రావాలన్నంత పిచ్చి? దయచేసి నేను అనేది ఏమిటంటే ఒకసారి తెలుసుకోండి. ముఖ్యమంత్రిని అంటే పడుతున్నాం. ఎందుకంటే, ఖర్మ ఏమి చేయాలి. ప్రజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం. కానీ, ఆ సంస్థ ఊరుకోలేదు. ఇట్లనే పిచ్చి మాటలు మాట్లాడితే వెయ్యి కోట్ల వరువు నష్టం దావా వేసింది. మీ అధ్యక్షుడు వెయ్యి కోట్ల వరువు నష్టం దావా ఎదుర్కొంటున్నాడు. ముందు వరువు కాపాడుకోమనండి. మేము కూడా వేశాం. మా స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ మీద మాట్లాడుతాడు. సోమేష్ కుమార్ మీద మాట్లాడుతాడు, అంజనీ కుమార్ మీద మాట్లాడుతాడు. తెలంగాణను బిహార్ వాళ్లు నడువుతున్నారు అంటాడు. ఆల్ ఇండియా సర్వీస్ అధికారులను కించపరుస్తాడు. ఆల్ ఇండియా అధికారులను కూడా కించపరుస్తారా? వారు కష్టపడి యుపిఎస్‌సిలో ప్రవేశ పరీక్ష వ్రాసి ఏ రాష్ట్రానికి కేటాయిస్తే ఆ రాష్ట్రానికి పోతారు, వారిదేముంటుంది. వారు వచ్చి ఇక్కడ సర్వీస్ చేస్తున్నారు. వారి రాష్ట్రం వదిలిపెట్టుకొని వచ్చి ఇక్కడ పని చేస్తున్నారు. వాళ్లను పట్టుకొని బీహారోల్లది నడుస్తోంది, వీళ్లను

ఎల్లగొడుతాం, వీళ్ల అంతు చూస్తాం, జైల్లో పెడుతాం. ఇవేమి దిక్కుమాలిన మాటలు?

అందుకే మా హెచ్ఎండిఏకు నేనే చెప్పాను. మనం ఏ తప్పు చేయలేదు. పనికిమాలిన వెకిలి లేకి మాటలు ఎవరు మాట్లాడినా పడాల్సిన ఖర్మ మాకు లేదు, అందుకే వెంటనే పరువు నష్టం దావా వేయమని చెప్పాం. పరువు నష్టం దావా వేస్తాం, మీ అధ్యక్షుడి అంతు చూస్తాం, బరాబర్ అంతు చూస్తాం. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతాము, నోటికి వచ్చినట్లు మాట్లాడుతాము అంటే పడటానికి ఎవరు సిద్ధంగా లేరు.

ఐఆర్బి దివాళా తీసిన సంస్థ అని వారు అన్నారు. అదే ఐఆర్బి వారి కాంగ్రెస్ పాలిత ప్రాంతమైన రాజస్థాన్ రాష్ట్రంలో ఉదయ్ పూర్ టు షామ్లా అక్కడ కూడా ఇదే పద్ధతుల్లో టిఓటి తీసుకున్నారు. ఇక్కడ ఎట్లయితే మనం లీజ్‌కు ఇచ్చామో, మీ కాంగ్రెస్ పాలిత రాజస్థాన్‌లో ఉదయ్‌పూర్ టు షామ్లా. అక్కడ కూడా ఇదే పద్ధతుల్లో లీజ్‌కు ఇచ్చారు. అదే రాజస్థాన్‌లో చిత్తోర్‌ఘడ్ టు గులాబ్‌పుర, లీజు మీద వాళ్లే తీసుకున్నారు. గులాబ్‌పుర నుండి కిషన్‌ఘర్ అది వాళ్లే తీసుకున్నారు. జైపూర్ నుండి దివోళి అది వాళ్లే తీసుకున్నారు. మీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన తువ్వూరు నుండి చిత్రదుర్గ, కార్వార్ నుండి ఖుందాపూర్ అలాగే Yaswantrao Chavan Expressway National Highway 48 of Maharashtra వారి బిజెపి పాలిత రాష్ట్రం, అక్కడ కూడా వీళ్లే తీసుకున్నారు. అంటే, రాజస్థాన్‌లో కూడా కుంభకోణాలేనా? అక్కడ కూడా వేల కోట్లు చేతులు మారాయి, అందుకే ఇచ్చారా ఈ డొల్ల సంస్థకు? ఎందుకు ఇచ్చారు మరి మీరు?

మేము National Highway నిబంధనల ప్రకారం, exactly, National Highway Authority ఏ నిబంధనలైతే పాటిస్తుందో, గవే పాటించి మేము పిలిచాము. ఎవరైనా పార్టిసిపేట్ చేయవచ్చు అందులో. అవును రాష్ట్ర ప్రభుత్వం మా ఆర్థిక శాఖ మంత్రి గారి నేతృత్వంలో ఒక Cabinet Resource Mobilization Committee ఉంది. కరోనా తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నది. కానీ, ఆర్థిక సంక్షోభం ఉన్నా, కేంద్రం మెడమీద కత్తిపెట్టి రావాల్సిన పైసలు రానియ్యదు. ఏమి చేయాలే మరి. ప్రజల్ని ఎండపెట్టాల్నా, కల్యాణ లక్ష్మిని ఆపాలా, రైతుబంధు, రైతు బీమా ఆపాల్నా, పింఛన్లు ఆపాలా ఏమి చేయాలి. అందుకే మా ఆర్థిక శాఖ మంత్రి గారి నేతృత్వంలో Resource Mobilization చేస్తున్నాం. అందులో భాగంగా ఈ అస్సెట్‌ను ఐడెంటిఫై చేశాం. ఓనర్‌షిప్ ఒదులుకోవడం లేదు కదా భట్టి గారు. ముప్పది ఏళ్ల తరువాత మళ్లీ ప్రజల ఆస్తి ప్రజలకే ఉంటుంది కదా. అప్పుడు ముఖ్యమంత్రిగా మీరే ఉంటరేమో మాకేం తెలుసు. భట్టన్న మీరు వంద ఏండ్లు ఉండాలని కోరుతున్నాను.

అధ్యక్షా, వారు చాలా సింపుల్‌గా చెప్పారు లెక్క. రూ. 7,380కోట్లు, 30 ఏండ్లు దానితోని రూ.2,70,000కోట్లు వస్తాయి, అట్లెట్ల ఇస్తారు అని అడిగారు. అదే రూ.7,380కోట్లు తీసుకువచ్చి మనం మౌలిక వసతుల్లో పెట్టుబడి పెడితే దాని విలువ రూ.1,33,000కోట్లు అవుతుంది. మళ్లీ ఆస్తి తిరిగి మనకే వస్తుంది. ఇంకోటి ఏమంటే, జాతీయ రహదారుల్లో ఇది పరిపాటి. దేశంలో ఎన్నోచోట్ల ఈ టిఓటి అనే మాడల్ నడుస్తోంది. నేను మళ్లా ఒక మాట చెబుతున్నాను. ఈ టిఓటి, ఓఆర్ఆర్ విషయంలో నేను తప్పు చేసినా, మా ప్రభుత్వం తప్పు చేసినా వారు గనుక రుజువు చేస్తే, కోర్టులో already matter ఉంది, రుజువు చేయండి. మళ్లీ రాజకీయాల్లో ఇంకో పదవి తీసుకోను, మళ్లీ ఇంకో ఎన్నికల్లో నేను కొట్లాడను. మేము తప్పు చేయలేదు, మా చిత్తశుద్ధి అది. వారి నాయకుడి లాగా లేకి మాటలు మాట్లాడే అవసరం మాకు లేదు. ఉన్నయి లేనట్టు, లేనివి ఉన్నట్లు అభూత కల్పనలు చేసే అలవాటు మాకు లేదు. వారికి కూడా సావాస దోషం కొద్దిగా అంటుకున్నట్లు ఉంది చూసుకోమనండి అధ్యక్షా.

TOT అనేది ఎప్పుడు ఎస్టాబ్లిష్ చేశారంటే, టిఓటి అంటే Toll, Operate, Transfer (TOT). BOT - Build, Operate ,Transfer. ఈ విధానం ఎవరు తెచ్చారు, మేము

తేలేదు. భారత ప్రభుత్వమే తెచ్చింది. భారత ప్రభుత్వం ఎప్పుడు తెచ్చిందంటే, కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్నప్పుడే తెచ్చింది. యుపిఏ ప్రభుత్వం ఉన్నప్పుడే తెచ్చింది, ఇది మేము తేలేదు. అదికూడా NHAI (National Highways Authority of India) లో తెచ్చారు. తెచ్చాకా ఇప్పటివరకు ఇట్లాంటివి తొమ్మిది చేశారు. ఎందుకూ అక్కడ కూడా ఎన్‌హెచ్‌ఏఐలో వచ్చిన అస్సెట్‌ను మానిటైజ్ చేసుకోవాలి. చేసుకొని అందులోంచి వచ్చిన పైసలను మళ్లీ నిర్మాణ రంగంలో, ఇతర రంగాల్లో, మౌలిక వసతుల కల్పనలో పెట్టాలి. దానిని కూడా తప్పు అంటే ఎట్లా. గుజరాత్‌లో అయితే, పవర్ లైన్స్‌ని కూడా లీజ్‌కు ఇస్తారు. అది ఇక్కడున్న బిజెపి వాళ్లకు తెలుసా? ప్రైవేట్ కంపెనీలకు పవర్‌లైన్స్ లీజుకు ఇస్తారు అక్కడ. ఆ డబ్బులతోని ఇతర మౌలిక వసతుల కల్పన చేస్తుంటారు. ఎన్‌హెచ్‌ఏఐలో ఇట్లాంటి కార్యక్రమాలు ఎన్నో జరిగాయి. Exactly, అదే పద్ధతుల్లో మేము చేశాం. మేము ఏ తప్పు చేయలేదు. తప్పు చేసినట్లు మీరు రుజువు చేస్తే నేను శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటా. ఇంతకన్నా ఏమి చెప్పాలి భట్టన్నా. నిజంగా ఆధారాలు ఉంటే, కోర్టులో వ్యాజ్యం ఉంది. కోర్టులో పెట్టండి. మీ అధ్యక్షుడికి ఎక్కువ సమాచారం ఉంటుంది. ఆర్‌టిఐ కోసం ఆయనకు ఒక యాభై మందితో కార్యాలయం ఉంది. ఏ తప్పు జరగలేదు, మేము ఏ తప్పు చేయలేదు. మాకు అంత చిల్లర పని చేయాల్సిన పని కూడా లేదు. ప్రజల ఆశీర్వాదంతో ఇక్కడ ఉన్నాం, వద్దన్ననాడు ఇంటికి పోతాం తప్ప, ఈ చిల్లర పనులు చేయం. ఇంకొక మాట కూడా నేను చెబుతాను.

అధ్యక్షా, మిత్రులు చాలామంది, చాలా అడిగారు. భట్టిగారు మీరు లేరు. మీ మున్సిపాలికీ కూడా ఎన్ని నిధులిచ్చామో నేను చెప్పాను. మీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విషయం, ఇంకా చాలా విషయాలు చెప్పారు, నేను దాని జోలికి పోను. Rural roads, State Finance Grant గురించి చెప్పాను. ఎస్‌ఆర్‌డిపి గురించి మా మిత్రుడు వివేక్ అడిగారు. ఎస్‌ఆర్‌డిపి మరియు ఎస్‌ఎన్‌డిపి ఫేజ్-2 కూడా తీసుకుంటాం. ప్రతిపక్షాల వాళ్లు బయట ఏమి మాట్లాడినా వారికి కూడా తెలుసు, మళ్లీ వచ్చేది మనమే. తిరిగి ముఖ్యమంత్రి అయ్యేది కెసిఆర్ గారే. తప్పకుండా మనం తీసుకుంటాం, తప్పకుండా ముందుకు పోతాం. హైదరాబాద్ పటిష్టమైన నగరంగా, విశ్వ నగరంగా పూర్తిచేసే దిశగా ముందుకు పోదాం.

రఘునందన్ రావు గారు master plan approval గురించి అడిగారు. రాజకీయం ఎంత విచిత్రం అంటే, మొత్తం అన్ని పట్టణాలకు మాస్టర్ ప్లాన్ ఉండాలని తయారు చేశాం. అదేవిధంగా కామారెడ్డిలో తయారు చేస్తే మా గంప గోవర్ధన్ గారి మీద లేనిపోని బదనాం పెట్టి, అనవసరంగా ప్రజలను రెచ్చగొట్టి ఏం జరగకముందే ఏందేందో చేసి, ఏందేందో జరిగిపోతోందని ఏదో చేస్తే, అన్ని బంద్ చేశాం. అనవసరంగా ప్రతిపక్షాలకు పనిలేదు. నీళ్ల పంచాయతీ లేదు, కరెంట్ పంచాయతీ లేదు. లేని కొత్త పంచాయతీలు పెడుతున్నారు. మనం ప్రణాళికాబద్ధంగా నగరాలు, పట్టణాలు అభివృద్ధి చేస్తుంటే, వీళ్లు అనవసరంగా లేని పంచాయతీలు పెడుతున్నారని పక్కకు పెట్టాం. కాబట్టి, we are also putting aside Dubbaka Master Plan for now. మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తరువాత భవిష్యత్తులో చూసుకుందాం. అప్పుడు ఆలోచించి ప్రజల్ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని చేస్తాం.

అదేవిధంగా రఘునందన్ రావు గారు మాట్లాడుతూ, దుబ్బాకలో staff shortage ఉందని మాట్లాడారు. నిన్నగాక మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు కొత్తగా కొంతమంది ఉద్యోగులను కూడా ఇచ్చారు. వారు అన్నారు ఉద్యోగుల కొరత ఏదో ఉందని. కొత్త పోస్టులన్నీ కలిపితే **3,468** మంది కొత్త ఉద్యోగులను మున్సిపాలిటీలో మాకు ఇచ్చారు. అందులో **1,266** మంది విఆర్ఏలను విలీనం చేసుకుంటున్నాం. తద్వారా ఏ ఇబ్బంది కూడా ఉండదు.

గ్రామాల్లో ఎవరో చనిపోయారు, ఏదో బిల్లులు వస్తలేవని మా భట్టన్న మాట్లాడారు. మార్చి, **2023** వరకు మా ఆర్థిక

శాఖ మంత్రి గారు ఇప్పుడే చెప్పారు. మార్చి, 2023 వరకు అన్ని బిల్స్ కూడా గ్రామాల్లో క్లియర్ ఉన్నాయి, ఎక్కడా కూడా పెండింగ్‌లో లేవు. మీకేమైనా అనుమానం ఉంటే దయచేసి మరోసారి చెక్ చేసుకోండి. అదేమాదిరిగా మధిరలో UGD కావాలని భట్టన్న గారు అడిగారు. ఒకవైపేమో యుజిడి కావాలని అడుగుతున్నారు, నాలుగు నెలల తరువాత మీరే వస్తామని మరోవైపు అంటున్నారు, మీరే ఆలోచించుకోవాలని కోరుతున్నాను. బలాల గారు రోడ్డు వైడెనింగ్ గురించి అడిగారు. నేను నిన్ననే చెప్పాను సార్. నిన్న డిటేల్డ్‌గా ప్రశ్నోత్తరాల సమయంలో కూడా చెప్పాను. మెట్రో రైలు గురించి ఇప్పుడే చెప్పాను. వంద శాతం ఓల్డ్‌సిటీలో టేకప్ చేస్తాం సార్, అందులో ఏ అనుమానం కూడా ఎవరికీ అవసరం లేదు.

అదే మాదిరిగా కేంద్రం ఇచ్చే నిధులు ఎక్కువగా ఉన్నాయి, ఇతర పథకాలకు వాడుతున్నామని రఘునందన్ రావు గారు అన్నారు. అది శుద్ధ తప్పు, సవరించుకోండి. మీరు వకీల్‌సాబ్, కొద్దిగా సవరించుకోండి. ఒక రూపాయి ఈడికెళ్ళి పోతే, ఆడికెళ్ళి నలభై ఐదు పైసలు వస్తున్నాయి. మేమే మీకు ఇస్తున్నాం. మీరు చదువుకున్న వాళ్లు. ఎవరి సొమ్ముతో ఎవరు కులుకుతున్నారో విచారించుకోండి. తెలంగాణ ప్రజల సొమ్ముతో ఇతర రాష్ట్రాల్లో పనులు జరుగుతున్నాయి గుర్తించండి, గౌరవించండి. పల్లె ప్రగతి – పట్టణ ప్రగతి అదేవిధంగా మౌలిక వసతుల కల్పనపై జరిగిన ఈ చర్చలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, నేను ఒకటే అడుగుతున్నాను. రజనీకాంత్ గారు వచ్చారు సార్. వచ్చి ఏమన్నడు సార్, ఇది హైదరాబాదా? న్యూయార్కా? అని అన్నాడు. ఇది ఎట్లుంది సార్, మీరే చెప్పండి. ఇది మేమే కట్టాం, మేమే చేశాం అని మీరంటే, మీకెందుకు ఇక్కడ పతేరా లేదో అది కూడా చూసుకోండి.

ముగించేముందు మిత్రులందరినీ కోరేది ఒక్కటే, కొత్త రాష్ట్రంలో రాజకీయాలు ఎన్నో ఉండవచ్చు. కానీ గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి నాయకత్వంలో అద్భుతంగా పురోగమన దిశగా ముందుకు పోతున్నాం. మీ అందరి సహకారాన్ని మనసారా కోరుతూ అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేసుకొంటూ, జై తెలంగాణ, జై కేసీఆర్!

5.50 సా. **శ్రీ మల్లు భట్టిక్రమార్క:** అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చాలా అనర్గళంగా వారికున్నటువంటి భాషా ప్రయోగాన్ని మొత్తాన్ని సభమీద, మామీద, అందరిమీద చూపించారు చాలా సంతోషం. భాష, బలం అన్నీ చూపించారు. అయితే సభలో మేము లేవనెత్తినటువంటి అంశాలు బాధ్యత కలిగిన మంత్రిగా వారు సమాధానం చెప్పడం కోసం ఆశిస్తాం. చెప్పేది ప్రతిదీ కూడా బాధ్యతతోనే చెపుతాం. సరే, ప్రతిపక్షాలు .. వారు కప్పలు, కుక్కలు, గాడిదలు అని ఒక కవిత కూడా చెప్పారు. (ఆయన కవిత చెప్పారు, మిమ్మల్ని అనలేదు.. అని బిఆర్ఎస్ సభ్యులు అన్నారు) అదే సార్, కవిత చెప్పారు అనే అంటున్నా నేను కూడా. కవితలో ఉన్న మాటలను చెపుతున్నాను. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలను ఉదహరిస్తూ ఒక మహాకవి చెప్పినటువంటి మాటలను మాకు ఆపాదిస్తూనే కప్పలు, కుక్కలు, గాడిదలు చివరికి సంక్రాంతికి వచ్చే గంగిరెద్దులాంటి వాళ్ళు కూడా వస్తావుంటారు అన్నారు. వారు చదుకున్న వారు. సంస్కారం ఉన్నటువంటి మంత్రిగారనే నేననుకున్నాను. వారు మట్లాడిన మాటలు కరెక్టు అని వారనుకుంటే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. వారు చెప్పినటువంటి కవితలు కరెక్టని వారు భావిస్తే, అది వారి విజ్ఞతకే వదిలేస్తాను. నేనేమీ దాని గురించి బాధపడటం లేదు. ఎందుకంటే మేము ప్రజల గురించి పోరాడే వాళ్ళమే. ప్రజలకోసం బ్రతికేటువంటి వారమే. పాదయాత్ర చేసేటప్పుడు..

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– సార్, ఇపుడు క్లారిఫికేషన్ గురించి అడగాలి కానీ వారు టాపిక్‌లో ఎటో పోయారు. అటువైపు నుంచి అలాంటి పదాలు వాడిన వారికి ఆ మాటలు వర్తిసాయి తప్ప, భట్టిగారికి, శ్రీధర్‌బాబు లాంటి మంచి మనుషులకు వర్తించవు. ఇది గమనించాలని నేను కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, అసెంబ్లీలో సమస్య లేవనెత్తింది, మాట్లాడేది మేమే అధ్యక్షా.

(మీ రేవంత్‌కి చెప్పండి సార్..... వెనుక నుంచి బిఆర్ఎస్ సభ్యులు అన్నారు)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సరే నేను వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను అని చెప్పాను కదా! నేను దాన్ని లోతుల్లోకి పోదలచుకోలేదు.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ, క్లారిఫికేషన్ గురించి మాట్లాడండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సరే, నేను పాదయాత్రలో అలసిపోయానో, ప్రజల గురించి మాట్లాడుతున్నానో సభకు తెలుసు, ప్రజలకు తెలుసు. నిజమే నేను పాదయాత్ర చేశాను. ఆకలితో అలమటిస్తున్న ఆదివాసీలను, గోండులను, గిరిజనులను, చెంచులను కలిసాను.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ..

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- సార్, వారు మాట్లాడినంతసేపు విన్నాను. ఇప్పుడు మీరు వినాలి. మా ఆవేదన కూడా మీరు వినాలి. దయచేసి పెద్దలు మీరు వినాలి.

మిస్టర్ స్పీకర్:- ఇది క్లారిఫికేషన్..

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మట్టి కోసం అల్లాడుతున్న కుండలు చేసుకునేవారితో కూడా నేను మాట్లాడాను. ఇళ్ళు లేని నిరుపేదలను కలిశాను. మా భూములను మాకివ్వండి అని ఆక్రోశిస్తున్న దళితుల దగ్గరకు కూడా వెళ్లాను. మా బ్రతుకులు, మా ఉద్యోగాలు మాకివ్వాలని నిలదీస్తున్న నిరుద్యోగ విద్యార్థుల వెతలు కూడా నేను చూశాను. తెచ్చుకున్న తెలంగాణలో మా బ్రతుకులెప్పుడు మారతాయని దిక్కులు చూస్తున్న బడుగు, బలహీన, మైనారిటీల గడప తొక్కాను. పింఛను అందని వికలాంగుల బాధనూ విన్నాను. బెల్టు షాపులతో బ్రతుకులు చిధ్రం అవుతున్న ఆడబిడ్డల కన్నీరు చూశాను. నేను కూడా అలసిపోయాను. కాదనటంలేదు. వారందరి జీవితాలు బాగుపడాలని, మార్పు రావాలనే ఆశతోనే ఈ సందర్భం ఇక్కడున్నాము, మాట్లాడుకుంటున్నాము.

మేము లేవనెత్తిన ప్రతీ అంశం . . నిజమే మీరు మిషన్ భగీరథ చేపట్టారు. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా మేము మీ దృష్టికి తీసుకొస్తున్నాం. మీరు 42,000 కోట్ల రూపాయలతో చాలా గొప్పగా మిషన్ భగీరథ చేశామని చెపుతావున్నారు. నిజమే మీరు చేసుండొచ్చు. 42,000 కోట్ల రూపాయలు ఖర్చు కూడా పెట్టి ఉండొచ్చు. కానీ నేను చూసినవే మీకు చెప్పాను. మిషన్ భగీరథ కార్యక్రమంలో మీరు చెప్పినటువంటి నీళ్ళు ఉట్నూరు మండలం దస్నాపూర్‌గూడ దగ్గర, గ్రామం పేరుతో సహా చెపుతున్నాను. దస్నాపూర్‌గూడ దగ్గర నేను ప్రత్యక్షంగా చూశాను. మీరు ఇందాక గుజరాత్ విషయంలో చెప్పినట్టు, అక్కడ కూడా ట్యాంకులు, పైపులు ఉన్నాయి. కానీ నీళ్ళు లేవు. అక్కడనుంచి బూసిమట్ట గ్రామానికివెళ్ళి చూశాను. అక్కడా ట్యాంకులు, పైపులు ఉన్నాయి, నీళ్ళు లేవు. అలా నేను చాలా గ్రామాలు చూసుకుంటూ వచ్చాను. మీరు మిషన్ భగీరథ చేపట్టారు కానీ చాలాచోట్ల నీళ్ళు లేవు. ఇది వాస్తవమే. ప్రతిపక్షాలుగా మేము చూసినవి మీ దృష్టికి తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తున్నాము. దాన్ని అర్థం చేసుకుని మీరు సమాధానం చెప్పాలి కానీ మీరు అవన్నీ వదిలేసి, సభలో లేనటువంటివారి గురించి ..

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- సార్, ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎవ్వరు కూడా కల కనునటువంటి, ఊహించనటువంటి బృహత్తరమైన కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో చేపట్టడం జరిగింది. మిషన్ భగీరథ ద్వారా ఈ భూమిని మూడుసార్లు చుట్టి వస్తే ఎంత దూరం అయితే ఉంటుందో అంత పొడువుగల పైపులైన్లు వేయడం జరిగింది అధ్యక్షా. అంత పొడువునా పైపులైన్లు వేశాము. మొత్తం అర్బన్, రూరల్ ప్రాంతాలను కలిపితే దాదాపు కోటి నల్లా కనెక్షన్లు ముఖ్యమంత్రిగారు ఇచ్చారు. 24,000 ఆవాసాలు రూరల్, 145 అర్బన్ ప్రాంతంలో ఇచ్చాము. అంటే ఇంత పెద్ద

కార్యక్రమంలో .. అంటే వారి స్థాయి ఎక్కడకి దిగజారిందంటే.. రాష్ట్రంలో ఇంత వైడ్ నెట్‌వర్క్ ఉన్నటువంటి కార్యక్రమంలో అక్కడో, ఇక్కడో మెయింటేనెన్సు ద్వారానో లేకపోతే ఏదైనా ఇబ్బంది జరిగి ఎక్కడో మోటరో, లేదా ఇంకేదో చెడిపోయి ఒక్కరోజో, రెండు రోజులో నీళ్ళు రాని పరిస్థితి ఉంటే, దాన్ని పట్టుకుని, అదే వాళ్ళకు మెయిన్ సబ్జెక్టుగా కనిపిస్తున్నది సార్. ఈరోజు వాళ్ళు అంత స్థాయికి దిగజారిపోయి ఉన్నారు. దానికి ఎవరేంచేస్తాం. ఈ రాష్ట్రం చేసుకున్న ఖర్మ ఇది. అంతే ఇగ ఇది. ఏదైనా కన్‌స్ట్రక్టివ్‌గా చెప్పాలి కానీ .. అరే ఎవడన్నా చేసిండా సార్ ఈ దేశంలో. మిషన్ భగీరథ లాంటి కార్యక్రమం ఏ రాష్ట్రంలోనైనా జరిగిందా సార్? అందులో ఎక్కడో ఒక దగ్గర జరిగిన దానిమీద ఈ సభలో ఇంతమందిని .. ఇలా.. ఎదో పెద్ద.. ఏంది సార్ ఇదంతా? వాళ్ళ వైఖరి మార్చుకోవాలి. వాళ్ళ ఆలోచనా పరిధి పెరగాలి. కెటిఆర్ గారికి వాళ్ళు ఏమి సలహా ఇవ్వాలంటే, మీరు అనేక విదేశీ కంపెనీలను తెలంగాణకు తెస్తున్నారు, ఇంకొక నాలుగు కంపెనీలు అక్కడ వున్నాయి కెటిఆర్‌గారూ వెళ్ళి తీసుకురండి ఇంకా రాష్ట్రం అభివృద్ధి చెందుతది అన్న మాట మాట్లాడాలి, సలహా ఇవ్వాలి. అంతేగానీ ఎక్కడో ఒక మోటరు కాలిపోయి, ఒక ఊర్లో నీళ్ళు రాకపోతే దాన్ని తీసుకొచ్చి ఇక్కడ మాట్లాడి, ఎక్కడో ఒక సర్పంచ్ దేనితోనో ఇబ్బంది పడి ఏదో చేసుకుంటే, దాన్ని తీసుకొచ్చి ఇక్కడ అసెంబ్లీలో మాట్లాడి., అసలు ఈ కార్యక్రమాలు జరగనట్టు.. ఏంది సార్ ఇది. దయచేసి వాళ్లు వారి స్థాయిని పెంచుకోవాలని మీద్వారా వారికి మనవి చేస్తున్నాను. ఒక 30 సంవత్సరాల తరువాత మీరే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారేమో అని కెటిఆర్‌గారు ఇంతకు ముందు అన్నారు. మీరే ముఖ్యమంత్రి అవుతారేమో ఈ రాష్ట్రానికి. పెంచుకోండి సార్. కొద్దిగా ఆలోచనా పరిధి పెంచుకోండి.

6.00 సా. **శ్రీ మల్లు భట్టివిక్రమార్క :-** అధ్యక్షా, నేను అంతకుముందు ఒక మాట చెప్పాను. ఈ కంపెనీ గురించి పత్రికల్లో రకరకాలుగా వస్తావుంది. నేను కుంభకోణం అనే మాట వాడలేదు. నేను పదాలు వాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉంటాను. కుంభకోణం అనే మాట నేను వాడలేదు. కాని ఆ కంపెనీ గురించి మాట్లాడాను. దానిమీద రకరకాల అపోహలు వస్తావున్నాయి. ముప్పై ఏళ్లు మనం దీన్ని అతి తక్కువ డబ్బులకే వారికి ధారాదత్తం చేస్తున్నట్లుగా మనం చదువుతున్నాం. ముప్పై ఏళ్లు మన దగ్గరే ఉంటే ఎంత ఆదాయం వస్తుందో, 15 శాతం పెరిగితే ఎంత ఆదాయం వస్తుందో లెక్కలతో సహా మీకు చెప్పాను. దాని మీద మీరు వివరణ ఇవ్వాలి తప్ప, నేను కుంభకోణం అన్నాను, లేకపోతే మీమీద పరువు నష్టం దావా వేస్తాను అంటే, వెయ్యండి దావా. అనని మాటకు దావా వేస్తానంటే వెయ్యండి.

శ్రీ కె. తారక రామారావు:- స్పీకర్ సార్, let me clarify. ఆయనకు అర్థమైనట్లు లేదు. భట్టిగారు వినండి. మిమ్మల్నేమీ అనలేదు. పరువు నష్టం దావా గురించి నేనేం మాట్లాడలేదు. నేను చెప్పింది ఏంటి అంటే మీ పార్టీ యొక్క అధ్యక్షుడు బయట అడ్డగోలుగా మాట్లాడితే, ఇటు హెచ్ఎండీఏ అధికారులను, అటు ఆ కంపెనీని బద్నాం చేస్తే, రెండు పరువు నష్టం దావాలు ఆల్‌రెడీ పడ్డాయి. హెచ్ఎండీఏ పరువు నష్టం దావా వేసింది, మరోపక్క ఏ సంస్థకైతే టెండర్ వచ్చిందో వారు కూడా పరువు నష్టం దావా వేశారు. ఐఆర్‌బి అనే సంస్థ కూడా వెయ్యి కోట్ల రూపాయలకు పరువు నష్టం దావా వేశారు. ఆల్‌రెడీ వ్యాజ్యం కోర్టులో ఉంది. Matter is already pending in a court of law. It is subjudice. నేను ఏమన్నాను భట్టిగారిని అంటే మేము తప్పే చేసి ఉంటే... భట్టిగారు మాట్లాడుతూ మీరు అతి తక్కువ... అంటూ మీరు అనకుండానే ఏమంటున్నారు? అతి తక్కువకే ఇచ్చేశారు అంటున్నారు. ఇచ్చేయడమేమిటండీ? అది గ్లోబల్ బిడ్. వచ్చినవారు వచ్చారు. మీకు తెలిసిన వాళ్లు వస్తే కూడా వద్దంటారా? ఎవరన్నా వేస్తే, ఎవరూ ఆపలేదు కదా? ఆధారముంటే పెట్టండి, ఎవరన్నా వచ్చారు, ఫలానా వారికి అడ్డుకట్ట పెట్టారు, మోకాలు అడ్డం పెట్టారు, లేదో ఇంకేదో పెట్టారు అంటే చెప్పండి. ఎందుకంటే దయచేసి నేను అనేది ఏమిటంటే మీరు అపార్థం చేసుకున్నారు భట్టిగారు, వినండి.

రాజస్థాన్‌లో ఇదే పద్ధతుల్లో, ఇదే కంపెనీ, మీ గవర్నమెంటులోనే BOTలో టెండర్లు తీసుకుంది. రెండవ పాయింట్ దేశంలో ఈ విధానాన్ని తీసుకువచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం. మూడవ పాయింట్– నేషనల్ హైవే అథారిటీ యొక్క నిబంధనలను అనుసరించే వాళ్లు బిడ్ తీసుకున్నారు. నెంబర్ ఫోర్– ఏమైనా మీ దగ్గర ఆధారాలుంటే, పత్రికల్లో వచ్చిందంటే, నేను పత్రికల సంగతి ఇప్పుడే చెప్పాను. పెట్టుబడులకు, కట్టుకథలకు పుట్టిన కొన్ని విషపుత్రికలు ఉన్నాయి. వాటి పేరు పత్రిక. మేమేం చేయాలి దానికి? వారికి కేసీఆర్ మీద అక్కసు, మా ప్రభుత్వం మీద అక్కసు. రోజూ కక్కుతుంటారు. మేమేం చేయాలి దానికి? వాళ్లకి విషం చిమ్మడమే ఒక పని. తెలంగాణ బాగుపడితే వాళ్లకు నచ్చదు. మేమేం చేయాలి దానికి? వాళ్లు రాసింది ప్రామాణికమా? అందులో ఎవరో ఒకాయన మామీద విషం చిమ్మడమే పనిగా పెట్టుకుని రాస్తే, రేపు అదే ఆయన మీమీద రాస్తే నిజం అయిపోతుందా భట్టిగారూ, ఒక వార్త వస్తే? నేను అందుకే ఏమంటున్నానంటే సంయమనంతో, ఓపికతో ఆధారాలుంటే కోర్టులో ఇవ్వండి. నేను తప్పు చేస్తే, రాజకీయాలు శాశ్వతంగా వదిలేస్తాను అని చెప్పాను. ఇంతకంటే ఏం చెప్పాలి భట్టిగారూ, నేను? మీరు రుజువు చేయకుండానే నేను ఏం చేయాలి, అగ్నిపరీక్ష చేయాలా? ఏం చేయాలి నేను రుజువు చేసుకునేందుకు? తప్పు చేయలేదు. చేసినట్లు మీరు రుజువు చేస్తే, రాజకీయాల నుండి తప్పుకుంటా అన్నా. మిమ్మల్నేమీ అనలేదు నేను. మీమీద ఎందుకు వేస్తా పరువు నష్టం దావా? మీరేం నాకు పరువు నష్టం కలిగేలాగా మాట్లాడలేదు. సావాసదోషం వల్ల ఏమన్నా అనవసరంగా దారి తప్పుతున్నారేమో చూసుకోమని చెప్పా. అంతే.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: అధ్యక్షా, నన్ను ఏమీ అనలేదు అని అంటూనే వారూ మా పార్టీ అధ్యక్షుడిని మాత్రం పదేపదే సభలో లేని నాయకుడి గురించి మాట్లాడటం అది సరైంది కాదు సార్. దయచేసి ఆ మాటలని రికార్డుల నుండి తొలగించాల్సిందిగా మీకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. I hope. మీరు ఆ మాటల్ని రికార్డులనుండి తొలగిస్తారని నేను ఆశిస్తున్నాను.

అలాగే మీ ద్వారా మంత్రిగారిని మరొకటి రిక్వెస్టు చేస్తున్నాను. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్నటువంటి సిబ్బందికి సంబంధించి జీతాలు, వారిని పర్మనెంట్ చేయాల్సిన అంశం కూడా మీ దృష్టికి తీసుకొచ్చాను. ఈ గ్రామ పంచాయతీల్లో పనిచేసే వారు దాదాపు అందరూ బలహీనవర్గాలు, చాలా పేదవారు. మల్టీపర్పస్ వర్కర్స్‌గా వారిని వాడుకుంటూ, ఎలక్ట్రిషిన్లుగా, డ్రైవర్లుగా, స్వీపర్లుగా, బిల్‌కలెక్టర్స్‌గా, కారోబార్‌గా ఉన్నటువంటి వాళ్లు గత ఇరవై, ముప్పై సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వీళ్లకి పని భద్రతగాని, పిఎఫ్‌గాని, ఈఎస్ఐగాని, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుకావట్లేదు. దయచేసి వీరు మన తెలంగాణ బిడ్డలు మరియు పేదవాళ్లు కాబట్టి వీరిని పర్మనెంట్ చేయడం, స్కేల్ ఇవ్వడం వంటివి చేయవలసిందిగా మీద్వారా వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే వారు ఇంకొక మాట కూడా అన్నారు. మూడు నెలల తరువాత మీరు అటుంటారా, ఇటుంటారా అని. మేము డెఫినెట్‌గా, చాలా గట్టి నమ్మకంతో ఉన్నాం అధ్యక్షా. మూడు నెలల తరువాత ఈ సభలోనే ఉంటాం. అటే ఉంటాం. థాంక్యూ.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, I would like to clarify. భట్టిగారూ మీకు గుర్తుండాలి సార్. మీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇదే గ్రామ పంచాయతీ వర్కర్లు, ఎవరి మీదైతే మీరు ఇవ్వాళ ప్రేమ కుండలు కుండల కొద్ది ఒలకబోస్తున్నారో, ఎవరి మీదనైతే మొసలి కన్నీరు కారుస్తున్నారో ఆరోజు వారి జీతాలేందండి? కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామపంచాయతీ వర్కర్ల జీతాలేంటి? మూడు వేల రూపాయలు. ఇవ్వాళ ఎంత జీతాలు? తొమ్మిదివేల రూపాయలు. ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో జీతాలు 1500 నుండి 3000 రూపాయలు. ఇవ్వాళ మాట్లాడేందుకు కనీసం ఇంగితమన్నా ఉండాల. మొసలి కన్నీరు కారుస్తూ, వాళ్లమీద లేని ప్రేమ, వగల ప్రేమ కురిపిస్తూ వాళ్ల మనసులు దోచుకుంటారు? 1500 నుండి 3000 రూపాయల జీతం మీరిస్తే, వెట్టిచాకిరీ మీరు చేయిస్తే, 9000 రూపాయలిచ్చి, థంచన్‌గా ఇచ్చి వాళ్లని కాపాడింది

మేము. చిరుద్యోగుల జీతాలు పెంచింది కేసీఆర్. మీరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ఈ రాష్ట్రంలో ప్రతి చిరుద్యోగికి ఆ విషయం తెలుసు. కాబట్టి మీరు కురిపించే ఈ మొసలి కన్నీరు, వగల ప్రేమకు ఎవ్వరూ పడిపోరు, ఎవ్వరూ మోసపోరు. మీ అమాయకత్వం మీరు అక్కడే ఉంటరో,ఉండరోగాని, భట్టిగారు మీరు ఇటొస్తామన్నారు కదా, ఇటొస్తానంటే, ఈ పార్టీలో చేరతానంటే నాకు తెలవదుగాని, లేకపోతే మీరు రాలేరు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, నేను చాలా గౌరవంగా ప్రభుత్వాన్ని వీళ్లకి సంబంధించిన అంశాన్ని మీ దృష్టికి తీసుకొచ్చి, అమలు చేయమని అడిగాను. నేనెక్కడా మొసలి కన్నీరు కార్చలే. అరె, మేము చెప్పే ప్రతిదానికి ఫ్రిఫిక్స్ తగిలించి మాట్లాడ్డం ఇదెక్కడి భాషండీ? మీరెందుకిట్లా తయారయ్యారు? మీరు ఇట్ల తయారయ్యారేంటండి? మీరు గౌరవ మంత్రి. నేను చెప్పిన అంశం సరైందా, కాదా ఆలోచించి, చేస్తే చేస్తామని చెప్పండి, లేకపోతే మేము చెయ్యం, మా వల్ల కాదు అంటే మేమే చేస్తాం, మూడు నెలల తరువాత. అంతేగాని, చెప్పిన ప్రతిదానికి మొసలి కన్నీరు అంటూ ఏంటా భాష? No, I didn't expect from you...

MR. SPEAKER:- Now, reply by the Hon'ble Minister on short discussion on measures taken by the Government for providing infrastructure facilities and also Palle Pragathi and Pattana Pragathi in the State outcome is over. Now, Government Bills.

ప్రభుత్వ బిల్లులు

L.A.BILL No.6 of 2023

THE TELANGANA INSTITUTE OF MEDICAL SCIENCES BILL, 2023 (L.A. BILL NO. 6 OF 2023)

MR.SPEAKER:- I request the Minister for Finance to move the Motion for taking into consideration of the Telangana Institute of Medical Sciences Bill, 2023.

SRI T.HARISH RAO (MINISTER FOR FINANCE):- Speaker Sir, I beg to move:

"That the Telangana Institute of Medical Sciences Bill, 2023 be taken into consideration".

MR.SPEAKER: Motion moved. I request the Minister for Finance to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ టి.హరీష్‌రావు:- స్పీకర్ సార్, గౌరవ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్‌గారు జిల్లాల్లోని ఆసుపత్రులలో చికిత్స పొందిన తరువాత ఎవరైనా సూపర్ స్పెషాలిటీ వైద్యులు కావాలంటే ఉన్న ఒక్క నిమ్స్‌కో లేదా ప్రైవేట్ ఆసుపత్రులకో పోవాల్సిన పరిస్థితి వస్తా వుంది. అందుకే హైదరాబాద్ నలుదిక్కులా నాలుగు టిమ్స్ ఆసుపత్రులను ఏర్పాటు చేయాలి, మొత్తంగా రాష్ట్రంలో పదివేల సూపర్ స్పెషాలిటీ పడకలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ నిమ్స్ తరహాలో, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తరహాలోనే, టిమ్స్‌ని కూడా స్వయం ప్రతిపత్తి కలిగినటువంటి సంస్థలుగా చేయడం ద్వారా మెరుగైన సేవలు అందించాలన్నది ప్రభుత్వం యొక్క ఉద్దేశం. ఈ టిమ్స్ ఆసుపత్రులు ప్రపంచ స్థాయి వైద్య విజ్ఞాన సంస్థలుగా ఏర్పాటై, ప్రజలకు అత్యాధునిక వైద్యం మరియు వైద్య విద్యార్థులకు శిక్షణ అందించాలన్నది ప్రభుత్వం యొక్క సంకల్పం అధ్యక్షా.

ఈ ప్రణాళికలో భాగంగా ఏర్పడుతున్న ఈ టిమ్స్ ఆసుపత్రులు AIIMS,PGI Chandigarh, IIM, IIT లాగా స్వయం ప్రతిపత్తి ఇవ్వడానికి ఈ టిమ్స్ యాక్ట్‌ను చట్టసభలో ఆమోదం కొరకు ప్రవేశపెట్టడం జరిగింది అధ్యక్షా. అటానమస్ సంస్థ కావడం వల్ల త్వరితగతిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఎలాగైతే నిమ్స్‌కు స్వయంగా ముఖ్యమంత్రిగారే అధ్యక్షుడిగా ఉంటారో, ఈ టిమ్స్‌కు కూడా ముఖ్యమంత్రిగారి అధ్యక్షతలోనే బాడీని ఏర్పాటుచేసుకోవడం జరుగుతుంది. ఈ టిమ్స్‌లో ఒక్కొక్క ఆసుపత్రి వెయ్యి పడకల ఆసుపత్రిగా మనం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ఇందులో 16 స్పెషాలిటీ, 15 సూపర్ స్పెషాలిటీ ద్వారా మనం ప్రజలకు వైద్య సేవలను అందించడం జరుగుతుంది. ఈ సూపర్ స్పెషాలిటీల్లో నర్సింగ్, పారా మెడికల్ కోర్సులు కూడా మనం ప్రారంభించుకుంటాము. మొత్తంగా 30 డిపార్టుమెంట్లు,

గుండె, కిడ్నీ, లివర్, మెదడు, ఊపిరి తిత్తులు, క్యాన్సర్, ట్రామా, ఎండోక్రానాలజీ, ఎలర్జీ, రుమటాలజీ తదితర వ్యాధులన్నిటికీ కూడా ఇక్కడ ప్రజలకు వైద్యం అందిస్తారు అధ్యక్షా.

6.10 సా. దాదాపు 200మంది ఫ్యాకల్టీ,500మంది రెసిడెంట్ డాక్టర్లు, 26ఆపరేషన్ థియేటర్లు, క్యాత్‌ల్యాబ్, కిడ్నీ డయాలసిస్ సేవలు, క్యాన్సర్ రేడియేషన్, కీమోథెరపి సేవలు, సిటి స్కాన్, ఎమ్ఆర్ఐ సేవలు ఈ రకంగా అన్ని రకాల సేవలు టిమ్స్ ఆసుపత్రిలో ఉంటాయి. ఒక్కొక్క టిమ్స్ ఆసుపత్రి వెయ్యి పడకలు ఆక్సిజన్ సౌకర్యంతో ఉంటాయి. ఇందులో 300 ఐసియు పడకలు ఉండే విధంగా, రెసిడెంట్ డాక్టర్లకు క్వార్టర్లు కూడా ఉండే విధంగా టిమ్స్‌ను ప్రభుత్వం నిర్మిస్తున్నది. టిమ్స్ ఆసుపత్రి అద్భుతంగా నిమ్స్ తరహాలో, ఎయిమ్స్ తరహాలో పనిచేయాలన్న ఉద్దేశంతో స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలుగా ఒక్కొక్క టిమ్స్‌కు ఒక డైరెక్టర్ ఉండి స్వయం నిర్ణయాధికారం ఉండే విధంగా ఈ చట్టాన్ని సభ ముందు ఉంచడం జరిగింది.

THE TELANGANA INSTITUTE OF MEDICAL SCIENCES BILL, 2023 (L.A. BILL NO.6 OF 2023).

MR. SPEAKER:- Now, the question is:

"That the Telangana Institute of Medical Sciences Bill, 2023 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER:- I shall now put the Clauses to vote.

CLAUSES 2 to 28 , CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR. SPEAKER:- There are no amendments to Clauses 2 to 28, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2 to 28, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 28, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Finance, Health, Medical & Family Welfare to move the Motion for passing the Bill.

SRI T.HARISH RAO (MINISTER FOR FINANCE, HEALTH, MEDICAL & FAMILY WELFARE):- Sir. I beg to move:

"That the Telangana Institute of Medical Sciences Bill, 2023 be passed".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Institute of Medical Sciences Bill, 2023 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR. SPEAKER:- I now request the Minister for Labour & Employment, Factories and Skill Development to move the motion for taking into consideration of the Factories (Telangana Amendment) Bill, 2023.

SRI CH.MALLA REDDY (MINISTER FOR LABOUR & EMPLOYMENT, FACTORIES AND SKILL DEVELOPMENT) : Sir, I beg to move:

"That the Factories (Telangana Amendment) Bill, 2023 be taken into consideration".

MR. SPEAKER:- Motion moved. Now, I request the Minister for Labour & Employment, Factories and Skill Development to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ సిహెచ్.మల్లారెడ్డి:- అధ్యక్షా, ఫ్యాక్టరీల చట్టం 1948వ సంవత్సరంలోని రెండు సవరణలకు ప్రతిపాదనలు చేయడం జరిగింది. కార్మిక సోదరసోదరీమణులు మరియు

మన తెలుగింటి ఆడపడుచుల చిరకాల కోరికను తీరుస్తున్న తెలంగాణ జాతిపిత ఇస్తున్న కానుక ఇది. మొదటిది 65వ సెక్షన్‌లోని సబ్‌సెక్షన్ (3) లోని క్లాజ్4కు సవరణ, ఈ సవరణ ద్వారా ప్రస్తుత మూడు నెలలకు 75గంటలుగా ఉన్న ఓవర్‌టైమ్ వర్క్ 156గంటలకు పెంచడానికి సవరణ. రెండవది 66వ సెక్షన్‌కు సవరణ. ఈ సవరణల ద్వారా మహిళా కార్మికులకు కూడా మగవారితో సమానంగా రాత్రి పూట కూడా విధులు నిర్వహించడానికి వారికి భద్రత, ఆరోగ్యం మరియు వారి క్షేమం కోసం షరతులతో మరిన్ని అవకాశాలు ఇస్తున్నాము. మన చంద్రశేఖరుడు కార్మిక పక్షపాతి అనడానికి ఇది ఆయన ఉదారతను చాటుతుంది. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు మనకు కరెంటు సరిగా ఉండకపోయేది. గతంలో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు వారానికి రెండు సార్లు కూడా కరెంటు ఉండనందువల్ల అవి సరిగా నడిచేవి కాదు. కార్మికులకు సరిగా ఉపాధి దొరకకపోయేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కార్మికులందరూ ఓవర్‌టైమ్ గురించి ఆలోచన చేయవల్సి వస్తోంది. మన ప్రియతమ తెలంగాణ జాతి పిత మన ముఖ్యమంత్రి విజన్‌కు హ్యాట్సాఫ్ చెప్పాలి. ఎందుకంటే మన తారకరామునికి పరిశ్రమలశాఖతోపాటు ఐ.టిశాఖను ఇవ్వడం, ఆయన ప్రపంచంలోని అన్ని దేశ దిగ్గజ కంపెనీలను ఆకట్టుకోవడం జరిగింది. అంతేకాదు ప్రపంచంలోని అతిపెద్ద ఐటి మరియు ఇండస్ట్రియల్ హబ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం చేశారు. ఈ అభినవ రామచంద్రుల పని తీరు మనకు స్ఫూర్తి, మన కార్మికులకు ఊపిరి మరియు ఉత్సాహాన్ని నింపింది. ఇప్పుడు 24గంటల విద్యుత్తుతోపాటు అన్ని వసతులున్నాయి. కార్మికుల జీతం ఇంటి అవసరాలకు సరిపోయినా ఓవర్‌టైమ్ నుండి వచ్చే ఆదాయం వల్ల కార్మికులు వాళ్ల పిల్లల చదువులు ఇతర ఖర్చులు నెరవేరే అవకాశం ఉంటుంది. ఓవర్‌టైమ్ పెంపు వల్ల ఎంతోమంది కార్మికులకు వెసులుబాటు కలుగుతుంది. రాష్ట్రంలో పదిరెట్లు ఫ్యాక్టరీలు పెరిగే అవకాశం ఉన్నది. దీని వల్ల ఎంతోమందికి ఉపాధి కూడా దొరుకుతుంది. ఒక్క విషయం చెబుతాను, నేను కూడా ఒక కార్మికుడినే. పగలు, రాత్రి అని లేకుండా కష్టపడ్డాను. ఇప్పుడు కూడా ఇంకా కష్టపడుతున్నాను. ఎంత కష్టపడితే అంత ఎదుగుతారు. మన కార్మికులు కూడా ఒళ్లుదాచుకోరు. శ్రమ ఎంతైనా చేస్తారు. మనం వారికి అవకాశం ఇచ్చి ఉపాధి కల్పించాలి అదే మా ధ్యేయం. కాబట్టి ఓవర్ టైమ్ పని గంటలు పెంచమని మన కార్మికులు కోరిక మేరకే ఈ ప్రతిపాదన.

రెండవ సవరణ బిల్లు కార్మికుల ఆడబిడ్డలకు సంబంధించినది. ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకే మహిళలకు పని చేయాలనే చట్టానికి సవరణ చేయడం జరిగింది. చైనా దేశం గత 30సంవత్సరాల కంటే ముందు కూడా మన కంటే చాలా తక్కువ పరిస్థితిలో ఉండేది. ఇప్పుడు ప్రపంచానికి అప్పు ఇచ్చే దేశంగా ఎదిగింది. ఎందుకంటే అక్కడ మహిళలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించింది. టైమ్ కానీ, ఓవర్‌టైమ్ వంటివన్ని కల్పించి మహిళలు పని చేసినందుకే చైనా దేశం అభివృద్ధి చెందింది. మన తెలంగాణ ఉద్యమంలో మన ఆడబిడ్డల కష్టాలు, నష్టాలను చూసిన మన అపరభగీరథుడు, బ్రహ్మ జ్ఞాని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహిళలకే మొట్టమొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే నిర్ణయించారు. అందుకే మన రాష్ట్ర మహిళలకు 50శాతం రిజర్వేషన్లు అన్ని మున్సిపాలిటీలలో అమలుపరచిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారిదే. గురుకుల పాఠశాలల్లో మహిళలకు పెద్దపీట వేసిన ఘనత మన కేసీఆర్‌గారిది. డబుల్ బెడ్ రూమ్ పథకంలో కానీ, గృహలక్ష్మీ పథకంలో కానీ మహిళలకే పెద్దపీట వేశారు. మహిళలకు క్యాబ్‌లు ఇచ్చి వారిని సమాజంలో భాగస్వాములను చేసింది కూడా వాస్తవం కాదా. ఆడపిల్ల పుడితే శాపమనే ఈ రోజుల్లో మా ఇంటి మహాలక్ష్మి పుట్టిందనేలా చేసిందనేది కూడా నిజం. అర్ధరాత్రి ఆడపిల్లలు వీధుల్లో తిరిగిన నాడే మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని ఆనాడు బాపూజీ కలగన్నాడు. ఇన్నాళ్లకు ఈ తెలంగాణ బాపూజీ నెరవేరుస్తున్నాడు. మహిళలు పని చేయడంలో కానీ, సంపదలో కానీ మగవారితో సమానమని, మహిళ అంటే అబల కాదు సబల అని కూడా నిరూపిస్తారు.

మిస్టర్ స్పీకర్:- మల్లారెడ్డిగారూ, పూర్తి చేయండి.

శ్రీ సిహెచ్.మల్లారెడ్డి:- మహిళా కార్మికులు రాత్రివేళ కూడా ప్రశాంతంగా పని చేయగలరనే నమ్మకం కలిగించిన ఘనత కూడా మన తారకచంద్రులకే దక్కుతుంది. పెద్దవులిని

చూసి నక్క వాత పెట్టుకున్నట్లు కేంద్రం వారు మన పథకాలను కాపీ కొడుతున్నారు. బేటీ బచావో బేటీ పడావో అనేది ఎక్కడికిపోయింది. పెద్దపెద్ద మాటలు చెప్పారు. కానీ మణిపూర్‌లో మన ఆడబిడ్డలపై ఎంత దారుణం జరిగింది! కేంద్రం మాత్రం ఈ చట్టాన్ని అమెండ్‌మెంట్ చేయడం లేదు. మహిళా బిల్లులేదు, మహిళలకు ప్రాధాన్యత లేదు. పోరాటగడ్డ అయిన తెలంగాణలో రాణి రుద్రమాదేవి, చాకలి ఐలమ్మ, ప్రొఫెసర్ రమా మేల్కోటి, వసంత, లలిత వంటి వీర వనితలు చాలా మంది ఉన్నారు. లక్షలాదిమంది భక్తులు వచ్చే సమ్మక్క, సారలమ్మ జాతరకు జాతీయ హోదా ఇవ్వమంటే ఇప్పటిదాక కూడా ఢిల్లీ ప్రజాప్రతినిధులకు చేతకాలేదు.

6.20 సా. | అయినా ఆ తల్లుల దీవెనలతో మన కేసీఆర్ గారు ఉత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుతున్నారు. ఆ విషయం అందరికీ తెలుసు. మహిళల రక్షణకు చేయూతనివ్వడమే మనం ధ్యేయం. వారిని ఎల్లప్పుడూ మనం కాపాడుకుంటాం. అందుకే వారికోసం షీ-టీమ్‌లు, కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి మన తెలంగాణ రాష్ట్రంలో అర్ధరాత్రివేళలో కూడా తిరగగలిగే విధంగా వాతావరణం కల్పించడం జరిగింది. మహిళలు రాత్రిపూట కూడా ఉద్యోగం చేస్తూ, వారి కాళ్లపై వాళ్లు నిలబడే విధంగా చర్యలు తీసుకున్నామనేది వాస్తవం కాదా? మా మహిళల కోరిక మేరకే ఈ సవరణ. సాయంత్రం 7.00 గంటల నుంచి ఉదయం 6.00 గంటల వరకు కూడా వారికి ఉద్యోగం చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం. అయితే కంపెనీ యాజమాన్యాలకు కొన్ని కండీషన్లు కూడా పెట్టడం జరిగింది. మహిళా ఉద్యోగి అనుమతి రైటింగ్‌లో తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రసూతి ప్రయోజన నిబంధనలకు వ్యతిరేకంగా ఏ మహిళను కూడా నియమించరాదు. ఉద్యోగం చేసే మహిళలను ఇంటి నుంచి తీసుకురావడమే కాదు, తిరిగి ఇంటి దగ్గర దించే వరకు వారికి రవాణా సదుపాయం ఏర్పాటు చేయాలి. నైట్ షిఫ్ట్‌లో మహిళా సెక్యూరిటీ గార్డులు మరియు సూపర్‌వైజర్‌లు అందుబాటులో ఉండాలి. లైంగిక వేధింపుల చట్టం 2013 నిబంధనలు పాటించాలి. ఒంటరిగా ఏ మహిళను నియమించరాదు. ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే వీలుగా సిబ్బంది, టెలిఫోన్ నెంబర్లు, వాహనాలు ఏర్పాట్లు చేయాలి. వారి భద్రత సంరక్షణ మరియు ఆరోగ్యకరమైన వసతులు కూడా కల్పించాలి. మహిళా కార్మికులు పని చేసే ప్రతి చోట వాష్‌రూమ్‌లు, భోజనశాలలు, విశ్రాంతి గదులు, లైట్లు మరియు సి.సి. కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. మేము కూడా మగవారితో సమానంగా అభివృద్ధిలో భాగస్వాములవుతామని మహిళలు ముందుకు వస్తున్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవించబడుతారో అక్కడ అభివృద్ధి జరుగుతుంది. ఇదంతా సాధ్యమైందంటే మన రామచంద్రుల పాలన ఎలా ఉంటుందో తెలుసు అధ్యక్షా. ఈ అమెండ్‌మెంటు బిల్లు మన రాష్ట్ర కార్మికుల ప్రయోజనం మరియు మహిళల 20 గంటల పని దినాల కోసం. కార్మికులు, మహిళల క్షేమం దృష్ట్యా ఈ బిల్లు మీద ఎటువంటి చర్చను పెట్టకుండా ఆమోదించాలని కోరుతున్నాను. రాష్ట్రపతి గారు, గవర్నర్ గారు కూడా మహిళలే అధ్యక్షా. వారు కూడా మనస్ఫూర్తిగా ఈ సవరణ బిల్లును unconditional గా ఒప్పుకుంటారని భావిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- అబ్బ, చప్పట్లు కొట్టండయ్యా అందరూ. (చప్పట్లు)

The question is:

"That the Factories (Telangana Amendment) Bill, 2023, be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 & 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER:- There are no amendments to Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 & 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Labour & Employment, Factories and Skill Development to move the motion for passing the Bill.

SRI CH. MALLA REDDY (MINISTER FOR LABOUR & EMPLOYMENT, FACTORIES AND SKILL DEVELOPMENT):- Speaker Sir, I beg to move:

"That the Factories (Telangana Amendment) Bill, 2023 be passed.".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Factories (Telangana Amendment) Bill, 2023 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR.SPEAKER:- I request the Minister for Minority Welfare to move the Motion for taking into consideration of the Telangana State Minorities Commission (Amendment) Bill, 2023.

SRI KOPPULA ESHWAR (MINISTER FOR MINORITY WELFARE):- Speaker Sir, I beg to move:

"That the Telangana State Minorities Commission (Amendment) Bill, 2023", be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. I request the Minister for Minority Welfare to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం జైన కమ్యూనిటీని మైనారిటీ కమ్యూనిటీగా నోటిఫై చేసింది. మైనారిటీల జాతీయ కమీషన్ section 2(C) ప్రకారం జనవరి 27, 2014 నాటి నోటిఫికేషన్ నెం. S.O.267(E), NCM Act 1992 ప్రకారం ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు మరియు పార్శీలే కాకుండా జైన కమ్యూనిటీని జాతీయ స్థాయి మైనారిటీ హోదాగా గుర్తించడం జరిగింది. భారత దేశంలో ఇప్పుడు 15 రాష్ట్రాలు మైనారిటి కమ్యూనిటీ కేటగిరి క్రింద జైన కమ్యూనిటిని నోటిఫై చేశాయి. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, పార్శీలు మరియు జైనులు అనే ఆరు నోటిఫైడ్ మైనారిటీ కమ్యూనిటీలు ఉన్నాయని తదనుగుణంగా ప్రతి నోటిఫైడ్ మైనారిటీ కమ్యూనిటి నుండి ఒక సభ్యుడిని రాష్ట్ర మైనారిటీ కమిషన్‌లో ప్రాతినిధ్యం వహించాలని జాతీయ మైనారిటీ కమిషన్ పేర్కొంది. తద్వారా ఈ సంఘాలు రాష్ట్ర మైనారిటీ కమిషన్‌లో ప్రాతినిధ్యం వహిస్తాయి. అటువంటి సవరణలు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చట్టం – 1998ని సవరించి జైనిజంను మైనారిటీ కేటగిరి క్రిందకు చేర్చాలి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మైనారిటీల సంక్షేమం కోసం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేసింది. తెలంగాణ రాష్ట్ర మైనారిటీల కమీషన్ చట్టం 1998లో సెక్షన్-2 మరియు 5ని సవరించాలని జైన సమాజాన్ని మైనారిటీ కమ్యూనిటీగా చేర్చడానికి మరియు తెలంగాణ రాష్ట్ర మైనారిటీల కమీషన్ జైన సమాజానికి ప్రాతినిధ్యం కల్పించాలని ప్రతిపాదించడమైనది.

MR.SPEAKER:- The question is:

"That the Telangana State Minorities Commission (Amendment) Bill, 2023, be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 & 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER: There are no amendments to Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Minority Welfare to move the motion for passing the Bill.

SRI KOPPULA ESHWAR (MINISTER FOR MINORITY WELFARE):- Speaker Sir, I beg to move:

"That the Telangana State Minorities Commission (Amendment) Bill, 2023, be passed.".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana State Minorities Commission (Amendment) Bill, 2023, be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR.SPEAKER:- Now Minister for Legislative Affairs.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR ROADS & BUILDINGS, LEGISLATIVE AFFARIS AND HOUSING) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER AND THE MINISTER FOR PANCHAYAT RAJ):- Speaker Sir, I beg to move:

"That Sub-Rule 4 of Rule 90, Rule 97 and 98 and Second Proviso to Rule 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to the Telangana Goods and Service Tax (Amendment) Bill, 2023 and the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2023 listed in the Supplementary Agenda for today, the 5th August, 2023 for their consideration and passing."

MR.SPEAKER:- The question is:

"That Sub-Rule 4 of Rule 90, Rule 97 and 98 and Second Proviso to Rule 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to the Telangana Goods and Service Tax (Amendment) Bill, 2023 and the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2023 listed in the Supplementary Agenda for today, the 5th August, 2023 for their consideration and passing."

(PAUSE)

The Motion was carried and Sub-Rule 4 of Rule 90, Rule 97 and 98 and Second Proviso to Rule 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly were suspended in their application for aforesaid Bills.

6.30 సా. **MR. SPEAKER:-** I request the Minister for Finance on behalf of the Chief Minister to move the Motion to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2023.

SRI T. HARISH RAO(DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2023."

MR.SPEAKER:- Motion moved. I request the Minister for Finance to move the Motion for taking into consideration the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2023.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, I beg to move:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2023", be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. I request the Minister for Finance to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ టి.హరీష్‌రావు:- అధ్యక్షా, మన జిఎస్‌టి కౌన్సిల్‌లో కొన్ని చిన్న చిన్న నేరాలను కూడా నేర రహితం చేయాల్సిన అవసరముందని దీని కోసం జిఎస్‌టి కౌన్సిల్ 47 మరియు 48

సమావేశాలలో కొన్ని ప్రతిపాదనలు చేయడం జరిగింది. ఆ సవరణలు అన్ని రాష్ట్రాలు తమ తమ రాష్ట్రాలలో చేయవలసిన అవసరం ఉంటుంది కాబట్టి మన రాష్ట్రంలో కూడా ఆ చట్టంలో కొన్ని సవరణలు పతిపాదించడం జరిగింది. ప్రతిపాదిత సవరణతో ఎలక్ట్రానిక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో వ్యాపారం చేసే వ్యక్తులు వారి టర్నోవర్ థ్రెషోల్డ్ పరిమితి కంటే తక్కువగా ఉంటే రిజిస్ట్రేషన్ పొందాల్సినటువంటి అవసరం లేదు.ఎలక్ట్రానిక్ కామర్స్ ఆపరేటర్లకు జరిమాన నిబంధనలు వర్తింపచేసే విధంగా ఈ సవరణ ప్రతిపాదించడమైంది. ప్రాసిక్యూషన్ ప్రారంభించడానికి ద్రవ్య పరిమితిని కోటి రూపాయల నుండి రెండు కోట్ల రూపాయలకు పెంచాలని ప్రతిపాదించడమైంది. కౌంపౌండింగ్ నేరాలకు సంబంధించి కనీస మరియు గరిష్టమొత్తాన్ని హేతుబద్దీకరించిడం, కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టంలో నిబంధనలకనుగుణంగా అప్పిలేట్ ట్రిబ్యునల్ మరియు దాని బెంచ్‌లను ఏర్పాటు చేయడం. రిజిస్టర్డ్ వ్యక్తి యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేయబడిన సందర్భంలో తిరిగి మరల అదే రిజిస్ట్రేషన్ నంబరు పొందడానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కాలపరిమితి పెంచడానికికూడా ప్రతిపాదించడమైంది. అదేవిధంగా జిఎస్‌టి చట్టం యొక్క షెడ్యూల్ 3 లో పన్ను విధించబడని లావాదేవీల సమాచారం ఉంటుంది ఈ షెడ్యూల్‌ను 2019 సంవత్సరంలో సవరించడమైంది. ఈ సవరణ 2017 నుండి ఆచరణలోకి తీసుకొని రావాలని కూడా ప్రతిపాదించడమైంది. పన్ను చెల్లింపుదారుడు రిటర్న్ దాఖలు చేసిన పక్షంలో అతని లావాదేవీలను అంచనా వేయడానికి వీలు కల్పించడం జరిగింది చెల్లింపుదారుడు రిటర్న్ దాఖలు చేసిన పక్షంలో ఈ అంచనాను వెనక్కి తీసుకొనే అవకాశం కూడా ఉన్నది.ఇలాంటి చిన్న చిన్న సవరణలన్నీ కూడా ఇందులో ప్రతిపాదించాము. సభ్యులందరూ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని మీ ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER:- Any discussion?

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ సభ్యులకు, బిజేపి పార్టీ సభ్యులకు శాసనసభ అంటే ఏపాటి గౌరవముందనే విషయం ఇక్కడే తెలుస్తోంది. ఈ రోజు ఇక్కడ ఇంత ముఖ్యమైన, ప్రజలకు ఉపయోగపడే బిల్లుల మీద చర్చ జరుగుతుంటే సభలో ఉండి చర్చించాల్సిన సమయంలో ఒక్క కాంగ్రెస్‌పార్టీ సభ్యులు లేరు, బిజేపి పార్టీ సభ్యులు లేరు . రెండు పార్టీలకు చెందిన సభ్యులు బయటకు వెళ్లారు దీన్ని బట్టి వారికి ప్రజల మీద ఎంత ప్రేమ ఉందో, శాసనసభ మీద ఎంత ప్రేమ ఉందో ఇక్కడే అర్థం అవుతుంది.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2023, be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2 to 24, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER:- There are no amendments to Clauses 2 to 24, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 24, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 24, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Finance to move the motion for passing the Bill.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, I beg to move:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2023, be passed.".

MR. SPEAKER:- Motion moved. The question is:

the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2023, be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR.SPEAKER:- I request the Minister for Panchayat Raj to move the Motion for leave to introduce the the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2023.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT & RURAL WATER SUPPLY):- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2023."

MR.SPEAKER:- Motion moved. I request the Minister for Panchayat Raj to move the Motion for taking into consideration the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2023.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT & RURAL WATER SUPPLY):- Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2023, be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. I request the Minister for Panchayat Raj to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్షా, రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల జనాభా యొక్క నిష్పత్తి ప్రాతిపదికన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులకు చెందిన సభ్యులకు అనుకూలంగా గ్రామ పంచాయితీలను, మండల ప్రజాపరిషత్తులను, మరియు జిల్లా ప్రజా పరిషత్తులను మరియు సీట్లు, వార్డులు మరియు పదవులలో రిజర్వేషన్ కల్పించడానికిగాను తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం 2018 చట్టంను చేయడమైనది. చట్టం యొక్క మూడు మరియు ఏడవ సెక్షన్ కొత్త గ్రామం ఏర్పాటు చేయుటకు మరియు ఆ గ్రామ జనాభా ప్రాతిపదికన ఎన్నుకోబడు సభ్యుల సంఖ్యను విహితపరచుటకు వీలుగా చట్టం యొక్క ఎనిమిదవ షెడ్యూల్‌ను మార్చుటకు, చేర్చుటకు లేక మార్చి చేయుట ద్వారా చట్టంను సవరించుటకు రాష్ట్ర శాసన మండలికి అధికారం కల్పించనున్నది. వివిధ జిల్లాల క్రము సంఖ్యలు, గ్రామాల పేర్లు, మండలాల పేర్లు, సర్వే నంబర్లు, మరియు విస్తీర్ణం, కొత్త గ్రామ పంచాయితీల ఏర్పాటు, పేరు మార్పిడి కొరకు చట్టం యొక్క ఎనిమిదవ షెడ్యూల్‌లో సరిచేయుటకు మార్పులు కొన్ని సవరణలు ప్రతిపాదించడమైనది. 22 జిల్లాల నుంచి కొత్త గ్రామ పంచాయితీల ఏర్పాటు, మరియు కొన్ని సవరణలు, కొన్ని పేర్లు మార్పులకు, కొన్ని సర్వే నంబరుల మార్పు చేయుటకు సభ ముందు ప్రతిపాదన చేయడం జరుగుతున్నది.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2023, be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER:- There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Panchayat Raj to move the motion for passing the Bill.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT & RURAL WATER SUPPLY):- Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2023, be passed.".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2023, be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

Now, the House is adjourned to meet again at 10.00 AM on Sunday, 6th August, 2023.

(Then, the House was adjourned at 6.38 PM to meet again at 10.00 AM on 6th August, 2023)

Annexure to the details answer (c) of LAQ.No.1287 (Starred)		
MISSION BHAGIRATHA - DETAILS OF LOAN TAKEN & LOAN PAID TILL DATE		
		Rs. In Crs.
Bank	**Loan taken**	**Loan repaid**
1	2	3
HUDCO	4715.00	1695.70
NABARD	4459.25	1352.32
Bank of Baroda	2888.07	549.87
BOI	2070.24	284.58
Canara Bank	2440.00	492.89
ICICI	918.60	312.32
Punjab & Sind Bank	570.00	101.97
Punjab National Bank Consortium	2275.91	445.68
UCO	300.00	33.52
Union Bank of India	7201.40	1670.62
Total	**27838.45**	**6939.46**

STATEMENT
[L.A.Q. NO.1260 (Starred)]

Sl. No.	2014			2023 (Existing)		Difference
	Course	College	Intake	College	Intake	
1	B. Sc. (Agriculture)	College of Agriculture, Rajendranagar	163	College of Agriculture, Rajendranagar	296	133
2		Agricultural College, Aswaraopet	88	Agricultural College, Aswaraopet	135	47
3		Agricultural College, Jagtial	88	Agricultural College, Jagtial	135	47
4				Agricultural College, Palem	135	135
5				Agricultural College, Warangal	135	135
6				Agricultural College, Sircilla	116	116
7				Agricultural College, Adilabad	60	60
8	B. Tech, (Agril. Engg.)	College of Agril. Engg. & Tech., Kandi, Sangareddy	69	College of Agril. Engg. & Tech., Kandi, Sangareddy	87	18
9	B. Tech. (Food Tech.)		-	College of Food Science and Technology, Rudrur, Nizamabad	77	77
10	B. Sc. (Hons) Community Science	College of Home Science, Saifabad	125	College of Community Science, Saifabad	121	-4
		Total	533	Total	1297	764

The details of University Polytechnics:

Sl. No.	2014			2023 (Existing)		
	Course	Polytechnic	Intake	Polytechnic	Intake	Difference
1	Diploma in Agriculture	Agricultural Polytechnic, Palem	20	Agricultural Polytechnic, Palem	20	0
2		Agricultural Polytechnic, Madhira	20	Agricultural Polytechnic, Madhira	20	0
3		Agricultural Polytechnic, Kampasagar	20	Agricultural Polytechnic, Kampasagar	20	0
4		Agricultural Polytechnic, Basanthpur	20	Agricultural Polytechnic, Basanthpur	20	0
5		Agricultural Polytechnic, Jogipet	20	Agricultural Polytechnic, Jogipet	20	0
6		Agricultural Polytechnic, Jagtial	20	Agricultural Polytechnic, Jagtial	20	0
7				Agricultural Polytechnic, Malthummeda	20	20
8				Agricultural Polytechnic, Jammikunta	20	20
9				Agricultural Polytechnic, Tornala	20	20
10				Agricultural Polytechnic, Sircilla	20	20
11				Agricultural Polytechnic, Rudrur	20	20
12				Agricultural Polytechnic, Narayanpet	40	40
13	Diploma in Agricultural Engineering	Agricultural Engineering Polytechnic, Kandi, Sangareddy	20	Agricultural Engineering Polytechnic, Kandi, Sangareddy	20	0
		Total	140	Total	280	140

- **The intake of students for UG courses increased from 533 (in 2014) to 1297 (in 2023).**
- **The intake of students for diploma courses increased from 140 to 280 from 2014 to 2023.**

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at Assembly Press, Public Gardens, Hyderabad."